ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

9-8-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 190, పేజీలు : 10+6 వెల : 6.50



రాహుల్‌కు మళ్లీ అదే ఆధికారిక బంగ్లా
రాజ్యసభలో తృణమూల్ ఎంపిపై సస్పెన్షన్ వేటు
5లో


# నదికోత నివారణకు రూ.150కోట్లు

## పదిరోజుల్లో అంచనాలు, రెండునెలల్లోగా పనులు మొదలు: అధికారులకు సిఎం జగన్ ఆదేశం

## వరదముంపు లంక గ్రామాల్లో పరిశీలించిన ముఖ్యమంత్రి



మంగళవారం వరదముంపు లంకగ్రామాల్లో పర్యటించి మాట్లాడుతున్న సిఎం జగన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,ఆగస్టు 8, ప్రభాతవార్త:** లంక భూముల నదికోతను నివారించేందుకు రివిట్మెంట్లు గ్రోయనులు నిర్మాణానికి ముమ్మిడివరం, అయినవిల్లి మండలాలకు 150 కోట్లు మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రకటించారు. వరద ప్రభావిత గ్రామాలైన గురజాపులంక, కునాలంక, లంక ఆఫ్ తానెలంక , కొడుకుదురు పంచాయతీలోని తొత్తరమూడివారి పేట గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పొట్టిలంక కునాలంక, లంకా ఆఫ్ తానేలంక, వివేకానంద వారధి, కొండుకుదురు లంకలో మూడున్నర కిలోమీటర్ల మేర 150 కోట్లతో రివిట్మెంటు గ్రోయన్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పది రోజుల్లో అంచనాలు రూపొందించి నెలాఖరులోపు టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి రెండు నెలల లోపు పనులు ప్రారంభించాల్సిందిగా ఛీఫ్ ఇంజనీర్ సతీష్‌ను ఆదేశించారు. పనులు ప్రారంభమైన వెంటనే వాటి ప్రగతిని ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ ఫోటోలు తీయించి తనకు పంపించాలని ఆదేశించారు. నదికోత శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ఏ సీజన్లో పంటలకు నష్టం జరిగితే ఆ సీజన్లోనే నష్టపరిహారం అందిస్తున్న ప్రభుత్వం తమదేనన్నారు. నష్టపోయిన పంటలను గుర్తించి రైతు భరోసా కేంద్రాలు, సచివాలయ వ్యవస్థ ద్వారా నష్టాల నమోదు జాబితాను ప్రకటిస్తామన్నారు. అందరికీ మంచి చేయాలని తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వానికి తమ ప్రభుత్వానికి తేడాను ప్రజలే గుర్తించాలన్నారు. గతంలో ముఖ్యమంత్రి కనిపించే వారు కాదని ఫోటోలో పబ్లిసిటీ కోసం ఎప్పుడు అప్పటికప్పుడు ఫోటోలు దిగి వెళ్లిపోయేవారన్నారు. ≫2

# రాష్ట్రంలో ప్రపంచస్థాయి విద్యావిధానాలు

## నైపుణ్య, సృజనాత్మక రంగాల్లో రాష్ట్ర యువతకు అంతర్జాతీయ గుర్తింపు

## ఉద్యోగ కల్పన కేంద్రాలుగా పాలిటెక్నిక్ కాలేజీలు: సిఎం జగన్

**విజయవాడ, ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచస్థాయిని ఆకర్షించే దిశలో విద్యారంగంలో అత్యుత్తమ విధానాలను అనుసరిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హనరెడ్డి తెలిపారు.అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువును అందించే దిశలో చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టంచేసారు.ప్రపంచస్థాయిని ఆకర్షించే దిశలో విద్యారంగంలో అత్యుత్తమ విధానాలను అనుసరిస్తున్నట్లు తెలిపారు. తీసుకుని వచ్చే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు.విద్యారంగంలో ఉపాధి అవకాశాలను పెంపొందించే రీతిలో పాఠ్యప్రణాళిక అమలు తదితరంశాలపై సీఎం జగన్ అధికారులకు కీలకాదేశాలను జారీ చేయడంతో పాటు ఆయా కార్యక్రమాల కార్యచరణపై ప్రగతి నివేదికలను కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వం విద్యారంగంలో మౌలికమార్పులు తీసుకుని వస్తుంది.అంగన్ వాడీ కేంద్రాలను పూర్వప్రాథమిక పాఠశాలలుగా రూపాంతరం చేసి,అక్కడ నుంచి పాఠశాల,ఉన్నత పాఠ శాల,కళాశాలు,ఇతర ఉన్నత విద్యారంగాల్లో అనుహ్యామార్పులు తీసుకుని వస్తోంది. నూత నంగా వైద్యకళాశాలలతోపాటు కొన్ని విశ్వవిద్యాలయాల ఏర్పాటు జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటవుతుంది.ఇందుకు సంబంధించి అనుకున్న పనులన్ని సమయానికి ట్రైబల్ యూనివర్శిటి పూర్తి కావాలన్నారు.ఈ సందర్భంగా ఎప్పటికప్పుడు విద్యారంగ అంశాలపై సీఎం జగన్ పర్యవేక్షణ నిర వ్వహిస్తున్నారు.క్షేత్రసా ్ధయిలో ఇందుకు సంబంధించిన సమాచారాన్ని ఆయన తెలుసుకుంటున్నారు.ఈ దిశలో సీఎం జగన్మోహనరెడ్డి పాలిటెక్నికల్ కోర్సుల్లో కొత్తవాటిని అమలులోకి తీసుకుని రావాలన్నారు. ప్రస్తుతం డిమాండ్ ఉన్న కోర్సులపై దృష్టి పెడుతూనే,కోర్సుల ఇంటిగ్రేషన్ చేయాలన్నారు. ఇంజినీరింగ్ కోర్సులతో పాటుగా వెటర్నరీ,.అగ్రికల్చర్ కోర్సులను అవసరాలకు అనుగుణంగా ఇంటిగ్రేషన్ చేసే విధంగా మార్గదర్శక ప్రణాళికను సత్వరం రూపొందించాలన్నారు.ఉద్యోగాల కల్పన కేంద్రాలుగా పాలిటెక్నిక్ కాలేజీలను తీర్చిదిద్దాలన్నారు.ఈ తరం టీనేజీ యువత మంచి సృజనాత్మకతను కలిగివుంటున్నారన్నారు. తగిన శిక్షణ,నిపుణతను ≫2



## మణిపూర్‌పై మోడీ

# ఎందుకీ మౌనం?

## 'అవిశ్వాసం'పై లోక్‌సభలో వాడివేడిగా మొదలైన చర్చ

## ప్రధాని ప్రకటన చేయాలని విపక్షాల డిమాండ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై ప్రతిపక్షాలకూటమి ఇండియా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ వాడివేడిగా ప్రారంభం అయింది. మంగళవారం లోక్‌సభ కార్యకలాపాలు ప్రారంభించిన వెంటనే స్పీకర్ ఓంబిర్లా చర్చకు అనుమతించారు. అసోం ఎంపి గౌరవ్ గగోయ్ అవిశ్వాస తీర్మానంపై చర్చను ప్రారంభించారు. మణిపూర్‌లో 90 రోజులనుంచి యధేచ్ఛగా కొనసాగుతున్న హింస ప్రధానికి కనిపించలేదా, ప్రధాని మౌనం వీడి ప్రకటన చేయాలని ఆయన మౌనవ్రతం పాటించినందువల్లనే అవిశ్వాసం ప్రకటించాల్సి వచ్చిందని గగోయ్ పేర్కొన్నారు. గతంలో గుజరాత్‌లోని మత ఘర్షణల్లోకూడా ఆనాటిప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి స్వయంగా ప్రతినిధి బృందంతో గుజరాత్‌లో పర్యటించారని, 90 రోజులుగా మణిపూర్‌లో హింసజరుగుతున్నా ప్రధాని ఎందుకు పర్యటించలేదన్నారు. సరికదా కనీసం ఒక ≫2



## అగ్రిగోల్డు ఆస్తుల జప్తుపై హైకోర్టు

# తీర్పు రిజర్వు

**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:**అగ్రిగోల్డు ఆస్తుల జప్తు అంశంపై ఏపీ హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది.అగ్రిగోలుండండ ఆస్తుల్లో కొన్నింటిని ఈడీ జప్తు చేయడాన్ని సవాలు చేస్తూ ఆ సంస్థ యాజమాన్యం హైకోర్టులో రెండు పిటిషన్లును దాఖలు చేసింది. అగ్రిగోల్డు సంస్థకు తాము రుణం ఇచ్చినందున ఆ ఆస్తులను వేలంవేసి విక్రయించుకునే హక్కు తమదేనని కొన్ని బ్యాంకులు పిటిషన్‌లు దాఖలు చేసాయి ఆస్తులను జప్తు చేస్తూ సీఐడీ, ఈడీలు వేర్వేరుగా ఇచ్చిన ఉత్తర్వులను బ్యాంకులు సవాలు చేసాయి. అగ్రిగోల్డుకు చెందిన కొన్ని ఆస్తులను బ్యాంక్ వేలం వేసిందని,తాను వేలంలో వాటిని కొనుగోలు చేసానని,వాటిని జప్తుచేయడానికి వీల్లేదని మరొకవ్యక్తి పిటిషన్ వేశారు. ≫2



పోలవరం ప్రాజెక్టును సందర్శించిన మంత్రి అంబటి రాంబాబు

# చంద్రబాబు వల్లే పోలవరం లేటు

## డయాఫ్రంవాల్ నిర్మాణంలో తొందరపాటు: మంత్రి అంబటి

2లో


చదువులను మరింత ప్రోత్సహిస్తూ..

వైఎస్సార్ కళ్యాణమస్తు



వైఎస్సార్ షాదీ తోఫా

దూరదృష్టితో..
వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫాలకు అర్హత సాధించాలంటే వధూవరులిద్దరికీ 10th క్లాస్ ఉత్తీర్ణత తప్పనిసరి.. తద్వారా తల్లిదండ్రులు తమ పిల్లలను కచ్చితంగా పదో తరగతి చదివించేలా దోహదం..

...దీంతో పాటు
పెళ్లి నాటికి అమ్మాయి వయస్సు 18 ఏళ్లు, అబ్బాయి వయస్సు 21 సంవత్సరాలు దాటి ఉండాలన్న నిబంధన వల్ల బాల్య వివాహాల నివారణతో పాటు వారు ఇంటర్ వరకు చదివేందుకు జగనన్న అమ్మ ఒడి సాయం ఉండడం, ఆ పై చదువులకు జగనన్న విద్యా దీవెన ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్, భోజన, వసతి ఖర్చులకు సైతం జగనన్న వసతి దీవెన ద్వారా లబ్ధి ఉండడంతో వారు ఉన్నత విద్యావంతులు, గ్రాడ్యుయేట్లు అవుతారన్న తపన, తాపత్రయంతో పనిచేస్తున్న జగనన్న ప్రభుత్వం..

శ్రీ. మేరుగు నాగార్జున,
సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు

ఏప్రిల్-జూన్, 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన
18,883 జంటలకు రూ.141.60 కోట్ల
ఆర్థిక సాయాన్ని నేడే బటన్ నొక్కి వధువుల తల్లుల ఖాతాల్లో జమ చేయనున్న
గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

పేద తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించి, వారి వివాహాన్ని గౌరవ ప్రదంగా జరిపించే తమ సామాజిక బాధ్యత నిర్వర్తించేందుకు అండగా నిలుస్తూ.. ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనార్టీలు, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లలకు "వైఎస్సార్ కళ్యాణమస్తు" ద్వారా, ముస్లిం మైనార్టీ వర్గాల ఆడపిల్లలకు "వైఎస్సార్ షాదీ తోఫా" ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

ఇప్పుడు అందిస్తున్న సాయంతో కలిపి గడిచిన 9 నెలల్లోనే వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా క్రింద 35,551 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ. 267.20 కోట్లు జమ చేసిన జగనన్న ప్రభుత్వం..

దూదేకుల, నూర్ బాషాల విజ్ఞప్తిని మన్నించి వారికి కూడా వైఎస్సార్ షాదీ తోఫా తో సమానంగా లబ్ధి రూ. 1,00,000 కు పెంచి అందిస్తున్న జగనన్న ప్రభుత్వం.. ఈ వర్గాలకు చెందిన అర్హులైన గత లబ్ధిదారులకు కూడా పెరిగిన ఈ పెంపు పథకం ప్రారంభం నుంచి బ్యాక్ డేట్‌తో వర్తింపు..

పూర్తి వివరాలు నవశకం బెనిఫిషియరీ మేనేజ్ మెంట్ పోర్టల్ https//gsws-nbm.ap.gov.in/ వెబ్ సైట్ లో పొందవచ్చు..

తేడా గమనించండి..!

| క్రమ సంఖ్య | కేటగిరీ | గత ప్రభుత్వం ఇస్తామన్న సాయం (రూ.లలో) | వైఎస్సార్ కళ్యాణమస్తు / వైఎస్సార్ షాదీ తోఫా క్రింద మనందరి ప్రభుత్వం అందిస్తున్న సాయం (రూ.లలో) |
|---|---|---|---|
| 1 | ఎస్.సి | 40,000 | 1,00,000 |
| 2 | ఎస్.సి (కులాంతర వివాహం) | 75,000 | 1,20,000 |
| 3 | ఎస్.టి | 50,000 | 1,00,000 |
| 4 | ఎస్.టి (కులాంతర వివాహం) | 75,000 | 1,20,000 |
| 5 | బి.సి | 35,000 | 50,000 |
| 6 | బి.సి (కులాంతర వివాహం) | 50,000 | 75,000 |
| 7 | మైనార్టీలు | 50,000 | 1,00,000 |
| 8 | విభిన్న ప్రతిభావంతులు | 1,00,000 | 1,50,000 |
| 9 | భవన, ఇతర నిర్మాణ కార్మికులు, | 20,000 | 40,000 |

"వైఎస్సార్ కళ్యాణమస్తు", "వైఎస్సార్ షాదీ తోఫా" లకు సంబంధించి సలహాలు, సూచనలు, ఫిర్యాదుల కొరకు
జగనన్నకు చెబుదాం
1902
టోల్ ఫ్రీ నంబర్

గమనిక : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి "వైఎస్సార్ కళ్యాణమస్తు", "వైఎస్సార్ షాదీ తోఫా" ఆర్థిక సాయాన్ని 9 ఆగష్టు, 2023 నాడు ఉదయం 11 గంటలకు సీఎం క్యాంపు కార్యాలయం నుండి బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు...

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



మంగళవారం పుదుచ్చేరి సమీపంలోని మురుగప్పాకంలో
హస్తకళలల ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న రాష్ట్రపతి ముర్ము, గవర్నర్ తమిళిసై

# రాష్ట్రంలో ప్రపంచస్థాయి విద్యావిధానాలు

≫ సానబడితే నూతన ఆవిష్కరణలను చేయగలిగే దిశలో ఉన్నారన్నారు. ఈ విషయంలో మన రాష్ట్ర యువత ముందంజన ఉంటుందన్నారు. వారిలోని ఇన్నోవేటివ్ క్యారెక్టరును వెలుగులోకి తీసుకుని వచ్చే విధంగా పాఠ్యంశాలు, కార్యచరణ ప్రణాళిక ఉండాలన్నారు. మనం అనుకున్నట్లు పాలిటెక్నికల్ కాలేజీలు ఎంప్లాయిమెంట్ ఓరియేంటేడ్‌గా ఉండాలంటే జాతీయంగాను, అంతర్జాతీయంగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవాలన్నారు. అందుకు అనుగుణంగా కొత్త కోర్సులను రూపొందించాలనా న్నరు. ఇవి స్థానిక అవసరాలకు అనుగుణంగా మార్పు చేసినవై ఉంటే మరింత మంచిదన్నారు. నైపుణ్యాలను మెరుగుపర్చడానికి ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో ఒక స్కిల్ డెవలెప్‌మెంట్ కళాశాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.. ఇది వరకే పాలిటెక్నిక్, ఇంజీనీరింగ్ వంటి కోర్సులను పూర్తి చేసిన వాళ్ళ ప్రతిభకు అక్కడ మరింత మెరుగులు పెడతారన్నారు. చిన్న, చిన్న పనులు నేర్పించడానికి కుడా కోర్సులు ప్రవేశపెడతారన్నారు. సామర్ద్యాన్ని పెంచే విధంగా ప్రతిపార్లమెంటు నియోజకవర్గంలో కెపాసిటి బిల్డింగ్ కాంప్లెక్స్‌ను తీసుకుని రావాలన్నారు. టీచర్లు నుంచి సచివాలయ ఉద్యోగుల వరకు అందరిలో నైపుణ్యాలను పెంచేందుకు అవి ఉపయోగపడతాయన్నారు. శిక్షణ కేంద్రాలుగా కుడా కాంప్లెక్సులు పనిచేస్తాయన్నారు. శిక్షణా కేంద్రాలుగాను కాంప్లెక్స్‌లు పనిచేసా_ యన్నారు. జిల్లాల్లో మంచి సదుపాయాలున్న కాలేజీలను, ఇతర ప్రభుత్వ శిక్షణ కేంద్రాలను ఈ కెపాసిటీ బిల్డింగ్ కోసం వాడుకునే అవకాశాలను పరిశీలించాలన్నారు. సామర్ద్యాన్ని పెంచడంలో ఐఐటీల భాగస్వామ్యాన్ని తీసుకోవాలన్నారు. జాతీయ. అంతర్జాతీయ ప్రమాణాలను అందుకునే దిశలో మనం విద్యా ప్రమాణాలను మెరుగుపర్చాలన్నారు, ఆ లక్ష్యంతోనే డిగ్రీ, బిటెక్ కోర్సుల్లో నిర్దేశిత వ్యవధిలో అప్రెంటీస్ విధానం ఉండే విధంగా పాఠ్యప్రణాళికలను తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ క్రమంలోనే ఆనర్స్ డిగ్రీలను అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు, కోర్సు ఎంపిక ఆప్షన్‌ను విద్యార్ధులకే ఇస్తున్నామన్నారు. విద్యార్ధి చదివేది ఏ కోర్సు అయినప్పటికి చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చిన వెంటనే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఎదురు వచ్చే విధంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. జాతీయ స్థాయిలో విద్యా విధానాలు అమలులోను, ప్రమాణాల్లోను ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రతి పేద విద్యార్థి చదువుకోవాలన్నారు. అందుకోసమే జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతిదీవెన కార్యక్రమాలను అమలులోకి తీసుకుని వచ్చామన్నారు. ఇవన్ని విద్యార్ధులు విద్యా, ఉపాధి, ఉద్యోగవకాశాలు కల్పించేందుకు వీలుగా చెప్పారు. ఇవన్ని మంచి ఫలితాలను ఇచ్చే దిశగా సాగాలన్నారు.

ఈ విద్యాసంవత్సరంలో క్లాసులు ప్రారంభం తీసుకుంటున్న చర్యల గురించి అధికారులు సీఎం జగన్‌కు వివరిం చారు. ప్రైవేటు విశ్వవిద్యాలయాలపై అధికారులు పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరించాలని అధికా రులను సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో కచ్చితమైన ప్రమాణాలుండాలన్నారు.

# నదికోత నివారణకు రూ. 150కోట్లు

≫అధికారులు ముఖ్యమంత్రి మంత్రులు చుట్టూ తిరిగే వారని నేడు అధికారులు బాధితులకు చేరువగా ఉండి వారికి సహాయ సహకారాలు అందించేందుకు సచివాలయ వ్యవస్థను తీసుకు వచ్చామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో మార్పులు చేపట్టామన్నారు. విపత్తులు సంభవించి నప్పుడు ప్రజలను ఆదుకోవడానికి కలెక్టర్లకు ముందుగానే ఇవ్వాల్సిన సొమ్మును అందించడం జరిగిందన్నారు. నష్టాలు అంచనా వేయడం బాధితులను ఆదుకోవడం నష్టాలు అంచనా వేయడానికి జిల్లా కలెక్టర్లకు పది రోజులు సమయం ఇచ్చామని ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా సాయం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. తాను స్వయంగా వచ్చి వరద బాధితులను కలుస్తానని చెప్పాను ఆవిధంగానే ప్రతీ ఒక్క బాధితుడికి సాయం అందిందా లేదని అడిగి తెల్సుకుంటున్నానన్నారు. బాధితులకు సాయం అందించే విషయంలో వెనకడుగు వేయకూడదని తక్కువ నష్టం జరిగిన వారికి కూడా పదివేలు ఇవ్వాలని కలెక్టర్‌ను ఆదేశించినట్లు సిఎం తెలిపారు. ప్రతీ గ్రామంలో విలేజ్ క్లినిక్ ఏర్పాటు చేసి నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. పంట నష్టంకు సంబంధించి రైతు పేరు విస్తీర్ణం పంట నష్టం వివరాలు ఆర్బికే కేంద్రాల్లో పొందుపర్చడం జరుగుతుందని ఎవరు పేరైనా లేకపోతే ఆర్‌బికే కేంద్రంలో ఫిర్యాదు చేయాలన్నారు. ముఖ్యమంత్రి వెంట మంత్రులు జోగి రమేష్, పినిపే విశ్వరూప్, తానేటి వనిత, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, ఎంపి చింతా అనురాధ, ఎమ్మెల్యేలు పొన్నాడ సతీష్‌కుమార్, కొండేటి చిట్టిబాబు, కలెక్టర్ హిమాన్స్ శుక్ల, ఎస్పి శ్రీధర్లతో పాటు వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబు వల్లే పోలవరం లేటు

**పోలవరం ఆగస్టు 8, ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టుకు సంకుస్థాపన చేసి పనులు మొదలు పెట్టింది దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిఅని ప్రాజెక్టుని తన తనయుడు రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పూర్తిచేసి జాతికి అంకితం చేస్తారని జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం పోలవరం ప్రాజెక్టు పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పై చంద్రబాబు నాయుడు అసత్యాలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ప్రాజెక్టు వాస్తవాలు ప్రజలకు తెలియజేయాల్సిన భాద్యత తమపై ఉందన్నారు. ఎగువ, దిగువ కాపర్ డ్యాం, అప్రోచ్ ఛానల్ స్పిల్ ఛానల్ స్పిల్ వే పూర్తి చేయకుండా నది నీరు మళ్లించకుండా డయాఫ్రమ్ వాల్ నిర్మించడమే చంద్రబాబు నాయుడు చేసిన చారిత్రాత్మకమైన తప్పిదమని దీని కారణంగానే 2019-20 లలో వచ్చిన వరదల కారణంగా డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్నదన్నారు. చంద్రబాబు నాయుడు నిను తాను ఎప్పటి నుండో తన ప్రశ్నలకు సమాధానం చెప్పమని అడుగుతున్నానన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్మించవలసిన జాతీయ ప్రాజెక్టు ను తాను నిర్మిస్తానని ఎందుకు ఒప్పుకున్నారని 2018లో పూర్తిచేసి జాతికి ఎందుకు పూర్తి చేయలేక పోయారని ప్రశ్నించారు. 2016వ సంవత్సరంలో 2013-14 రేట్లు ప్రకారం నిర్మిస్తామని కేంద్రం ఎందుకు ఒప్పుకున్నారని అన్నారు. చంద్రబాబుకు వ్యవసాయం పై చిత్తశుద్ధి లేదని, ఎన్నికల ప్రచారం కోసమే ప్రాజెక్టుల వద్దకు పర్యటిస్తున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు కు 45.72 కాంటూర్ కె నిర్మిస్తామని 41.15 తగ్గిస్తామని ప్రచారం నిజం కాదన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో మూడు దశలు ఉంటాయని, మొదటి దశలో 41.15 కాంటూర్ వరుకు నిర్మించి నీటి నిల్వ చేసి పరిశీలిస్తామని, ఏమైనా సమస్యలు ఉంటే గుర్తిస్తామన్నారు. అనంతరం రెండవ దశలో కూడా అదేవిదంగా చూసి 45.72 కాంటూర్‌తో ప్రాజెక్టు నిర్మిస్తామన్నారు. పోలవరం ప్రాజెక్టు 194 టి.ఎం.సి నీటిని నిల్వ చేసే సామర్ధ్యం గల ప్రాజెక్టు అన్నారు. 56 లక్షల క్యూస్కెల వరద నీటిని తట్టుకుందన్నారు. ఇప్పటి వరుకు అత్యధికంగా 36లక్షల క్యూసెక్కుల వరద నీరు 2016 సంవత్సరంలో నమోదైదందన్నారు. 41.15 కాంటూర్ వరుకు 119 టి.ఎం.సి నీరు నిల్వ సామర్ధ్యం ఉంటుందన్నారు. 2017-18 సంవత్సరం రేట్లు ప్రకారం 55 వేల కోట్ల రూపాయలు ఖర్చువుతుందన్నారు. 41.15 కాంటూర్ వరుకు 20 వేల 946 కుటుంబాలకు నిరాశ్రయులవుతారని వారికి పునరావాసం కల్పించాలన్నారు. 45.72 కాంటూర్ కు మరో 16 వేల 642 కుటుంబాలకు నిరాశ్రయులవుతారని వారికి పునరావసం కల్పించాలన్నారు. ప్రాజెక్టు మొదటి దశలో 41.15 కాంటూర్ వరుకు నిర్మాణానికి 19 వేల కోట్లు ఖర్చువుతుందన్నారు. భూసేకరణ ఆర్ అండ్ఆర్ నిమిత్తం 7394కోట్ల రూ పాయలు ఖర్చు అవుతుందన్నారు. డయాఫ్రమ్ వాల్ నిర్మాణంలో చంద్రబాబు చేసిన తప్పిదం పోలవరం ప్రాజెక్టుకు శనిలా వెంటాడుతోందని అన్నారు. పోలవరం శాసన సభ్యులు తెల్లంబాల రాజు, ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్ అదిత్య ఈఎస్ సి నారాయణరెడ్డి, సిఇ సుధ కర్‌బాబు, యస్ ఈ నరసింహమూర్తి, పోలవరం ఎంపీపి సుంకర వెంకటరెడ్డి, జడ్పిటీసీ సభ్యురాలు కలుం హేమకుమారి, మండల కన్వీనర్ బుగ్గామురళీ కృష్ణ, శ్యామ్ కుమార్, కోరసిక శ్రీను ఉన్నారు.




మణిపూర్ హింసాకాండపట్ల నిరసనగా మంగళవారం న్యూఢిల్లీలోని
జంతర్‌మంతర్ వద్ద ప్రదర్శన జరిపిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలు

# జగన్‌ను మళ్లీ సిఎంను చేస్తాం

## అభ్యర్థుల విజయమే లక్ష్యం

## బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సీతంరాజు సుధాకర్



**విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త:** వైఎస్. జగన్మోహన్‌రెడ్డిని మళ్ళీ రెండవసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసేందుకు నా శాయశక్తుల పనిచేస్తానని వైసీపీ నాయకుడు బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సీతంరాజు సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా సీతంరాజు సుధాకర్ మంగళవారం మీడియాతో మాట్లాడుతూ విశాఖలోని ఏడు నియోజక వర్గాల అభ్యర్థుల విజయానికి, ముఖ్యంగా వాసుపల్లి గణేష్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించి వైసీపీ తరపున అసెంబ్లీకి పంపిస్తానని తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల్లో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సూచించిన అభ్యర్థుల గెలుపునకు శక్తివంచన లేకుండా శ్రమిస్తానని తెలిపారు. పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డి, పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కోలా గురువుల పర్యవేక్షణలో కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ వచ్చే ఎన్నికల్లో అఖండ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ఆదేశాలను పాటిస్తూ అందరినీ కలుపుకుంటూ క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టతకు కష్టపడతానని తెలిపారు.

# అమరావతి ఇళ్ల 'స్టే'పై సుప్రీంకు రాష్ట్ర ప్రభుత్వం

**విజయవాడ, ఆగస్టు8, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలోని సీఆర్డీపరిధిలోని ఆర్-5 జోన్‌లో ఇళ్ళ నిర్మాణంపై న్యాయపోరాటం చేయాలని నిర్ణయించిన వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.. హైకోర్టు ఇచ్చి స్టేపై సుప్రీం కోర్టు వెళ్ళింది,. హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీం కోర్టులో పిటిషన్ వేసింది. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన పిటిషన్‌కు సుప్రీంకోర్టు రిజిస్ట్రీ డైరీ నెంబరు కేటాయించింది. రాష్ట్ర ప్రభుత్వం పిటిషన్ వేస్తే వాదనలు వినాలనే రైతులు కోరారు. ఇప్పటికే రాజధాని రైతులు ఈ అంశంపై సుప్రీం కోర్టులో కేవియట్ దాఖలు చేసారు. ఆర్-5 జోన్‌లో గత నెలలో పేదలకు ఇచ్చిన ఇళ్ళ స్థలాల్లో గృహనిరా ్మణానికి సీఎం జగన్ శంకుస్థాపన చేసారు. ఈ పరిణామనంతరం రైతుల ఆర్-5 జోన్‌లో ఇళ్ళ నిర్మాణాన్ని సవాల్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో ఇటీవల హైకోర్టు త్రిసభ్య ధర్మానం ఇళ్ళ నిర్మాణాలు నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ స్టేపై సుప్రీం కోర్టును ఏపీ ప్రభుత్వం ఆశ్రయించింది,

# తీర్పు రిజర్వు

≫ ఆల్ ఇండియా అగ్రిగోల్డు కస్టమర్స్, ఏజెంట్ వెల్ఫేర్ అసోషియేషన్ మరో వ్యాజ్యం వేస్తూ, అగ్రిగోలుండండపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడా నికి ముందే కొన్ని ఆస్తులను తాము కొనుగోలు చేసామని, వాటిని ఈడీ అటాచ్ చేయడానికి వీల్లే_దని పేర్కొన్నారు, అగ్రిగోల్డు నుంచి కొనుగోలు చేసిన భూముల్లో నిర్మించుకున్న అపార్ట్‌మెంట్‌ను సైతం సీఐడీ జప్తు చేసిందని ఆరోపిస్తూ ఏలూరు ఫార్చున్ అపార్ట్‌మెంట్ ఓనర్స్ అసోషియేషన్ కోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషనల్నింటిపై ఆయా ఫిరా ్యదు తరుపు న్యాయవాదుల వాదన వింది. సీఐడీ తరపున ప్రభుత్వ ఏజీ వాదనను. ఈడీ తరపు న్యాయవాది వాదలను విన్నది, హైకోర్టు పర్యవేక్షణలో నిర్వహించిన అగ్రిగోల్డు ఆస్తుల వేలం ప్రక్రియలో పాల్గొని ప్రైవేటు వ్యక్తు లు కొన్న ఆస్తులను మీరెలా జప్తు చేస్తారని ఈడీని హైకోర్టు ప్రశ్నించింది. ఇది కోర్టు దిక్కరణ, న్యాయస్థాన ఉత్తర్వుల్లో జోక్యం కాదా అని వ్యాఖ్యానించింది., ఈడీ తీరు కొనుగోలు దారు లను ఇబ్బందులకు గురిచేయడమేనని పేర్కొంది. ఇరువైపుల వాదనలు ముగిడయంతో తీర్పును రిజర్వు చేస్తున్నట్లు న్యాయమూర్తి జస్టిస్ చీమ లపాటి రవి ఉత్తర్వులు జారీ చేసారు.

## SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:08/08/23

DAY - SINGAM SERIES Dr No:199
1st Prize Rs.100000/- 417222
2nd Prize Rs.7000/- 94575
3rd Prize Rs.3500/-
14346 41820 42144 43897 55454
57539 63031 67667 68353 94023
4th Prize Rs.200/-
1739 2403 2719 3702 3856 4877 4898
8050 9346 9385
5th Prize Rs.100/-
2615 2713 4536 4540 5105 5886 6160
7795 8740 9731
6th Prize Rs.50/-
0136 1467 2652 3735 5241 7185 9172
0257 1643 2687 3927 5268 7275 9312
0467 1735 2870 4040 5353 7445 9349
0668 1860 2939 4234 5368 7533 9398
0801 1903 2948 4264 5979 7557 9476
0882 2036 3027 4446 6128 7796 9490
0932 2082 3095 4509 6296 7805 9560
0958 2084 3285 4598 6331 7830 9700
1101 2102 3286 4851 6386 8406 9722
1139 2159 3345 4934 6653 8456 9788
1162 2184 3469 5046 6920 8485
1252 2329 3539 5065 6950 8564
1336 2440 3616 5124 7031 8836
1373 2601 3623 5164 7084 8960
1381 2618 3720 5191 7135 9082

DAY - KUIL SERIES Dr No:199
1st Prize Rs.100000/- 523764
2nd Prize Rs.7000/- 95644
3rd Prize Rs.3500/-
02269 02451 02779 04925 44371
61275 65737 81888 87411 92279
4th Prize Rs.200/-
0373 3236 3792 4370 4557 7236 7945
8137 8277 8725
5th Prize Rs.100/-
0399 1180 1495 4744 7105 7625 8302
9471 9486 9752
6th Prize Rs.50/-
0036 1847 2853 5083 5844 7485 9297
0084 1948 3014 5093 6183 7632 9331
0191 1949 3156 5321 6307 7734 9373
0248 1983 3227 5324 6389 7835 9382
0294 2066 3253 5347 6747 7846 9446
0315 2169 3635 5390 6778 7916 9555
0557 2188 3970 5431 6994 8099 9611
0860 2283 4112 5442 7101 8318 9732
0892 2309 4259 5476 7126 8423 9745
1013 2323 4390 5517 7148 8483 9962
1192 2351 4497 5709 7295 8937
1628 2494 4521 5741 7306 8976
1677 2685 4555 5765 7352 9051
1726 2718 4965 5816 7357 9055
1766 2840 5049 5825 7362 9216

## ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:08/08/23

DAY - ROSA SERIES Dr No:199
1st Prize Rs.100000/- 319692
2nd Prize Rs.7000/- 22896
3rd Prize Rs.3500/-
03681 14234 17983 23481 29191
43990 44412 57315 80552 81099
4th Prize Rs.200/-
0172 4090 4556 5089 5876 6434 7091
7299 7780 7965
5th Prize Rs.100/-
1855 2898 5279 5396 6028 6329 7088
8301 9385 9957
6th Prize Rs.50/-
0050 1426 2755 4271 5533 7625 9158
0145 1540 2927 4439 5935 7636 9205
0194 1615 2936 4564 5949 7772 9308
0271 1868 2977 4669 6106 7784 9358
0273 1872 2978 4705 6227 7826 9422
0435 1925 3072 4860 6466 7898 9521
0460 1934 3082 4879 6601 7914 9784
0484 1954 3323 4931 6621 7990 9895
0650 1971 3572 4952 6636 8484 9926
0738 2040 3786 4976 6749 8651 9936
0799 2116 3803 5023 6917 8690
0836 2334 3884 5051 6977 8744
0877 2372 4108 5185 7062 8891
0998 2621 4195 5298 7320 8963
1046 2623 4256 5424 7536 8985

DAY - DEAR SERIES Dr No:199
1st Prize Rs.100000/- 126253
2nd Prize Rs.7000/- 10969
3rd Prize Rs.3500/-
00473 07334 21601 39305 55427
58145 71489 72629 76448 96732
4th Prize Rs.200/-
0102 0940 1780 2589 5429 6429 7044
9295 9466 9567
5th Prize Rs.100/-
0158 1076 1140 3930 4688 6416 7506
7875 8994 9357
6th Prize Rs.50/-
0318 1958 3364 4582 6265 7724 9260
0573 2039 3534 4774 6269 7736 9355
0650 2134 3541 4998 6525 7752 9393
0657 2142 3666 5017 6615 7830 9456
0789 2401 3948 5034 6694 7966 9490
0851 2407 4000 5039 6797 8169 9612
0879 2500 4138 5150 7104 8243 9631
1049 2578 4253 5689 7268 8314 9714
1135 2656 4286 5696 7301 8378 9885
1148 2747 4366 5709 7321 8408 9923
1173 2850 4374 5858 7370 8776
1239 3043 4452 5888 7535 8777
1564 3072 4454 5891 7587 8910
1565 3266 4476 6050 7608 9209
1908 3343 4484 6229 7658 9247

## THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:08/08/23

DAY - THANGAM SERIES Dr No:199
1st Prize Rs.100000/- 358326
2nd Prize Rs.7000/- 44198
3rd Prize Rs.3500/-
00119 04975 09689 13817 21253
22346 24964 39011 42996 82696
4th Prize Rs.200/-
0139 2761 5178 5373 5523 5998 6187
7787 8369 9765
5th Prize Rs.100/-
0017 2152 3286 5496 6065 7072 7087
8308 8383 9512
6th Prize Rs.50/-
0131 1291 2429 4483 5768 7634 9181
0238 1320 2611 4489 6313 7733 9197
0422 1375 2692 4524 6581 7749 9207
0428 1496 2724 4711 6661 7978 9360
0444 1578 2815 4829 6877 8429 9394
0661 1603 3087 4886 6922 8472 9430
0741 1774 3136 5085 6938 8498 9439
0818 1877 3290 5277 7057 8516 9611
0965 1941 3303 5378 7206 8825 9805
0973 1945 3388 5407 7326 8940 9906
1034 2055 3899 5453 7444 8953
1084 2058 4111 5486 7550 8973
1121 2220 4170 5612 7554 9049
1171 2261 4325 5634 7569 9054
1268 2348 4334 5760 7603 9155

DAY - VAIRAM SERIES Dr No:58
1st Prize Rs.50000/- 728685
2nd Prize Rs.7000/- 91117
3rd Prize Rs.3500/-
00138 12859 15528 33117 40371
44824 61118 75641 77423 88986
4th Prize Rs.200/-
0704 0810 4150 4339 4850 6535 7089
8346 8362 9837
5th Prize Rs.100/-
0139 1524 2778 3718 4276 5464 5498
7169 8506 9866
6th Prize Rs.50/-
0003 1464 2771 4153 5945 7999 9329
0109 1537 2787 4309 5972 8081 9371
0281 1625 2908 4524 6031 8126 9467
0594 1639 3021 4527 6260 8174 9642
0672 1699 3109 4796 6717 8238 9646
0802 1708 3162 4834 6729 8338 9705
0943 1768 3323 4851 6752 8373 9725
1003 1775 3448 5090 6782 8470 9846
1104 1855 3480 5311 7036 8597 9900
1195 1881 3618 5348 7098 8664 9913
1325 2044 3662 5550 7214 8841
1355 2235 3783 5565 7455 8883
1391 2379 3826 5611 7551 8907
1395 2614 4045 5736 7565 9244
1396 2722 4052 5762 7803 9303

## NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:08/08/23

DAY - NALLANERAM SERIES Dr No:199
1st Prize Rs.50000/- 427275
2nd Prize Rs.7000/- 46359
3rd Prize Rs.3500/-
04721 06149 20139 40809 56579
57240 66100 67127 84364 98845
4th Prize Rs.200/-
0245 2726 4425 4541 6649 6870 7753
8185 9552 9813
5th Prize Rs.100/-
0712 1292 1871 2993 3321 3925 4680
5590 6540 6618
6th Prize Rs.50/-
0045 1446 2960 4715 6355 7852 9040
0047 1452 3024 4761 6652 7927 9109
0052 1465 3202 4875 6968 7937 9151
0073 1508 3258 5059 7037 8128 9365
0128 1591 3284 5107 7192 8169 9461
0372 1890 3800 5465 7255 8273 9489
0443 1937 3884 5494 7352 8315 9533
0502 1943 3899 5510 7356 8401 9663
0521 2008 4009 5636 7391 8404 9675
0606 2120 4307 5641 7417 8528 9685
0682 2238 4436 5736 7520 8581
0896 2442 4480 5958 7554 8744
1249 2471 4611 6103 7565 8819
1394 2768 4612 6208 7700 8859
1432 2838 4639 6336 7791 9011

DAY - MANI SERIES Dr No:58
1st Prize Rs.50000/- 396426
2nd Prize Rs.7000/- 83168
3rd Prize Rs.3500/-
28029 38531 50193 63864 69047
70064 71227 74798 84915 91066
4th Prize Rs.200/-
0035 0833 3215 3924 6933 7501 8724
9271 9992 9999
5th Prize Rs.100/-
2676 3034 4714 4729 4924 7043 7546
8781 8801 9312
6th Prize Rs.50/-
0091 1445 2196 4519 6416 7739 9049
0098 1471 2234 4650 6602 7849 9079
0152 1472 2269 4789 6608 7910 9423
0177 1551 2506 4856 6796 8018 9508
0221 1559 2819 5114 6807 8081 9573
0281 1606 3599 5257 6853 8253 9593
0510 1659 3660 5286 6893 8271 9789
0702 1680 3668 5351 6964 8289 9801
0778 1737 3840 5361 7022 8314 9861
0782 1837 4097 5619 7062 8386 9979
0798 1867 4158 5726 7131 8640
0888 1909 4272 5900 7303 8666
0913 1999 4278 6047 7316 8836
1293 2027 4368 6057 7436 8880
1391 2060 4501 6287 7595 8894

## KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:08/08/23

DAY - KUMARAN SERIES Dr No:199
1st Prize Rs.50000/- 132137
2nd Prize Rs.7000/- 48448
3rd Prize Rs.3500/-
04228 31949 33933 36679 37556
42679 46627 67639 76538 86875
4th Prize Rs.200/-
0286 0423 1879 3161 4361 4970 5237
6078 8822 9269
5th Prize Rs.100/-
0843 0915 1294 3294 3465 4964 5137
6041 6703 8621
6th Prize Rs.50/-
0009 1034 2908 4554 5923 8015 9534
0550 1046 2967 4601 5996 8188 9555
0596 1081 3015 4741 6256 8404 9611
0617 1169 3084 4760 6471 8421 9695
0620 1358 3565 4939 6483 8619 9723
0673 1369 3615 5082 6597 8631 9761
0805 1548 3900 5255 6612 8645 9796
0819 1813 4042 5328 6651 8837 9852
0822 2334 4175 5404 6842 8915 9874
0832 2404 4267 5497 6847 8931 9877
0865 2476 4431 5608 6907 9105
0875 2498 4442 5619 7159 9218
0890 2629 4459 5737 7580 9243
0981 2724 4512 5826 7638 9336
0989 2738 4516 5846 7967 9340

DAY - VISHNU SERIES Dr No:199
1st Prize Rs.50000/- 253235
2nd Prize Rs.7000/- 68359
3rd Prize Rs.3500/-
02911 10687 35161 40734 48519
57603 69272 71654 80261 81349
4th Prize Rs.200/-
0162 4709 5038 5252 5652 5851 6007
6906 8131 8167
5th Prize Rs.100/-
1031 1919 3229 4353 5592 5666 5768
6537 7051 8405
6th Prize Rs.50/-
0273 1689 3250 4151 6287 7745 9057
0293 1696 3275 4400 6299 8011 9061
0332 1807 3319 4454 6637 8019 9324
0334 1896 3374 4496 6667 8142 9354
0396 1904 3524 4780 6685 8176 9588
0431 1971 3525 4962 6757 8241 9624
0820 2020 3612 5174 7105 8524 9731
0983 2038 3658 5250 7119 8601 9761
1201 2301 3693 5409 7330 8635 9846
1286 2411 3735 5509 7349 8771 9877
1370 2419 3859 5543 7421 8788
1432 2986 3877 5598 7451 8821
1451 3002 3983 5762 7559 8935
1513 3091 4088 5949 7586 9013
1630 3185 4110 6011 7606 9027

## SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:08/08/23

SWARNALAXMI SERIES Dr No:199
1st Prize Rs.50000/- 564613
2nd Prize Rs.7000/- 97726
3rd Prize Rs.3500/-
18238 18925 29490 31394 42155
53209 53843 64340 75432 86314
4th Prize Rs.200/-
0001 1936 2161 2180 4589 6500 7464
7947 8320 8866
5th Prize Rs.100/-
1362 2474 2774 3635 4590 6059 6698
8063 9099 9613
6th Prize Rs.50/-
0024 0838 2307 3765 5058 8134 9236
0106 0967 2379 3787 5156 8140 9258
0129 0973 2479 3798 5632 8183 9296
0151 1149 2511 3857 5661 8349 9393
0263 1177 2688 3879 5777 8577 9531
0277 1467 2740 4080 5791 8648 9642
0295 1661 2800 4490 5945 8681 9696
0376 1673 3033 4569 5968 8747 9766
0442 1701 3168 4674 6504 8768 9889
0471 1772 3301 4707 7402 8927 9983
0591 1787 3378 4754 7424 8977
0637 1799 3387 4791 7440 9098
0647 2089 3594 4906 7668 9123
0687 2177 3601 4964 7876 9205
0815 2269 3634 5039 8069 9212

DAY - LION SERIES Dr No:58
1st Prize Rs.50000/- 139542
2nd Prize Rs.7000/- 41986
3rd Prize Rs.3500/-
17320 28638 39865 41598 52542
63353 74593 85313 85833 96818
4th Prize Rs.200/-
1073 1134 2533 2845 3957 5874 7921
8085 9190 9687
5th Prize Rs.100/-
0341 1601 3689 3780 5509 6135 6270
8249 9818 9910
6th Prize Rs.50/-
0228 1297 2759 4382 6093 7530 9033
0326 1542 3024 4592 6105 7632 9082
0439 1803 3049 4639 6223 7659 9304
0586 1938 3067 4691 6272 7670 9343
0617 1999 3196 4731 6297 7767 9348
0639 2224 3299 5211 6303 7837 9451
0689 2312 3550 5412 6307 7880 9586
0826 2470 3580 5507 6337 8049 9603
0864 2478 3609 5510 6346 8137 9622
0973 2512 3660 5519 6614 8403 9856
1024 2585 4043 5586 6840 8420
1033 2701 4089 5879 6891 8468
1092 2704 4098 5927 7210 8596
1144 2720 4188 5946 7235 8858
1236 2739 4236 5975 7260 9020

# మణిపూర్‌పై మోడీ ఎందుకీ మౌనం?

≫ ప్రకటన కూడా చేయలేదని కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం మణిపూర్‌ను రెండుగా చీల్చిందని, ఒకటి కొండల్లోను, మరొకటి లోయల్లో ఉన్న మణిపూర్‌గా మార్చేసిందన్నారు. ఇది ఆప్రాంతానికే కాదు దేశానికే ప్రమాదమని గగోయ్‌పేర్కొన్నారు. విద్వేషం అనేది ఇపుడు ఓటుబ్యాంకు రాజకీయాలకు ఆయుధంగా మారిందని వీటినిప్రోత్సహించడం ప్రమాదమన్నారు. ఎన్సీపీ నాయకురాలు సుప్రియా సూలే మాట్లాడుతూ ఇంతటి విధ్వసం జరుగుతున్నా మణిపూర్‌ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌ను కేంద్రం వెనకేసుకువస్తోందని, ఆయనలో ఏం నచ్చిందో ఆయన్ను కాపాడుతూవస్తోందన్నారు. రెండు తెగలమధ్య విధ్వంసం కాదని, మణిపూర్‌ను తెగలసాకుతో రెండుగా చీల్చిందని దుయ్యబట్టారు. ప్రతిపక్షాల చర్చపై అధికారపక్షంనుంచి జార్ఖండ్ బిజెపి ఎంపి నిషికాంత్ దూబే జోక్యంచేసుకుంటూ అవిశ్వాసంపై రాహుల్‌ప్రసంగించాల్సి ఉండగా ఆయన స్థానంలో గగోయ్‌పేరు ఎందుకు చేర్చాల్సి వచ్చిందనిప్రశ్నించారు. ఇండియా కూటమి పూర్తిపేరుప్రతిపక్ష సభ్యుల్లో ఎక్కువమందికే తెలియదని వారిలో వారికే అవగాహన లేదని, ఇపుడు వారు అవిశ్వాసం ప్రకటించడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. అభివృద్ధిచేస్తున్నందుకా ప్రధానిపై అవిశ్వాసం ప్రకటించారని ఆయన ఘాటుగా స్పందించారు. ప్రతిపక్షసభ్యుల్లో గౌరవ్‌గగోయ్, సుప్రియా సూలేలు మాట్లాడారు. అధికారపక్షంనుంచి నిషికాంత్ దూబే తొలిరోజున విపక్ష కూటమి విమర్శలకు కౌంటర్ వచ్చారు. చర్చకు తాము సిద్ధమేనని విపక్షమే పారిపోతోందన్నారు. పార్లమెంటరీవ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి మాట్లాడుతూ రాహుల్ పేరును తొలగించడంతోనే ప్రతిపక్షాలకు భయంపుడుతోందని తెలుస్తోందని ఎద్దేవా చేసారు.

# ఎంపీల సంతకాల ఫోర్జరీ ఆరోపణలు..

## వివాదంలో రాఘవ చద్దా!

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** తమ సంతకాలు ఫోర్జరీ చేశారంటూ ఎంపీల ఫిర్యాదుతో ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ చద్దా చుట్టూ వివాదం నడుస్తోంది. ఢిల్లీ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపాలన్న ప్రతిపాదన విషయంలో చద్దా, ఐదుగురు ఎంపీల సంతకాలను ఫోర్జరీ చేశారన్నది ఆ ఆరోపణల సారాంశం. అయితే వాటిని ఆప్ ఖండించింది. నిబంధనల ప్రకారం, ఒక బిల్లును సెలక్ట్ కమిటీకి పంపించాలని ప్రతిపాదిస్తే, ఎలాంటి సంతకాలు అవసరం లేదని గుర్తు చేసింది. ఒకవేళ ఆ కమిటీలో భాగం కావాలంటే సదరు సభ్యుని సమ్మతి మాత్రం అవసరమని ఆప్ వర్గాలు వెల్లడించాయి. ప్రతిపాదనకు అసలు సంతకాలే అవసరం లేనప్పుడు ఇక ఫోర్జరీకి తావెక్కడ' అని పేర్కొన్నాయి. అనుమతి లేకుండా తమ పేర్లను ఢిల్లీ బిల్లు ప్రతిపాదిత సెలక్ట్ కమిటీలో చేర్చారని రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్‌కు ఎంపీలు ఫిర్యాదు చేయడంతో ఈ వివాదం మొదలైంది.

# లంచాలకోసం మంత్రి ఒత్తిళ్లు

## కర్ణాటకలో కలకలం సృష్టించిన అధికారుల లేఖ

**బెంగళూరు, ఆగస్టు 8:** కర్ణాటకలో ఇటీవలే పాలన చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు బయటకు వచ్చాయి. ఏకంగా ఆరాష్ట్ర మంత్రే లంచం కోసం అధికారులను వేధిస్తున్నట్లు ఆరోపణలు రావడం గమనార్హం. ఈ వ్యవహారంపై కొందరున్నతాధికారులు గవర్నర్‌కే ఫిర్యాదుచేస్తూ లేఖ రాయడం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కలవరపాటుకు గురిచేసింది. అయితే ఆలేఖ నకిలీదని పేర్కొన్నప్రభుత్వం సదరు మంత్రిపై వచ్చిన ఆరోపణలు, లేఖ వ్యవహారంపై సిఐడి దర్యాప్తుచేయాలని ఆదేశించింది. వ్యవసాయశాఖ జాయింట్‌డైరెక్టర్ల ద్వారా తనకు ప్రతినెలా తలా ఎనిమిది లక్షలు లంచం ఇవ్వాలని ఆశాఖ ఉద్యోగులపై మంత్రి చెలువరాయస్వామి ఒత్తిడితెస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై మాండ్యా జిల్లావ్యవసాయ శాఖకు చెందిన ఏడుగురు అసిస్టెంట్ డైరెక్టర్లు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్‌కు రాసినట్లు ఉన్నలేఖ సోషల్‌మీడియాలోవైరల్ అయింది. ఇలాంటి అవినీతి సాంప్రదాయాన్ని నియంత్రించకుంటే తమ కుటుంబాలతో కలిసి ఆత్మహత్యలకు పాల్పడతామని బాధితులుహెచ్చరించారు. ఆలేఖను చీఫ్‌సెక్రటరీ వందితాశర్మకు పంపించిన గవర్నర్ గహ్లోత్ దర్యాప్తుజరిపి చర్యలు తీసుకోవాలని సూచించినట్లు వినవచ్చింది. ఈ లేఖపై స్పందించిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అదినకిలీదని పేర్కొన్నారు. బిజెపి వారి మిత్రపక్షం జెడిఎస్‌ను ఉద్దేశిస్తూ అవే సృష్టించాయని ఆరోపించారు. అయినా కూడా మంత్రిపై వచ్చిన ఆరోపణల కేసులను సిఐడికి అప్పగిస్తున్నట్లు సిఎంఒ వెల్లడించింది. అంతకుముందు ఇదే విషయమై మాట్లాడిన సిద్దరామయ్య ఆ లేఖ నకిలీదని అటువంటి లేఖను ఏ అధికారి రాయలేదని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ చెప్పారన్నారు. అటు వ్యవహారంపై బిజెపి, జెడి ఎస్‌తో పాటు ఆమ్ ఆద్మీపార్టీలు మండిపడ్డాయి. ఒకవేళ అదినకిలీదైతే గవర్నర్ ఎందుకు స్పదిస్తా రనిప్రశ్నించాయి. ఇలా అవినీతి ఆరోపణలు వచ్చిన మంత్రిని సిఎం వెనకేసుకురావడం దారుణమని పేర్కొన్నారు.

# రుద్రప్రయాగ్‌లో కుప్పకూలిన మూడంతస్తుల హోటల్

**రుద్రప్రయాగ్(ఉత్తరాఖండ్), ఆగస్టు 8:** ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్‌లో మంగళవారం ఉదయం మూడంతస్తుల హోటల్ కుప్పకూలింది. కూలడానికి ముందే ఆ హోటల్‌లో నివసిస్తున్నవారిని ఖాళీచేయించినట్లు తెలిసింది. జిల్లా ఉపద్రవ నివారణ సంస్థ అధికారి నందన్‌సింగ రాజ్‌వర్ మాట్లాడుతూ రామ్‌పూర్‌లో విరిగిపడిన కొండచరియల కారణంగా మూడంతస్తుల హోటల్ కూలిపోయిందని చెప్పారు. రుద్రప్రయాగ్ కేదార్‌నాథ్‌రోడ్డులో ఇభవనం ఉందన్నారు. తమ సిబ్బంది వెంటనే ఆప్రాంతానికి వెళ్లి శిథిలాలను తొలగిస్తున్నారన్నారు.

## వారం - వర్జ్యం

**9-8-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి ఆశ్లేష
అష్టమి ఉ.08-13; భరణి ఉ.06-40
వర్జ్యం రా.06-41 ల 08-17
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** వృథా సంచారం చేస్తారు. అదనపు ఆదాయ మార్గాలకై అన్వేషిస్తారు.

**వృషభం:** వ్యాపారులకు లాభాలుంటాయి. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**మిథునం:** ధర్మ రక్షణకై పాటు పడతారు. ఉద్యోగులకు ఉన్నత పదవి లభిస్తుంది.

**కర్కాటకం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**సింహం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.

**కన్య:** ధైర్యంతో సమస్యలను అధిగమిస్తారు. సాహస యాత్రలు చేస్తారు.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఆర్థికంగా బాగుంటుంది. ప్రముఖులను సందర్శిస్తారు.

**వృశ్చికం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**ధనస్సు:** ధార్మిక కార్యక్రమాలు చేస్తారు. వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది.

**మకరం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. దూర ప్రాంత ప్రయాణం చేస్తారు.

**కుంభం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తవుతాయి.

**మీనం:** అన్ని వ్యవహారాల్లో విజయం. కుటుంబ సమస్యలు తీరుతాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఈ యేడాది ఏడుకొండలదేవుడికి రెండు బ్రహ్మోత్సవాలు

## సెప్టెంబర్ 17నుంచి సాలకట్ల, అక్టోబర్ 14నుంచి నవరాత్రి బ్రహ్మోత్సవాలు



**తిరుమల,ఆగస్టు 8 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి అత్యంత వైభవంగా జరిగే సాంవత్సరిక ఉత్సవాల్లో ప్రత్యేకంగా తొమ్మిది రోజులుపాటు ఉదయం, రాత్రి వాహనసేవలతో అంగరంగవైభవంగా జరిగే "బ్రహ్మోత్సవాలు" ప్రధానం. కరోనా వైరస్ పూర్తిగా నిర్వీర్యం అయిన తరువాత ఈ ఏడాది అధికమాసం రావడంతో రెండుసార్లు బ్రహ్మోత్సవాలు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించనుంది. సాధారణంగా సెప్టెంబర్‌మాసంలో జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు, అక్టోబర్‌లో జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాలు రెండువారాల తేడాతో జరిపించేలా ముహూర్తం ఖరారుచేస్తారు. భారతదేశంలోనే మరే ఆలయంలోనూ జరగని విధంగా ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలేశుని ఆలయంలో అంగరంగవైభవంగా జరిగే "బ్రహ్మోత్సవాలు"కు దేశవిదేశాల నుండి లక్షలాదిమంది భక్తులు నలుమూలల నుంచి తండోపతండాలుగా తరలివస్తారు. ఇష్టదైవమ్ వాహనసేవలను వీక్షించి పునీతులవుతారు. తొమ్మిదిరోజులు రోజుకు రెండు వాహనాలపై ఎంతో ముగ్ధమనోహరంగా, సర్వాలంకారభూషితుడై శ్రీవేంకటేశ్వరుని ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్పస్వామివారు ఒక్కో వాహనంపై ఒక్కో విశిష్టతతో ఊరేగి భక్తులను కటాక్షించడం ప్రత్యేకత. శ్రీవారి భక్తులకు ఈ ఏడాది అధికమాసం కావడంతో రెండుదఫాలు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 17వతేదీ నుంచి 26వరకు ,తిరిగి అక్టోబర్ 14నుండి 23వతేదీ వరకు కన్నులపండువగా బ్రహ్మాండనాయకుడి బ్రహ్మోత్సవాలకు తేదీలు ఖరారుచేశారు. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిదిరోజులు శ్రీవేంకటేశ్వర స్వామి ఎంతో ఆనందంతో, ప్రసన్నంగా వుంటారని, తనను సేవించ వచ్చిన భక్తులను చిరుదరహాసంతో కటాక్షిస్తారని అర్చకస్వాముల వాక్కు. వాహనసేవల్లో పాల్గొన్న భక్తులకు స్వామివారు కోరిన వరాలను ప్రసాదిస్తారనేది ఐతిహ్యం. ఉదయం పూట వాహనసేవలు 8గంటలకే మొదలవుతాయి. రాత్రి వేళ వాహనసేవలు 7గంటలకు ఆరంభవుతాయి. వార్షిక బ్రహ్మోత్సవాలకు సెప్టెంబర్ 17వతేదీ ఆదివారం సాయంత్రం అంకురార్పణం, 18న సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవ ఘట్టానికి శ్రీకారంపడుతుంది. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణం, ధ్వజావరోహణం ఉండవు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేస్తారు. సామాన్యభక్తులకు ఎక్కువగా దర్శనసమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు ఉండవు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సారథ్యంలో దేవదేవుని బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.

# మానవత్వం చాటిన సిఎం జగన్

## ముగ్గురి ఆరోగ్య భద్రతకు హామీ: కలెక్టర్ మాధవీలత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,ఆగస్టు 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి జిల్లాలో పర్యటన సందర్భంగా పలువురు బాధితుల ఆవేదనను విని స్పందించి అక్కడికక్కడే వారికి ఆర్థిక సహాయం అందిస్తూ వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తూ ఆదేశాలు ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ మాధవీలత పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటన





అనంతరం బాధిత కుటుంబాలకు కలెక్టర్ , శాసనసభ్యులు తలారి వెంకట్రావు చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత వివరాలు తెలియజేస్తూ, కొవ్వూరు మండలం సీతపేటకు చెందిన నాగలక్ష్మి, గోవింద్ దంపతుల కుమార్తె లక్ష్మీ రేణుక బైలేటర్ల్ నాడ్యులర్ వ్యాధి (ఊపిరితిత్తుల సమస్య)తో బాధపడుతున్నట్లు తెలియజేసి, తమ పాప వైద్య ఖర్చులు భరించే స్థితిలో లేమని, తమ కుమార్తెకు వైద్య కోసం అభ్యర్థించారన్నారు. స్పందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తక్షణ ఆర్థిక సహాయంగా లక్ష రూపాయలు అందించి పాపకు మెరుగైన వైద్య చికిత్స చేయించాలని ఆదేశించడం జరిగిందని, ఆ మేరకు లక్ష్మీ రేణుక తల్లి నాగమణికు లక్ష రూపాయల చెక్కును అందించినట్లు కలెక్టర్ తెలిపారు. తదుపరి వైద్య చికిత్సల కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. గోపాలపురం భీమోలుకి చెందిన జి.నాగలక్ష్మి తన అర్జిలో వారి భర్త రోజూ వారి కూలీ పనులు చేసుకుని కుటుంబాన్ని పోషించడం జరుగుతోందని, తమ 5ఏళ్ల బాబు గుబ్బాలయ్య తలసేమియా వ్యాధితో బాధపడుతున్నట్లు ఎంపి మార్గాని భరత్‌రామ్, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు చొరవతో సిఎం దృష్టికి తీసుకుని రావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాపకు తక్షణ సహాయం నిమిత్తం లక్ష రూపాయలు మంజూరు చేసి , తదుపరి బాబుకు మెరుగైన వైద్యం అందించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారని మాధవీలత తెలిపారు. సిఎం ఆదేశాల మేరకు పాప తక్షణ ఆర్థిక సహాయంగా లక్ష రూపాయలు చెక్కును అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ మాధవీలత పేర్కొన్నారు. తమ పిల్లల వైద్య సేవలు నిమిత్తం ముఖ్యమంత్రి స్వయంగా స్పందించి రెండు గంటల్లో ఇచ్చిన హామీకి ముందస్తు భరోసాగా లక్ష రూపాయలు చొప్పున చెక్కువ ఇవ్వడం పట్ల ఆ పిల్లల తల్లిదండ్రులకు ఎనలేని గుండె ధైర్యం ఇచ్చినందుకు వైఎస్ జగన్మోహనరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలు తనను విశ్వసించడం లేదని చంద్రబాబుకు తెలుసు: సజ్జల



**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు తనను విశ్వసించడం లేదనే విషయం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలుసనని ఏపీ ప్రభుత్వ సలహాదారు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. జనంలో తానులేనన్న విషయం గ్రహించినందు వల్లనే చంద్రబాబు పొత్తుల కోసం వెంపర్లాడుతున్నారన్నారు. పార్టీకి ఊపిరి పోయడం కోసం చంద్రబాబు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారన్నారు. ప్రాజెక్టు విషయంలో తప్పుడు ప్రచారంచేస్తున్నారు. ప్రజలను రెచ్చగొట్టి అరాచకాలు,అశాంతి సృష్టిస్తున్నారన్నారు. ఆయన దత్తపుత్రుడి పుంగనూరు అల్లరు, చంద్రబాబు రెచ్చగొట్టిన విషయం తెలియదా? వైకాంగ్రెస్ పార్టీపై లేనిపోని విషప్రచారాలకు దిగి అడ్డంగా దొరికిపోయి అభాసు పాలవుతున్నాడన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విపక్షనేత అనుచిత విధానాలపై విరుచుకుని పడ్డారు. 2019లో ఘోరంగా ఓటమిపాలై వెంటిలేటరు మీదకు తెలుగుదేశం పార్టీ చేరుకుం దన్నారు. ఈ మూడేళ్లలో ప్రతి ఎన్నికలోను తెలుగుదేశం పార్టీ ఘోరా పరాజయాన్ని చవిచూసిందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు నిద్రలో సైతం తామే మళ్లీ అధికారంలోకి వస్తామని కలవరింతులు పలు కుతున్నారన్నారు. ఆనేతలకు, కార్యకర్తల్లో నిరాశను తొలిగించడానికి చంద్రబాబు సెల్ఫ్ హిప్నాటిజం చేసుకుంటు న్నారన్నారు. కాకమ్మకథలు, పుక్కిటి పురాణాలతో భ్రమ కలిగించవచ్చు కాని ఫలితం ఉండదన్నారు. ఎన్నికల తరువాత పిల్లి మొగ్గలో ఏ మాత్రం తేడా రాలేదన్నారు. తనని తిప్పికొట్టి నాలుగేళ్లయిందన్నారు. ఆ విషయం ఆయనకు గుర్తుకు రావడం లేదన్నారు. ఎన్నికల్లో గెలవడానికి ఊతకర్ర కోసం చూస్తున్నారు. నాయకుడు ఎలా ఉండాలో జగన్ కార్యాచరణలో చూపిస్తున్నారన్నారు.

# చిరంజీవి హుందా తనం కోల్పోయి మాట్లాడటం ఆశ్చర్యమే: మాజీ మంత్రి పేర్నినాని

## కేంద్రమంత్రిగా ఉన్నప్పడు విభజన హామీలు అమలు చేయించలేదే?

## 14 యేళ్లు ముఖ్యమంత్రిగా చంద్రబాబు సీమకు ఏం చేసారు?



**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** చలన చిత్రనటుడు, మాజీ కేంద్రమంత్రి చిరంజీవి కొణిదెల హుందాతనాన్ని కొల్పోయి మాట్లాడటం ఆశ్చర్యమన్పించిందని మాజీ మంత్రి,ఎంఎల్ఏ పేర్ని వెంకట్రామయ్య(నాని) వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చిరంజీవి అంటే వ్యక్తిగతంగా తాను అభిమానినన్నారు. హైదరాబాద్ ఫిల్మ్‌నగర్ నుంచి ఏపీ సచివాలయానికి ఎంతదూరమో, ఏపీ సచివాలయం నుంచి ఫిల్మ్‌నగర్‌కి అంతే దూరమన్నారు. సినిమాగా, రాజకీయాన్ని రాజకీయంగా చూడాలన్నారు. చింజీవి,జూనియర్ ఎన్టీఆర్,మహేష్,రాంచరణ్ మీద ఏ రాజకీయపార్టీ అయినా మాట్లాడిందా? వారి రెమ్యునరేషన్ గురించి ఎవరైనా అడిగారా? అన్నారు. ఒక రాజకీయ నేత మీద అనవసరంగా పాత్ర సృష్టించి వివాదం చేసిందెవరు? ఒకరు దాడి చేస్తే ఎదుటివారు కూడా ఎదురు దాడి చేస్తారన్నారు. సినిమా మాదిరిగా హీరో విలన్ని కొడుతుంటే చూస్తూ కూర్చున్నట్లు కూర్చోరు, రాజకీయాల్లో ఒకరు గోకితే ఎదుటివారు గోకుతారన్నారు. ఇలాంటివి ఎదుర్కోక తప్పదన్నారు. రాష్ట్ర విభజన పమయంలో చిరంజీవి ఏ పార్టీలో ఉన్నారన్నారు. చిరంజీవి కేంద్రమంత్రిగా ఉన్నప్పుడే ఏపీ ప్రత్యేక హోదా హామీ వచ్చింది. రాష్ట్రానికి అన్యాయం జరిగిపోతే అప్పుడ చిరంజీవి ఎందుకు మాట్లాడలేదన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వ హయాంలోను కొంత కాలం ఎంపీగా ఉన్నారు కదా విభజన సమస్యలు గుర్తుకు రాలేదా ,వస్తే ఎందుకు ప్రస్తావించలేదన్నారు. చిరంజీవి అంటే తామందరికి గౌరవం ఉందన్నారు. ఆయన అనసరపు మాటలు మాట్లాడటం మంచిది కాదన్నారు. రౌడీయి జంతోను, ప్రజలను రెచ్చగొట్టి చంద్రబాబు రాజకీయాల్లోకి రాలేదన్నారు. పుంగనూరు ఘటనలో ప్రథమ ముద్దాయి చంద్రబాబేనన్నారు. రాయలసీమకు నీళ్ళు తెస్తున్నానని,కష్టపడుతున్నాననే చంద్రబాబు 14ఏళ్ళు సీఎంగా ఉండి ఏమీ చేసాడన్నారు. ఆయన భాషలోనే చెప్పాలంటే, అప్పటి నుండి ఏంపీకావ్ అని ప్రశ్నించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సొంతవూరు ఎమ్మెల్యేగా,మంత్రిగా ఉన్నారన్నారు. ఆయ దమ్మున్న మగాడు, ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నాడు, మరి చంద్రగిరిలో టీడీపీ గెలవక ఎన్నాళ్ళయిందని ప్రశ్నించారు.

# ఇఏపిసెట్ ఆప్షన్ల ఎంపికకు 14 వరకు పొడిగింపు

## కన్వీనర్ చదలవాడ నాగరాణి

**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఈఏపిసెట్ అడ్మిషన్ల ప్రక్రియలో ఆప్షన్ల ఎంపికకు గడువు పొడిగించినట్లు సాంకేతిక విద్యాశాఖ కమీషనర్, ప్రవేశాలు కన్వీనర్ చదలవాడనాగరాణి తెలిపారు. విద్యార్థులు విస్తృత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ నెల7న ఈ ప్రక్రియ ముగిసింది. విద్యార్థుల విజ్ఞప్తి,వారికి పూర్తి స్థాయి ప్రయోజనాలను కల్పించేందుకు నిర్ణయం తీసుకున్నారు.

# సిఎం ఇచ్చిన హామీని నెరవేర్చాలంటూ గళమెత్తిన విఆర్ఎలు

## సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద అర్థనగ్న ప్రదర్శన




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,ఆగస్టు 8, ప్రభాతవార్త:** ప్రతిపక్ష నాయకుడి హోదాలో వైఎస్ జగన్మోహనరెడ్డి విఆర్ఏల ఆందోళనకు హాజరై తమ ప్రభుత్వంలో విఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా చేస్తానని, పిఆర్సిని విఆర్ఏలకు అమలు చేస్తానని, ప్రమోషన్లు ఇస్తానని వాగ్దానం చేసి నేడు ముఖ్యమంత్రిగా జగన్ ఇచ్చిన మాటను తప్పి మడమ తిప్పారని సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరాం అన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం, సిఐటియు,విఆర్ఏ సంఘం జిల్లా అధ్యక్షులు వీరభద్రం, కార్యదర్శి ఎం.సత్యనారాయణ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక కలెక్టరేట్ వద్ద రెండోరోజు అర్థనగ్న ప్రదర్శనతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల నాయకులు భాస్కరావు మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయాల్లో వీఆర్ఏల చేత గొడ్డు చాకిరీ చేయించుకుంటున్నారని, సమయం పాలన లేకుండా 24 గంటలు పనులు చేయిస్తున్నారన్నారు. వేతనాలు పెంచాలని అడిగిన సందర్భంలో మీరు పార్ట్ టైం వర్కర్లని, మీకు పిఆర్సి వర్తించదని రెండు నాలుకల ధోరణితో ప్రభుత్వ అధికారులు, జగన్మోహనరెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పక్కనున్న తెలంగాణా రాష్ట్రంలో విఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ 10వ తరగతి వారికి ఆఫీస్ సబార్డినేటర్ స్కెల్, ఇంటర్ చదివిన వారిని రికార్డ్ అసిస్టెంట్స్ స్కెల్, డిగ్రీ చదివిన విఆర్ఏలను జూనియర్ అసిస్టెంట్ స్కెల్ వేతనాలు చెల్లిస్తుంటే, జగన్ ప్రభుత్వం విఆర్ఏలను కనీసం పట్టించు కోవడం లేదని ఆరోపించారు. విఆర్ఏలు తమ డిమాండ్ల సాధన కోసం అలుపెరుగని పోరాటాలు చేసి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్, త్రినాథ్, రామకృష్ణ, నాగేశ్వరరావు, రవి, విఆర్ఏలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# యాళీవాహనంపై కుమారస్వామి దర్శనం



**శ్రీకాళహస్తి,ఆగస్టు 8 ప్రభా తవార్త:** శ్రీకాళహస్తీశ్వరాల యంలోని చెంగల్వరాయ స్వామి ఆలయంలోనూ అనుబంధంగా ఉన్న విజ్ఞాన గిరిపై వెల సిన సుబ్రమణ్యం స్వామి ఆలయంలో ఆడికృత్తిక మహోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. ప్రతి రోజూ రెండు వాహనాలపై స్వామి అమ్మవార్ల దర్శనం భాగ్యం స్థానిక ప్రజలతో పాటు దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కల్గుతుంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం బంగారు యాళీ వాహనంపై వల్లిదేవ సేన సమేత సుబ్రమణ్యం స్వామి దివ్యదర్శనం ఇచ్చారు. అలంకార మండపంలో స్వామి అమ్మవార్లను అలంకార గురుకుల్ చక్కగా ముస్తాబు చేసారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికెసాగర్‌బాబు,హారతులిచ్చి ఊరేగింపునకు శ్రీకారం చుట్టారు. ఆలయంలో ఊరేగింపు జరిపిన తరువాత శివయ్యగోపురం, రాజగోపురం నుంచి వాహనాల మండపం వద్దకు చేర్చారు. ఇక్కడ బంగారు యాళీ వాహనంపై ప్రతిష్ఠించి గ్రామోత్సవానికి తరలించారు. టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరాజు,ఆలయ సిబ్బంది వెంట రాగా ఉత్సవం నాలుగుమాఢవీదులు,బాబూఅగ్రహారం మీదుగా ఉత్సవం సాగింది.

# తిరుచానూరులో క్యూకాంప్లెక్స్ యోచన సమంజసం కాదు

## అమ్మవారి దర్శనానికి టైమ్‌స్లాట్ విధానం ప్రవేశపెట్టాలి

## మాజీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి

**తిరుమల,ఆగస్టు 8ప్రభాత వార్తపతినిధి:** సాక్షాత్తు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పట్టపురాణి పద్మావతిఅమ్మవారు కొలువైన తిరుచానూరులో తిరు మల వైకుంఠం క్యూకాంప్లెక్స్ తరహాలో క్యూకాంప్లెక్స్ నిర్మిం చాలని టిటిడి పాలకమండలి నిర్ణయించడం సమంజసం కాదని బిజెపి రాష్ట్ర అధికారప్రతినిధి, టిటిడి మాజీబోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి అన్నారు. దాదాపు 23.5కోట్ల రూపాయలతో క్యూకాంప్లెక్స్ నిర్మించి భక్తులకు ఇబ్బందులు పెట్టడం కంటే టైమ్‌స్లాట్ టోకెన్లు ప్రవేశపెట్టి భక్తులకు దర్శనం చేయిస్తే ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. భక్తుల కానుకల నిధులు వృథాచేయడంకంటే భక్తుల కోసం మరిన్ని సౌకర్యాలు పెంపుదల చేస్తే మంచిదన్నారు.

# సులభదర్శనంపై ఆలోచన చేయాలి

## టిటిడి నూతన బోర్డుకు పయ్యావుల కేశవ్ హితవు



**తిరుమల,ఆగస్టు 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు సులభదర్శనం కల్పించడంపై ఏర్పాటుకానున్న నూతన పాలకమండలి ఆలోచన చేయాలని టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ సూచించారు. సామాన్య భక్తులకు కొండపై అవసరమైన సౌకర్యాలు పెంచడంపై దృష్టి సారించాలని కోరారు. భక్తులపై భారం మోపేలా ఏదేని ధరల పెంపుదల వంటి నిర్ణయాలు తీసుకున్నా వ్యతిరేకించాలని, సామాన్యభక్తుడు కోరుకున్నపుడు వేంకటేశ్వర స్వామిని సులభతరంగా దర్శించుకునేలా ఏర్పాట్లు చేయాలని హితవు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం నూతన పాలకమండలి కొలువుదీరనున్న సమయంలో భక్తుల అభిప్రాయాలు, సూచనలు కూడా తీసుకుని ఆదిశగా పరిపాలన చేస్తే దేవుని పట్ల మరింత విశ్వాసం, దర్శనార్థం మరింతమంది భక్తులకు సులభంగా స్వామివారిని వీక్షించే భాగ్యం కల్పించేందుకు వీలవుతుందన్నారు. ఇదివరకు ఉన్న పాలకమండళ్ళు సామాన్య భక్తులకు కొంతవరకు సౌకర్యాలు కల్పించినా, రానున్న నూతన పాలకమండలి పూర్తిగా సులభంగా భక్తులు దేవుని దర్శనం చేసుకునేలా ప్రణాళికలు అమలుచేయాల్సి ఉందని సూచించారు. మంగళవారం ఉదయం కుటుంబంతో కలిసి తిరుమలకు వచ్చిన పయ్యావుల కేశవ్ ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆలయంలోనికి చేరుకున్నారు. స్వామివారిని దర్శనం చేసుకుని కానుకలు సమర్పించారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# దేవుని సేవకు టిటిడి బోర్డులో సభ్యత్వానికి ఆశావహుల క్యూ!

## పాతబోర్డులో కొందరికి మళ్లీ అవకాశం!?

**తిరుమల,ఆగస్టు 8ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయ పాలన వ్యవహారాలు పర్యవేక్షించడంతోబాటు భక్తులకు సౌకర్యాలు కల్పన విషయంగా నియామకమయ్యే తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలిలో సభ్యత్వం కోసం ఆశావహులు క్యూకడుతున్నారు. ఇప్పటికే నూతనంగా ఏర్పాటుకానున్న బోర్డులో సభ్యులుగా నియమాకమయ్యేందుకు తమతమ స్థాయిలో రాష్ట్రప్రభుత్వంపై, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, తాజాగా నియమితులైన ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డితో మంతనాలు చేస్తున్నా రనేది సమాచారం. ఇప్పటికే ఈ నూతన పాలకమండలిలో సభ్యులు ఎంతమంది ఉంటారనేది ఇప్పటికీ స్పష్టత లేకపోయినా గత బోర్డులో ఉన్న 35మందిలో నలుగురైదుగురికి మళ్ళీ అవకాశం లభిస్తుందనే వార్తలు ఉన్నాయి. అయితే గతంలో 2006-2008 మధ్యకాలంలో టిటిడి పాలకమండలి ఛైర్మన్‌గా భూమన కరుణా కర్‌రెడ్డి ఎంతో హుందాగా పనిచేశారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పన చేపట్టారు. త్వరగా దేవుని దర్శనం చేసుకునేందుకు శీఘ్రదర్శనం పేరుతో 100 రూపాయలు సెల్లార్ దర్శనం టిక్కెట్‌ను 300 రూపాయలకు పెంచి అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ దర్శన టిక్కెట్లును పారదర్శకంగా భక్తులకు అందేలా చూశారు. ఆ తరువాత ఏర్పాటైన పలు టిటిడి ధర్మకర్తలమండలి సభ్యులు తమతమ బ్రాండ్ ఉండాలనే నెపంతో దర్శనాలు,సేవా టిక్కెట్లు, లడ్డూ ప్రసాదాలు, వడ ధరలు పెంచారు. ఏకంగా భక్తులకు అందించే లడ్డూప్రసాదాలను కూడా మార్పుచేసి అన్ని రకాల దర్శనాల భక్తులకు ఒక లడ్డూను ఉచితంగా అందించే విధానం అమలుచేస్తున్నారు. ప్రస్తుతం తిరుపతి ఎమ్మెల్యేగా ఉన్న భూమన కరుణాకర్‌రెడ్డికి టిటిడి ఛైర్మన్ పదవి అప్పగించారు. దీంతో స్థానికకోటాలో తుడ ఛైర్మన్ హోదాలో టిటిడి బోర్డులో ఎక్స్‌అఫిషియోసభ్యుడుగా డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి అవకాశం వుంది. ఆ తరువాత ఈ సారి నూతన బోర్డులో 16గానీ 18మంది వరకు సభ్యులు ఉండే సూచనలు కనిపిస్తున్నాయి. మొత్తంమీద గురువారం (రేపు) ఉదయం టిటిడి బోర్డు ఛైర్మన్‌గా భూమన కరుణాకర్‌రెడ్డి ఒక్కరే ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆ తరువాత ముఖ్యమంత్రిని కలిసి పూర్తిస్థాయి పాలకమండలి ఏర్పాటుకు కసరత్తుచేస్తారనేది పార్టీ వర్గాలు కూడా చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో గత పాలకమండలిలో (ప్రస్తుతం పదవీకాలం



ముగిసింది)ప్రత్యేక ఆహ్వానితులుగా నియమితులైన 50 మంది సభ్యుల వ్యవహారం తాజాగా న్యాయస్థానంలో వాద నకు వచ్చింది. ఈ కేసు 11వతేదీకి విచారణ జరగనుంది. మరీ ముగిసిన బోర్డులో ప్రత్యేక ఆహ్వానితులు పిటిషన్ పై న్యాయస్థానం ఎలాంటి తీర్పువెలువరిస్తుందనేది అందరిలోనూ ఉత్కంఠగా మారింది. ఇప్పటికే ప్రత్యేక ఆహ్వానితుల నియామకంపై చట్టం అంగీకరించకుండా వారిని పాలకమండలి సమావేశంలో చర్చ,తీర్మానాలకు దూరం చేసిన విషయం విదితమే.

# ఒక్క భక్తుడు కూడా అసంతృప్తి చెందరాదు!: ఇఓ వికె సాగర్‌బాబు



నారదపుష్కరిణిలో ఆడికృత్తిక ఉత్సవ ఏర్పాట్లు పర్యవేక్షిస్తు ఇఓ సాగర్‌బాబు, ఆలయ ఛైర్మన్ తదితరులు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 8 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆలయంలో జరుగుతున్న ఆడికృత్తిక మహోత్సవాల్లో శుక్రవారం ఆలయానికి మొక్కులు తీర్చుకోవటానికి వచ్చే భక్తులు ఒక్కరు కూడా తమకు దర్శనం బాగా జరగలేదనే అసంతృప్తి లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు తన సిబ్బందికి సూచించారు. ఆడికృత్తిక సందర్భంగా విధుల నిర్వహణకు నియమించిన సిబ్బందితో ఆలయం వద్ద చర్చించారు. కొత్తగా శ్రీశైలం నుంచి వచ్చిన సిబ్బందికి బాధ్యతలను అప్పగించారు. స్థానికంగా ఉత్సవాల్లో అనుభవం ఉన్న లక్ష్మయ్య పర్యవేక్షణలో ఏర్పాట్లు చేపట్టారు. ఇక్కడి ఉత్సవాల పర్యవేక్షణకు ఇఇ గంగయ్య, డిఇఇ మురళీధర్‌రెడ్డి, శానిటరీని రఘునాథ్‌రెడ్డిని నియమించారు. ఆలయం వద్ద పూర్తి బాధ్యతను ఎసి మల్లికార్జున్ ప్రసాద్‌ను నియమించారు. ఆయనకు సహాయ కులుగా సూపరింటెండెంట్‌లు టి.హిమబిందు, వెంకటరమణమ్మ, ఎఇఇ రాజేశ్వ రిని ప్రసాదాల వితరణకు మునిరెడ్డిని అక్కడ పనిచేసే సిబ్బందికి భోజనాలు అం దించుటకు దామోదరాన్ని అప్పగించారు. ఇఇ గంగయ్యకు సహాయంగా శోభా రాణిని నియమించారు. ఈ సందర్భంగా ఇఓ వికెసాగర్‌బాబు అర్బన్ సిఐ అంజూ యాదవ్‌తో 'ట్రాఫిక్‌కు సంబంధించి' సమీక్షించారు. ధర్మరాజుల ఉత్సవాల్లో అగ్నిగుండం రోజు ఎలా బందోబస్తును నిర్వహించామో అలాగే నిర్వహిస్తామని ఎక్కడా భక్తులకు ఇబ్బంది లేకుండా సుదర్శనం, సత్వర దర్శనం కోసం ఏర్పాట్లు చేపట్టామని సిఐ అన్నారు. ట్రాఫిక్ ఏర్పాట్లకు సంబంధించి సిఐ అంజూయాదవ్ దేవస్థానం అధికారులతో సమీక్షించారు.

# సినీ పరిశ్రమ ఒక పిచ్చుకని చిరంజీవి అభిప్రాయమా?: మంత్రి బొత్స

**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** సినీ పరి శ్రమ ఒక పిచ్చుక అనేది చిరంజీవి అభిప్రాయమా? ఆ విషయాన్ని ఆయన నమ్మారా!. అంగీకరిస్తున్నారా? చిరం జీవిచెప్పాలని మంత్రి బొత్స సత్యనారాయణ ప్రశ్నిం చారు. చిరంజీవి నటించిన చిత్రం "వాల్తేరు వీరయ్య" ఈ సినిమా కొన్ని థియేటర్లలో 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మాట్లాడిన చిరంజీవి తాజా రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు స్పందించారు,విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఏపీలో సంక్షేమ పథకాలు అందరికి అందుతున్నాయన్నారు. చిరంజీవి ఎందుకు వ్యాఖ్యలు చేసారో చెప్పాలన్నారు. మేం వారాహి యాత్రను అడ్డుకోమన్నారు. యాత్రల పేరుతో చట్టాలను చేతుల్లోకి తీసుకుంటే మాత్రం ఊరుకోం అన్నారు. ప్రజా స్వామ్యంలో యాత్రలు ఎవరైనా చేసుకోవచ్చునన్నారు. విశాఖలో పవన వారాహిపై యాత్రపై దేశమంతా చర్చ జరుగుతుందంటున్నారు. చంద్ర బాబు పుంగనూరు యా త్ర మాది రిగా విధ్వంసం చేయాలని చూస్తున్నారా? అని బొత్స సత్యనారా యణ ప్రశ్నించారు, చంద్రబాబు. పవన్‌లు ఎటువంటి రెచ్చగొట్టే ప్రసంగాలు చేసినా, అబ ద్ధాలు చెప్పినా ప్రజలు నమ్మే స్థితి లేదన్నారు. ప్రజలు సీఎం జగన్‌ను నమ్మరానన్నారు. వారు తిరిగి,తిరిగి సీఎంగా జగన్‌నే ఎన్నుకుంటారన్నారు.


**CSB Bank** — **PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 16th August 2023 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 07-08-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | RAJAM | B PURNIMA | 4523609 | 1 | 131208.02 | 29.91 |
| 2 | RAJAM | BAEERI VIJAYA LAXMI | 7636073 | 1 | 535376.51 | 122.5 |
| 3 | RAJAM | BHUMAA SURESH | 4549677 | 1 | 44222.88 | 10.5 |
| 4 | RAJAM | GEDALA NARAYANA RAO | 4443202 | 1 | 79501.81 | 19.82 |
| 5 | RAJAM | JANGAM KIRAN KUMAR | 4328346 | 1 | 105958.3 | 29.11 |
| 6 | RAJAM | JAVANA BALARAM | 4593366 | 1 | 101710.1 | 31 |
| 7 | RAJAM | KALLEPALLI VENKATA RAMANA | 4364567 | 1 | 106790.8 | 30 |
| 8 | RAJAM | MAJJI LAKSHMANA NAIDU | 4375032 | 1 | 15795.91 | 4.5 |
| 9 | RAJAM | MAMIDIPAKA GOVINDARAO | 4506845 | 1 | 102905.38 | 23.35 |
| 10 | RAJAM | MEESALA RAMAKRISHNA | 4389124 | 1 | 36217.41 | 9.16 |
| 11 | RAJAM | MUPPIDI ESWARA RAO | 4499943 | 1 | 39506.96 | 9.18 |
| 12 | RAJAM | NANDAMUDI VENKATESH | 4324018 | 1 | 158666.23 | 36.76 |
| 13 | RAJAM | PARISIREDDI MITHANA | 7659705 | 1 | 314755.8 | 86 |
| 14 | RAJAM | PUTCHALA SATISH | 4546372 | 3 | 228347.86 | 54.2 |
| 15 | RAJAM | RAO HARSHITHA | 7466671 | 1 | 108445.74 | 24.9 |
| 16 | RAJAM | ROUTHU NARAYANARAO | 4286475 | 1 | 25452.76 | 6 |
| 17 | RAJAM | SALADI RAJU | 4555708 | 1 | 125064.98 | 28.58 |
| 18 | RAJAM | SATHIVADA ASOK | 4364474 | 1 | 46286.11 | 11.26 |
| 19 | RAJAM | VANJARAPU SRIKANTH | 4557643 | 1 | 76621.67 | 17.56 |
| 20 | RAJAM | VARANASI GOVINDARAJU | 4435342 | 1 | 25468.9 | 6 |
| 21 | SRIKAKULAM | BANDI UDAYA BHASKARARAO | 7491911 | 1 | 300468.43 | 73.18 |
| 22 | SRIKAKULAM | BARATAM LAKSHMANA RAO | 4545767 | 1 | 101596.75 | 24.2 |
| 23 | SRIKAKULAM | GORLE SANTHOSH KUMAR | 4545673 | 1 | 178496.64 | 44.9 |
| 24 | SRIKAKULAM | KARAKAVALSA TIRUMALARAO | 4548627 | 1 | 218418.56 | 51.44 |
| 25 | SRIKAKULAM | KINJARAPU LALITHA KUMARI | 4559793 | 1 | 85894.91 | 26.39 |
| 26 | SRIKAKULAM | KUNA RAMESH KUMAR | 4496878 | 1 | 144842.88 | 34.5 |
| 27 | SRIKAKULAM | MALIPEDDI SRINIVASARAO | 7532482 | 1 | 45781.87 | 11.33 |
| 28 | SRIKAKULAM | MURAPAKA ANIL KUMAR | 4395831 | 1 | 34236.52 | 9 |
| 29 | SRIKAKULAM | PAKALA VINOD KUMAR | 4557271 | 1 | 39033.8 | 8.91 |
| 30 | SRIKAKULAM | PANKU SANTOSHI KUMARI | 7377711 | 1 | 62772.76 | 14.5 |
| 31 | SRIKAKULAM | PATTAPAGALA RAVALI | 7668244 | 1 | 1200070.05 | 353 |
| 32 | SRIKAKULAM | PITTA SANTOS KUMAR | 4549862 | 1 | 36189.44 | 9.6 |
| 33 | SRIKAKULAM | RAGOLU SRINIVASARAO | 4511989 | 2 | 240591.52 | 55.82 |
| 34 | SRIKAKULAM | SUVVARI RAMU | 7505472 | 1 | 110250.5 | 26.26 |
| 35 | SRIKAKULAM | SWETHA SINGH | 4381635 | 1 | 170315.06 | 39.6 |
| 36 | SOMPETA | BENDALAM SIVAPRASAD | 7595073 | 1 | 71318.76 | 17.1 |
| 37 | SOMPETA | KOVVURU RAMESH | 4558737 | 1 | 16590.06 | 3.8 |
| 38 | SOMPETA | KUNITHIRI ANASURYA | 4555329 | 1 | 98779.25 | 23.2 |
| 39 | SOMPETA | PANDIRI BHAVANI | 7535617 | 1 | 186897.85 | 43.3 |
| 40 | SOMPETA | PATNALA SYAMALARAO | 4558770 | 1 | 109303.74 | 26 |
| 41 | SOMPETA | VOONA MANOJKUMAR | 7525743 | 1 | 563173.15 | 130.1 |
| 42 | SOMPETA | VOONA VIJALAXMI | 4560308 | 1 | 192313.57 | 44 |
| 43 | AMADAVALASA | PAIDISETTI TEJESWARA RAO | 4553009 | 1 | 44657.73 | 10.55 |
| 44 | TEKKALI | GANDETI MURALI | 4557651 | 1 | 31367.36 | 9.1 |
| 45 | TEKKALI | PARAPATI ANIL | 4548778 | 1 | 43795.5 | 12 |
| 46 | TEKKALI | PONDARA SRINIVASARAO | 7674427 | 1 | 374173.9 | 101.9 |
| 47 | VIZIANAGARAM | BANGARU DIVAKAR | 4549834 | 1 | 104782.87 | 26.2 |
| 48 | VIZIANAGARAM | BENDI SRINUBABU | 7442035 | 2 | 106822.48 | 26.7 |
| 49 | VIZIANAGARAM | BUGATHA RAMANA | 7464578 | 1 | 96633.03 | 22.9 |
| 50 | VIZIANAGARAM | BUGUTHA POTHANNA | 4417786 | 2 | 394785.5 | 95.2 |
| 51 | VIZIANAGARAM | GORLA KEERTHI | 4379456 | 2 | 173624.5 | 45 |
| 52 | VIZIANAGARAM | GUNUPURU DEVI | 4540405 | 1 | 68528.53 | 18.1 |
| 53 | VIZIANAGARAM | KARANAM SATISH BABU | 7461617 | 1 | 318878.67 | 78.1 |
| 54 | VIZIANAGARAM | KORNANA GANGA RAJU | 4423156 | 1 | 37243.83 | 12.2 |
| 55 | VIZIANAGARAM | POTNURU BHASKARA RAO | 4547766 | 1 | 220349.09 | 55.5 |
| 56 | VIZIANAGARAM | POTNURU MADHAVI | 7460662 | 2 | 169921.12 | 46.8 |
| 57 | VIZIANAGARAM | SHEIK MANSOOR | 4549253 | 1 | 14981.73 | 4.1 |
| 58 | VIZIANAGARAM | TIRUMAREDDY BANGARU RAJU | 4546047 | 1 | 17488.25 | 4.7 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank

SRIKAKULAM | 9th August 2023

వార్త

మంచి అంశాలు సంక్షిప్తంగా ఉంటే, వాటి ప్రయోజనం రెట్టింపు అవుతుంది.

-గ్రేషియన్

## ఇక 'ఎర్రబస్సు' క్షేమమేనా?


ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే బిల్లు ఎట్టకేలకు మొన్న ఆదివారం అసెంబ్లీ ఆమోదం పొందింది. ఈ బిల్లుపై రాష్ట్ర గవర్నర్ సందేహాలు, అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో రెండు రోజులపాటు ఉత్కంఠ నెలకొన్నది. కార్మికులు ఆందోళనలతో రోడ్డెక్కారు. బిల్లుపై రెండుసార్లు గవర్నర్ పలు సందేహాలు వ్యక్తం చేయడం, రెండుసార్లు ప్రభుత్వం సమాధానాలు ఇచ్చింది. అధికారులతో సమగ్రంగా చర్చించిన తర్వాత గవర్నర్ పచ్చజెండా ఊపడంతో ఉభయసభలు ఆమోదించాయి. అయితే ఈ బిల్లుకు అనుమతిస్తూ గవర్నర్ పదిఅంశాలను ప్రతిపాదించారు. నష్టాల ఊబిలో కూరుకుపోతున్న రోడ్డు రవాణా సంస్థను బయటపడేసేందుకు ప్రభుత్వంలో కలపడమే ఏకైక మార్గమని ఎంతోకాలంగా డిమాండ్ ఉంది. ప్రభుత్వాధినేతలు కొంతకాలం ఈ డిమాండ్‌ను అంగీకరించక పోయినా చర్చలు, సమీక్షలు, తర్వాత ఎట్టకేలకు ఎన్నికలముందు ఆమోదం ముద్ర వేశారు. అయితే ప్రభుత్వంలో విలీనం చేసినా నష్టాలు తగ్గించేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది. నష్టాలు పెంచుకుంటూపోతే ఆ భారమంతా తిరిగి తిరిగి ప్రజలపై పడక తప్పదు. ఆర్టీసీకి సుదీర్ఘ చరిత్రఉంది. అనితర సాధ్యంగా ప్రయాణికులకు సేవలు అందిస్తున్నది. లక్షలాది కార్మికుల శ్రమ, ప్రజల ఆదరాభిమానాలు, దూరదృష్టి కలిగిన కొందరు అధికారులు, నేతలు చేపట్టిన చర్యలు మరికొందరి త్యాగనిరతితో అంచెలంచెలుగా ఎదిగిన ఆర్టీసీ నేడునష్టాల ఊబిలో ఎందుకు కొట్టుమిట్టాడుతున్నదో ఆలోచించాలి. రవాణా రంగంలోనే అద్వితీయ ప్రతిభను, అసమానసేవా నిరతిని కనబరిచి గిన్నీస్‌బుక్‌లో రికార్డు సాధించిన మన ఆర్టీసీ రాజకీయ గ్రహణాలతో నష్టాల ఊబిలో దిగబడిపోయిందనే వాదనలను కొట్టివేయలేం. స్వార్థం, స్వలాభాపేక్ష వీటన్నింటిని మించి కొందరు నాయకులు తీసుకున్న నిర్ణయాల ఫలితంగా ఆర్టీసీ పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. అధికారంలోకి రాగానే ఒక నిర్దిష్ట విధానం అంటూ లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడంతో అధికంగా ఆర్టీసీకి గడ్డుపరిస్థితులు దాపురించాయి. అప్పుల భారంతోపాటు పెరిగిపోతున్న వడ్డీలు, సిబ్బంది నెలవారీ జీతాలు చెల్లించలేని పరిస్థితులకు చేరుకున్నది. ఆర్టీసీ పరిస్థితి ఇలావుంటే మన రాష్ట్రంలోనే రోడ్లపై తిరుగుతున్న ప్రైవేట్‌బస్సుల పరిస్థితి మూడు పర్మిట్‌లు, ఆరు ట్రిప్పులుగా విరాజిల్లుతున్నది. 1936లో నిజాం రైల్వేలో రోడ్డురవాణా ఒక శాఖగా ఉండేది. 1950లో నిజాం రైల్వే భారత్ రైల్వేలో విలీనం కావడంతో 1951 అక్టోబరు 31 తేదీన ఏజెన్సీ పద్ధతిలో రోడ్డురవాణా ప్రత్యేకశాఖ ఏర్పడింది. 1958 జనవరి 11న పదహారు డిపోలు, 609 బస్సులు, ఐదువేల ఎనభైఒక్క కార్మికులతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రోడ్డు రవాణా సంస్థ అవతరించింది. అప్పటి నుంచి ప్రజాభిమానం చూరగొంటూ అంచెలంచెలుగా ఎదిగి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రోజూ నలభైఐదు లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించే స్థాయికి ఎదిగింది. అతిపెద్ద రవాణా సంస్థగా ప్రపంచంలోనే అగ్రస్థానం సంపాదించింది. ప్రతి ష్టాకరమైన అలాంటి సంస్థను నష్టాలఊబిలో నెట్టేందుకు కొందరు ఒక వ్యూహం ప్రకారం ప్రయత్నాలు చేశారనే ఆరోపణలను కొట్టివేయలేం. 2001లో ఇరవైనాలుగు రోజులపాటు కార్మికులు ఆర్టీసీని కాపాడుకునేందుకు ఏకంగా సమ్మెకే దిగారు. ప్రధానంగా ఎవరికి ఏ సమస్య వచ్చినా ఆందోళన చేపట్టడమే కాదు ఆర్టీసీ బస్సులపై ప్రతాపం చూపేవారు. ఈ నిరసనలతో ఆర్టీసీకి అప్పట్లో కోట్లాది రూపాయల నష్టం వాటిల్లింది. అన్నింటికంటే మించి మరికొందరు నాయకులు ప్రైవేట్ బస్సులను వారి బంధుమిత్రుల పేరుతోనూ, బినామీ పేర్లతోనూ పర్మిట్ల తోనే కాదు అసలు పర్మిట్లు లేకుండా నడుపుకోవడం ప్రారంభ మయింది. తెలుగుదేశం ప్రభుత్వకాలంలో అనంతపురం జిల్లాలో ఒకసారి ఆర్టీఐ అధికారులు అక్రమ వాహనాలను కట్టుదిట్టం చేయడంతో ఆర్టీసీకి రోజుకు పదిలక్షల రూపాయల ఆదాయం పెరిగింది. కానీ ఆనాడు అలాంటి అధికారులను ప్రశంసించాల్సింది పోయి మందలించారు. వారి ప్రైవేట్ మక్కువకు ఇదొక మచ్చుతునక. ఉమ్మడి రాష్ట్రంలో ప్రైవేట్ వాహనాల వల్ల యేటా వెయ్యి కోట్ల కుపైగా ఆర్టీసీ ఆదాయం కోల్పోతున్నదని అంచనా వేశారు. దీనికితోడు ఇష్టానుసారంగా ఇస్తున్న రాయితీలు సంస్థను కోలుకోనివ్వడం లేదు. ఇక రాజకీయ సభలకు, సమావేశాలకు ఆర్టీసీ బస్సులను వినియోగించుకుంటున్న రాజకీయ పార్టీలు చెల్లించాల్సిన బాకీలుకోట్లల్లో పేరుకుపోయి ఉన్నాయి. వీటన్నింటి కంటే మించి లాభాపేక్షకు అతీతంగా మారుమూల గ్రామాలకు బస్సులు నడుపుతున్న సర్వీసులే సంస్థకు గుదిబండగా మారాయి. ఇన్నిసేవలుతీసుకుంటూ ప్రైవేట్ కంటే ఆర్టీసీ దగ్గర రెట్టింపు పన్నులు వసూలు చేస్తున్నారు. భారత రైల్వేలకు, ప్రైవేట్‌రంగంలో నడుస్తున్న విమానాలకు కూడా రాయితీలతో ఇంధనాన్ని సరఫరా చేస్తున్న ప్రభుత్వం ఆర్టీసీ విషయంలో ఎందుకు వివక్ష చూపుతుందనేది కార్మిక వాదనలు పట్టించుకునేవారే లేకుండాపోయారు. మరోకపక్క ఆటోలు, జీపులు, సెవెన్ సీటర్లు వాహనాలువిచ్చలవిడిగా రోడ్లపైకి వచ్చాయి. లక్షల సంఖ్యలోకి ఆ వాహనాలు చేరుకోవడంతో ఛార్జీలు తక్కువ కావడంతో ప్రజలు వాటినేఆశ్రయిస్తున్నారు. ఫలితంగా ఆర్టీసీ ఆక్యూపెన్సీరేటు తగ్గిపోతున్నది. ఇలాంటి సమస్యలెన్నో ఆర్టీసీని నష్టాలఊబిలోకి నెడుతున్నాయి. ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనంచేయడం హర్షించదగ్గ పరిణామమే అయినా ఈ నష్టాల ఊబి నుంచి గట్టెక్కించకపోతే అది ప్రజల నెత్తిన మరింత భారం పడకతప్పదు.

మానవ జీవితంలో ఏదీ స్థిరమైనది కాదు. కనుక సంపద వచ్చినప్పుడు పొంగిపోవడం, బాధలలో కృంగిపోవడం తగదు.



సోక్రటీస్

మనిషి విలువ అతని మాటలనుబట్టి, చేతలను బట్టికాక, అతను జీవితంలో ఎలా మారుతున్నాడనే దాని మీదనే ఆధారపడి ఉంటుంది.



అరవింద ఘోష్

## ప్రజావాక్కు



### పటిష్టమైన చట్టాన్ని తీసుకురావాలి

హర్యానాలోని నూహ్ జిల్లాలో అర్ధరాత్రి చెలరేగిన మతోన్మాద చర్యలు దిగ్భ్రాంతికలిగిస్తున్నాయి. ఈకలహాలలో అయిదుగురు అమాయకులు మరణించడం బాధాకరం. విచిత్రం ఏమిటంటే ఈ శోభాయాత్ర ప్రతి యేటా జరిగేదే కానీ ఎప్పుడూ అసలు మత కలహాలకు దారి తీయలేదు. ఈ యేడాది కొందరు విద్వేషకారులు అక్కడ పనిగట్టుకుని మతబీజాలు నాటే పని ప్రయత్న పూర్వకంగా జరిగింది అన్న సమాచారం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తంకావాలి. మనసెక్యూలర్ దేశంలో అన్ని కులాలు, మతాల వారు సామరస్య ధోరణిలో హాయిగా కలిసి మెలిసి జీవిస్తున్న తరుణంలోకొందరు చేపడుతున్న ఇటువంటి సమాజ వ్యతిరేక కార్యకలాపాలపై కేంద్రప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేయాలి. ఇంతకుముందు అదేరాష్ట్రంలో జైపూర్ నుంచి ముంబై వెళ్తున్న రైలులో ఒక రైల్వే భద్రతా జవాను నడుస్తున్న రైలులోనే తనపై అధికారాన్ని కాల్చి చంపిన సంఘటన కూడా ప్రజలను భయభ్రాంతులను చేస్తోంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### కల్తీని నియంత్రించాలి

తెలుగు రాష్ట్రాల్లో ఆహారపదార్థాల కల్తీవిపరీతంగా పెరిగిపోతూ ఉన్నది. ముఖ్యంగా హోటల్స్, బేకరీలు, ఫ్రై సెంటర్స్‌లో ఎక్కువగా కల్తీ పదార్థాలు విక్రయిస్తున్నారు. ఆహార పదార్థాల్లో రుచికోసం రంగులు కలపడం, మసాలాలు అధికంగా వాడటం వల్ల అవి తిన్నవారికి జీర్ణావస్థలో మార్పులు వచ్చి జీర్ణాశయం దెబ్బతినడం, అల్సర్లు, కాలేయ వ్యాధులు సంభవించి మృత్యువాతపడుతూ ఉన్నారు. సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలులేకపోవడం వల్లవారు ఇష్టానుసారం పదార్థాలు తయారు చేసి విక్రయిస్తున్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్‌ల మీద దాడులు చేసి వానిని సీజ్ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రజాధనం వృథా!

రాష్ట్ర రాజధానిలో ఇళ్ల స్థలాల పంపిణీకి రాష్ట్రపాలకులు కుటీల ఆలోచనలతో ప్రజాధనంవృథా తప్ప ఎటువంటి ప్రయోజనంలేదు. రాజధాని విశాఖఅంటారు. అమరావతిలో ఎటు వంటి మౌలిక వసతులు లేకుండా ఉపాధి లేకుండా సెంటు స్థలం ఇచ్చి ఎవరిని మోసం చేస్తున్నారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలు డబ్బులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీసుకొచ్చారు. రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయని పాలకులు పేదలకు స్థలం ఇవ్వడం వలన ఎటువంటి ఉపయోగం ఉండదు.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

### పాలకుల్లారా పాలన చేయండి!

పాలకుల్లారా పాలన చేయండి అని పాలకులకు రావులపాటి సీతారాం రావు గారు గుర్తుచేయడం పాలకులకు సిగ్గుచేటు. ఈ రోజుల్లో ప్రభుత్వాలపాలన చూసిఅనుభవిస్తుంటే నిజంగా ప్రజలందరు జుట్టుపీక్కొని మానసికక్షోభ అనుభవిస్తున్నారు. ప్రజాస్వామ్య పాలన ఎక్కడ? కుల, మత విద్వేషాలతో ప్రజలను విడగొట్టి ప్రజలకు నరకంచూపిస్తున్నారు. అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. అందరం భారతీయులమే అనే భావం కొంత మందిలోలోపించి ఒకరిపై ఒకరు అత్యంత హింసతో ప్రవర్తిస్తున్నారు. భగవంతుడు అందరికి ఒక్కడే కానీ ఆకారాలు, జీవన ఆధ్యాత్మిక విధానం వేరు. పంచదార ఒక్కటే వివిధ తీపి పదార్థాల్లో ఉన్నట్లు భగవంతుడు కూడా అందరిలో ఒక్కడే. ఎన్నికలు గెలిచి తిరిగి ఐదు సంవత్సరాలు అధికారం అనుభవించి ఎన్నుకున్న ప్రజలపై అధికారం చెలాయించి కోట్ల డబ్బును సంపాదించడానికి అన్నిపార్టీల రాజకీయ నాయకులు తహతహలాడుతున్నారు. ప్రజలసమస్యలు ఎప్పుడూ పట్టించుకోరు. కానీ ఓట్ల కోసం ఏదో ప్రజలపై ప్రేమ ఉన్నట్లు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారు. పాలకుల్లారా ప్రజల పాలన చేయండి. సమాజాన్ని దేశాన్ని అల్లకల్లోలం చేయకండి.

-డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి, నల్గొండ జిల్లా

### భయపెట్టిస్తున్న రుతుపవనాలు

వాన రాకడ ప్రాణం పోకడ తెలియదంటారు. నిజం సాంకేతిక విజ్ఞానం ఇంత అభివృద్ధి అయినప్పటికీ వర్షాల ఆగమనాన్ని అంచనా వేయడం లేదు. రుతువుల్లో కురవాల్సిన వర్షాలు కురవడం లేదు. కారణం కాలుష్యం పర్యావరణం ప్రకృతి వనంలో విధ్వంసం అనివార్యావరణ శాస్త్రవేత్తలంటున్నారు. ఖరీఫ్‌సాగు రైతులకు కలిసి రావడం లేదు. యేటా ఇదేతరహా పరిస్థితులు రైతులకు ఎదురవుతున్నాయి. పండిన పంటకు గిట్టుబాటు ధర రాక నిరాశకుగురవుతున్నారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలి. వారికి చేయూతను, భరోసాను అందించాలి.

-సయ్యద్‌షఫీ, హనుమకొండ

### నకిలీ వైద్యుల ఆట కట్టించాలి

వైద్యులు అందరూ కేంద్రప్రభుత్వం పరిధిలోఉన్న జాతీయ వైద్యకమిషన్ వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా వారిపేరు, తండ్రి పేరు, వైద్యునిగా నమోదుతేదీ, వైద్యవిద్యార్హతలు మొదలగు సమాచారం నమోదు చేసుకోవాలని, ప్రతీ ఐదేళ్లకోసారి రెన్యువల్ చేసుకోవాలని, అంతేకాక ఈవెబ్‌సైట్‌ని ప్రతీఒక్కరూ చూసుకోవచ్చని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు జారీచేయడం హర్షణీయం.

- డి.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నిర్వీర్యమవుతున్న ఆదివాసుల హక్కులు!

కర్బన ఉద్గారాలను తగ్గింపు 2070 నాటికి సున్నా శాతానికి చేర్చాలనే లక్ష్యానికి దోహదపడుతుందని, దేశ భద్రతకోసం పనిచేస్తున్న సైనికులకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి అడవి అడ్డుగా ఉన్నదని అడవిని విధ్వంసం చేసే సవరణలు తీసుకురావ డం భారత రాజ్యాంగం ఆదివాసులకుప్రసాదించిన ప్రత్యేక హక్కులు రక్షణవ్యవస్థను తొలగించడమే. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినప్పటికీ ఇంకను పలు ఆదివాసి గ్రామాలను షెడ్యూల్ ప్రాంతాలుగా గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ఏ ప్రభుత్వాలు చేయని విధంగా ఆదివాసి బిడ్డను దేశ అత్యున్నత పదవి అలంకరించేలా చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆదివాసి బిడ్డలభద్రతకు వారి ఆచార వ్యవహారాలకు సాంప్రదాయాలకు ముఖ్యంగా వారి అస్తిత్వానికి భరోసా కల్పించే విధంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనాఉంది.



తండ సదానందం

దేశ మూలవాసులైన అడవి బిడ్డలు కొండ కోనల్లో అడవుల మధ్య బతుకుతూ ప్రకృతితో సహజీవనం చేస్తున్న కల్మషంలేని అమాయకపు జీవులు. 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఎందరో పాలకులు మారిన ఆదివాసుల బతుకులు మారడం లేదు. కష్టమైన, నష్టమైన అడవి తల్లిని నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. తరతరాలుగా అడవి బిడ్డలు మోసపోతూనే ఉన్నారు. వలస పాలనకు ముందు అడవిపై పూర్తి హక్కులు అనుభవించినను వలస పాలనలో, వలస పాలన తర్వాత ఆదివాసుల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకున్న పాలితులు క్రమక్రమంగా వారిని అడవి నుండి దూరం చేయడానికి ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగిస్తూ, మరోవైపు వారికి ప్రత్యేక హక్కులు కల్పిస్తున్నామని చట్టాలు చేస్తున్నామని నమ్మబలుకుతూ వారి అస్తిత్వానికి ఎసరు పెట్టేచర్యలు శరవేగంగా అమలు చేస్తూ ఉండటం, వారికి ఉపయోగపడే చట్టాలను అమలు చేయకపోవడం, వారి సంక్షేమ అభివృద్ధికి చేయవలసి ఉండగా అంతగా చేయకపోవడం వల్ల ఆదివాసీలు నివసిస్తున్న పల్లెలు అభివృద్ధికి నోచుకోక వారికి కనీస అవసరాలు కూడా సమకూర్చకపోవడంతో అర్థాకలితో అక్షర రూపం తెలియకుండా అరకొర వసతులతో అడవితల్లిని నమ్ముకుని జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ప్రగతికి అత్యంత కీలకమైన విద్యను సక్రమంగా అందించడం లేదు. ఇప్పటికీ ఆదివాసీ గ్రామాలలో రవాణా సౌకర్యం, కనీస వైద్య సౌకర్యాలు మృగ్యమయ్యాయి. అనారోగ్యం పాలైనప్పుడు అత్యవసరంగా హాస్పిటల్‌కి వెళ్లవలసి వచ్చినప్పుడు వాగులు, వంకలు ఈదుకుంటూ ఆధునిక కాలంలో కూడా కావడి ద్వారా మోసుకుంటూ వెళ్లాల్సిరావడం విచారకరం. ఈ పరిస్థితిని బట్టిపాలకులకు వారు అభివృద్ధిపట్ల ఎంత శ్రద్ధాశక్తులు ఉన్నాయో అవగతమవుతుంది. బతుకుపోరాటంలో ఎన్నో ఎత్తుపల్లాలను ఎదుర్కొంటూ ముందుకు వెళ్తున్నారు. ఆదివాసులు నివసించే ప్రాంతాలు పుష్కలమైన సహజ వనరులతో కలకలలాడుతున్నాయి. పాలకులకు అటవీ సంపదపై ఉన్న మమకారం ఆదివాసులపై లేదు. చాలా దేశాలలో ఆదివాసులకు తగిన గుర్తింపు, రక్షణ లభించడం లేదు. వారి హక్కులకు సంబంధించిన కనీసపు చట్టాలు కూడాలేవు. ఒకవేళ అవి ఉన్నను పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఆదివాసుల జీవనం పట్ల వారి హక్కుల పట్ల రక్షణ పట్ల అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ఒక ప్రత్యేకమైన రోజు అంటూ ఉండాలని ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఐక్యరాజ్యసమితి 1994 నుండి అమల్లోకి తీసుకువచ్చింది. భారతదేశానికి రమారమి రెండువందల సంవత్సరాలకుపైగా బ్రిటిష్‌వారు పరిపాలించారు. వలస పాలనలో అటవీ సంపదను దోచుకెళ్లడానికి కొన్ని చట్టాలు తయారు చేశారు. మొదటగా 1865లోనే అడవులపై చట్టం తీసుకురావడంతో ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఏర్పడింది. అటు తరువాత కొన్ని కఠిన నిబంధనలు చేర్చి 1878లో మరొక చట్టాన్ని తీసుకువచ్చారు. దీంతో ప్రభుత్వానికి అడవులపై హక్కులు దాఖలుపరిచారు. కానీ అడవులలో నివసించే గిరిజనుల జీవనం వారి హక్కుల గురించి ప్రస్తావించలేదు. అటవీ ఉప ఉత్పత్తులపై హక్కులను గుర్తించలేదు. కానీ కలప సేకరణపై ప్రభుత్వాలకు మాత్రం ప్రత్యేక హక్కులు కల్పించబడ్డాయి. 1865 చట్టంతో అటవీ భూములన్ని ప్రభుత్వ స్వాధీనం అయితే 1927 చట్టంలో అడవిలో ఉత్పత్తి అయ్యే కలప ఇతర ఉత్పత్తులన్నీ వలసపాలకుల ప్రభుత్వ ఆధీనంలోకి చేర్చబడ్డాయి. 1880 జనాభా లెక్కల ప్రకారం ఏడు కోట్ల గిరిజనుల జనాభా ఉందని అంచనా వేయబడింది. బ్రిటిష్ పాలకులు ఆదివాసీ జీవన విధానానికి, వారికి లభించవలసిన న్యాయపరమైన హక్కులకు ప్రమాదం కల్పించిన రోజుల్లో ఉభయ గోదావరి లోయ ప్రాంతఅడవుల్లో అల్లూరి సీతారామరాజు, ఆదిలాబాద్ అడవుల్లో కొమరం భీమ్ వలస పాలకులకు వ్యతిరేకంగా జల్, జంగిల్ జమీన్ హమారా అంటూ పోరాటాలు, వందలాది తిరుగుబాట్లు ఉద్యమాలు లేవదీశారు. ఈ అటవీ రక్షణ ఉద్యమాలు స్వాతంత్ర్య ఉద్యమానికి కూడా ఉపయోగపడ్డాయి. ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. దేశవిభజన వల్ల ఐక్యతకు భంగం కలుగుతుందని ఆదివాసుల హక్కులకు అడవిపై ప్రత్యేక హక్కులు కల్పిస్తామని ఆనాటి జాతీయ నాయకులు తీన్‌మూర్తిభవన్‌లో చర్చలు జరిపి నచ్చచెప్పి ప్రత్యేక రక్షణ చర్యల కోసం ఐదవ, ఆరవ షెడ్యూల్ రాజ్యాంగంలో పొందుపరిచారు. అదేవిధంగా కేవలం విద్యాఉపాధి అంశాల్లో రిజర్వేషన్లు ప్రకటించడమే కాకుండా అటవీ ప్రాంతాల్లో ఆదివాసుల స్వాధీనంలోఉన్న భూములను అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ చట్టాలలో కూడా రక్షణకల్పించారు. ఆదివాసులకు న్యాయం జరగాలంటే ఆదివాసి ప్రాంతాల్లో పరిపాలన వారికే ఉండాలని రిజర్వేషన్లు కల్పించి చట్టసభలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆ క్రమంలోనే భూ బదలాయింపు నిషేధ చట్టం 1/70, వడ్డీ నియంత్రణ చట్టం, గ్రామసభ, గ్రామ పంచాయతీలకు విశేష అధికారాన్ని కల్పించే 1996 పిసా చట్టం, ఆదివాసి ప్రాంతాలలో ఏర్పడిన ఉద్యోగాలను వందశాతం వారికే కేటాయించే విధంగా జీవో నెంబర్ 3ని తీసుకురావడం, అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 తేవడం జరిగింది. కానీ మనదేశంలో చట్టాలు చేసినంత హడావుడి వాటి అమలులో ఉండదు. ఇప్పుడు ఈ చట్టాలు ఏవి కూడా సక్రమంగా అమలు కావడం లేదు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వీటిని నిర్వీర్యపరచడం జరుగుతుంది. ప్రస్తుతం జీవో నెంబర్ మూడును సుప్రీంకోర్టు కొట్టివేసింది. దానిని పునరుద్ధరించుటకు దాని అవసరాన్ని గుర్తింపచేయడానికి బలంగా సుప్రీంకోర్టులో వాదనలు వినిపించుటకు ప్రభుత్వాల చర్యలు శూన్యం. పోగా తరతరాలుగా వందల సంవత్సరాలుగా తమ పూర్వీకుల నుండివస్తున్న వారసత్వంగా పోడు వ్యవసాయం చేస్తున్న ఆదివాసులను, అడవి రక్షిస్తూ వస్తున్న ఆదివాసుల నుండి పోడు భూములు లాక్కోవడం, పంట పొలాలను పాడు చేయడం అక్రమంగా కేసులతో జైలులో వేయడం నిత్యకృత్యమయ్యాయి. పోడు భూములకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని శాశ్వతంగా భూహక్కులు కల్పిస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన పాలకులు నామమాత్రమైన చర్యలతో అసంపూర్తిగా అస్తవ్యస్తంగా పోడు పట్టాల పంపిణీ జరిగిన విధానం తెలిసిందే. ఇది ఇలా ఉండగా ఇటీవల నూతనంగా అటవీ సంరక్షణ చట్టం 1980 సవరణ బిల్లు ఈయేడాది మార్చిలో లోక్‌సభలో ప్రవేశపెట్టడంతో వివాదాస్పదంగా మారింది. ఈ బిల్లును సమగ్రంగా పరిశీలించేందుకు పర్యావరణ మంత్రిత్వశాఖ పరిధిలోని పార్లమెంటు స్థాయి సంఘానికి అందించాల్సి ఉండగా బిజెపి ఎంపి రాజేంద్రఅగర్వాల్ నాయకత్వంలోని జాయింట్ పార్లమెంటరీ కమిటీకి అప్పగించింది. ముసాయిదా బిల్లుపై పర్యావరణవేత్తలు, ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు తమ తీవ్ర అభ్యంతరాలను, విజ్ఞాపనలను వేలాదిగా పంపినా జెపిసి వాటిని పరిశీలనలోకి తీసుకోకుండా పడవేసింది. కార్పొరేట్లకు, ప్రైవేట్ కంపెనీలకు అడవి తల్లిని అప్పగించేందుకు వీలు లేకుండా అడ్డుపడుతున్న గత చట్టాల నిబంధనలను నీరుగార్చి సవరణలు తీసుకువచ్చింది. గత నిబంధనల ప్రకారం అటవీ భూసేకరణకు గ్రామసభ అనుమతి తప్పనిసరి. ఇప్పుడు దానిని తొలగించారు. అటవీ భూముల బదలాయింపు జరగాల్సివచ్చినప్పుడు ముందుగానే అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం అడవి బిడ్డలకు దక్కవలసిన ప్రయోజనాలను స్థానిక కలెక్టర్లు సమకూర్చాలి. నూతనంగా తెచ్చిన ఈ సవరణ చట్టంలో ఈనిబంధనలను తొలగించారు. కర్బన ఉద్గారాలను తగ్గింపు 2070 నాటికి సున్నా శాతానికి చేర్చాలనే లక్ష్యానికి దోహదపడుతుందని, దేశ భద్రతకోసం పనిచేస్తున్న సైనికులకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి అడవి అడ్డుగా ఉన్నదని అడవిని విధ్వంసంచేసే సవరణలు తీసుకురావడం భారత రాజ్యాంగం ఆదివాసులకుప్రసాదించిన ప్రత్యేక హక్కులు రక్షణవ్యవస్థను తొలగించడమే. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినప్పటికీ ఇంకను పలు ఆదివాసి గ్రామాలను షెడ్యూల్ ప్రాంతాలుగా గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ఏ ప్రభుత్వాలు చేయని విధంగా ఆదివాసి బిడ్డను దేశ అత్యున్నత పదవి అలంకరించేలా చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆదివాసి బిడ్డలభద్రతకు వారి ఆచార వ్యవహారాలకు సాంప్రదాయాలకు ముఖ్యంగా వారి అస్తిత్వానికి భరోసా కల్పించే విధంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనాఉంది. ●



# ప్రజలకు న్యాయస్థానాలే ఆశాదీపాలు..

ఐ.పి.రావు


దాదాపు 1920 వరకూ దేశ స్వాతంత్ర్యం కోసం అందరూ ఒకతాటిపై నడిచిన భారతీయులు, తరువాత తలెత్తిన రాజకీయ నాయకుల మధ్య ఆలోచనా ధోరణులు, ప్రత్యేక మతాధారిత నియోజకవర్గాలు, పార్టీలు, అగ్గికి ఆజ్యం పోసినట్లు బ్రిటిష్ వారి 'విభజించు-పాలించు' విధానాలు కూడా దేశ విభజనకు దారి తీసింది. అప్పటి నుంచి నేటి వరకు అనేక రూపాల్లో అనేక రకమైన హింసాత్మక సంఘటనలు దేశంలో చోటు చేసుకోవడం జరుగుతుంది. అనేకమంది ప్రాణాలు కోల్పోవడం అదే సందర్భంలో అనేకకోట్ల రూపాయల ఆస్తి బుగ్గిపాలు అవడం జరుగుతుంది. దీనికి పరాకాష్ఠగా దేశ విభజన సందర్భంగా దేశంలో చెలరేగిన హింసాత్మక సంఘటనలు దేశ చరిత్రలో నల్లటి మచ్చలుగా నేటికీ మున్ముందు కదలాడుతూ ఉన్నాయి. దేశ స్వాతంత్ర్యం అనంతరం దేశంలో జరుగుతున్న అత్యధిక హింసాత్మక ఘటనలు మతపరమైనవే. 1960లో గుజరాత్ అల్లర్లు, 1984లో సిక్కు అల్లర్లు, 2002లో దేశాన్ని కుదిపేసిన 'గోద్రా' అల్లర్లు, ఇక ఇటీవల యావత్ దేశాన్ని ఆ మాటకొస్తే ప్రపంచ దేశాలు చర్చిస్తున్న అవమానకరమైన 'మణిపూర్ హింసాత్మక సంఘటనలు' మతపరమైనవే. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, సెక్యులర్ దేశంగా పరిగణిస్తున్న మన దేశంలో ఇటీవల కాలంలో మతపరమైన హింసాత్మక సంఘటనలు తరచూ దేశవ్యాప్తంగా సంభవిస్తున్న వేళ దేశం అంతటా ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా దేశంలో శాంతిభద్రతలు కాపాడవలసిన కేంద్ర ప్రభుత్వం, హింసలు చెలరేగుతున్న రాష్ట్రాల్లో ఆయా రాష్ట్రప్రభుత్వాలు కూడా ప్రజల మధ్య శాంతి భద్రతలు కాపాడవలసింది పోయి ఉదాసీనతతో వ్యవహరించి, హింసలను ప్రోత్సహించేటట్లు చేయడం అత్యంత బాధాకరమైన విషయం. అంతేకాదు రాజ్యాంగం ప్రకారం ప్రమాణం చేసిన ప్రభుత్వ పాలకులు ఒకవర్గ ప్రజానీకానికి కొమ్ముకాయడం క్షమించరాని నేరం. ప్రస్తుతం ఇటువంటి పరిస్థితి మణిపూర్ ఘటనల్లో స్పష్టంగా కనిపిస్తుంది. అందుచేతనే సుప్రీంకోర్టు కూడా తీవ్రంగా పరిగణిస్తున్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 2014 నుంచి నేటివరకూ కేంద్రంలోఉన్న ప్రభుత్వం డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్న వివిధ రాష్ట్రాల్లో ఈకమ్యూనల్ అల్లర్లు ఎక్కువగా చోటు చేసుకోవడం జరుగుతుంది. 2016 నుంచి 2020 మధ్యకాలంలో దేశంలో నమోదు అయిన మతపరమైన అల్లర్లు 2400 అని సమాచారం. యన్.సి.ఆర్.బి నివేదికలు ప్రకారం గత ఐదు సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా నమోదు అయిన కమ్యూనల్ అల్లర్లు 2017లో 723, 2018లో 512, 2019లో 438, 2020లో 857, 2021లో 378 ఈ విధం గా అధికారికంగా గణాంకాలు యూనియన్ మినిస్టర్ ఆఫ్ స్టేట్ ఫర్‌హోం కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ కూడా వెల్లడించారు. ఇక అనధికార హింసలు, దాడులు, దోపిడీలు మనం ఊహించవచ్చు. ముఖ్యంగా దేశంలో అధికారంలో ఉన్న పాలకులు ఒక మతంవైపు మొగ్గుచూపుతున్నారు. దీంతో మైనారిటీలు, గిరిజనులు, బడుగు బలహీనవర్గాల ప్రజలపై అధికారపక్షం అండదండలతో కొందరు రెచ్చిపోయి, హింసాత్మక సంఘటనలు పెచ్చుమీరుతున్నాయి అని అనేక మంది మేధావులు, విశ్లేషణ కర్తల అభిప్రాయం. అదే సమయంలో యన్.ఆర్.సి., సి.ఎ.ఎ అనే పేరుతో కొంత మంది ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా దేశంలో ఇటీవలకాలంలో మతపరమైన, కుల, ప్రాంతీయ భాషా లింగ వివక్షతల ఆధారంగా అనేక చోట్ల అలజడులు జరుగుతున్నాయి. ఇకనైనా దేశప్రజల్లో ప్రస్తుతం ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్య పద్ధతిలో, రాజ్యాంగప్రకారం పరిపాలన అందరికీ పారదర్శకంగా అందివ్వాలి. ప్రతిపక్ష పార్టీ నాయకుల సూచనలు సలహాలు తీసుకోవాలి. పీస్‌కమిటీలు, శాంతి చర్చలు జరుపుట ద్వారా సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలి. ప్రజలచేతఎన్నుకోబడిన పాలకులు ప్రజలకు రక్షణ, భద్రత కల్పించాలి. సమస్యలు శాంతియుతంగా పరిష్కారంచేయాలి. రక్షణ వ్యవస్థ, న్యాయవ్యవస్థ రాజ్యాంగంప్రకారం సమన్యాయం అందించాలి. అంతేకాని, కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు అధికారాన్ని ఆసరాగా చేసుకుని, రాజ్యాంగ సంస్థలను, ప్రభుత్వ సంస్థలను తమ ఆధీనంలో ఉంచుకుని, వారికి అనుకూలంగా పాలన చేయరాదు. అలా వ్యవహరించడం వల్లనే ప్రస్తుతం మణిపూర్ ఘటనలు పాలకుల స్థాయి దాటి న్యాయంకోసం సుప్రీంకోర్టుకు చేరింది. ప్రభుత్వాల పనితీరు, డొల్లతనం బయటపడింది. ఇకనైనా దేశ, రాష్ట్ర పాలకులు రాజ్యాంగంప్రకారంపరిపాలన అందరికీ పారదర్శకంగా అందివ్వాలి. లేనట్లయితే న్యాయస్థానాలే దేశ ప్రజలకు ఆశాదీపంగా, ప్రజల హక్కులను కాపాడేదారిదీపాలుగా వెలుగొందుతాయి. ●



# కింది వర్గాలకు రిజర్వేషన్ల ఫలాలు ఎండమావేనా?

డాక్టర్ తిరుణాహరి శేషు

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా సర్వసత్తాక ప్రజాస్వామిక గణతంత్ర భారత్‌లో సామ్యవాదరీతి సమాజ స్థాపన జరగాలని నిర్ణయించుకున్నా సామాజిక న్యాయం అనేది ఒక నినాదంగా రాజకీయ పార్టీల అవసరార్థం వాడుకునే ఒక అంశంగానే మిగిలిపోయింది. కానీ అది ఒక ఆచరణాత్మక విధానంగా మారకపోవడానికి దేశాన్ని పరిపాలించిన పార్టీలు నాయకులే బాధ్యత వహించాలి. కేంద్ర ప్రభుత్వం విద్యా, ఉద్యోగ అవకాశాలలో ఇతర వెనుకబడిన తరగతులకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే మండల్ కమిషన్ రిపోర్టు అమల్లోకి వచ్చిన తర్వాత దేశంలో 56 శాతంగా ఉన్న ఇతర వెనుకబడిన తరగతులకు సామాజిక న్యాయఫలాలు దక్కటానికి బీజం పడిందనే చెప్పాలి. అప్పటికే వివిధ రాష్ట్రాల్లో అమలులో ఉన్న బిసిరిజర్వేషన్లకు తోడు కేంద్ర విద్యా ఉద్యోగాలలో కూడా ఇతర వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ల అమలులోకి రావడంతో ఇక దేశవ్యాప్తంగా ఉన్న మెజార్టీ ప్రజలకి సామాజిక న్యాయం దక్కుతుందనే అభిప్రాయం వ్యక్తమైంది. 1955లో ఏర్పాటు అయిన మొదటి వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ అయిన కాక కలేల్కర్ కమిషన్ సిఫారసులని 1978లో ఏర్పాటైన రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ అయిన బిందేశ్వర ప్రసాద్ మండల్ కమిషన్ సిఫారసులని ఈ దేశ ప్రభుత్వాలు సరిగా అమలు చేయకపోవడం వలన దశాబ్దాలుగా ఇతర వెనుకబడిన తరగతుల జీవితాలలో వెలుగులు నిండలేదనేది వాస్తవం. కాక కలేల్కర్ కమిషన్ రిపోర్టుపైన అప్పటి నెహ్రూ ప్రభుత్వంలో ఏకాభిప్రాయం రాకపోవడం వలన తన రిపోర్టుపైనే కాకా కలేల్కర అసంతృప్తి వ్యక్తం చేయడం మండల్ తన కమిషన్ రిపోర్టుని ప్రభుత్వానికి అందచేసిన దరిమిలా అనేక వివాదాలు కోర్టు కేసుల వలన ఒక దశాబ్దం తర్వాత మండల్ కమిషన్ అమలులోకి రావడం అంటే ఒక విధంగా ప్రభుత్వాలకు ఇతర వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంక్షేమం పట్ల చిత్తశుద్ధి లేకపోవడం గానే భావించాలి. మండల్ కమిషన్ సిఫారసుల మేరకు 1993 నుండి ఓబిసిలకు కేంద్ర ప్రభుత్వ విద్యాఉద్యోగాలలో 27శాతం రిజర్వే షన్లు లభిస్తే ఈ రెండు దశాబ్దాల కాలంలో రిజర్వేషన్లను విద్యా ఉద్యోగ అవకాశాల్లో పూర్తిగా అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమైనాయి. ఓబిసిలు 11 శాతానికి మించి రిజర్వేషన్లు పొంద లేకపోయినారని అనేక గణాంకాలు సర్వేలు రుజువు చేసున్నాయి. ఓబిసిలకు ఇచ్చిన రిజర్వేషన్లను పూర్తిగా అమలు చేయలేకపోవ డమే కాదు రిజర్వేషన్ పంపిణీలో కూడా అసమానతలు ఉన్నా యని జస్టిస్ రోహిణి తన నివేదికని ఇటీవల కేంద్ర ప్రభుత్వానికి అందచేసింది. ఓబిసి రిజర్వేషన్ ప్రయోజనాల అసమాన పంపిణీ ఓబిసి కులాల ఉప వర్గీకరణ ఒకే విధమైన ఉపకులాలను గుర్తిం చడానికి కేంద్ర ప్రభుత్వం జస్టిస్ రోహిణి నేతృత్వంలో 2017లో ఓబిసిల వర్గీకరణ కమిటీని నియమించింది. జస్టిస్ రోహిణి కమిటీ రిపోర్టు ప్రకారంగా 2600 ఓబిసి కులాలలో 97 శాతం ఉద్యో గాలు కేవలం 25 శాతం కులాలు అందిపుచ్చుకున్నాయి. అలాగే 10 కులాలు 25 శాతం అవకాశాలను దక్కించుకున్నాయి. 983 కులాలకు అంటే 37 శాతం ఓబిసి కులాలకు విద్యా ఉద్యోగ అవకాశాలలో అసలు ప్రాతినిధ్యమే దక్కలేదు. అంతేకాకుండా మరొక 984 కులాలకు 2.68 శాతం అవకాశాలు మాత్రమే దక్కాయి. ఓబిసిలకు ఇచ్చిన27శాతం రిజర్వేషన్లు ఇంత అసమానంగాపంపిణీ కావడం వలన మెజార్టీ ఓబిసికులాలు రిజర్వేషన్ల ఫలాలు పొందలేకపోయినాయనే వాస్తవాన్ని రిపోర్టు బట్టబయలు చేస్తుంది. ఓబిసిల వర్గీకరణ జరిగి గుర్తింపులేని కింది కులాలకు కూడా రిజర్వేషన్ల ఫలాలు అందినప్పుడు సామాజిక న్యాయం వైపుకి అడుగులు పడతాయి. అలాగే ఓబిసిల దీర్ఘకాలిక డిమాండ్లు అయిన బిసిల కులగణన ఓబిసిలకు చట్టసభలలో రిజర్వేషన్ల కల్పనతో కొంత మేరకు ఓబిసిల సాధికారతను సాధించవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. దేశంలోసగం జనాభాకి మించి ఉన్న వెనుకబడిన తరగతులప్రయోజనాలు కాపాడకుండా పాలకులు ఆశిస్తున్న నవభారత నిర్మాణం కానీ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ ఎలా ఎదగగలుగుతుందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. భారత స్వాతంత్ర్య ప్రకటన రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భం మండల కమిషన్ రిపోర్టు అమలులోకి రావడం దేశ చరిత్రలో చోటు చేసుకున్న గొప్ప సంఘటనలు అని కెసి యాదవ్ తన ఇండియా ఆన్ ఈక్వల్ సిటిజన్స్ అనే పుస్తకంలో స్పష్టంగా పేర్కొన్నారు. ఒక దశాబ్దానికిపైగా మండల్ కమిషన్ రిపోర్టుని అమలులోకి రాకుండా తొక్కిపెట్టిన విధంగానే జస్టిస్ రోహిణి కమిటీ రిపోర్ట్‌ని కూడా తొక్కిపెట్టకుండా కింది వర్గాలకు కూడా రిజర్వేషన్ల



9-08Pg5:Layout 1 1/1/02 6:21 AM Page 1



# ఒబిసికి క్షమాపణలు చెప్పాలంటే రాహుల్‌కు చిన్నతనంగా ఉందా!

## అవిశ్వాసంపై చర్చలో బిజెపి ఎంపి నిషికాంత్ దూబె

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఒక ఒబిసికి క్షమాపణలు కోరాలంటే అహం అడ్డువస్తోందని అధికార పక్ష ఎంపి నిషికాంత్‌దూబే ఎద్దేవాచేసారు. అవిశ్వాసంపై జరిగిన చర్చలో అధికారపక్ష పరంగా దూబే మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేయాల్సిన మొదటి ప్రసంగం గౌరవ్ గగోయ్ చేయడంపై తాను విస్తుపోయానని అన్నారు.



బహుశా ఆయన నిద్రలేచి ఉండరని అందువల్లనే ఆలస్యం అయిందేమోనని ఛలోక్తులు వేసారు. అవిశ్వాసం సాకుతో రెండు రోజులపాటు మణిపూర్ హింసాకాండకు సంబంధించి అధికారపక్షంపై బురదచల్లుతున్నారని విమర్శించారు. జార్ఖండ్‌నుంచి ఎన్నికైన నిషికాంత్ దూబే మాట్లాడుతూ ఎక్కువ సమయం రాహుల్ గాంధీపైనే ఎక్కుపెట్టారు. ప్రతిపక్షం లేవనెత్తిన ప్రశ్నలకు జవాబులిస్తూనే ముందు రాహుల్‌గాంధీపైనే ఫోకస్‌పెట్టారు. ఒబిసి నేతకు క్షమాపణలు చెప్పాలంటే రాహుల్‌కు ఒకింత చిన్నతనంగా ఉందని, మోడీ తక్కువ కులం వారని, ఒబిసి అని ఆయనకు నేనెందుకు క్షమాపణలు చెప్పాలన్న భావనలో ఉన్నారని రాహుల్‌పై మండిపడ్డారు. ఈ అవిశ్వాసతీరక్మానం ఒక నిరుపేద తండ్రికుమారుడిపై జరిగిన దాడి అని అన్నారు. ప్రతిపక్ష కూటమి ఇండియాకు ఉన్న పూర్తిపేరు ఆకూటమిలో ఉన్న పార్టీల్లో కొందరు నేతలకు తెలియనే తెలియదని ఎద్దేవా చేసారు. ఇపుడు వారిలో వారు ఐక్యతకోసం కొట్లాడు కుంటున్నారని అలాటి పార్టీ నేడు ప్రధానిపై అవిశ్వాసం ప్రకటించడం సిగ్గుచేటు అని దూబే దుయ్యబట్టారు. అభివృద్ధే ధ్యేయంగా ముందుకుపోతున్న నాయకునిపై నేడు అవిశ్వాసం ప్రకటించారని ఆయన మండిపడ్డారు. తాను క్షమాపణలు చెప్పబోనని రాహుల్ అన్నారని, అలాగే తాను సావర్కర్‌ను కానని కూడా చెప్పారని గుర్తుచేసిన దూబే రాహుల్ ఎప్పటికీ సావర్కర్ కాలేరన్నారు.

ఇండియా చైర్‌పర్సన్‌సోనియా గాంధీకి ఇపుడు రెండేరెండు లక్ష్యాలు ఉన్నాయని, కొడుకును సెట్ చేయడం, అల్లుడికి బహుమతులివ్వడమేనని దూబే చమత్కరించారు. సుప్రీంకోర్టు కేవలం బెయిల్‌మాత్రమే ఇచ్చిందని, కేసును పూర్తిగా కొట్టివేయలేదని, ఏదో పెద్ద వేడుక జరిపినట్లుగా సంబరాలు చేసుకోవడం శోచనీయమని మండిపడ్డారు.

# మణిపూర్‌ను రెండుగా చీల్చిన ఎన్‌డిఎ

## అవిశ్వాసంపై చర్చను ప్రారంభించిన అసోం ఎంపి గౌరవ్‌గగోయ్



**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** అవిశ్వాసంపైచర్చను ప్రవేశపెట్టిన కాంగ్రెస్ పార్టీ లోక్‌సభలో ప్రధాని నరేంద్రమోడీపై ధ్వజమెత్తింది. కాంగ్రెస్ ఎంపి గౌరవ్‌గగోయ్ ఈ చర్చను లేవనెత్తారు. మణిపూర్‌లో నెలకొన్న పరిస్థితులపై ప్రధాని ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన దుయ్యబట్టారు. తప్పనిపరిస్థితుల్లోనే విపక్షంలోని ఇండియా కూటమి అవిశ్వా తీర్మానంప్రతిపాదించాల్సి వచ్చిందని, ప్రధానమంత్రిని మౌనం నుంచి బయటికి తెచ్చేందుకేనని ఆయన అన్నారు. ప్రభుత్వం చెపుతున్న వన్ ఇండియా మణిపూర్‌ను రెండుగా చీల్చిందని ఒకరు కొండల్లో నివసిస్తుంటే మరొకరు లోయల్లో నివసిస్తున్నారని అన్నారు. అంతకుముందు జరిగిన హింసాకాండలపరంగా అప్పటి ప్రధానమంత్రులు కూడా ఎవ్వరూ మాట్లాడలేదని ప్రభుత్వం చెప్పడాన్ని ఆయన తప్పుపట్టారు. బిజెపిలో సర్వజనహిత నేత అయిన అటల్‌బిహారి బాజ్‌పేయి 2002లో జరిగిన మతఘర్షణల్లో ఆ రాష్ట్రంలో పర్యటించారని గుర్తుచేసారు. రాష్ట్రప్రభుత్వం విఫలం కావడం, జాతీయ భద్రతా ఏర్పాట్లపరంగా కేంద్ర హోంశాఖ వైఫల్యం వంటి వాటివల్లనే ఈపరిస్థితులు తీవ్రరూపం దాల్చాయని, మణిపూర్ న్యాయం కోసం డిమాండ్‌చేస్తోందని, మణిపూర్‌లో మంటలు మండుతున్నాయని, అక్కడ మంటలు చెలరేగితే మొత్తంభారత్ మంటల్లో చిక్కుకున్నట్లేనని గగోయ్‌చెప్పారు. ద్వేషం అనేది ఇపుడు ఓటుబ్యాంకు రాజకీయాల్లో ఆయుధంగా మారిపోయిందని గగోయ్ చెప్పారు. ఇదేవిధంగా హర్యానాలో కూడా మంటలు చెలరేగాయని, విద్వేషం ఇపుడు ఓట్లు రాబట్టుకునేందుకు ఆయుధంగా మారిందని అది మణిపూర్ అయినా హర్యానాలో అయినా ఇదే రుజువయిందని ఆయన అన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఇప్పటికీ విలువలకు కట్టుబడి ఉందని, సమానత్వం, స్వేచ్ఛ, సహోదరత్వం సూత్రాలుగా నడుస్తుందని, బిజెపి వాటిని ఎప్పుడూ పాటించలేదన్నారు. గతంలో కూడా ఈశాన్యభారతావనిలో హింసాకాండ జరిగిందని అది మణిపూర్‌లోకూడా ఉందని,మైయిటీలు, కుకీలమధ్య ఈతరహా హింస ఎప్పుడూ జరగలేదన్నారు. గగోయ్ ఈ ప్రతిపాదనపై చర్చకు లేవనెత్తగానే అధికార విపక్షసభ్యులమధ్య తీవ్ర వాగ్యుద్ధం జరిగింది. రాహుల్ గాంధీపేరును ఈ తీర్మానంపై చర్చలో ఎందుకు తొలగించారని, చివరినిమిషంలో పేరును తొలగించడం అంటే బయపడుతున్నట్లేనని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి అన్నారు. విపక్ష ఇండియా కూటమి సభ్యులే తప్పనిపరిస్థితుల్లో ఈ అవిశ్వాసం తీసుకురావాల్సి వచ్చిందన్నారు. ఆనాడు మార్టిన్ లూథర్‌కింగ్ జూనియర్‌కూడా ఇదే చెప్పారని అన్యాయం ఎక్కడ ఉందో అదిప్రతిచోటా న్యాయానికి ముప్పుతెస్తుందని చెప్పారని గుర్తుచేసారు. మణిపూర్ వేరుపడితే మొత్తంభారత్ వేరుపడినట్లేనని అన్నారు. ఇప్పటివరకూ ప్రధాని మణిపూర్‌పై మాట్లాడలేదని, ఆయన మౌనవ్రతం వీడి సభలో మాట్లాడాలని కోరారు. కనీసం అవిశ్వాసంతో అయినా ఆయన తన మౌనాన్ని వీడతారని భావిస్తున్నట్లు చెప్పారు. మణిపూర్‌కు ఇప్పటివరకూ ఎందుకువెళ్లలేదని గగోయ్‌ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ ఆప్రాంతానికి వెళ్లారని, హోంమంత్రి అమిత్‌షా, నిత్యానందరాయ్‌లు వెళ్లినీరాష్ట్రంలో ప్రధాని 80 రోజులుగా మండిపోతున్నా ఎందుకువెళ్లలేదని, కనీసం 30 సెకన్లు ఈ మణిపూర్‌కోసం కేటాయించలేరా అని ప్రశ్నించారు. మణిపూర్‌లో శాంతినెలకొనాలన్న విజ్ఞప్తికూడా ఆయన్నుంచి రాలేదన్నారు. నిరంతరం వన్ ఇండియా అని కలవరించే ప్రభుత్వం ఇపుడు రెండు మణిపూర్‌లను సృష్టించడం తీవ్ర ఆక్షేపణీయమని ఒకరు కొండల్లోజీవనానికిపరిమితం అయితే మరొకరు స్వేచ్ఛగా జీవిస్తున్నారని అన్నారు.



## కుదిపేసిన భీకర గాలులు..2600కుపైగా విమానాలు రద్దు!

**వాషింగ్టన్, ఆగస్టు 8:** అమెరికా ప్రతికూల వాతావరణ పరిస్థితులు కుదిపేస్తున్నాయి. ముఖ్యంగా తూర్పు అమెరికాలో పరిస్థితి తీవ్రంగా ఉంది. ఇక్కడ భీకర గాలులు, ఉరుములతో కూడిన వర్షం, వడగళ్లు విరుచుకుపడ్డాయి. టెనసీ నుంచి న్యూయార్క్ వరకు 10 రాష్ట్రాల్లో కల్లోల వాతావరణ పరిస్థితులు ఏర్పడ్డాబయి. దాదాపు మూడు కోట్ల మంది టోర్నడోల ముప్పు ఎదుర్కొన్నారని ‘జాతీయ వాతావరణ సేవల విభాగం’ తెలిపింది. చెట్లు మీదపడిన, పిడుగుపాటుకు గురైన ఘటనల్లో ఇద్దరు మృతి చెందారు. వేలాది విమానాలు రద్దయ్యాయి. 11 లక్షల ఇళ్లు, వ్యాపారాలకు విద్యుత్ సదుపాయం లేకుండా పోయింది. దేశ రాజధాని వాషింగ్టన్ డిసిలో ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఇతర సేవలను ముందుగానే మూసేశారు. తీరప్రాంత వరద హెచ్చరికలు కొనసాగుతున్నాయి. న్యూయార్క్, వాషింగ్టన్, ఫిలడెల్ఫియా, అట్లాంటా, బాల్టిమోర్‌లలోని విమానాశ్రయాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. ఫ్లైట్ ట్రాకింగ్ సైట్ ‘ఫ్లైట్‌అవేర్’ ప్రకారం, సోమవారం రాత్రి నాటికి 2,600కుపైగా విమానాలు రద్దయ్యాయి. మరో 7,900 విమానాలు ఆలస్యంగా నడిచాయి. మేరీల్యాండ్, అలబామా, జార్జియా, ఉత్తర, దక్షిణ కరోలినాలు, న్యూజెర్సీ, పెన్సిల్వేనియా, వర్జీనియా ప్రాంతాల్లో 11 లక్షలఇళ్లు, వ్యాపారాలకు విద్యుత్ సరఫరా నిలిచినట్లు తెలిసింది.

## మంత్రుల శాఖలు మార్చిన కేజ్రీవాల్!

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం రాష్ట్ర మంత్రివర్గంలో అనూహ్య మార్పు చేసింది. మంత్రి సౌరభ్ భరద్వాజ్‌ను సేవలు, విజిలెన్స్ విభాగం బాధ్యతల నుంచి తప్పించి, ఆ రెండు శాఖలను ఆతిశీకి అప్పగించింది. పార్లమెంట్‌లో ఢిల్లీ అధికారుల నియంత్రణ బిల్లుకు ఆమోదం లభించిన మరుసటి రోజే ఈ పరిణామం చోటు చేసుకోవడం విశేషం. ఆప్‌లో కీలక నేతలుగా వ్యవహరించిన మనీశ్ సిసోడియా, సత్యేందర్ జైన్ జైలుకెళ్లడంతో కొద్ది నెలల క్రితం ఆతిశీ, సౌరభ్ భరద్వాజ కేబినెట్‌లో కీలక శాఖల బాధ్యతలు చేపట్టారు. ఇప్పుడు సౌరభ్ ఆధ్వర్యంలోని ఈ శాఖల బాధ్యతలు కూడా ఆతిశీకి అప్పగించారు. ఈ మార్పుతో ఢిల్లీ ప్రభుత్వంలో ఉన్న ఒకే ఒక్క మహిళా మంత్రి వద్ద అత్యధికంగా 14 శాఖలు ఉన్నట్లైంది. తాజా మార్పునకు సంబంధించిన ఫైల్‌ను ఆమోదం నిమిత్తం ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ లెఫ్టినెంట్ గవర్నర్‌కు పంపారని సమాచారం. రాజ్యసభలో ఢిల్లీ బిల్లుపై చర్చ జరుగుతోన్న సమయంలో సౌరభ్ భరద్వాజ్ చూస్తున్న శాఖలను ఉద్దేశించి కేంద్రమంత్రి అమిత్ షా తీవ్ర ఆరోపణలు చేశారు. అర్ధరాత్రి ఫైల్స్ అడుగుతారని, స్పెషల్ సెక్రటరీకి రిపోర్టు చేయొద్దని అధికారులకు చెప్తారంటూ విమర్శలు చేశారు. అలాగే సుప్రీంకోర్టు తీర్పు తర్వాత సర్వీస్ సెక్రటరీని బదలీ చేశారని గుర్తుచేశారు. కేంద్రమంత్రి వ్యాఖ్యల నేపథ్యంలోనే ప్రస్తుత పరిణామం చోటు చేసుకోవడం విశేషం.



## పురుగులున్న చీకటి గదిలో.. ఇమ్రాన్ ఖాన్!

**ఇస్లామాబాద్, ఆగస్టు 8:** తోషాఖానా కేసులో అరెస్టైన పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్‌ను అక్కడి అటక్ జైలుకు తరలించిన విషయం విదితమే. అయితే ఆయనకు జైల్లో ప్రత్యేకంగా ఎటువంటి సదుపాయాలు కల్పించలేదని తెలుస్తోంది. చిన్న చీకటి గదిలో ఇమ్రాన్‌ను ఉంచారని, అందులోనూ చీమలు, ఈగలు ఉన్నట్లు సమాచారం. బాత్‌రూమ్ కూడా అందులోనే ఉందని, ఎవరినీ కలిసేందుకు అవకాశం ఇవ్వడం లేదని ఇమ్రాన్ వర్గీయులు ఆరోపించారు. అయితే లోపల ఇలా ఉన్నా, జైలు బయట మాత్రం భారీ భద్రత కల్పించడం విశేషం. ఓ చిన్నచీకటి గదిలో ఉంచారు. టివి, వార్తాపత్రిక కూడా లేదు. అందులోనే వాష్‌రూమ్ ఉంది. ఈగలు, చీమల బెడద ఎక్కువగా ఉంది. నన్నో ఉగ్రవాదిగా చూస్తున్నారు. ఎవరినీ కలిసేందుకు అనుమతించడం లేదు. అయినప్పటికీ, నా మిగతా జీవితం మొత్తం జైల్లోనే ఉండేందుకు సిద్ధం’ అని ఇమ్రాన్ ఖాన్ చెప్పినట్లు ఆయన తరపున న్యాయవాది వెల్లడించారు. పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్సులో ఉన్న అటక్ జైల్లో శిక్ష అనుభవిస్తోన్న ఇమ్రాన్ ఖాన్‌ను ఆయన తరపు న్యాయవాది నయీమ్ హైదర్ పంతోజీ కలిశారు. కోర్టు తీర్పును సవాలు చేసేందుకు అవసరమైన పత్రాలపై సంతకాలు చేయించుకునేందుకు వెళ్లిన ఆయన, ఇమ్రాన్ దాదాపు గంటన్నర పాటు మాట్లాడారు. ఆ సందర్భంగా జైల్లో కల్పిస్తోన్న సదుపాయాలు దారుణంగా ఉన్నాయని ఇమ్రాన్ చెప్పినట్లు మీడియాలో వెల్లడించారు. అరెస్టు చేసే సమయంలోనూ పోలీసులు వారెంటు చూపించలేదని, తన భార్య గది తలుపులను పగలగొట్టేందుకు ప్రయత్నించారని ఇమ్రాన్ ఆరోపించినట్లు చెప్పారు. మరోవైపు అటక్ జైల్లో ఉన్న తమ అధినేత ఇమ్రాన్‌ఖాన్‌ను అదియాలా జైలుకు మార్చాలని, ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరుతూ పాకిస్థాన్ తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్ పార్టీ సభ్యులు ఇస్లామాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సంపన్న కుటుంబంలో జన్మించిన ఆయన, ఉన్నత చదువు, సామాజిక, రాజకీయ హోదాతో మెరుగైన జీవన విధానానికి అలవాటు పడ్డారని అన్నారు. పాక్ జాతీయ క్రికెట్ జట్టుకూ కెప్టెన్‌గా వ్యవహరించిన ఆయన, ప్రత్యేక సదుపాయాలకు అర్హుడని పిటిషన్‌లో పేర్కొన్నారు. మరోవైపు ఆగస్టు 9న పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీని రద్దు చేసేందుకు ప్రధాని షెహబాజ్ షరీఫ్ సిద్ధమైన విషయం విదితమే.



## 12,13 తేదీల్లో రాహుల్ వాయనాడులో పర్యటన

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ తానుప్రాతినిధ్యం వహిస్తున్న వాయనాడు నియోజకవర్గంలో ఈనెల 12,13 తేదీల్లో పర్యటనకువెళుతున్నారు. పార్లమెంటుసభ్యుడుగా ఆయనపై అనర్హత వేటు ఎత్తివేసిన తర్వాత మొదటిసారి రాహుల్ వాయనాడులో రెండురోజుల పర్యటిస్తున్నట్లు పార్టీ ప్రధానకార్యదర్శి కెసి వేణుగోపాల్ చెప్పారు. ముందురోజే లోక్‌సభ సచివాలయం రాహుల్‌పై విధించిన అనర్హత వేటును ఎత్తివేస్తున్నట్లు నోటిఫికేషన్ జారీ చేసింది. సుప్రీంకోర్టు స్టే విధించడంతో ఆయన తిరిగి ఎంపిగా లోక్‌సభలో ప్రవేశించారు. 12,13 తేదీల్లో వాయనాడులోనే ఉంటారని తేలింది. క్రిమినల్‌పరువు నష్టం కేసులో రెండేళ్ల జైలుశిక్ష పడిన తర్వాత జిల్లా, హైకోర్టులు ఆయన అప్పీలును కొట్టివేసాయి. అయితే సుప్రీంకోర్టులో ఆయన వాదనలకు ఊరట లభించింది. కేసులో రాహుల్ శిక్షపై స్టే విధిస్తూ ఉన్నతస్థాయి వ్యక్తుల గురించి మాట్లాడేటపుడు సంయమనం వ్యవహరించాలన్నారు.



## రాజ్యసభలో తృణమూల్ ఎంపి ఓబ్రియెన్‌పై సస్పెన్షన్ వేటు

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** రాజ్యసభలో మరో ఎంపీపై వేటు పడింది. అనుచిత ప్రవర్తన కారణంగా తృణమూల్ కాంగ్రెస్ సభ్యుడు డెరెక్ ఒబ్రియెన్‌ను చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ సస్పెండ్ చేశారు. ఈ సీజన్ పార్లమెంట్ సమావేశాల మొత్తానికి ఆయనను సస్పెండ్ చేస్తున్నట్లు ధన్‌ఖడ్ ప్రకటించారు. ఢిల్లీ సర్వీసుల బిల్లులపై సోమవారం జరిగిన చర్చ సందర్భంగా ఒబ్రియెన్ తీరుపై చైర్మన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం విదితమే. పబ్లిసిటీ కోసం ఆయన సభలో నాటకీయంగా వ్యవహరిస్తున్నారని ధన్‌ఖడ్ మండిపడ్డారు. ఒబ్రియెన్ ప్రసంగం నుంచి కొన్ని వ్యాఖ్యల్ని రికార్డుల నుంచి తొలగించారు. ఈ క్రమంలోనే ఒబ్రియెన్‌ను సభ నుంచి సస్పెండ్ చేయాలని రాజ్యసభా పక్ష నేత పీయూష్ గోయల్ మంగళవారం తీర్మానం ప్రవేశపెట్టారు.‘ ఆ టిఎంసి ఎంపి సభ కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తున్నారు. చైర్మన్‌ను అగౌరవపరుస్తున్నారు’ అని తీర్మానంలో పేర్కొన్నారు. దీనిపై ఓటింగ్ జరిపిన చైర్మన్ ఒడ్రబియెన్‌ను ఈ సీజన్ సమావేశాల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఈ నిర్ణఆన్ని విపక్ష సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు.



## బ్రెగ్జిట్ రిఫరెండమ్ కాదు రాజ్యాంగబద్ధ అభిప్రాయసేకరణ ముఖ్యం

### 370 అధికరణం రద్దుపై పిటిషన్ల విచారణలో చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** జమ్ముకాశ్మీర్‌లో 370వ అధికరణం రద్దుపై ప్రజాభిప్రాయం తీసుకోవడం అంటే బ్రిటన్‌లోజరిగిన బ్రెగ్జిట్ రిఫరెండమ్ తరహాలో కాదని, ప్రభుత్వ నిర్ధారిత సంస్థలు, వివిధ విభాగాలనుంచి సేకరించాలని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. పార్లమెంటు వంటి చట్టబద్ధమైన సంస్థలనుంచి మాత్రమే అభిప్రాయాలకు విలువ ఉంటుందని, భారత్‌కు రాజ్యాంగపరంగా ప్రజాస్వామ్యం ఉందని ప్రధానన్యాయమూర్తి డివై చంద్రచూడ్ అన్నారు. 370వ అధికరణం రద్దుపై దాఖలయిన పిటిషన్లనున విచారిస్తున్న ధర్మాసనం జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక హోదానిచ్చిన అధికరణం రద్దు పై దాఖలయిన పిటిషన్లపై పిటిషనర్ల తరపున హాజరయిన కపిల్‌సిబాల్‌ను ఉద్దేశించి వాక్యఖ్యలు చేసారు. చీఫ్‌జస్టిస్‌తోపాటు సంజయ్‌కిషన్‌కౌల్, సంజీవ్‌ఖన్నా, బిఆర్ గవాయి, సూర్యకాంత్‌లతోకూడిన బెంచ్ 20కిపైగా దాఖలయిన పిటిషన్లను విచారణచేపట్టింది. 2019లో కేంద్ర ప్రభుత్వం 370వ అధికరణం రద్దు, జమ్ముకాశ్మీర్‌కుప్రత్యేక హోదా రద్దు వంటి అంశాలపై ఈ పిటిషన్లను దాఖలుచేసారు. రద్దు తర్వాత ఈరాష్ట్రాన్ని రెండు కేంద్రపాలితప్రాంతాలుగా విభజించారు. 2020లో ఈ పిటిషన్ల విచారణకు జాబితా అయినా ఐదుగురు జడ్జిలున్న ధర్మాసనం ఏడుగురుసభ్యులున్న బెంచ్‌కు నివేదించేందుకు విముఖత వ్యక్తంచేసింది. కొందరు పిటిషనర్లు కొన్ని అంశాలను లేవనెత్తడంవల్లనే విచారణను ఐదుగురుసభ్యుల ధర్మాసనం విచారిస్తోంది. గత విచారణలో ఉన్నత న్యాయస్థానం ఈ అధికరణం రాజ్యాంగంలోని మౌలిక సూత్రాల్లో ఒకటిగా చేర్చబడినదా రాజ్యాంగంలో ఈ అధికరణం శాశ్వతంగా చేర్చారా అనిప్రశ్నించింది. జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ 1957లో రద్దయిన తర్వాత ఈ అధికరణం అమలుకు వచ్చిందా అని ప్రశ్నించారు. అన్ని ఉపప్రశ్నలను అనుమతిస్తే ప్రత్యర్థివైపునుంచి కూడా ఇవేతరహాలో వస్తాయన్నారు. అదేమేంచేసినట్లయితే 14వ అధికరణం ఉల్లంఘించినట్లేనని, మౌఃకంగా మీ వాదనలు ముందుకు తీసుకెళ్లాలని జస్టిస్ సంజయ్‌కౌల్ పేర్కొన్నారు.

కార్యనిర్వాహక ఉత్తర్వులో రాజ్యాంగంలోని అధికరణాలను తొలగించగలమా అని కార్యనిర్వాహక చట్టంతో రాజ్యంగంలోని కీలక అధికరణాలను తొక్కిపెట్టగలమా అని పిటిషనర్ల తరపు న్యాయవాదికపిల్ సిబాల్ ప్రశ్నించారు. కపిల్‌సిబాల్ వాదనల అనంతరం సీనియర్ న్యాయవాది గోపాల్ సుబ్రహ్మణ్యం తన వాదనలను ప్రారంభిస్తుండగా విచారణను మరుసటిరోజుకు వాయిదా వేస్తున్నట్లుప్రకటించారు.



## ‘ఆ దగ్గు మందు వినియోగం సురక్షితం కాదు’ భారత్‌లో తయారైన సిరప్‌పై డబ్ల్యూహెచ్‌ఒ హెచ్చరికలు

**జెనీవా, ఆగస్టు 8:** భారత్‌లో తయారైన దగ్గు మందు వినియోగంపై ప్రస్తుత ఆరోగ్యసంస్థ హెచ్చరికలు జారీచేసింది. జలుబు, దగ్గు నివారణ కోసం ‘కోల్డ్ అవుట్’ పేరుతో రూపొందించిన సిరప్‌లో పరిమితికి మించి డైథిలీన్, ఇథలీన్ గ్లైకాల్‌లు ఉన్నట్లు తెలిపింది. చెన్నైకి చెందిన ఫోర్ట్స్ లేబోరేటరీస్ ఇరాక్‌లోని డాబిలైఫ్ ఫార్మా కోసం ఈ దగ్గు మందును తయారు చేసింది. ఇరాక్‌లో ఉపయోగిస్తున్న కోల్డ్ అవుట్ నమూనాల్లో డైథిలీన్, ఇథలీన్ గ్లైకాల్‌లు పరిమితికి మించి ఉన్నట్లు గుర్తించామని డబ్ల్యూహెచ్‌ఒ వెల్లడించింది. దీని వినియోగం ఏ మాత్రం సురక్షితం కాదని సూచించింది. ముఖ్యంగా చిన్నపిల్లలు ఈ సిరప్‌ను ఉపయోగిస్తే తీవ్ర అస్వస్థతకు గురై మరణం సంభవించే అవకాశం ఉందని డబ్ల్యూహెచ్‌ఒ హెచ్చరించింది. జలుబు సిరప్‌లో డైథిఒలీన్, ఇథలీన్ వినియోగానికి 0.10 శాతం పరిమితిఉంటే, కోల్డ్ అవుట్‌లో 0.25శాతం డైథిలీన్, 2.1శాతం ఇథలీన్ గ్లైకాల్‌లు ఉన్నట్లు డబ్ల్యూహెచ్‌ఒ తెలిపింది. ఈ సిరప్ భద్రతా, నాణ్యత గురించి డబ్ల్యూహెచ్‌ఒ అడిగిన వదివరాలను కూడా కంపెనీ సమర్పించలేదని ఆరోపించింది. ఇటీవలి కాలంలో భారత్‌లో తయారూన సిరప్ గురించి డబ్ల్యూహెచ్‌ఒ హెచ్చరికలు జారీచేయడం ఇదే ప్రథమం. ప్రస్తుత్తం కోల్డ్ అవుట్ సహా భారత్‌లో తయారూన ఐదు దగ్గు మందులు డబ్ల్యూహెచ్‌ఒ పరిశీలనలో ఉన్నాయి. గతంలో భారత్‌లో తయారైన దగ్గు మందులను ఉపయోగించడం వల్ల ఉజ్బెకిస్థాన్‌లోని గాంబియాలో 89 మంది చిన్నారులు మృతి చెందారు. దీంతో సిరప్‌ను ఉజ్బెకిస్థాన్‌కు సరఫరా చేసిన మరియోన్ బయోటెక్ అనుమతులను భారత్ ప్రభుత్వం రద్దు చేసింది. అంతకుముందు కామెరూన్‌లో చిన్నారుల మృతికి కారణమైన దగ్గు మందు తయారు చేసిన రీమాన్ ల్యాబ్స్ కూడా సిరప్ తయారీలో నాణ్యత పాటించలేదని విచారణలో తేలింది.

## రాహుల్‌కు మళ్లీ అదే బంగ్లా

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** లోక్‌సభ సభ్యుడిగా అనర్హతవేటు పడిన కారణంగా ఖాళీచేసిన బంగ్లాను తిరిగి మళ్లీ రాహుల్ గాంధీకే లోక్‌సభసచివాలయ అధికారులు కేటాయించారు. రాహుల్‌పై విధించిన శిక్షపై సుప్రీంకోర్టు స్టే విధించడంతో తుగ్లక్‌రోడ్డులో ఉన్న బంగ్లానే మళ్లీ రాహుల్ గాంధీకి కేటాయించారు. లోక్‌సభ హౌస్‌కమిటీ ఈమేరకు రాహుల్‌కు సమాచారం ఇచ్చింది. ఈభవనం ఖాళీచేస్తే ఏముంది మొత్తం భారత్ నాఇల్లువంటిదేనని, నాఇల్లే భారత్ అని కాంగ్రెస్ ఎంపి వ్యాఖ్యానించారు. గత ఏప్రిల్‌నెలలోనే రాహుల్‌గాంధీ తన అధికారిక నివాసాన్ని ఖాళీచేసారు. ప్రోటోకాల్‌నిబంధనలను గౌరవిస్తూ ఆయన నిర్ణయం తీసుకున్నారు. మార్చినెలలో సూరత్‌కోర్టు శిక్ష కారణంగా ఆయనపై అనర్హత వేటు పడిన సంగతి తెలిసిందే. అంతేకాకుండానెలరోజుల్లోపు ఖాళీచేయాలని నోటీసులు జారీచేసారు. 2005నుంచి అదే బంగ్లాలో ఉంటున్న రాహుల్‌ను ఖాళీచేయాలని లోక్‌సభ హౌసింగ్‌కమిటీ నోటీసు జారీచేయడంతో వెంటనే రాహుల్ ఆ బంగ్లాను ఖాళీచేసారు. నిజాలు మాట్లాడినందుకుగాను తనకు శిక్షపడిందని, తనకేమీ ఇదే బంగ్లాలో ఉండిపోవాలని ఏమీ లేదని, తనకు ఈ బంగ్లాను భారతప్రజలే ఇచ్చారని, అయితే ఇపుడు లాక్కుంటున్నారని ఆనాడు రాహుల్ వ్యాఖ్యానించారు. కోర్టు ఉత్తర్వులతో వాయనాడు ఎంపి లోక్‌సభకు తిరిగి వచ్చారు.

## ఏంవచ్చిందని బీరేన్‌సింగ్‌ను కొనసాగిస్తున్నారు?

### అవిశ్వాసంపై చర్చలో ఎన్సీపీ నేత సుప్రియాసూలే

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** మణిపూర్‌లో నెలకొన్నప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా వెంటనే మణిపూర్‌ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌ను తప్పించాలని ఎన్‌సిపి నేత సుప్రియా సూలే డిమాండ్‌చేసారు. అదే మరొక ముఖ్యమంత్రి ఉన్నట్లయితే కేంద్రం ఈపాటికే ఆయన్ను రాజీనామా చేయాలని డిమాండ్‌చేసి ఉండేదని, మూడునెలల సుదీర్ఘ వివాదంలో లెక్కలేనంతమంది ప్రాణాలు కోల్పోయారని, మోడీ ప్రభుత్వం బీరేన్‌సింగ్‌ఃు అంత అప్యాయంగా ఎందుకు చూస్తుందో అంతుబట్టడం లేదన్నారు. ఇప్పటివరకూ 179 మందిచనిపోయారని, 60వేలమంది నిరాశ్రయులయ్యారని, మూడువేల ఇళ్లు దగ్ధం అయ్యాయని 40 వేల మంది ఇప్పటికీ సహాయక శిబిరాల్లోనే ఉంటున్నారని ఆమెగ ఉర్తుచేసారు. దాడులు, హత్యలు, అత్యాచారాలు పదివేలకుపైగా ఉన్నాయని, అందువల్లనే ఎన్‌డిఎ ప్రత్యేకించి ప్రధాని మౌనంపైనే నిరసన తెలుపుతూ ఇండియా కూటమి అవిశ్వాసం ప్రవేశపెట్టాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యధోరణి ఒక్కటే స్పష్టం అవుతోందన్నారు. ఆర్థికవ్యవస్థప్రస్తుతం ద్రవ్యోల్బణంతో సతమతం అవుతోందని, సహకార సమాఖ్య తత్వం క్షీణించిందని, రైతు వ్యతిరేక వైఖరిపెరుగుతోందన్నారు. ఆరోగ్య, సర్వే, ఆకలి, మానవాళఃజ స్వేఛ్ఛ, ప్రపంచ సంతోషకర ప్రాంతాలు, పర్యావరణ పరిరక్షణ వంటివాటితోపాటు లింగ సమానత్వం, ప్రజాస్వామ్యం వంటివి అన్నీ దిగజారాయని ఆమె ధ్వజమెత్తారు. అందువల్లనే ఇపుడు అవిశ్వాస తీర్మానంప్రవేశపెట్టామన్నారు.



## అమెరికాలో ‘నేషనల్ డే ఆఫ్ సెలబ్రేషన్’గా ఆగస్టు 15

**వాషింగ్టన్, ఆగస్టు 8:** భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని అమెరికాలో కూడా ప్రత్యేకంగా నిర్వహించుకొనేలా ఓ తీర్మానాన్ని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ తానేదార్ ప్రవేశపెట్టారు. ఆగస్టు 15ను అమెరికాలో ‘నేషనల్ డే ఆఫ్ సెలబ్రేషన్’గా ప్రకటించాలని దీనిలో కోరారు. ఈ తీర్మానానికి కాంగ్రెస్ సభ్యులు బడ్డీ కార్టర్, బ్రాడ్ షర్మాన్ సహ ప్రాయోజకులుగా వ్యవహరించారు. ఆ రోజును ప్రపంచంలోని రెండు అతిపెద్ద ప్రజాస్వామ్యాల్లో సంబురాల దినోత్సవంగా మార్చాలని వారు కోరారు. ఇరుదేశాలు పంచుకొనే ప్రజాస్వామ్య విలువలే బంధానికి, భాగస్వామ్యానికి మూలమని అమెరికా కాంగ్రెస్ సభ్యులు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లి అన్ని దేశాల్లో శాంతి, స్థిరత్వం, సంపద వృద్ధిని సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. జూన్‌లో ప్రధాని నరేంద్రమోడీ అమెరికాలో పర్యటన సందర్భంగా ఈ తీర్మానానికి బీజం పడింది. అధికార దేశ పర్యటనతో ఇరుదేశాల మధ్య విశ్వాసం, పరస్పర అవగాహన, చట్ట పాలన, మానవహక్కులను గౌరవించడం వంటి అంశాలపై అవగాహన పెరిగిందని తీర్మానంలో వెల్లడించారు. భారతీయ మూలాలున్న చాలా మంది అమెరికన్లు ప్రభుత్వ అధికారులుగా, సైనికులుగా, లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులుగా ప్రజాజీవితాన్ని మెరుగుపరుస్తున్నారని దానిలో పేర్కొన్నారు. అమెరికా చట్టాన్ని రక్షిస్తూ, దేశంలోని వైవిధ్యాన్ని కాపాడుతున్నారన్నారు.

# ఉమ్మడి పౌరస్మృతిపై కేరళ సంచలన నిర్ణయం

## అసెంబ్లీలో కీలక తీర్మానం



**తిరువనంతపురం, ఆగస్టు 8:** ఉమ్మడి పౌరస్మృతిపై దేశవ్యాప్తంగా సర్వత్రా చర్చ జరుగుతునన నేపథ్యంలో కేరళ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. యూనిఫాం సివిల్ కోడ్‌కు వ్యతిరేకంగా కేరళ అసెంబ్లీ తీర్మానం చేసింది. ఇదివరకే ఈ ఉమ్మడి పౌరస్మృతిని వ్యతిరేకిస్తూ సిపిఎం, కాంగ్రెస్ పార్టీలు సెమినార్లు, మీటింగ్‌లు ఏర్పాటు చేశాయి. దీంతో యూనిఫామ్ సివిల్ కోడ్‌ను వ్యతిరేకిస్తూ తీర్మానం చేసిన తొలి శాసనసభగా కేరళ నిలిచింది. ఈ సందర్భంగా కేరళ సిఎం కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వ తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. యూనిఫామ్ సివిల్ కోడ్‌పై మోడీ సర్కార్ చేస్తున్న హడావుడి తొందరపాటు చర్యగా అభివర్ణించారు. యూసిసిని అమలు చేయడం అంటే భారత రాజ్యాంగంలో ఉన్న లౌకిక వాద భావనను ధ్వంసం చేయడమేనని పేర్కొన్నారు. మనుస్మృతిని రాజ్యాంగంగా భావించే సంఘ్ పరివార్ భారత రాజ్యాంగాన్ని గౌరవించడం లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సంఘ్ పరివార్ అమలు చేయాలనుకుంటున్న ఉమ్మడి పౌరస్మృతి రాజ్యాంగంలో పేర్కొన్న ఉమ్మడి పౌరస్మృతి ఒకటి కాదని ఆరోపించారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు దేశంలో నెలకొన్న అనేక సమస్యల నుంచి బిజెపిపై దేశప్రజల దృష్టిని మరలించేందుకు యూసిసి అంశాన్ని తెరపైకి తెస్తోందని విజయన్ మండిపడ్డారు. రాజ్యాం గంలోని ఆర్టికల్ 44, యూనిఫామ్ సివిల్ కోడ్‌ను అమలు చేయడానికి మాత్రమే ప్రతిపాదిస్తుందని అది కాల క్రమేణా వివిధ మతాలకు చెందిన సంస్థలతో ఏకాభిప్రాయం, చర్చల ద్వారా మాత్రమే అమలు చేయాలని సూచిస్తోందని గుర్తుచేశారు. దేశపౌరులు తమ చట్టాలను ఎంచుకునే హక్కులను గౌరవించడం ద్వారా మాత్రమే పార్లమెంటు ఉమ్మడి పౌరస్మృతిని ఆమోదిం చాలని, ప్రజలను ఒత్తిడి చేయవద్దని అంబేద్కర్ చెప్పి నట్లు తెలిపారు. దీనిపై స్పందించిన ప్రతిపక్షం నేత విడి సతీశన్ కూడా ఈ తీర్మానానికి మద్దతు తెలిపారు. పౌర సత్వ సవరణ చట్టం, సాగు చట్టాలకు వ్యతిరేకంగా గతంలో కేరళ అసెంబ్లీ తీర్మానాలు చేసింది. సిఎఎకు వ్యతిరేకంగా తీర్మానాన్ని ఆమోదించిన తొలి రాష్ట్రంగా కేరళ నిలిచింది. ఇప్పటికే ఈ ఉమ్మడి పౌరస్మృతి అంశంపై లా కమిషన్, న్యాయ మంత్రిత్వశాఖలు కూడా వారి అభిప్రాయాలను తెలియజేయాలని జూన్ 14వ తేదీనే కేంద్రం నోటీసులు జారీ చేసింది. దేశంలోని ప్రజలందరికీ ఒకటే రాజ్యాంగం ఉంది. కానీ వేర్వేరు మతాలకు సివిల్ చట్టాలు మాత్రం వేర్వేరుగా ఉన్నాయి. వివాహం, వారసత్వానికి సంబంధించి మతపరమైన ఆచారాలు, ఒక్కో మతానికి ఒక్కో రకమైన చట్టాలు ఉన్నాయి.

దేశ ప్రజలం దరికీ ఒకే రకమైన సివిల్ చట్టాలు అమలు చేయడమే యూనిఫామ్ సివిల్ కోడ్.

9-08Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:20 AM Page 1



## ఉదారత చాటుకున్న సిఎం వైఎస్ జగన్

# గ్రామీణ ప్రాంత విద్యార్థినికి ఆర్థిక భరోసా



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,ఆగస్టు 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని పాల కొల్లుకు చెందిన దంగేటి జాహ్నవి తన ఉన్నత చదువుకు గత ఏడాది జూలైలో రాజమహేంద్ర వరం పర్యటన సందర్భంగా కలిసి వినతిపత్రం ఇవ్వడంతో చేసిన సాయానికి జాహ్నవి కుటుంబ సభ్యులు సిఎం జగన్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే నాసా ఇంటర్నేషనల్ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రామ్‌లో పాల్గొని చరిత్ర సృష్టించిన మొదటి ఇండియన్‌గా జాహ్నవి గుర్తింపు తెచ్చుకోగా గతంలో జాహ్నవి ఏవియేషన్ శిక్షణకు ఏపి ప్రభుత్వం 50 లక్షల రూపాయలు సాయం అందజేసినట్లు తెలిపారు. రాజమహేంద్రవరం ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్ నుండి వరద బాధితులను పరామర్శించేందుకు కోనసీమ జిల్లాకు బయలుదేరుతున్న ముఖ్యమంత్రిని కలిసిన జాహ్నవి అమెరికా ఫ్లోరిడాలో కమర్షియల్ ఫైలెట్ శిక్షణ నిమిత్తం అవసరమైన ఆర్థిక సాయం చేయాలని మరోసారి విజ్ఞప్తి చేయడంతో సిఎం జగన్ సానుకూలంగా స్పందించారు. భారత సంతతికి చెందిన కల్పనాచావ్లా, సునీతా విలియమ్స్‌లా అంతరిక్షంలోకి అడుగుపెట్టాలన్న సంకల్ప స్ఫూర్తితో ముందుకెళ్తున్నట్లు జాహ్నవి సిఎంకి వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కలిసిన సమాచార శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ, జాహ్నవి కుటుంబ సభ్యులు గతంలో మీరు చేసిన ఆర్థిక సాయంతో గ్రామీణ ప్రాంతానికి చెందిన జాహ్నవి ఐఐఏఎస్ ఫ్లోరిడా, యూఎస్‌ఏ నుండి సైంటిస్ట్ వ్యోమగామి అభ్యర్థిగా సిల్వర్‌వింగ్స్ అందుకున్నారని సిఎం జగన్‌కి సమాచార శాఖామంత్రి వేణుగోపాల్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, జాహ్నవి కుటుంబ సభ్యులు ఉన్నారు.

# అమెరికాలో శిద్దా పుట్టినరోజు వేడుకలు

## న్యూయార్క్‌లో వెలిసిన గ్రీటింగ్స్ ఫ్లెక్సీలు

**ఒంగోలు -ప్రభాతవార్త ప్రతినిధి** మాజీ మంత్రి శిద్దారాఘవరావు పట్ల అమెరికాలోను అభిమానం వెల్లివిరిసింది. ఆయన చిన్న చిన్న వేడుకలు జరుపుకునేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇండియా నుండి అమెరికా వరకు అభిమానులు వేడుకలు అమెరికాకు చేరాయి. న్యూయార్క్ సిటీలోని టైం




స్క్వేర్ వద్ద మాజీ మంత్రి శిద్దా రాఘవరావు వేడుకలను అట్టహాసం చేసేందుకు ఏర్పాటు చేశారు. న్యూయార్క్ సిటీ లోని టైంస్క్వేర్ వద్ద బర్త్ డే సెలబ్రేషన్స్‌ను ఆయన అభిమానులు గ్రాండ్‌గా ఏర్పాటు చేశారు. అమెరికాలోని టాప్ సిటీలలో ఒకటైన న్యూయార్క్‌లో ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ అభిమానులు ఏర్పాటు చేసిన డిజిటల్ యాడ్‌లు అక్కడి ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ నెల 10న ఆయన పుట్టినరోజు జిల్లాలో కూడా అభిమానులు భారీగానే ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ప్రత్యేకించి దర్శి నియోజకవర్గం, ఒంగోలు, సంతనూతలపాడు నియోజక వర్గాలలో అయన అభిమానులు వేడుకలను పురస్కరించు పలుసేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఏడాది జన్మదిన వేడుకలు జిల్లా నలుమూలలతో పాటు విదేశాలలో అట్టహాసంగా జరగనున్నాయి. శిద్దా పుట్టినరోజు సందర్భంగా మరిన్ని సేవా కార్యక్రమాలతో పాటు భారీగా ఫ్లెక్సీలు కూడా ఆయన అభిమానులు ఏర్పాటు చేయడానికి రెడీ అయినట్లు తెలుస్తుంది.



# పేలిన పెట్రోల్ బంక్ ఎగసిపడిన మంటలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,ఆగస్టు 8, ప్రభాతవార్త:** తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం తొస్సిపూడిలో ఇండియన్ ఆయల్ పెట్రోల్ బంక్ పేలింది. పేలుడు ధాటికి భారీ శబ్దం రావడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఆ వివరాల్లోకి వెళితే..తొస్సిపూడి గ్రామంలోని ఇండియన్ బంక్ ప్రక్కన ఉన్న షెడ్డులో బాణాసంచా నిల్వ ఉంచడంతో ఈ పెను ప్రమాదానికి కారణమయ్యిందని స్థానికులు చెబుతున్నారు. అనుకోకుండా బాణాసంచా పేలుడు సంభవించడంతో ఆ పక్కనే ఉన్న పెట్రోల్ బంక్ కూడా బ్లాస్టయ్యిందని, ఉదయం పూట ఈ ప్రమాదం జరగడంతో పెద్దగా జనసంచారం లేకపోవడంతో అదృష్టవశాత్తు ప్రాణ నష్టం తప్పింది. ఈ ఘటనలో బంక్ ప్రక్కన ఉన్న గాయత్రి రైస్‌మిల్ స్వల్పంగా ధ్వంసం కాగా బంక్ పేలుడుతో భూకంపం వచ్చినట్లు శబ్దాలు వినిపించాయని చుట్టుప్రక్కల మూడు గ్రామాల్లోని ప్రజలు చెబుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు, ఫైర్ సిబ్బంది, అప్రమత్తమై సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టడంతో పాటు ప్రమాద సంఘటన వివరాలపై దర్యాప్తు నిర్వహించారు.

# చిరంజీవి నిజాలే మాట్లాడారు

## ప్రభుత్వానికి సలహా ఇచ్చారు : గంటా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త** చిరంజీవి చెప్పిన దానిలో తప్పేముంది నిజాలే మాట్లాడారు ప్రభుత్వానికి ఒక సలహా ఇచ్చారు అంతే కదా.. అని గంటా శ్రీనివాసరావు ట్విట్టర్‌లో పేర్కొన్నారు. విమర్శలకు, వివాదాలకు దూరంగా ఉండే అందరివాడు మెగాస్టార్ చిరంజీవి ఆయనకు కూడా ఇబ్బంది కలిగి అలా మాట్లాడారంటే అర్థం చేసుకోండి.. రాష్ట్రం ఎలాంటి పరిస్థితుల్లో ఉందో... చిరంజీవి చెప్పిన దానిలో తప్పేముంది. నిజాలే మాట్లాడారు. ప్రభుత్వానికి ఒక సలహా ఇచ్చారు అంతే కదా.. మీరు ప్రత్యేక హోదా గురించి.. రోడ్ల నిర్మాణం గురించి.. ప్రాజెక్టుల గురించి... పేదవాడి కడుపు నింపే ఉద్యోగ ఉపాధి కల్పన గురించి ఆలోచించి రాష్ట్రాన్ని ముందుకు నడిపించండి.. అలా కాదని పిచ్చుకపై బ్రహ్మాస్త్రం లాగా ఇండస్ట్రీ మీద పడతారేంటి.. ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తే ప్రభుత్వాలను గుండెల్లో పెట్టుకుంటారన్నారు.

ఆయన చెప్పిన వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి వైపు దృష్టి సారించకుండా పట్టుమని పది నిమిషాలు తమ శాఖలు గురించి మాట్లాడలేని మంత్రులందరూ మీడియా ముందుకు వచ్చి అదేదో బ్రహ్మాండం బద్ధలైనట్టు ఏదేదో ఆయన గురించి మాట్లాడటం సరికాదు.. ఏపీ ప్రభుత్వం సినిమా పరిశ్రమపై కాకుండా ఉద్యోగాలు, పేదలపై దృష్టి సారించాలన్న మెగాస్టార్ చిరంజీవి వ్యాఖ్యలను తెలుగు ప్రజలందరూ సమర్ధిస్తున్నారని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# దుర్గమ్మకు బంగారు గొలుసు బహూకరణ

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 8, ప్రభాతవార్త :** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి యందు హుండీల లెక్కింపు, దర్శనం టికెట్లు, విరాళాలు, సేవా టికెట్లు, లైసెన్సులు, తదితర ఆదాములో ఉండి ఆలయం అన్ని ఖర్చులో పోగా మిగిలిన సొమ్మును ప్రతి సంవత్సరం గుర్తింపు పొందిన బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్.డి) చేయడం జరుగుచున్నది. 2020-21 సంవత్సరం ఆలయానికి 149.63 కోట్లరూపాయల ఎఫ్.డి'లు ఉండగా, గత 2 సంవత్సరాల్లో 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ.30.52 కోట్లు, 202-23 ఆర్థిక సంవత్సరం రూ.64.43 కోట్లు మరియు 2023 జులై వరకు రూ.5.71 కోట్లు మొత్త రూ.100.66 కోట్ల నిధులను ఎఫ్.డి'ల రూపంలో బ్యాంకులో డిపాజిట్ చేయడంతో ఇప్పటి వరకు మొత్త ఎఫ్.డి'ల విలువ రూ.250,29,91,621/-లకు చేరింది. ఈ మొత్తంలో ఉద్యోగుల పెన్షన్ ఫండ్ రూ.57.43 కోట్లు, బంగారు కిరీటం తయారీ నిమిత్తం. రూ.2.73కోట్లు, భూముల అమ్మకం వలన రూ.1.32 కోట్లు, శాశ్వత పూజలకు 11.26 కోట్లు, వేద పాఠశాలకు 49 లక్షలు ఎఫ్.డి'లు పోను ఆలయానికి రూ.177.07 కోట్లు రిజర్వ్ ఫండ్‌గా ఉంది. అన్నదాన విభాగం 2020-21 సంవత్సరం వరకు రూ.71.94 కోట్ల ఎఫ్.డి'లు ఉండగా, గత 2 సంవత్సరాల్లో 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ.10 కోట్లు, 2022-23 ఆర్థిక సంవత్సరం రూ.12.50కోట్లు, 2023 జులై వరకు రూ.2.50కోట్లు వెరశి మొత్తం రూ.25కోట్ల నిధులు ఎఫ్.డి'ల రూపంలో డిపాజిట్ చేయడం జరిగింది. దీనితో ఎఫ్.డి'ల మొత్తం విలువ 96.54కోట్లకు చేరిందని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. శ్రీ దుర్గామల్లేశ్వర



స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ ప్రసాదం తయారీ మరియు అన్నదాన విభాగాల తనిఖీలో భాగంగా ప్రసాదాలు ముడిసరుకుల నాణ్యతను పరిశీలించి, ప్రసాదం, అన్నదాన విభాగాల సిబ్బందికి తగు సూచనలు చేశారు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మకు "ఎస్ఎసి జ్యుయలర్స్" టి.నగర్, చెన్నయ్‌కు చెందిన మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.అనంత పద్మనాభన్ అమ్మవారికి అలంకారం నిమిత్తం 92 గ్రాముల బంగారు హారమును ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కర్నాటి రాంబాబుకు అందచేశారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేసి, ప్రసాదము, శేషవస్త్రమును అందచేశారు.

# దొంగల భయంతో టమాటా తోటకు సిసి కెమెరాలు!

**ముంబయి, ఆగస్టు 8:** మార్కెట్లో ప్రస్తుతం టమాటా ధరలు చూసి జనం హడలిపోతున్నారు. గత రెండు నెలల నుంచి రోజురోజుకు ధర కొండెక్కి కూర్చుంటోంది. జూన్ నెల ప్రారంభంలో కిలో రూ.30 లోపు ఉన్న టమాటా ఆ నెల రెండో వారం నుంచి పెరుగుతూ వస్తోంది. ప్రస్తుతం డబుల్ సెంచరీ దాటేయడంతో టమాటా కొనే ఆలోచనలను సామాన్యలు విరమించుకుంటున్నారు. ధరలకు రెక్కలు రావడంతో దేశంలోని పలు చోట్ల టమాటా దొంగతనం ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో టమాటా ధరలపైనే చర్చలు జరుగుతున్నాయి. టమాటాలతో వెళుతోన్న ట్రక్కులు మిస్సింగ్, పొలాల్లోకి చొరబడి పంటను ఎత్తుకెళ్లడం వంటివి జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఓ రైతు తెలివిగా వ్యవహరించాడు. తనకు అలాంటి పరిస్థితి రాకుండా టమాటా సాగుచేస్తోన్న పొలంలో ఏకంగా సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేశాడు. మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్ జిల్లాకు చెందిన శరద్ రావత్ అనే రైతు తన పొలంలో టమాటాలను దొంగలు ఎత్తుకెళ్లకుండా రక్షణగా సిసి కెమెరాలతో నిఘా పెట్టాడు. టమాటా ధరలు రికార్డుస్థాయికి చేరడంతో చాలా చోట్ల దొంగతనాలు జరుగుతున్నాయని, అందుకే సిసి కెమెరాలను ఏర్పాటు చేశానని రావత్ తెలిపారు. ఇందుకోసం రూ.22 వేలు ఖర్చుపెట్టానని పేర్కొన్నారు. ప్రస్తుతం మహారాష్ట్రలో కిలో టమాటా రూ.160గా ఉంది. దేశంలో టమాటాలు చోరీకి గురవుతున్న విషయం తెలిసిందే. కర్ణాటకలోని కోలారు నుంచి రాజస్థాన్‌లోని జైపూర్‌కు టమాటాల లోడుతో వెళుతోన్న ట్రక్ అదృశ్యమైంది. అందులో సుమారు రూ.21 లక్షల విలువైన టమాటాలు



ఉన్నాయి. మరో ఘటనలో ఝార్ఖండ్ కూరగాయల మార్కెట్‌లో 40 కిలోల టమాటాలను దొంగిలించారు. ఒక్క టమాటాయే కాదు కూరగాల ధరలన్నీ మండిపోతున్నాయి. పెరిగిన ధరలతో సామాన్యుడి వంటింటి బడ్జెట్ రెండింతలు పెరిగిపోయింది. ఇక, కొనేవాళ్లు కరువై ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లోని కూరగాయలు వ్యాపారులు లబోదిబో మంటున్నారు. టమాటా ధర చాలా ఎక్కువగా ఉందని అందుకే వాటికి కొనే సాహసం చేయడం లేదని ఓ వ్యాపారి వాపోయాడు. ఇక నెలరోజుల్లో రిటైల్ ధరలు 33 శాతం మేర పెరిగాయి.

ప్రభుత్వం కొంత ఉపశమనం కలిగించినా అవేమీ సామాన్యులకు ఊరట కలిగించడం లేదు.

గతవారం తగ్గినట్లే తగ్గిన టమాటా మళ్లీ రూ.200కు చేరింది. ఆగస్టు 1 నాటికి కిలో టమాటా సగటు ధర రూ.120 ఉండగా కేవలం వారం రోజుల్లోనే ఇది రూ.132.5కి చేరడం గమనార్హం.

# వైఎస్సార్సీ ప్రభుత్వంలో పోలవరం నిర్మాణం ప్రశ్నార్థకమే!




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

## నిర్వాసితులను నీటిలో ముంచిన జగన్

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఆగస్టు 8 ప్రభాతవార్త** ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో 5 కోట్ల ఆంధ్రుల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడం ప్రశ్నార్థకమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. మంగళవారం తిరుపతిలో ఏర్పాటు చేసిన విలూకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు 150 అడుగుల మేర నిర్మాణం జరగాల్సి ఉంది. అయితే 45.72 వరకు ఎత్తు తగ్గించి నిర్మాణం చేస్తే ప్రయోజనం ఉండదన్నారు. ఆనాడు వైఎస్.రాజశేఖర్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని తరువాత ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు కూడా అదే ఎత్తును కొనసాగించారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం రాష్ట్ర ప్రయోజనాలను పక్కన పెట్టి జాతీయ ప్రాజెక్టుకు అయ్యే ఖర్చును కేంద్రానికి తగ్గించాలని చూస్తున్నారు తప్ప, కేంద్రం యొక్క కుట్రపూరితమైన నిర్ణయంపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఆయన పిరికితనం వల్ల రాష్ట్ర ప్రజల జీవనాడి అయిన పోలవరం నిర్మాణం ప్రశ్నార్థకంగా మారిందని దుయ్యబట్టారు. ఓ వైపు ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని చంపేసి, మరో వైపు పోలవరం ప్రాజెక్టును గోదావరిలో ముంచేశాడని మండిపడ్డారు. నిన్నటి రోజున పోలవరం ముంపు గ్రామాల్లో పర్యటించిన జగన్ అక్కడ నిర్వాసితులతో మాట్లాడిన సందర్భంగా కేంద్ర క్యాబినెట్‌లో ఆమోదం జరగాలని, అప్పటి వరకు తానేమీ చేయలేనని చెప్పడం అతని చేతగాని పాలనకు నిదర్శనమన్నారు. ప్రాజెక్టు ఎత్తు 150 అడుగులు ఉంటే 194 టిఎంసిల నీరు నిల్వ ఉండే అవకాశం ఉందన్నారు. తద్వారా ఉత్తరాంధ్ర, రాయలసీమ, కోస్తాలకు సాగు, తాగునీరు అందే అవకాశం, దీంతో పాటు 940 మెగావాట్ల విద్యుత్తు తయారు చేసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. పోలవరం ముంపు గ్రామాల నిర్వాసితులకు దొంగ మాటలు చెప్పి పరిహారం ఇవ్వకుండా మోసం చేశారని సిఎం ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈనెల 23న ఏలూరులో రైతు సంఘాలు, ఇరిగేషన్ నిపుణులు, వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం యొక్క విధి విధానాలను ఎండగట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు సిపిఐ ఆధ్వర్యంలో బస్సు యాత్ర చేపడతామన్నారు. ఈనెల 17వ తేదీ విశాఖలో ప్రారంభమయ్యే బస్సు యాత్ర సెప్టెంబర్ 8వ తేదీ వరకు కొనసాగుతుందని అన్నారు. 8వ తేదీ ముగింపు సందర్భంగా తిరుపతిలో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పి.హరినాథరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామానాయుడు, జిల్లా కార్యదర్శి మురళి, నేతలు చిన్నం పెంచలయ్య, రాధాకృష్ణ, విశ్వనాథ్, నదియా తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పత్రుల అభివృద్ధికి రూ.2532కోట్లుపైగా వ్యయం



## నాడు - నేడు కార్యక్రమం కింద పలు ఆసుపత్రుల అభివృద్ధికి చర్యలు : మంత్రి రజని

**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్కులు, పిహెచ్‌సీలు, సిహెచ్‌సిలతో సహా అన్ని స్థాయిల ఆస్పత్రుల అభివృద్ధికి రూ.2532కోట్లు పైవ వ్యయంతో నిర్మిస్తున్నారు. అతి త్వరలోనే నూతన భవనాలు అందుబాటులోకి తీసుకుని రానున్నారు. ఈ అంశానికి సంబంధించి వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక సమాచారాన్ని వెల్లడించింది. ఈ విషయాన్నిఏపీ వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడుదల రజని తెలిపారు. ధృవీకరించారు. సీఎం జగన్మోహనరెడ్డి ఆశయాలకు అనుగుణంగా వైద్యరంగంలో సంస్కరణలు చోటు చేసుకుంటున్నాయన్నారు. సిఎం ఆలోచనలు ఆచరణలోకి రావాలన్నా, ప్రభుత్వ ఆశయాలు నెరవేరాలన్నారు. ఇందుకు సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇన్ని వేల కోట్ల రూపాయల ప్రజాధనానికి ఒక విలువ దక్కాలంటే వైద్య సిబ్బంది నిజాయితీగా కష్టపడి పనిచేయాలని తెలిపారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అప్పుడే తగిన న్యాయం దక్కుతుందని చెప్పారు. అన్ని ఆసుపత్రుల్లో శానిటేషన్, పెస్ట్ కంట్రోల్, డైట్, సెక్యూరిటీ ఏజెన్సీలపై నిబంధనలు అనుగుణంగా పనిచేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఎక్కడైనా సరే నిబంధనలకు అనుగుణంగా ఏ ఏజెన్సీ పనిచేయకపోయినా బిల్లులు ఆపేయాలని తెలిపారు. అక్రమాలకు పాల్పడే వారికి ఎవరూ అండగా నిలవొద్దని చెప్పారు. అన్ని ఆసుపత్రులను తాను స్వయంగా తనిఖీ చేస్తానని, ఎక్కడైనా సమస్యలు తన దృష్టికి వస్తే వెనువెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని జిల్లాల డిసిహెచ్ ఎస్‌లు, ఇతర ఉన్నతాధికారులు ఎవరూ కూడా అలసత్వానికి తావీయొద్దని మంత్రి విడదల రజని సూచించారు. జిల్లాల, రాష్ట్ర ఉన్నతాధికారులంతా క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లాలని చెప్పారు. అన్ని ఆసుపత్రులపై నిత్యం పర్యవేక్షణ ఉండాలని సూచించారు. రోగులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలలన్నీ ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేసేలా చూడాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉందని చెప్పారు. అవినీతికి తావులేకుండా పనిచేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టంగా ఆదేశాలు జారీ చేస్తూనే ఉన్నారని, అందుకు అనుగుణంగా అంతా పనిచేయాలని చెప్పారు. కాంట్రాక్టర్లు, సర్వీస్ ప్రొవైడర్లకు అనుకూలంగా పనిచేస్తూ ప్రజాధనం దుర్వినియోగం చేయాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కఠిన చర్యలకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. జాతీయ రహదారులు వెంబడి ఉండే ఆసుపత్రులు, ప్రమాదాలు ఎక్కువగా నమోదవుతున్న ప్రాంతాల్లో ఉన్న ఆసుపత్రుల్లో బ్లడ్ బ్యాంకుల ఏర్పాటు, లేదా రక్తం అందుబాటులో ఉండేలా ఏదైనా నూతన విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేలా కృషి చేస్తామన్నారు. చిలకలూరిపేట, నరసరావుపేటలోని ఆసుపత్రుల్లో ట్రామాకేర్ సెంటర్ల ఏర్పాటుకు అంచనాలు రూపొందించాలని చెప్పారు. తమ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఏపివివిపి పరిధిలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ కిందకు తీసుకురాగలిగామని, అందుకు అధికారులు బాగా కృషి చేశారని తెలిపారు. న్యూట్రీషన్ రిహాబిలిటేషన్ సెంటర్లను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. పేదలందరికి ఉచితంగా ఆధునీక వైద్యం అందాలన్నదే సీఎం జగన్ లక్ష్యమన్నారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఒకపై ఏ ప్రభుత్వ ఆస్పత్రిలో సిబ్బంది కొరత ఉండదన్నారు. అందులో భగంగా ఎప్పటికప్పుడు సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఖాళీ పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతినిచ్చిందన్నారు. జీవో 188ను ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందనా న్నరు. అన్ని వైద్యరంగ శాఖల్లో పోస్టులు భర్తీ అవుతాయన్నారు. రాష్ట్రంలో ఏపివివిపి కింద 173 సిహెచ్‌సిలు, 53 ఏరియా వైద్యశాలలు, 17 జిల్లా ఆసుపత్రులు, 2 ఎంసిహెచ్‌లు నడుస్తున్నాయని తెలిపారు. మరో చెస్ట్ డిసీజ్ ఆసుపత్రి కూడా నడుస్తున్నదని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 251 ఆసుపత్రులు ఏపివివిపి కింద ఉన్నాయని, మొత్తం మీద 16,340 పడకల సామర్థ్యంతో ఈ ఆసుపత్రులు నడుస్తున్నాయని తెలిపారు. ఆస్పత్రుల అభివృద్ధిపై మంత్రి విడుదల రజనీమాట్లాడుతూ జగనన్న ముఖ్యమంత్రి అయ్యేవరకు ఈ ఆసుపత్రుల్లో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అనే చందంలో ఉండేదని తెలిపారు. దశాబ్దాలు అవే వసతులు, అదే సిబ్బందితో ఈ ఆసుపత్రులు నడుస్తూ ఉండేవని చెప్పారు. ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైద్య వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేశామని చెప్పారు. గతంలో వైద్య సిబ్బంది ఒక లెక్క అనేది లేకుండా ఉండేవారని,

ఇప్పుడు ఏపివివిపికి సంబంధించిన అన్ని ఆసుపత్రుల్లోనూ సిబ్బంది ఏకరీతిగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఇకపై రాష్ట్రంలోని అన్ని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రుల్లో 8 మంది డాక్టర్లు సహా మొత్తం 31 మంది సిబ్బంది ఉంటారని తెలిపారు.

# పల్నాడు గడ్డపై పాదయాత్ర నా అదృష్టం

## -దళితుడైన మాల కన్నమదాసును సర్వసైన్యాధ్యక్షుడిని చేసి గౌరవించిన నేల గురజాల: నారా లోకేష్



**అమరావతి, ఆగస్టు 8, ప్రభాతవార్త ప్రతినిధి:** పౌరుషానికి పల్నాడు ప్రతీక అని అలాంటి గడ్డపై పాదయాత్ర చేయటం పాదయాత్ర చేయటం నా అదృష్టమని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. వినుకొండ అదిరిపోయిందని, మాచర్ల మాస్ దెబ్బ అదుర్స్ అని, గురజాల గర్జించిందని అన్నారు. దళితుడైన మాల కన్నమదాసుని సర్వ సైన్యాధ్యక్షుడిని చేసి గౌరవించిన నేల గురజాల అన్నారు, యుద్ధానికి వెళ్తున్న భర్తకు వీర తిలకం దిద్ది సాగనంపిన మగువ మాంచాల పుట్టిన ప్రాంతం గురజాల అన్నారు.. దైద అమరలింగేశ్వరస్వామి దేవాలయం శ్రీ పాతపాటేశ్వరి అమ్మవారు ,శ్రీ ఇష్ట కామేశ్వరస్వామి ఆలయాలు ఉన్న పుణ్యభూమి గురజాల అని పేర్కొన్నారు. ఘన చరిత్ర గల గురజాల గడ్డపై పాదయాత్ర చేయటం నా అదృష్టం అన్నారు. యువగళం ప్రజాగళమని పేర్కొన్నారు. జగన్ అంత పిరికోడిని నేను ఈ ప్రపంచంలోనే చూడలేదన్నారు. లోకేష్ పాదయాత్ర చేస్తే జగన్‌కు భయం అన్నారు. చంద్రబాబునాయుడు ప్రాజెక్టులు చూడటానికి వెళ్లే జగన్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని అన్నారు.. జగన్ ప్రజల్లోకి వెళ్లడని, ప్రజలు కష్టాల్లో ఉంటే జగన్ ప్యాలస్‌లో పడుకుంటారని అన్నారు. మేం ప్రజల్లోకి వెళితే వైకాపా వాళ్లని పంపి రాళ్లు వేయిస్తారని అన్నారు. తాను ముందే చెప్పానని సాగనిస్తే పాదయాత్ర.. అడ్డుకుంటే వైకాపాకు అంతిమ యాత్ర అన్నారు. జగన్ ఇంట్లో దొంగలు ఎలా పడ్డారు? రెండో డౌట్ సిఎం ఇంట్లో దొంగలు పడినపుడు జగన్ ఏంచేస్తున్నారు? మూడో డౌట్ దొంగ ఇంట్లో దొంగలు ఎలా పడ్డారు? అని తెలిపోయిందన్నారు. సిఎం డిజిటల్ సైన్ ఉపయోగించి 225 ఫైల్స్ సెటిల్‌మెంట్ చేశారని అన్నారు. ఆయనకు తెలియకుండా ఫైల్స్ క్లియర్ అవుతున్నాయని అన్నారు. కోట్లు చేతులు మారుతున్నాయని దుయ్యబట్టారు. ఆ టైంలో జగన్ పబ్జీ ఆడుతున్నారని విమర్శించారు. అటెండర్లు, డేటా ఆపరేటర్ల మీద కేసులు పెట్టి చేతులు దులుపుకున్నారని అన్నారు. జగన్ 420 అయితే ఉమ్మడి గుంటూరు జిల్లా వైకాపా నేతలు 840లు అన్నారు. ఎందుకంటే జగన్ అమ్మను, చెల్లిని బయటకు గెంటేశారని అన్నారు. గుంటూరు జిల్లా వైకాపా నేతలు అమ్మలాంటి అమరావతిని చంపేసారని అన్నారు. రాజధాని రాష్ట్రానికి మధ్యలో ఉండాలని జగన్ అన్నారని, అసెంబ్లీలో అమరావతికి జై కొట్టారన్నారు.. కనీసం 30 వేల ఎకరాలు ఉండాలని అన్నారని పేర్కొన్నారు. కానీ గెలిచిన తర్వాత జగన్ మాట మార్చారని, మడమ తిప్పారని అన్నారు. రాష్ట్రానికి లైఫ్‌లైన్ అయిన అమరావతిని జగన్ విధ్వంసం చేశారన్నారు. అమరావతిని స్మశానం అన్నారని పేర్కొన్నారు. జగన్ కుట్రలను తట్టుకుని అమరావతి నిలబడిందన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వైకాపా నేతలకు సిగ్గుంటే పుట్టిన ప్రాంతంపై ప్రేమ ఉంటే జగన్‌ను నిలదీయాలన్నారు. పరిపాలనా సౌలభ్యం కోసం ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం అన్నారు. జగన్ కుడిచేత్తో పది రూపాయలు ఇచ్చి ఎడమ చేతోత్త వంద రూపాయలు కొట్టేస్తున్నారని అన్నారు. 2300 కీమీ పాదయాత్రలో ప్రజల కష్టాలను చూశానని, కన్నీరు తుడుస్తానని అన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో అనే సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించామని అన్నారు. గురజాలను అభివృద్ధి చేసింది తెదేపానేఅన్నారు. 2014 నుంచి 2019 వరకు రూ.2265 కోట్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది పల్నాడు పులి యరపతినేని శ్రీనివాస్ అన్నారు.





### చిరంజీవి చెప్పిన దానిలో తప్పేముంది నిజాలే మాట్లాడారు

# ప్రభుత్వానికి ఒక సలహా ఇచ్చారు అంతే కదా..

### ట్విట్టర్ వేదికగా గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త

చిరంజీవి చెప్పిన దానిలో తప్పేముంది నిజాలే మాట్లాడారు ప్రభుత్వానికి ఒక సలహా ఇచ్చారు అంతే కదా.. అని గంటా శ్రీనివాసరావు ట్విట్టర్‌లో పేర్కొన్నారు. విమర్శలకు, వివాదాలకు దూరంగా ఉండే అందరివాడు మెగాస్టార్ చిరంజీవి ఆయనకు కూడా ఇబ్బంది కలిగి అలా మాట్లాడారంటే అర్థం చేసుకోండి.. రాష్ట్రం ఎలాంటి పరిస్థితుల్లో ఉందో... చిరంజీవి చెప్పిన దానిలో తప్పేముంది. నిజాలే మాట్లాడారు. ప్రభుత్వానికి ఒక సలహా ఇచ్చారు అంతే కదా.. మీరు ప్రత్యేక హోదా గురించి.. రోడ్ల నిర్మాణం గురించి.. ప్రాజెక్టుల గురించి... పేదవాడి కడుపు నింపే ఉద్యోగ ఉపాధి కల్పన గురించి ఆలోచించి రాష్ట్రాన్ని ముందుకు నడిపించండి.. అలా కాదని పిచ్చుకపై బ్రహ్మాస్త్రం లాగా ఇండస్ట్రీ మీద పడతారేంటి.. ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తే ప్రభుత్వాలను గుండెల్లో పెట్టుకుంటారన్నారు. ఆయన చెప్పిన వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి వైపు దృష్టి సారించకుండా పట్టుమని పది నిమిషాలు తమ శాఖలు గురించి మాట్లాడలేని మంత్రులందరూ మీడియా ముందుకు వచ్చి అదేదో బ్రహ్మాండం బద్దలైనట్టు ఏదేదో ఆయన గురించి మాట్లాడటం సరికాదు.. ఏపీ ప్రభుత్వం సినిమా పరిశ్రమపై కాకుండా ఉద్యోగాలు, పేదలపై దృష్టి సారించాలన్న మెగాస్టార్ చిరంజీవి వ్యాఖ్యలను తెలుగు ప్రజలందరూ సమర్థిస్తున్నారని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# త్రివిధ దళాల్లో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయండి

### రక్షణ మంత్రికి విజయసాయిరెడ్డి విజ్ఞప్తి



విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త

త్రివిధ దళాల్లో ఒక లక్షా యాభై ఐదు వేళ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసే దిశగా చర్యలు తీసుకోవాలని వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇంటర్ సర్వీసీస్ ఆర్గనైజేషన్స్ బిల్లుపై మంగళవారం రాజ్యసభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారం ప్రకారం ఆర్మీలో 15 లక్షల ముప్పై ఆరు వేల ఉద్యోగాలు నౌకాదళంలో పన్నెండువేల ఐదు వందల వైమానిక దళంలో ఏడు వేలు జొప్పున ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని అన్నారు. పోరుగు దేశమైన పాకిస్తాన్ ఆగడాలను కట్టడి చేస్తూ చైనాతో ఏర్పడిన ముప్పును సమర్ధవంతంగా ఎదుర్కోవలసిన ఈ తరుణంలో త్రివిధ దళాల్లో పెద్దఎత్తున పేరుకుపోయిన ఉద్యోగ ఖాళీలను ఉద్యమ స్ఫూర్తితో భర్తీ చేయాలని రక్షణ మంత్రికి విజ్ఞప్తి చేశారు. అమెరికా, చైనా తర్వాత రక్షణ రంగంపై అత్యధిక వ్యయం చేస్తున్న మూడో దేశం భారత్ ఈ రెండు దేశాలలకు దీటుగా ప్రపంచంలో భారత్ తిరుగులేని సైనిక శక్తిగా ఎదగవలసిన అవసరం ఉందని విజయసాయిరెడ్డి అన్నారు. అమెరికన్ డాలర్లు రక్షణ రంగంపై ఖర్చు చేసో ంది చైనా ఏటా తన జీడీపీలో 1.74 శాతం అంటే 293 బిలియన్ డాలర్లు మాత్రమే రక్షణ రంగం కోసం ఖర్చు చేస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రక్షణ రంగంపై చేస్తున్న వ్యయం క్రమంగా తగ్గిపోతోంది. 2016-17లో కేంద్రం చేసిన మొత్తం ఖర్చులో 17.8 శాతం ఉన్న రక్షణ రంగ వ్యయం 2023-24 నాటికి 13.2 శాతానికి తగ్గిపోయిందని అన్నారు. సైన్యం ఎల్లవేళలా సంసిద్ధంగా ఉండేందుకు జీడీపీలో రక్షణ రంగానికి 3 శాతం బడ్జెట్ ను ఫిక్స్‌డ్‌గా కేటాయించాలని రక్షణ మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చేసిన సిఫార్సునున ఆయన గుర్తు చేశారు. జాతీయ భద్రతా వ్యూహం (నేషనల్ సెక్యూరిటీ స్ట్రాటజీ) లేని కారణంగా త్రివిధ దళాల మధ్య సమన్వయ లోపానికి కారణమని రిటైర్డ్ రక్షణ రంగ అధిపతులు మాజీ సైనికుల ఉన్నతాధికారులు అభిప్రాయపడుతున్నారు. అంతర్గతంగా వెలుపల నుంచి దేశ ప్రయోజనాలకు విఘాతం కలిగించే చర్యలు నుంచి దేశానికి రక్షణ కల్పించడానికి జాతీయ భద్రతా వ్యూహం అత్యంత ఆవశ్యమని ఆయన అన్నారు. ఇలాంటి ముఖ్యమైన అంశంపై రక్షణ మంత్రి త్వ శాఖ దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

#### ఐఐఎంలలో 60 శాతం బిసి ఎస్సీ కోటా పోస్టులు ఖాళీ

ఖాళీల భర్తీపై దృష్టి సారించాలని విజయసాయిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)లలో వెనుకబడిన వర్గాల ఎస్సీలకు కుటాయించిన ఫ్యాకల్టీ పోస్టులలో 60శాతం భర్తీ కాకుండా మిగిలిపోయాయని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఎస్టీ సామాజిక వర్గానికి కేటాయించిన ఫ్యాకల్టీ పోస్టులలో 80శాతం భర్తీ కాలేదని అన్నారు. ఐఐఎం బిల్లుపై మంగళవారం రాజ్యసభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ ఐఐఎంలు అన్నింటిలో కలిపి మంజూరు చేసిన పోస్టుల సంఖ్య 1500 అయితే 2023 మార్చి నాటికి వీటిలో భర్తీ చేయని పోస్టులు 500 వరకు ఉన్నాయని అన్నారు. ఐఐఎం వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలలో సైతం బోధనా సిబ్బంది కొరత ఇలా ఉంటే విద్యార్థుల పరిస్థితి మిగతా 11లో

# పుంగనూరు సూత్రధారి చంద్రబాబే

### దాడిలో పోలీసులను చంపాలనుకున్నారు
### -చంద్రబాబుపై రౌడీషీట్ తెరవాలి
### : రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్



విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త

పుంగనూరులో జరిగిన హింసాత్మక ఘటనకు సూత్రధారి చంద్రబాబు నాయుడేనని అతనిపై రౌడీసీట్ తెరవాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సర్క్యూట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుంగనూరు దాడికి టీడీపీ వాళ్ళే రెక్కి నిర్వహించి ఎవరెవరు ఏఏ విధంగా దాడులు జరపాలో ముందుగానే స్కెచ్ వేసుకున్నారని అన్నారు. రాష్ట్ర రాజకీయ చరిత్రలో గతంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ చేయని దురా ్మర్గమైన దాడిగా మంత్రి అమర్నాథ్ అభివర్ణి ంచారు. ఈ దాడిలో వీలైతే పోలీసులను కూడా చంపాలనుకున్నారని అమర్నాథ్ ఆరోపించారు. పుంగనూరు ఘటనలో పక్కా సాక్షాధారాలు ఉన్న నేపథ్యంలో చంద్రబాబును ఇంకా ఉపేక్షించాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. పుంగనూరు టిడిపి ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి చంద్రబాబు కనుసన్నల్లోనే ఈ దాడి చేయించారని ఆయన ఆరోపించారు. చిత్తూరు జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి దాడి సమయంలో సంయమనం పాటిస్తున్నట్లు స్పష్టంగా కనిపించినా చం ద్రబాబునాయుడు అండ్ కో అతనిని తప్పుపడుతూ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. పుంగనూరులో హింసను ప్రేరేపించడమే కాకుండా శాంతిభద్రతలను కాపాడుతున్న 40 మందికి పైగా పోలీసులు రక్తం కళ్ళ చూశారని రాష్ట్ర చరిత్రలో ఇటువంటి ఘటన ఎప్పుడు జరగలేదని అమర్నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో పోలీసు కాళ్ళులు జరిపి అందులో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరణిస్తే దానిని అడ్డుపెట్టుకొని చంద్రబాబు నాయుడు శవరాజకీయానికి తెరతీయాలని తాపత్రయపడినట్లు అర్థమవుతోందని ఆయన అన్నారు. రాజకీయాల కోసం చంద్రబాబునాయుడు తన భార్యని రోడ్డు మీదకు తీసుకువచ్చారని ఆయన తిరిగి అధికారంలోకి రావడం కోసం కార్యకర్తలను బలి చేయడానికి కూడా వెనకాడని మంత్రి అమర్నాథ్ అన్నారు. పుంగనూరు ఘటనలో కానిస్టేబుల్ కంటికి గాయం అయితే ఆపరేషన్ చేయిస్తానని లోకేష్ చెప్పడం విడ్డూరంగా ఉందని, ముందు లోకేష్ నాలుకకు ఆపరేషన్ చేయించాలని ఆయన ఎద్దేవా చేశారు. చంద్రబాబునాయుడు లోకేష్ సభలకు వెళ్లానుకునేవారు జాగ్రత్త పడాలని సభలకు వెళ్లి వీరి కుట్ర రాజకీయాలకు బలికావద్దని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో గెలుస్తామన్న నమ్మకం వీరికి ఏ కోశానా లేకపోవడం వల్లే పవన్‌కళ్యాణ్ లోకేష్ హింసను ప్రేరేపిస్తూ ప్రజలను రెచ్చగొడుతున్నారని అమర్నాథ్ ఆరోపించారు. వీళ్లిద్దరిని వెనకుండి నడిపిస్తున్నది చంద్రబాబునాయుడు అని ప్రజలకు ఇప్పటికే అర్థమైందని ఆయన అన్నారు. పుంగనూరులో గెలిచే సత్తా చంద్రబాబుకు లేదని కుప్పంలో కూడా ఆయన గెలుస్తూ విషయంలో ప్రజలు పెదవిస్తున్నారని అమర్నాథ్ అన్నారు. చిత్తూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ విజయావకాశాలపై ఆ పార్టీ శ్రేణులే అనుమానం వ్యక్తం చేస్తున్నాయని చెప్పారు. కుట్ర కుతంత్రాలతో చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని తగలబెట్టాలని చూస్తున్నారని అమర్నాథ్ వ్యాఖ్యానించారు. ఆ మంటల్లో రాజకీయంగా చలికాచుకోవాలన్నదే ఆయన అజెండా అని అన్నారు. చంద్రబాబు నాయుడు కల నెరవేరదు హింసను ప్రేరేపిస్తే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చంద్రబాబు నాయుడుని ఉపేక్షించదని అమర్నాథ్ హెచ్చరించారు. పుంగనూరు ఘటన తర్వాత చంద్రబాబు నాయుడు వీధిరౌడీలా మాట్లాడుతున్నాడని రాష్ట్రప్రభుత్వంపైన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పైన బాబు ఇష్టం వచ్చినట్టు మాట్లాడిన తీరును రాష్ట్ర ప్రజలు గమనించారని ఆయన అన్నారు. చంద్రబాబు టూర్ షెడ్యూల్ లేకుండా అప్పటికప్పుడు పుంగనూరు ఎందుకు రావాల్సి వచ్చింది? పుంగనూరు పర్యటనకు పోలీసుల నుంచి చంద్రబాబు నాయుడు అనుమతి తీసుకున్నారా? ముందస్తు ప్రణాళిక ప్రకారమే టిడిపి గుండాలని రౌడీలను పుంగనూరులోకి దింపి దాడులు జరిపించింది. నిజం కాదా? అని మంత్రి అమర్నాథ్ చంద్రబాబుని ప్రశ్నించారు. టీడీపీ శ్రేణులను తన మాటల ద్వారా రెచ్చగొట్టి పోలీసులు పైకి ఉసిగొలిపి వారి రక్తం కళ్ల చూసింది నిజంకాదా? అని ఆయన ప్రశ్నించారు. ప్రాజెక్టుల సందర్శన పేరుతో చంద్రబాబు, పాదయాత్ర పేరుతో సొంత కొడుకు లోకేష్, వారాహి పేరుతో దత్తపుత్రుడిని రోడ్ల మీదకు తీసుకువచ్చి ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని రాష్ట్ర ప్రజలు ఈ కుట్రలను గమనించాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు.

# ప్రాధమిక వ్యవసాయ సహాకార సంఘం చెక్కులు అందజేత

### డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు





విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త

మండలంలోని వేచలం గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ, శ్రీ విశ్వకర్మ, శ్రీ కామాక్షి దేవి జాయింట్ లైబిలిటీ గ్రూపులకు 2,50,000 రూపాయలు చొప్పున మూడు చెక్కులను అదే గ్రామానికి చెందిన వేచలపు లక్ష్మణ ప్రమాదవశాత్తు మృతి చెందగా అతని భార్య అరుణకు లక్ష రూపాయల బీమా చెక్కును తారువ గ్రామంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి శరారి నాయుడు, బ్యాంక్ చైర్‌పర్సన్‌రెడ్డి వెంకటకృష్ణ నాయుడు, మైచర్ల నారాయణరావు, వేచలపు సూరిబాబు, పిఎసిఎస్ సీఈవో మజ్జి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై ఫుల్ ఫోకస్..!



- డ్రంక్ అండ్ డ్రైవ్‌పై చర్యలు చేపడుతున్నాం
- మద్యం తాగి వాహనాలు నడిపితే అనర్ధాలు
- తల్లిదండ్రులు కన్న కలలు కల్లలు చేయవద్దు
- ట్రాఫిక్ ఏసీపీల ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్స్
- విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ

11లో

# జగదాంబ వద్ద రోడ్డుప్రమాదం

- నడుస్తున్న వ్యక్తిని ఢీకొన్న గుర్తు తెలియని వాహనం
- తలకు తీవ్రంగా గాయం.. వ్యక్తి మృతి





11లో

# అనకాపల్లి జిల్లా ప్రభుత్వ ఖాజి, షేక్ అబ్దుల్లాకు ఘన సత్కారం

### రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



9లో

# అవగాహన లేమితోనే మాతా శిశు మరణాలు

- ఇంటి వద్దే డెలివరీ చేసుకోవాలనే మొండి పట్టుదలొద్దు
- సకల సదుపాయాలు ఉన్న బర్త్ వెయిటింగ్ హోమ్‌ను ఉపయోగించుకోండి : పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



11లో

# మద్యం మత్తు.. మితిమీరిన వేగమే కారణం

అర్ధరాత్రి.. పట్టపగలు.. అనే తేడా లేదు. విశాఖ మహానగరంలో తాగుబోతు ఉగ్రవాదులు రెచ్చిపోతున్నారు. వరుస ప్రమాదాలతో వాహన చోదకులను పాదచారులు హడలెత్తిస్తున్నారు. పీకల దాకా మద్యం సేవించి ఆ మత్తులో వాహనాలు నడపడం.. అందులోనూ మితిమీరిన వేగంతో రయ్ రయ్ మంటూ దూసుకెళ్లడం. ఇది తాగుబోతు డ్రైవర్ల వాలకంగా మారిపోయింది. తాగిన మైకంలో వాళ్ల చావు వాళ్లు చావకుండా.. రైడ్లపై వెళ్తున్న వారిని అన్యాయంగా చంపేస్తున్నారు. తాజాగా విశాఖలో ఇదే మాదిరిగా సోమవారం రాత్రి కారు బీభత్సం సృష్టించడంతో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు.

- అనంతవాయువుల్లో నాలుగు ప్రాణాలు
- రాడిసన్ బ్లూ హోటల్ వద్ద కారు బీభత్సం
- మూడు మరణాలతో రక్తసిక్తంగా మారిన బీచ్ రోడ్
- మద్యం మత్తులో కారులో ఆరుగురు యువకుల ప్రయాణం
- సీసీ పుటేజ్ ఆధారంగా పోలీసుల దర్యాప్తు

(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)

ఒళ్లు తెలియకుండా తాగిన మత్తులో.. ఎదురుగా ఎవరు ఉన్నారు ఏంటి అనేది చూసుకోకుండా అతివేగంతో వాహనాలు నడపడంతో ఎటువంటి సంబంధం లేని వాళ్ళు మరణిస్తున్నారు. దీని కారణంగా ఎన్నో కుటుంబాల్లో చీకట్లు అలుముకుంటున్నాయి. తాజాగా విశాఖ బీచ్‌రోడ్డులో కారు బీభత్సం సృష్టించింది. అతివేగంతో వస్తోన్న కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో పెను



ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు.

#### ప్రమాదం ఎలా జరిగిందంటే...

విశాఖలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రుషికొండ బీచ్ రోడ్డులోని రాడిసన్ బ్లూ హోటల్ దగ్గర సోమవారం రాత్రి అతి వేగంగా వచ్చిన ఓ కారు బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన వారిలో ఇద్దరు భార్యాభర్తలు ఉన్నారు. సాగర్‌నగర్ నుంచి రుషికొండ వైపు ఓవర్ స్పీడ్‌తో వచ్చిన కారు.. రాడిసన్ దగ్గర అదుపు తప్పి డివైడర్ మధ్యలో ఉన్న చెట్టును ఢీకొట్టింది. మళ్లీ అతివేగంతో ముందుకు దూసుకువెళ్లి రుషికొండ నుంచి సాగర్‌నగర్ వైపు వస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్‌పై ఉన్న దంపతులు మృతి చెందారు. వీరు ఒడిశా రాయగడ జిల్లా కృష్ణానగర్‌కు చెందిన సింగారపు పృధ్వీరాజు, ప్రియాంకలుగా గుర్తించారు పోలీసులు. ఇక ఈ ప్రమాదంలో వారు ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్ ్పయారు. ఈ ప్రమాదానికి కారణమైన కారులో పీఎంపాలెం ఆర్‌హెచ్ కాలనీకి చెందిన మజ్జి మణికుమార్ అనే యువకుడు ఉన్నాడు. అతడు కూడా ఈ ప్రమాదంలో మృతి చెందాడు. ఈ ప్రమాదంలో మృతి చెందిన పృధ్వీరాజు బ్రిడ్జ్ అండ్ రూఫ్ కంపెనీలో సైట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. ప్రమాదం జరిగిన సమయంలో వినయ్ అనే యువకుడు కారు డ్రైవ్ చేస్తున్నట్టుగా గుర్తించారు పోలీసులు. కారులో మద్యం సీసాలు ఉండటంతో.. తాగిన మత్తులో డ్రైవింగ్ చేయడంతోనే ఈ ప్రమాదం చోటు చేసుకుందని భావిస్తున్నారు. పోలీసులు కారులో ఆరుగురు యువకులు ఉండగా.. వీరిలో వెనుక సీటులో కూర్చున్న మణికుమార్ మృతి చెందాడు. మరొకరు శ్రీకాకుళం జిల్లాకు చెందిన జనా రవికిరణ్ (20) తీవ్రగాయాలు కావడంతో అతడిని కేజిహెచ్ ఆస్పత్రికి తరలించగా మంగళవారం మృతి చెందాడు.

#### ప్రమాదానికి ముందే...

ప్రమాదానికి గురైన కారు.. జోడుగుళ్లపాలెం తీరం నుంచి సాగర్‌నగర్ వైపుగా వచ్చింది. ఈ సమయంలో కారులో ఆరుగురు యువకులు ఉన్నారు. కారు ప్రమాదానికి మిగతా 11లో

## కొబ్బరి చిప్పలకు వేలంపాట



నక్కపల్లి, ఆగష్టు 8 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఒడ్డిమెట్టగ్రామంలో వేంచేసిఉన్న శ్రీలక్ష్మీ గణపతి దేవస్థానంనందు గణపతి నవరాత్రుల ప్రక్రియలో భాగంగా కొబ్బరిచిప్పలు తీసుకుని వెళ్ళేందుకు అలాగే పూజాసామగ్రి అమ్మకాల నిమిత్తం వేలంపాట హక్కుద్వారా పొందేందుకు వచ్చేనెల సెప్టెంబర్ 18వ తేదీ నుండి అదేనెల 26వ తేదీవరకూ భక్తులచే సమర్పించబడిన కొబ్బరి చెక్కలు ప్రోగుచేసుకుని తీసుకునిపోవు హక్కునకుఅలాగే పూజాసామగ్రి అమ్ముకొను హక్కు కొరకు ఈనెల 9వతేదీ బుధవారం ఉదయం 11 గంటలకు దేవస్థానం వద్ద టెండర్‌కమ్ బహిరంగ వేలంపాట నిర్వహించడం జరగనుందని ఆసక్తిగలవారు జరగనున్న బహిరంగవేలంపాటలో పాల్గొనవలసిందిగా దేవస్థానం కార్యనిర్వాహణాధికారి నరిశేవెంకటాద్రి మంగళవారం తెలియచేసారు. వేలంపాటలో పాల్గొనేవారు ప్రథమధరావత్తుగా రూ25వేలు చెల్లించి పాటలో పాల్గొవాలని అన్నారు. హెచ్చుపాటదారుడు పాటఅయిన వెంటనే పాటమొత్తం సొమ్ము చెల్లించాలన్నారు. పాటదారుడు పాటసమయమందు తన ఆధార్‌కార్డు నకలు ఇవ్వాలన్నారు. దేవాలయంలో ఎటువంటి లావాదేవీలు బకాయిలు ఉన్నా అటువంటి వారు పాటకు అనర్హులుగా చెప్పారు. హెచ్చుపాటదారులు స్వయంగా కొబ్బరిచెక్కలు ప్రోగుచేసుకుని తీసుకోవాలన్నారు.మిగిలిన పాటషరతులు దేవస్థానం కార్యాలయ పనివేళలలో అడిగి తెలుసుకోవాలని కార్యనిర్వాహణాధికారి నరిశేవెంకటాద్రి తెలియచేసారు.

## శ్రీప్రకాష్‌నందు రోటరాక్టు నూతన కార్యవర్గం నియామకం



పాయకరావుపేట రూరల్, ఆగష్టు 8 ప్రభాతవార్త

పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యాసంస్థల అనుబంధసంస్థ స్ప్రెసెస్ డిగ్రీకళాశాలలో రోటరాక్టు క్లబ్ ఆఫ్ యంగ్ లీడర్సు అలాగే సభల నూతన కార్యవర్గనియామక కార్యక్రమం అలాగే పదవీ స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రోటరాక్టు డిస్ట్రిక్ కమిటీ చైర్మన్ రొటేరియన్ రవి, గౌరవఅతిదులుగా తుని రోటరీక్లబ్ అధ్యక్షులు రొటేరియన్ కెఎన్ఎస్ఎల్ వర్మ కార్యదర్శి కిషోర్‌రెడ్డి తుని రోటరాక్టు చైర్మన్ డిస్ట్రిక్‌రోటరాక్టు రిప్రజెంటేటివ్ భానుపూజిత్ పాల్గొన్నారు. 2023-24 సంవత్సరానికి గానురోటరాక్టర్ షణ్ముక్, రోటరాక్టర్ పార్థసారధి, రోటరాక్టర్ లహరి నూతన కార్యవర్గసభ్యులకు శుభాకాంక్షలు తెలిపి పదవీవిరమణ చేసి బాధ్యతలను అప్పగించారు. గతసంవత్సరం తమ రోటరాక్టు క్లబ్ ద్వారా బ్లడ్ బ్యాంకులకు తమసభ్యులు సుమారు 150 యూనిట్సురక్తదానం చేశారని ఈ ఏడాది మరిన్ని కార్యక్రమాలతో క్లబ్‌ను ముందుకు నడిపిస్తామని నూతన యంగ్‌లీడర్సు, సభల అధ్యక్షులు తెలియజేశారు. తమ విద్యార్దులు చేసే కార్యక్రమాలకు విద్యాసంస్థల తరుపున పూర్తి సహాయ సహకారాలు అందచేస్తోందనికళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెవీరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## నామట్టి..నాదేశం కార్యక్రమంలో మొక్కలు సంరక్షణపై శ్రద్ధ వహించాలి : మండల సొసైటీ అధ్యక్షులు శింగిరెడ్డి రామకృష్ణ



రాజవొమ్మంగి, అగష్టు 8, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతనంగా ప్రారంబిస్తున్న నామట్టి.నాదేశం..నేలతల్లికి వందనం కార్యక్రమాల్లో నాటే మొక్కలు సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని రాజవొమ్మంగి సొసైటీ అధ్యక్షులు శింగిరెడ్డి రామకృష్ణ అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు ఆద్వర్యంలో ఈనెల 9 తేదీ నుండి 19 తేదీ వరకూ జరిగే నాభూమి.నామట్టి, భూమికి వందనం అనే కార్యక్రమంపై ప్రజాప్రతినిధులు, అధికారులుతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా యంపిడిఓ మాట్లాడుతూ గ్రామాల్లో పాఠశాలలు, ప్రభుత్వ భవనాలకు స్థలాలు ఇచ్చే దాతలు, అమరవీరులు, స్వాతంత్ర్య సమరయోదులు పేర్లుతో సంబందిత పంచాయతీల్లో శిలాఫలకాలను ఏర్పాటు చేయాలన్నారు. 75 మొక్కలను ఆపంచాయతీల్లో పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాల వద్ద నాటాలన్నారు. 15 తేదీన జెండా ఎగుర వేయాలన్నారు. 19 తేదీ లోపు మండలస్థాయిలో కార్యక్రమం ఉంటుందన్నారు. ఏపిఓ సురేష్‌కుమార్ మాట్లాడుతూ బావితరాలకు స్వాతంత్ర్య సమరయోదులు, దాతల స్ఫూర్తి తెలియాలని, భూమి యొక్క గొప్ప తనం తెలిపాలని కార్యక్రమ ముఖ్యఉద్దేశ్యమని అన్నారు. ఈకార్యక్రమంలో మండల సొసైటీ అధ్యక్షులు శింగిరెడ్డి రామకృష్ణ, వైస్ యంపిపిలు సప్పా సత్యచంద్రరాణి, జుర్రా రాజేశ్వరి, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, యంఇఓ కె.తాతబ్బాయిదొర, ఏపిఓ సురేష్‌కుమార్, యంపిటిసిలు సుంద్రు లోవలక్ష్మి, గొల్లపూడి పెద్దిరాజు, కోసూరి చిన్నాలమ్మ, సర్పంచులు ఆగూరి సుబ్బలక్ష్మి, మిరియాల సత్యవతి, గొల్లపూడి లక్ష్మీదుర్గ, కొంగర మురళీకృష్ణ, దాసరి నాగేశ్వరరావు, కించు వెంకటలక్ష్మి, బూసరి సత్యనారాయణ, తొంటా ఆదిరాజు, కూంద్రు కాంతం, సవిరాల చంద్రుడు, బీమిరెడ్డి సుబ్బలక్ష్మి, సచివాలయసిబ్బంది, ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.


## జెడ్డంగి పిహెచ్‌సిలో మిషన్ ఇంద్రధనస్సుపై శిక్షణ



రాజవొమ్మంగి, అగష్టు 8, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పిహెచ్‌సిలో మంగళవారం పిహెచ్‌సి వైద్యాధికారులు డా.సుజి, డా.యామిని ప్రియ ఆద్వర్యంలో మిషన్ ఇంద్రదనస్సు కార్యక్రమం వైద్యసిబ్బందికి శిక్షణ ఇచ్చారు. వ్యాధి నిరోదక టీకాలు ఇంకా వేయాల్సిన వారిని ఈనెల 14 తేదీ లోపు గుర్తించి వారి వివరాలను యు.విన్ యాప్‌లో అప్‌లోడ్ చేసి వారికి వ్యాక్సిన్ వేయించాలని అన్నారు. మిగిలిపోయిన చిన్నారులు కోసం ప్రత్యేకంగా మిషన్ ఇంద్రదనస్సును ప్రభుత్వం నూతనంగా ప్రారంబించిందని డా.సుజి అన్నారు. ఈనెల 10 తేదీన జరిగే జాతీయ నులిపురుగులు నివారణ దినోత్సవంలో భాగంగా 1సం...19 సం.లోపు సుమారు 2,672 మందికి డీవార్మింగ్ మాత్రలు వేయించాలన్నారు. గర్భవతులు, బాలింతలు, దీర్ఘకాలిక రోగాలు వారు, 1సం.లోపు చిన్నారులకు డీవార్మింగ్ మాత్రలు వేసుకోకూడదన్నారు. ఈకార్యక్రమంలో డా.సుజి, డా.యామిని ప్రియ, యంపిహెచ్ఇఓ కోసూరి లక్ష్మణరావు, యం.యల్.హెచ్‌పిలు మురళి, సిహెచ్.సరస్వతి, కె.లక్ష్మి, ఏ.రమ్య, హెల్త్‌అసిస్టెంట్ కంచెం శ్యాముల్, పార్మాసిస్ట్ స్టాప్‌నర్స్ సత్యవేణి, ఎఎన్ఎమ్‌లు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.


## ఆదివాసీ దినోత్సవంలో పాల్గొని సహకరించండి : ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు



రాజవొమ్మంగి, అగష్టు 8, ప్రభాతవార్త

బుధవారం జరిగే ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ సహాయ సహాకారాలను అందించాలని సచివాలయ ఉద్యోగులు, ఉపాద్యాయులు, సిఆర్పీలకు యంపిడిఓ యల్. యాదగిరేశ్వరరావు సూచించారు. మంగళవారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం జరిగింది.ఈసందర్భంగా యంపిడిఓ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని అన్నారు. ప్రతీ ఒక్కరూ పాల్గొని సహాకారం అందించాలన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, యంఇఓలు కె.తాతబ్బాయిదొర, టి.సూరయ్యరెడ్డి, సిఆర్పీలు నీలాద్రి విష్ణువర్ధన్, డి.శ్రీనివాస్, చవల సతీష్, కొప్పిలి ఆదినారాయణరెడ్డి, మంగరాజు, ఉపాద్యాయులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



గాజువాక, ఆగస్టు 8, ప్రభాతవార్త

జీవీఎంసీ 70వ వార్డులో 54 లక్షల రూపాయలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు పాల్గొని ప్రారంభించారు. ఎర్రగడ్డ కాలనీలో 16 లక్షల రూపాయలతో నిర్మించనున్న మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం, ఎల్‌బీఎస్ నగర్ కొండ ప్రాంతంలో 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ డ్రైన్లు, మెట్లు, కల్వర్టుల నిర్మాణానికి, చిట్టినాయుడు కాలనీలో 18 లక్షల రూపాయలతో నిర్మించనున్న రిటైనింగ్ వాల్ నిర్మాణమునకు శంకుస్థాపన చేశారు. త్వరితగతిన పనులు పూర్తి కావాలని గుత్తేదారునిని ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాలఘాట్ కృష్ణ, అచ్చిబాబు, కొణతాల రాము, అచ్చిబాబు, బాబులునాయుడు, భూషణం, రాపేటి గోవింద్, సురేష్, నాని, సత్యనారాయణ, దొరబాబు, ఆచారి, రాజ్యలక్ష్మి, రాజేశ్వరమ్మ, సావిత్రి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



## 2వేల ఎకరాల్లో వరినాట్లు నమోదు

### ఏఓ పెరవలి రమేష్‌నాయుడు

రాజవొమ్మంగి, అగష్టు 8, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల అన్ని గ్రామాల్లో 5,600 ఎకరాల్లో వరిసాగు చేస్తుండగా ఇప్పటివరకూ 2,100 ఎకరాల్లో నాట్లు నమోదు అయ్యాయని మండల వ్యవసాయాధికారి పెరవలి రమేష్‌నాయుడు మంగళవారం అన్నారు. వరినాట్లలో పాటించాల్సిన జాగ్రత్తలను ఏఓ రమేష్‌నాయుడు రైతులకు సూచిస్తున్నారు. వరినారు వయస్సు 25..30 రోజులు ఉండేనారుని నాటాలన్నారు. యం.టియు.1064, ఆర్జీయల్ 2537, యం.టి.యు 1121, ఎన్ఎల్ఆర్. 34449 రకాల వరినారు.20..25 రోజులులో పెరిగిన నారు నాటవచ్చునని తెలిపారు. నారు చివర్లను త్రుంచి నాటడం వలన కాండం తొలుచుపురుగు, అగ్గితెగులు కొంత వరకూ నివారణ జరుగుతుందన్నారు. ప్రతీ రెండు మీటర్లు నాట్లు మద్యలో 30 సెం.మీ. కాలిబాటలు ఏర్పాటు చేసి నాటడంతో ఎరువులు, కలుపు నివారణ చర్యలు చేపట్టడానికి దోహదపడుతుందన్నారు. ఏపుగా పొలం ఎదుగుతుందన్నారు. వరి నాట్లకు ముందు ఎకరానికి దమ్ములో డి.ఏ.పి 50 కిలోలు, సూపర్‌పాస్పేట్ 100 కిలోలు, పొటాష్ 25 కిలోలు వేయాలన్నారు. ఇలా ఎరువులు వేయడం వలన పోషక విలువలు సకాలంలో అందుతాయన్నారు. జెడ్డంగి, కొమరాపురం రైతు బరోసా కేంద్రాల్లో 40 టన్నుల యూరియా, 25 టన్నుల డిఏపి ఎరువులు రైతులకు అమ్మడానికి అందుబాటులో ఉన్నాయన్నారు. యూరియా రూ.267లు, డి.ఏ.పి.రూ.1,324లు ధరలను ఏఓ తెలిపారు. రైతు పట్టా, ఆధార్ కార్డు, ఫోన్ నెంబరుతో వచ్చి నమోదు చేయించుకుని నగదు చెల్లించి ఎరువులు తీసుకుని వెళ్ళవచ్చునని ఏఓ రమేష్‌నాయుడు తెలిపారు.

## వైసీపీ భూదోపిడీ కార్యక్రమానికి టీడీపీ చార్జిషీట్

### నిరసన కార్యక్రమానికి 75వ వార్డు నాయకులు



గాజువాక, ఆగస్టు 8, ప్రభాతవార్త

విశాఖ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విశాఖ జిల్లా వైసీపీ నాయకులు చేస్తున్న భూకుంభకోణాలు, దోపిడీని నిరసిస్తూ, రాష్ట్ర ప్రజలకు వాస్తవాలు తెలియ జేసే ఉద్దేశ్యంతో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద వైసీపీ భూదోపిడీ పై టీడీపీ చార్జిషీట్ అనే నిరసన కార్యక్రమానికి 75వ వార్డు నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ ర్యాలీని కార్పొరేటర్ పులి లక్ష్మీభాయి, విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకటరణారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ చేస్తున్న అరాచక పరిపాలన, దోపిడీ అంతా ప్రజలు గమనిస్తున్నారు అని 2024 ఎన్నికలలో సరియైన రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నారని టీడీపీ అధికారంలోకి వచ్చాక వీటి అన్నిటిపై విచారణ చేయించి దోషులను శిక్షించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో నమ్మి అప్పారావు, దొమ్మేటి పెరుమాళ్, పెద్దాడ సోమునాయుడు, శ్రీముసిరి శ్రీనివాసరావు, బొంగు రాజు, బస అప్పలరెడ్డి, దొమ్మేటి సోమునాయుడు, రమణ, రెడ్డి, సింహాద్రి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీకి చెందిన వ్యక్తి వల్లే రోడ్డు విస్తరణ ఆగింది : దగుపల్లి

### రోడ్డు విస్తరణ చేస్తాం.. వెయిట్ చేయండి - గూటూరు

### జగన్ అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్నారు - జెడ్పీటిసి లంక



పాయకరావుపేట, ఆగష్టు 8 ప్రభాతవార్త

పాయకరావుపేట మెయిన్‌రోడ్‌విస్తరణ ప్రజాభీష్టం మేరకే జరుగుతుందని అసలు టిడిపి పార్టీలోని ఒకనాయకుని వల్లే రోడ్డువిస్తరణ ఆగిపోయిందన్న విషయం మీకు తెలుసుండీఏమిటీ ఈమైండ్‌గేమ్ అంటూ వైకాపా నాయకులు గతరోజు చేసిన టిడిపిమాజీఎమ్మెల్యే అనిత వాఖ్యలపై బదులిచ్చారు. మంగళవారం ఆర్‌అండ్‌బి అతిధిగృహంలో ఈసందర్భంగాజరిగిన పత్రికా మీడియా ప్రతినిదులతో జిల్లాపబ్లిక్‌వింగ్‌అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబాముందుగా మాట్లాడుతూ మెయిన్‌రోడ్‌పై ప్రతివ్యక్తి అనేకరకాలుగా విమర్శిస్తూ అధికారపార్టీపైబురదజల్లేవిధండా ప్రవర్తిస్తున్నట్లు అన్నారు. పేటప్రజలకు ముఖ్యంగా వాస్తవాలు గ్రహించాలన్నారు. రోడ్డువిస్తరణ కోర్టులో ఉందన్న సంగతి అందరికీ విదితమేననిచెప్పారు. అసలు మెయిన్‌రోడ్‌విస్తరణకు ఆదినుంచీ అడ్డుకున్నదెవరో తెలియదా అన్నారు.టిడిపి వాళ్ళుపత్రికాసమావేశాలు పెట్టి మాట్లాడుతున్నారని మీపార్టీవ్యక్తివల్ల రోడ్డు ఆగిపోయిందన్నవిషయం తెలుసుకోవాలన్నారు. గతప్రభుత్వంలో 6కోట్లతో రోడ్డుశాంక్షన్ చేసాం ఆగిపోయిందంటున్న మీరు ఎవరివల్లరోడ్డు ఆగిపోయిందో తెలియదా అన్నారు. మీరు మంజూరుచేసిన నిదులు వెనక్కి ఎందుకు వెళ్ళిపోయాయో అందరికీ తెలిసిందేననిఆవ్యక్తికి మీరు సఫోర్టు చేస్తున్నట్లుగా ఉందన్నారు. మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షులు గూటూరుశ్రీనివాస్ మాట్లాడుతూ పేట మెయిన్‌రోడ్ విస్తరణ చేపడతామని వేయిట్ చేయండన్నారు. రోడ్డువిషయం న్యాయస్థానం పరిధిలో ఉండగా రోడ్డువిస్తరణ ఏవిధంగా చేపట్టగలమన్నారు. ముందు ఈ విషయం గ్రహించాలన్నారు. గ్రూపులలోఆవేశభరితంగా కామెంట్‌లు చేయడం సరికాదని గ్రూపులలో మెసేజ్‌లు పెట్టినవారికి తెలిపారు. రోడ్డువిస్తరణ ఎందుకు అవ్వదన్నారు. 7మీటర్లు 23 అడుగులు రోడ్డు ముందుగా వేస్తే అటూఇటు 3అటూ 3 ఈవిధంగా 6మీటర్లు పెంచితే రోడ్డువిస్తరణ పూర్తిగా జరుగుతుందన్నారు. ఈవిధంగా పొడిగించడం వల్ల 43 అడుగుల రోడ్డు అవుతుందన్నారు. చందాలు వేసుకునే చేయనక్కరలేదని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఉందన్నారు. జెడ్పీటిసి లంకసూర్యనారాయణ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే అనిత ప్రభుత్వంమీద బురదజల్లడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆరోపించారు.జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో బడుగు బలహీనవర్గాలకు అభివృద్ధి దిశగా అనేక పథకాలు అందుతున్నాయన్నారు. జగన్ ఎప్పుడూ ప్రజల పక్షపాతిగా చెప్పారు. ప్రజలకు ఇబ్బందికలగకుండా ఎమ్మెల్యే గొల్లబాబూరావు వైకాపా నాయకులు రోడ్డుకోసంసుమారు 2కోట్లు నిదులు తీసుకువస్తేఆరోడ్డును వేయకుండా ఆపేప్రయత్నాలు చేయడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలోవార్డుసభ్యులు పిరాధివీరబాబు, తుమ్మలపల్లిసతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ లావణ్య



గాజువాక, ఆగస్టు 8, ప్రభాతవార్త

జీవీఎంసీ 58వ వార్డు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శ్రీహరిపురం నందు విశాఖ పశ్చిమ ఇంచార్జి ఆడారి ఆనంద్‌కుమార్ సహకారంతో మంజూరైన నిధులతో సీసీ రోడ్డు, కాలువ పనులు నిర్మాణం జరుగుచున్నవి. ఈ పనులను వార్డు కార్పొరేటర్ గులివిందల లావణ్య మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గులవిందల కృష్ణ, నాయకులు కన్నబాబు, కోట కృష్ణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కులను రక్షించుకుందాం

### ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు అప్పలనర్స

### ఘనంగా ఆదివాసీ హక్కుల దినం బహిరంగ సభ : ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు




పాడేరు,ఆగస్టు 8,ప్రభాతవార్త

ఆదివాసీ హక్కులను రక్షించుకుందామని ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స పిలుపు నిచ్చారు.ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఆగస్టు 9వ తేదీ సందర్భంగా ఆదివాసీ హక్కుల దినంగా నిర్వహించాలని ఆదివాసీ గిరిజన సంఘం పిలుపు మేరకు మంగళవారం పాడేరు ఆర్టీసి కాంపెక్లు నుండి శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఓపెన్ ఆడిటోరియం వరకూ ధింసా కళాకారులతో ఊనేగింపుగా నిర్వహించారు.ఆదివాసీ హక్కుల దినంగా ఆగస్టు ఒకటవ తేదీ నుంచి 10వ తేదీ వరకూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్టు అప్పలనర్స తెలిపారు.ఓపెన్ ఆడిటోరియంలో నిర్వహించిన ఆదివాసీ హక్కుల దినం బహిరంగ సభకు పాడేరు గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు,జాతీయ కార్యవర్గ సభ్యులు అప్పలనర్స,గిరిజన సంఘం ప్రతినిధులు



తుడుం దప్పు కొడుతూ సభను ప్రారంభించారు.ఈ సభలో జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల రక్షణకై ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు.ఆదివాసీ గ్రామఅధికారాన్ని ప్రభుత్వం అమలు చేయడం ద్వారా ప్రభుత్వంపై అదివాసీలకు విశ్వాసం కలుగుతుందన్నారు.ఐక్యరాజ్యసమితి సభ్యదేశంగా ఉన్న మన భారత దేశంలో ఆదివాసీల హక్కులపై దాడులు జరుగుతున్నాయని దానిని తిప్పికొట్టేందుకు ఆదివాసీలు ఐఖ్యం కావలసిన అవసరం ఉందని అప్పలనర్స పిలుపు నిచ్చారు.మణిపూర్ ఘటన దేశానికి ఒక మచ్చగా మిగిలిందని,మణిపూర్‌లో శాంతి స్థాపనకు ఆదివాసీ సంఘాల ప్రతినిధులతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమావేశం నిర్వహించాలని అప్పలనర్స విజ్ఞాప్తి చేసారు.ఈ సందర్భంగా నూతన అటవీ చట్టాన్ని రద్దు చేయాలని మోయవాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చవద్దని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన కోరారు.ఆదివాసీ సాంస్కృతిక కార్యక్రమాలు సాయంత్రం నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకూ ఘనంగా నిర్వహించారు.

### ఆదివాసీ కళాకారులకు గుర్తింపుకార్డులు ఇవ్వాలి

ఏజెన్సీలో ఉన్న ఆదివాసీ కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని,ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ సభలో గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు కొండలరావుకు కళాకారులు ధరఖాస్తులను అందజేసారు.ఈ సందర్బగా డిడి కొండలరావు మాట్లాడుతూ ధరఖాస్తులను జిల్లా కలెక్టర్,ఐటిడిఏ పిఓ తీసుకువెళతానని డిడి హామీ ఇచ్చారు. ఆదివాసీ హక్కుల దినం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో గిరిజన సంప్రదాయ నృత్యాలు ధింసా తదితర ప్రదర్శలను అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎస్.ధర్మాన పడాల్,పి.బల్‌దేవ్,జిల్లా ఉపాధ్యక్షులు ఎల్,సుందరరావు,పాలిక లక్కు,కె.సత్యనారాయణ,సోమెలి చిట్టిబాబు,ఆదివాసీ సాంస్కృతిక కళావేధిక జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జోషి,కృష్ణారావు,సిఐటియు నాయకులు చిన్నారావు,నరేష్ మరియు ఆదివాసీ కళాకారులు అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానం..హెల్పింగ్‌హ్యాండ్స్ మానవత్వం

### ప్రతీనెలా ఒకరోజు నిరుపేదల ఆకలితీర్చడమే వారి సంతోషం



కొయ్యూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త

సేవాభావం చాటుకోవడానికి, మానవత్వం ప్రదర్శించడానికి కాదేది అనర్హం అన్నట్టుగా 'హెల్పింగ్‌హ్యాండ్స్'పేరుతో ఆ టీంసభ్యులు వివిధ రూపాల్లో చేస్తున్న సేవాకార్యక్రమాలు పలువురి జీవితాల్లో ఆనందాన్ని నింపుతున్నాయి. మండలంలోని ధర్మవరంనకు చెందిన అల్లూరి యువగిరిజనసేవా సంఘం సభ్యులు, నర్సీపట్నంలో మరికొంతమంది స్నేహితులతో కలిసి హెల్పింగ్‌హ్యాండ్స్ పేరుతో ఇప్పటికే పలు రూపాల్లో సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ప్రతీనెలలో ఒకరోజు నర్సీపట్నంలో రోడ్లప్రక్కన ఆకలితో అలమటిస్తున్నవారి ఆకలితీర్చాలన్న నూతనసేవాకార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులోభాగంగా అబిడ్‌సెంటర్ తదితరచోట్ల ఉన్న సుమారు 70మంది నిరుపేదల ఆకలితీర్చి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. నిరుపేదల ఆకలితీర్చి వారికళ్లల్లో ఆనందం చూడటమే తమకు నిజమైన సంతోషమని హెల్పింగ్‌హ్యాండ్స్ సభ్యులు టి,మల్లేష్, పి.సన్యాసిరావు, పి.చిట్టయ్య, బి.సింహాచలం, సురేష్‌కుమార్, గోపి, సత్యనారాయణ, బుజ్జిబాబు, రాజ్‌కిరణ్, సన్నీ, యువరాజ్, లక్ష్మణ్‌మాస్టారు, దావీదు, అశోక్, రాజు, శ్రీను, కామేష్, శివ, ఈశ్వర్, ఇమ్మానుయేల్ తదితరులు అంటున్నారు. ఇటువంటి వారికి చేతులెత్తి మొక్కి మనవంతు ప్రోత్సాహమిద్దాం.

## వట్టిగడ్డలో విశాఖ డెయిరీ పాడిరైతులకు పాత్రల పంపిణీ



రాజవొమ్మంగి, ఆగస్టు 8, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం తంటికొండ పంచాయతీ వట్టిగడ్డ గ్రామంలో మంగళవారం విశాఖ డెయిరీ కిర్లంపూడి యూనిట్ మేనేజర్ ఆడారి రామకృష్ణ ఆదేశాలతో ఏజెంట్ పల్లి నానాజీ అద్యక్షతన పాడిరైతులతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో 65 మంది పాడి రైతులకు దాణా పెట్టేందుకు ఉపయోగపడే పాత్రలను సూపర్‌వైజర్ కె.రవి పంపిణీ చేశారు. విశాఖ డెయిరీకి పాలు సరఫరా చేసే వారికి ఇచ్చే రాయితీలను సూపర్‌వైజర్ రవి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పల్లి నానాజీ, సూపర్‌వైజర్ కె.రవి, డెయిరీ ప్రసిడెంట్ పల్లి శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

## తల్లి పాలల్లో రోగనిరోధకశక్తి : సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు



రాజవొమ్మంగి, అగష్టు 8, ప్రభాతవార్త

తల్లిపాలల్లో రోగ నిరోదకశక్తి ఉంటుందని చెరుకుంపాలెం పంచాయతీ సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం అంగన్‌వాడీ కేంద్రం వద్ద మంగళవారం తల్లిపాల వారోత్సవాల నేపద్యంలో తల్లి పాలు విశిష్టత.. వైఎస్ఆర్ కిట్ల పంపిణీ కార్యక్రమం అంగన్‌వాడీ వర్కరు యాట్ల వరలక్ష్మి ఆద్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వర్కరు వరలక్ష్మి మాట్లాడుతూ పుట్టిన శిశువుకి ఆరునెలల వరకూ తల్లిపాలు ఇవ్వాలన్నారు. తల్లి పాలు ఇవ్వడం వలన తల్లికి అనారోగ్య సమస్యలు రావన్నారు. శిశువుకి పాలు పట్టే విధానంపై తల్లులకు వరలక్ష్మి అవగాహన కల్పించారు. అనంతరం సర్పంచ్ నాగేశ్వరరావు 10 మంది గర్భవతులు, బాలింతలకు వైయస్.ఆర్ కిట్లను పంపిణీ చేశారు. సర్పంచ్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో మాతా శిశు సంక్షేమం కోరుతూ గర్భవతులు, బాలింతలకు రక్తహీనత సమస్య రాకుండా నెలకు సరిపడా మూడు కిలోలు బియ్యం, అరకిలో పామాయిల్, 25 కోడిగ్రుడ్లు, 5 లీటర్ల పాలు, రెండుకిలోలు గోధుమ పిండి, కిలో రాగిపిండి,ఖర్జూరం అరకిలో, బెల్లం అరకిలో, వేరుశనగచక్కీలు అరకిలో వంతున కిట్లలో ప్రభుత్వం ఇస్తోందని దానికి క్రమం తప్పకుండా గర్భవతులు, బాలింతలు తీసుకోవాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు గర్భవతులు, బాలింతలు రాకుండా ఇంటికే ప్రతీ నెలా నిబంధనల ప్రకారం ఇస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, వార్డ్‌మెంబరు గరికి రాజులమ్మ, అంగన్వడీ వర్కరు యాట్ల వరలక్ష్మి, అంగన్వాడీ హెల్పరు సిహెచ్.లక్ష్మి, గర్భవతులు, బాలింతలు, చిన్నారులు, వైసిపి నాయకులు తోలాటి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## అనాథ మృతదేహానికి అంత్యక్రియలు



గాజువాక, ఆగస్టు 8, ప్రభాతవార్త

పారిశ్రామిక ప్రాంతంలో మృతిచెందిన వ్యక్తికి పీవీఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. స్థానిక ఎంఐజీ కాలనీలోని రోడ్డు పై ఓ వ్యక్తి మృతి చెందాడన్న సమాచారంతో అక్కడికి చేరుకున్న ట్రస్టు వ్యవస్థాపకులు పీవీ సురేష్(60వ వార్డు కార్పొరేటర్) మల్కాపురం ఎస్ఐ నాగరాజు పర్యవేక్షణలో మృతదేహాన్ని శ్మశానవాటికకు తరలించి సొంత నిధులతో సాంప్రదాయబద్ధంగా ఆఖరి మజిలీ నిర్వహించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, మల్కాపురం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయితీ వార్డు మెంబర్ల ఎన్నికలకు ఏర్పాట్లు

### కొయ్యూరు ఎంపిడిఓ లాలం సీతయ్య వెల్లడి



కొయ్యూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త

మండలంలోని నడింపాలెం పంచాయితీలోని ఆరోవార్డు, పెదమాకారంలోని ఒకటోవార్డు, రేవళ్లులోని ఐదోవార్డు మెంబర్ల ఎన్నికనిమిత్తం ఈనెల 19న నిర్వహించనున్న పోలింగ్‌కు సంభంధించి ఎలక్షన్‌కమిషన్ ఆదేశాలమేరకు చర్యలు చేపడుతున్నట్టు ఎంపిడిఓ లాలంసీతయ్య మంగళవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఈనెల 10 వరకు మండల పరిషత్ కార్యాలయ వేదికగా నామినేషన్లను స్వీకరించి, ఈనెల 11న పరిశీలనలు చేయనున్నట్టు ఎంపిడిఓ వివరించారు. ఈనెల 12న అభ్యంతరాలను స్వీకరించి, 13న అభ్యంతరాలను సంభంధిత అధికారిచే పరిశీలించి, 14న సాయంత్రం 3గంటల వరకు నామినేషన్ల విత్‌డ్రాలకు అవకాశం ఇవ్వనున్నట్టు వివరించారు. 19న ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ నిర్వహించి, మధ్యాహ్నం తరువాత లెక్కింపుప్రక్రియ నిర్వహించనున్నట్టు ఎంపిడిఓ వివరించారు.










## జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విశాఖ రక్షణ

**-అధికారంలోకి వచ్చాక బక్షణ ఇది జగన్ తీరు : మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త

గన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విశాఖ రక్షణ అధికారంలోకి వచ్చాక బక్షణ ఇది జగన్ తీరు అని మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద భారీ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చేసిన మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టారు. వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇక్కడే సేవ్ విశాఖ పేరుతో జగన్ భారీ మీటింగ్ పెట్టారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన విలువైన భూములను దోచేశారు అని అన్నారు. నాలుగు దిక్కుల ఉన్న వేల కోట్ల రూపాయలు విలువ చేసే భూములు కొట్టేశారు అని ఆరోపించారు. అతనొస్తే ఇంకా అనర్థాలు జరుగుతాయొ అని అన్నారు. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం అని చెప్పారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ చంద్రబాబు పోలవరం వెళ్ళకుండా ప్రభుత్వం అనేక అడ్డంకులు సృష్టించారు తీవ్ర ఉద్రిక్తతల మధ్య చంద్రబాబు పోలవరం వెళ్లి సర్కార్ తీరుని ఎండగట్టారు అని చెప్పారు. టీడీపీ హయాంలో విశాఖలో వేలాది టిడ్కో ఇళ్ళు కట్టారు. వాటిని ఇవ్వడానికి జగన్‌కు చేతులు రావడం లేదని అని అన్నారు. విశాఖలో జగన్ ఇంటిని టిడ్కో బాధితులు ముట్టడిస్తారు జగనన్న కాలనీలు వర్షానికి కొట్టుకుపోతున్నాయని అన్నారు. కోట్టుకు పోతున్న ఇళ్ల గురించి వైసీపీ నేతలను అడిగితే కూలింగ్ ఇల్లంటున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పివిజిఆర్ నాయుడు గణబాబు, శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు భీమిలి నియోజకవర్గం ఇంచార్జి కోరాడ రాజబాబు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, తెలుగు మహిళా అధ్యక్షురాలు అనంతలక్ష్మి బిసి సెల్ అధ్యక్షులు తమ్మిన విజయకుమార్ రాష్ట్రపార్టీ నాయకులు బొండా జగన్ గంటా నూకరాజు లోడగల కృష్ణ గొంపకృష్ణ ముక్క శ్రావణి లీలావతి, తాతజి, బుడిమూరి గోవిందు మొల్లేటి కుమార్ స్వామి సుజాత, లాలీత నోగోతి, శివాజి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కార్పొరేటర్ కొల్లాబత్తుల వెంగళరావు మృతి



విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త

గ్రేటర్ విశాఖ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ దళిత నాయకులు కొల్లాబత్తుల వెంగళరావు మృతి చెందారు. ఈమేరకు మంగళవారం ఆయన పార్థివదేహాన్ని ఏపీ రాష్ట్ర క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్ జాన్‌వెస్లీ, డిప్యూటీ మేయర్ సతీష్, కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ, అనిల్‌రాజు, జాతీయ జర్నలిస్ట్‌లు సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు తదితరులు ఆయనకు నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## శానిటరీ వర్కర్లకు సన్మానం



ఆరిలోవ, ఆగస్టు 8, ప్రభాతవార్త

స్థానిక 14వ వార్డులో శానిటరీ వర్కర్స్‌కు కల్చరల్ ఆర్ట్స్ ప్రమోటర్స్ సొసైటీ ఉపాధ్యక్షులు, ఏపీ స్టేట్ నేషనల్ కన్స్యూమర్ కమిషన్ చైర్మన్ బల్ల శ్రీనివాస్ జన్మదినం పురష్కరించుకొని మంగళవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ నుండి ఇప్పటి వరకు ఎన్నో సేవలు అందించిన శానిటరీ వర్కర్స్‌కు సన్మానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని, మహామ్మరి కోవిడ్ సమయంలో వాళ్ళు చేసిన సేవాలు నేటికి ఎవరు మరిచిపోలేరని కొనియాడారు. అనంతరం వృద్ధులకు, పేదలకు అదే విధంగా పాప హూంలో చిన్నారులు ఆయన చేతుల మీదుగా పండ్లు, దుస్తులను అందజేశారు. వార్డులో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువచ్చినట్లేయితే సమస్యను పరిష్కరిస్తా_నని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ ప్రసాద్, సరోజ, రోజా, రోజా ప్రమీల, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విస్తరణ దిశగా అపర్ణ ఎంటర్‌ప్రైజెస్

విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త

నిర్మాణ సామగ్రి తయారీదారు అపర్ణ ఎంటర ప్రైజెస్ తమ వ్యాపారాన్ని విస్తరించేందుకు పరిశ్రమలో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చిడానికి అనుగుణంగా చేస్తున్న తమ విస్తరణకు మద్దతుగా ఎఫ్‌వై 24లో రూ. 150 కోట్ల పెట్టుబడి పెట్టనుంచి ఈ వ్యూహాత్మక నిబద్ధత భారతదేశపు శక్తివంతమైన మౌలిక సదుపాయాల అవసరాలను తీర్చే అగ్రేణి ఉత్పత్తులు సేవలను అందించడంలో కంపెనీ అచంచలమైన అంకితభావానికి నిదర్శనమని సంస్థ ప్రతినిధి చెప్పారు. హైదరాబాద్‌లోని రుద్రారంలో అత్యాధునిక యూపీ వీసీ సదుపాయాని న్ నెలకొల్పేందుకు కంపెనీ రూ. 100 కోట్ల పెట్టుబడి పెట్టనుందని ఈ వ్యయంతో యూపీవీసీ ప్రొఫైల్‌ల నెలవారి ఉత్పత్తిని 70శాతం అంటే 700 టన్నుల నుంచి 1,200 టన్నులకు పెంచనున్నామన్నారు. అలాగే విండోస్‌ను 150 శాతంకి అంటే 20 వేల చదరపు మీటర్ల నుంచి 50వేల చదరపు మీటర్ల వరకు పెంచడానికి ప్రణాళిక చేస్తోందన్నారు అదనంగా అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ టైల్స్ రెడీ మిక్స్ కాం క్రీట్ అల్యూమినియం వ్యాపారాలను విస్తరించడానికి మరో 50 కోట్ల పెట్టుబడి పెట్టనుందని మౌలిక సదుపాయాల అభివృద్ధి, రియల్ ఎస్టేట్‌కు పెరుగుతున్న డిమాండ్ వంటి కారణాల వల్ల నిర్మాణ సామగ్రి పరిశ్రమ అద్భుతమైన వృద్ధిని సాధిస్తోందని చెప్పారు.

## రికవరీ చేసిన 235 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత

**-జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ**



అనకాపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పోలీస్ 4వ విడతలో రకవరీ చేసిన 235 మొబైల్ ఫోన్లను బాధితులకు జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ తెలియచేశారు. ఇతర రాష్ట్రాలు జిల్లాల నుంచి రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు నుంచి బాదితుల ఫోన్లను రకవరీ చేసి ఇవ్వడంతో ఆనందం వ్యక్తం చేసిన బాధితులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినచ మొబైల్ మిస్సింగ్ పోర్టల్ సిఈఐఆర్ హెచ్‌టిటిపిఎస్://డబ్ల్యుడబు ్ల్యడబు్ల్య.సైర్.జీవో.ఇన్/) లో మీ యొక్క పోయిన మొబైల్ ఫోన్ వివరాలు అందించవచ్చు అన్నారు. ఆపై వెంటనే ఐటీ కోర్ బృందం ట్రేస్ చేస్తూ బాధితులకు మొబైల్స్ అందజేసేందుకు కృషి చేస్తుందన్నారు. అలాగే మొబైల్ ఫోన్ పోతే జిల్లా పోలీస్ వాట్సప్ నెంబర్ 9505200100కు హైటాప చేయడం ద్వారా లింక్ నొక్కడం ద్వారా పోయిన మొబైల్స్ ఫిర్యాదుల స్వీకరణకు ఎఫ్ఐఆర్ కట్టకుండా సులభతరం చేసిన జిల్లా పోలీసులు మొబైల్ వివరాలను తెలియజేస్తే బాదితులకు త్వరితగతిన అందజేసేందుకు కృషి చేస్తున్నాం పోలీసుల అతి తక్కువ సమయంలో 4వ విడతలో భాగంగా వివిధ ఉమ్మడి జిల్లాలు అయిన శ్రీకాకుళం, విజయనగరం విశాఖ తూర్పు పశ్చిమ గోదావరి, కృష్ణా కడప నుంచి రికవరీ చేసిన 235మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ మంగళవారం బాధితులకు అందజేశారు. ఈసందర్భంగా మొబైల్స్ ట్రేస్ చేసిన ఐటీ కోర్ సిబ్బందిని సిసిఎస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ కాన్ఫరెన్స్ హాల్ లో మొబైల్ రికవరీ మేళా కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్ప ్ మీడియాతో మాట్లాడారు. మొబైల్ మిస్సింగ్ గురించి ప్రజలు పోలీసు స్టేషన్ లకు వెళ్ళడంపై అసౌకర్యంగా ఉందని ఫీడ్ బ్యాక్ రావడంతో సులభతరమైన పద్దతిలో మొబైల్ ట్రాకింగ్ సర్వీస్ వెబ్ సైట్ ను ఏర్పాటు చేశామన్నారు. మొబైల్ మిస్సింగ్ కేసులలో త్వరితగతిన రికవరీ అవుతున్నందువలన ప్రజలు మొబైల్ మిస్సింగ్ పై ఫిర్యాదులు చేయుటకు ముందుకు వస్తున్నారు. సెల్ ఫోన్లు పోగోట్టుకున్న చోరి అయిన వాటి పరిష్కారంపై అనకాపల్లి జిల్లా పోలీసులు ప్రత్యేక దృషిట పెట్టారన్నారు. సెల్ ఫోన్లు రికవరీ చేసి ఇవ్వడం ఆనందంగా ఉందని ఎస్పీకి లబ్దిదారులకు, బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు.


## బన్‌లేని ఆల్ చికెన్ డబుల్ డౌన్ బర్గర్ పరిమిత కాలానికి అందుబాటులో కేఎఫ్‌సీ

విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త

చికెన్ అంటే బన్, బన్నే చికెన్ గందరగోళంగా ఉందా? కంగారు పడకండి కేఎఫ్‌సి తన లిమిటెడ్ ఎడిషన్ డబుల్ డౌన్ బర్గర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇదంతా బన్ బర్గర్ కాకుండా చికెన్‌తో తయారైంది! కేఎఫ్‌సి రుచికరమైన సాస్‌లు మధ్యలో క్రంచీ వేజ్జీలతో కలిసి ఉన్న రెండు జ్యూసీ చికెన్ ఫిల్లట్లు ఉంటాయి. దీన్ని అర్ధం చేసుకునేందుకు ప్రయత్నించవద్దు తినేయండి డబుల్ డౌన్ బర్గర్ కూడా కేఎఫ్‌సీ 5ఇంటూ సేఫ్టీ ప్రామిస్ ఆఫ్ శానిటైజేషన్ స్క్రీనింగ్ సోషల్ డిస్టెన్సింగ్ టీకా వేయించుకున్న సిబ్బందితో కాంటాక్ట్‌లెస్ సర్వీస్ హామీ ఇస్తుంది. మీ కోరికలను తీర్చుకునేందుకు ఇది సరైన సమయం మీకు సమీపంలోని కేఎఫ్‌సి రెస్టారెంట్‌కి వెళ్లండి లేదా ఆఫర్ ఉన్నంత వరకు సరికొత్త యాప్ లేదా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఆన్‌లైన్.కేఎఫ్‌సీ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ లో ఆర్డర్ చేయండి.

## చక్కెర కర్మాగారం లిక్విడేషన్ పై మంత్రికి ఎదురుదెబ్బ

**ప్రభుత్వ దుర్నీతిని అడ్డుకున్న బుద్ధ నాగజగదీష్**



అనకాపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త

అనకాపల్లి వివి రమణ సహకార చక్కెర కర్మాగారం లిక్విడేషన్ పై మంత్రి అమర్నాధ్‌కి ఎదురుదెబ్బ ప్రభువ దుర్నీతిని సమర్థవంతంగా అడ్డుకున్న టీడీపీ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్ అనకాపల్లి వివి రమణ సహకార చెక్కర కర్మాగారం నో లిక్విడేషన్ ద్వారా కాజేయాలని మంత్రి కుట్రని తిప్పి కొట్టిన ఫ్యాక్టరీ రైతులతో కలిసి బుద్ధ నాగదీష్ కోర్టు ఆశ్రయించి ప్రభుత్వం లిక్విడేషన్ కోసం ఏర్పాటు చేసిన అన్ని ఉత్తర్వులను హైకోర్టు సస్పెండ్ చేయడం జరిగింది.దీంతో బుద్ధ నాగదీష్ హైకోర్టుకు నివేదించి రైతులకు న్యాయం చేస్తామన్న వాగ్దానం నిలబెట్టుకుని 13,500మంది రైతులకు అన్యాయం జరగకుండా స్టే తీసుకురావడం జరిగింది.

## బదిలీ ఉపాధ్యాయులకు రెండు నెలల జీతం తక్షణం చెల్లించాలి

**-బుద్ధనాగజగదీష్ డిమాండ్**



విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పనిచేసే ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించుకుంటా వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించలేని వారు వారిపై పెత్తనం చెలాయిస్తున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ విరుచుకుపడ్డారు. మంగళవారం అనకాపల్లి జిల్లా టీఈవో కార్యాలయంలో విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్ట ర జ్యోతి కు ఉద్యోగుల సమస్యలపై మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల అనకాపల్లి జిల్లాలో 1200వందల మంది ఏజెన్సీ కు వివిధ ప్రాంతాలకు బదిలీ అయిన వారికి రెండు నెలలుగా జీతాలు చెల్లించకపోడం శోచనీయమని ప్రభుత్వం అసమర్ధతకు నిదర్శనమని వైసీపీ ప్రభుత్వం ఇప్పటికీ ఉద్యోగులపై కక్ష సాధింపు ధోరణితోనే ఉన్నారని వారి సమస్యల కోసం ప్రభుత్వంకి చెప్పకోవడానికి కూడా అవకాశం ఇవ్వలేదని వారి సమస్యలపై పోరాటాలకు పిలుపునిస్తే ధర్నాలు పికిట్టింగులు బహిరంగ సభలో ఉద్యోగ సంఘాలు పిలుపునిస్తే ముందస్తుగా గృహ నిర్బంధాలు చేస్తున్నారని మండిపడ్డారు. అన్ని శాఖలు ప్రతివారం సమీక్షిస్తున్న జగన్‌రెడ్డి విద్యాశాఖకు సంబంధించి కేడర్ స్ట్రేంత్ అప్డేట్ చేసుకోపోవడం వల్ల విద్యాశాఖ అలసత్వం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 55వేల మంది బదిలీ అయిన ఉపాధ్యాయులకు రెండు నెలల జీతాలు ఇవ్వలేని పరిస్థితిని తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు మాసాలుగా ఉపాధ్యయులకు జీతాలు చెల్లించకపోవడం వల్ల ఇంటి అద్దెలు నిర్వాహణ వ్యయం నెలవారి చెల్లించవలసని ఈఎంఐలు వారి పిల్లలలు విద్యకు కట్టవలసిన ఫీజులు పుస్తకాలు వంటి ఖర్చు చేయలేకపోతున్నారని తక్షణమే రెండు నెలల జీతాలు ఉపాధ్యాయులకు చెల్లించాలని కోరారు. ఇటీవల బదిలీ అయిన వారిలో 50సంవత్సరాలు పైబడి వున్నవారు అనారోగ్య పరిస్థితులు మహిళా ఉపాధ్యాయులు, బాధపడుతున్న వారు ప్రభుత్వానికి తెలియజేసినప్పటికి వారి మీద జాలి చూపించకుండా కక్ష సాధింపుతో ఇటువంటి బదిలీలు చేశారని విమర్శించారు. మాదంశెట్టి నీలాబాబు, కొట్ని రామకృష్ణ, బుద్ధ కాశీ, కాంద్రేగుల సత్యనారాయణ, మల్ల గణేష్, బోడి వెంకటరావు, సిమ్మిటి రామకృష్ణ బుద్ధ భువనేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం

**ఎన్నికల అధికారి ప్రమీల గాంధీ**



చోడవరం, ఆగస్టు 8, ప్రభాతవార్త

చోడవరం మండల రెవెన్యూ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి పొలిటికల్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎటువంటి అభ్యంతరాలు వున్న తమకు తెలియజేయాలని ఈ సందర్భంగా తెలిపారు. చోడవరం నియోజకవర్గంలో 2లక్షల 14వేల 104 మంది ఓటర్లు వున్నారని అందులో రోలుగుంట మండలం 37వేల 648మంది ఓటర్లు, రావికమతం మండలంలో 55335మంది, బుచ్చియ్యపేట మండలంలో 50వేల 751మంది, చోడవరం మండలం 70370మంది ఓటర్లు వున్నారన్నారు. చోడవరం నియోజకవర్గంలో 243మంది బీఎల్‌వోలతో ఓటరు వెరిఫికేషన్ చేస్తున్నామని అలాగే ఫారం 6,7,8 ఎలా వినియోగించాలో పూర్తిగా వివరించామని తెలియజేశారు. ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందని పార్టీ ప్రతినిధులు ఎన్నికల అధికారి వివరించారు. ఒక బూతులో ఓటు వుండి పక్క బూతులో నివాసం వున్నట్టయితే నివాసము వున్నచోటకే ఓటు మార్చాలని బీఎల్‌వోలకు తెలుపుగా మాకు ఓటు వున్న చోటే వుంచాలని ఓటర్ల నుంచి నిరసన తెలియజేశారు. వారు నిరాకరించినచో బీఎల్‌వోలకు ఓటు బదిలీ చేసే అధికారం వుందని ఎన్నికల అధికారి తెలిపారు. ఈ ప్రక్రియ అంతా సుమారు సంవత్సరం నుంచి వేగవంతం చేయాలని బీఎల్‌వోలకు తెలియజేశామని ఎన్నికల అధికారి తెలిపారు. ఈ కార్యక్రమం సాగుతుందని తెలిపారు. అలాగే చనిపోయిన ఓటరు డెత్ సర్టిఫికెట్ ఇంటి యజమాని ధ్రువీకరణ పత్రం ఇచ్చినట్టయితే డిలీట్ చేస్తామని అలాగే డెత్ సర్టిఫికెట్ లేనిచో పంచనామా రిపోర్టు బిఎల్‌వోల సబ్మిట్ చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. బీఎల్‌వోలకు ఓటర్ల నుంచి పూర్తి వ్యతిరేకత వస్తున్నందున బీఎల్‌వో లకు అర్థం కాని పరిస్థితితో అయోమయంలో పడుతున్నారు. గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి సమస్యలు లేవని పట్టణ ప్రాంతంలో ఇలాంటి వ్యతిరేక పరిస్థితులు ఎక్కువగా వున్నాయని బిఎల్‌వోలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా 13రోజులు సమయం వుందని త్వరగా సర్వే పూర్తి చేయాలని బీఎల్‌వోలకు ఎన్నికల అధికారి ఆదేశించారు. అలాగే డీలేసన్స్ చేయడానికి ఇంకా సమయం వుందన్నారు. ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు వున్న తమకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో తిరుమలబాబు, బుచ్చియ్యపేట రావికమతం, రోలుగుంట, అధికారులు టీడీపీ నుంచి బొడ్డేడ నాగగంగాధర్, దేవరపల్లి వెంకట అప్పారావు, విస్సు, చైతన్య, సీపీఎం ప్రతినిధి రెడ్డిపల్లి అప ్పలరాజు, బీజేపీ నుంచి బైనా కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉషోదయ డిగ్రీ కళాశాలలో మాక్ అసెంబ్లీ



చోడవరం, ఆగస్టు 8, ప్రభాతవార్త

76వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని స్థానిక ఉషోదయ డిగ్రీ కళాశాల చోడవరంలో డిగ్రీ కళాశాల విద్యార్థులచే మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కొంతమంది విద్యార్థులు అధికార పక్షంగా ముఖ్యమంత్రి, స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు గా వ్యవహరించారు. మరికొంతమంది విద్యార్థులు ప్రతిపక్షంగా వ్యవహరించారు. ఈ కార్యక్రమం నిజమైన అసెంబ్లీ నియమావలి అనుసరించి జీరో అవర్ వాయిదా తీర్మానాలు మరియు ప్రశ్నోత్తరాలు కార్యక్రమాలు మరియు వివిధ రాష్ట్రస్థాయి సమస్యలపై వాడివేడిగా చర్చ జరిగింది. ఈ చర్చలో పాల్గొన్న విద్యార్థులు పూర్తి విషయ పరిజ్ఞానాన్ని కనబరిచారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ప్రభుత్వం దాని నిర్మాణం చట్టాలు వాటి రూపకల్పన వంటి విషయాలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యమని తెలియజేశారు. దీనిలో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమాని ఉషోదయ విద్యార్థులు చైర్మన్ జె.రమణాజీ, రాజు, కరస్పాండెంట్ కృష్ణకుమారి, ఉషోదయ విద్యాసంస్థల డీన్ మేకల వాటు, ప్రిన్సిపాల్ ఎస్ఎన్‌నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ దొరబాబు మరియు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్రిపాలెం వుడా లేఅవుట్‌లో మహిళా సమావేశం

**-మహిళా నాయకులు, సచివాలయం కన్వీనర్లు, సంఘాల, కార్పొరేషన్ సభ్యులతో సమావేశం**

**మహిళా రాష్ట్ర కార్పొరేషన్ సభ్యులతో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కృపాజ్యోతి**



విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త


మద్రిపాలెం వుడా లేఅవుట్‌లోని వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో నియోజకవర్గంలో మహిళా నాయకులు, మహిళా సచివాలయం కన్వీనర్లు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా రాష్ట్ర కార్పొరేషన్ సభ్యులతో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కృపా జ్యోతి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు మంగళవారం పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపిఎంఎస్ఎంఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ ఆదేశాలనుసారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడారి ఆనంద్‌కుమార్ ఎమ్మెల్యే చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఆడారి ఆనంద్‌కుమార్ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్తగా రావడం మన అదృష్టమని ఆమె చెప్పారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి మరల గెలవాలంటే నియోజకవర్గంలో ఆనంద్ కుమార్‌ను మనం గెలిపించుకోవాలని సూచించారు. అనంతరం పార్టీ కారా ్యలయంలో నియోజకవర్గంలోని వివిధ వార్డులకు చెందిన మహిళ నాయకురాలు కార్యకర్తలు అభిమానులు, స్నేహితుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్‌చేసి అందరికీ తినిపించి స్నేహితులు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు

## లోదొడ్డి ఎన్నికలకు నామినేషన్లు స్వీకరణ : యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, అగష్టు 8, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం లోదొడ్డి పంచాయతీ ఆరో వార్డు ఎన్నికలో నామినేషన్లు వేసే అభ్యర్థులు మూడు పాస్‌పోటోలు, ఎస్టీ కులధ్రువపత్రం, ఆధార్, రేషన్‌కార్డు జిరాక్సు కాఫీలు, నామినేషను ఫీజు రూ.500లు చెల్లించాలన్నారు. 1995 సం.తరువాత ముగ్గురు సంతానం కలవారు పోటీకు అనర్హులాలన్నారు. నామినేషన్లు యంపిడిఓ కార్యాలయంలో రిటర్నింగ్ ఆపీసరు కె.తాతబ్బాయిదొరకు అందించాలన్నారు. 10 తేదీ సాయంత్రం ఐదు గంటలు వరకూ నామినేషన్లను స్వీకరణ జరుగుతుందని యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు అన్నారు.

## మమతా మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్యసేవలు



పాయకరావుపేట రూరల్, ఆగష్టు 8 ప్రభాతవార్త

మమతా మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి తునివారి ఆధ్వర ్యంలో పాయకరావుపేట మండలం శ్రీరామపురంగ్రామంలో మంగళవారం ఉచితమెగావైద్యశిభిరం నిర్వహించారు. ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్‌దీపక్, ఎండిజనరల్‌మెడిసన్ డాక్టర్ రామమణికుమారి, జనరల్‌మేనేజర్ రాజు వీరంతా శిబిరానికివచ్చిన వారందరికీ వైద్యపరీక్షలు నిర్వహించి వ్యాదికి తగిన మందులు ఉచితంగా అందచేసారు.బిపి, షుగర్ తదితర అనేక రుగ్మతలపై ఉచితమెగావైద్యశిబిరంలో 214మంది పరీక్షలు చేయించుకున్నారు.మమతామల్టీస్పెషాలిటీ ఆసుపత్రి సూఫర్‌వైజర్ చిట్టిబాబు మాట్లాడుతూ గైనకాలజీ. ఆర్థోపెడిక్, జనరల్‌మెడిసన్ ద్వారా ఎటువంటి వ్యాదులనైనా తగిన విధంగా పరీక్షలు చేసి వ్యాదులను ఆధునిక వైద్యవిధానంతో నయం చేసే వీలుంటుందన్నారు. రానున్న రోజులలో ఆరోగ్యశ్రీకూడా అందుబాటులోనికి తీసుకువస్థామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా చెప్పారు. అనేకగ్రామాలలో మమతామల్టీస్పెసాలిటీద్వారా ఉచితవైద్యసేవలు అందిస్తున్నట్లు చిట్టిబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గారాకృష్ణప్రసాద్, ముప్పెనశ్రీను, తేజోమూర్తుల శ్రీనివాసశర్మ, గింజాలరాంబాబు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా ప్రభుత్వ ఖాజి, షేక్ అబ్దుల్లాకు ఘన సత్కారం

**రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు**

విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా చీడికాడకు చెందిన షేక్ అబ్దుల్లా ఇటీవల తనకు అనకాపల్లి జిల్లాకు ప్రభుత్వ ఖాజిగా నియమిస్తూ మైనార్టీ మంత్రిత్వ శాఖ నుంచి ప్రభుత్వ ఉత్తర్వులు వెలుపడ్డాయి. ఈ సందర్భంగా తారువ గ్రామంలోని డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. అబ్దుల్లాను మంత్రి సత్కరించి అభినందనలు తెలిపారు. కాగా తను గత పది సంవత్సరాల నుంచి కాకినాడ జిల్లా జగ్గంపేట సన్నీ జామియా మసీదులో ఇమామ్‌గా సేవలు అందిస్తూ మసీద్‌లో ఎందరో పిల్లలకు అరబిక్, ఉర్దూ నేర్పిస్తూ మంచి విద్యాబుద్ధుల నేర్పించారు. ఈ కార్యక్రమంలో చీడికాడ వైసీపీ పార్టీ అధ్యక్షులు రాజబాబు సీనియర్ నాయకులు సుంకర శ్రీనివాస్, వైస్ ఎంపిపి కొండబాబు, మాడుగుల కోఆప్షన్ సభ్యురాలు ఉన్నిసా, చీడికాడ మండలం కోఆప్షన్ సభ్యులు షేక్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అగనంపూడి, ఆగస్టు 8, ప్రభాతవార్త

79వ వార్డు పరిధిలో పాత అగనంపూడి రామాలయం రోడ్డు సుమారు 20లక్షల రూపాయల జీవీఎంసీ నిధులతో 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరిగినది ఈకార్యక్రమంలో డైరెక్టర్ పూర్ణానంద శర్మ గొలగాని శ్రీను, జగదీష్, సింగిడి సింహాచలం గొల్లవిలి భవాని, ప్రజలు పాల్గొన్నారు.

## భూముల రీసర్వే పనులు పరిశీలించిన ఆర్‌డిఓ జయరాం



పాయకరావుపేట, ఆగష్టు 8 ప్రభాతవార్త

భూముల రీసర్వేకు సంభందించిన పనులు ఏవిధంగా జరుగుతున్న విషయం పట్ల ఆర్‌డీఓ జయరాంమంగళవారం పాయకరావుపేట మండలంలో పలుగ్రామాలను పర్యవేక్షించారు.రాష్ట్రవ్యాప్తంగా భూముల రీసర్వేపనులు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపధ్యంలోఎంఎస్‌పేటలో గ్రామంలో భూముల రీసర్వేపనులలో భాగంగా రాళ్ళుపాతిన పనులు పరిశీలించారు. గోపాలపట్నం గ్రామంలో కంప్యూటర్‌లో ఉన్న రికార్డులను పరిశీలించారు. శ్రీరాంపురంలో న్యాయస్థానంలో ఉన్న భూముల వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిటి నూకరాజు, సర్వేరుసత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## లంక శ్రీనును సత్కరించిన తోట అభిమానులు



నక్కపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త

చిరంజీవి ఉమ్మడి జిల్లా యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి లంక శ్రీనివాస రావును తను అందిస్తున్న సేవలను గుర్తిస్తూ తోట నగేష్ జన్మదిన సందర్భం గా ఘనంగా ఆయన సత్కరించారు. సమాజంలో సేవలందిస్తున్న వారిని గుర్తించి అవార్డులు ప్రధానం చేశారు. యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మేడేటి శంకర్ ఆధ్వర్యంలో ఈ సత్కార కార్యక్రమాన్ని జనసేన నాయకులు గడ్డం బుజ్జి చేతుల మీదుగా అందజేశారు.

## తోట నగేష్ జన్మదిన వేడుకల్లో నక్కపల్లి ప్రముఖులు





నక్కపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త

మాజీ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ పాయకరావుపేట నియోజకవర్గం సీనియర్ రాజకీయ నాయకులు తోట నగేష్ జన్మదిన సందర్భంగా నక్కపల్లికి చెందిన వివిధ పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. మేడేటి శంకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కల్లేపల్లి చిన్నప్ప ల రాజు (బాజ్జి రాజు), నక్కపల్లి మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అయినంపూడి మణి రాజు, చిన్న పేర్రాజు (బాబు), ఎల్లేటి సత్యనారాయణ కొలనాటి దుర్గాప్రసాద్, గొడుగులు బంగారు రాజు, కొల్లాటి తాతాజీ, అల్లాడ కొండబాబులతోపాటు నవర నూకరాజు శర్మ, దండు బలరామరాజు, తూము అప్పారావు, కేవీ సత్యనారాయణ, గోసల శ్రీకాంత్, కొప్పిశెట్టి బుజ్జి, లంక శ్రీనివాసరావు, ఎన్ఎస్ వి.సత్యనారాయణ, పినపాత్రుని గణేష్, నీలి అశోక్, తోలేటి శ్రీను, కొప్పిశెట్టి జగదీష్, కొప్పిశెట్టి హరిబాబు, వైబోయిన వెంకటరమణలతోపాటు తూము కామేశ్వరరావు, దుర్గాప్రసాద్, అయినంపూడి రామకృష్ణంరాజు తదితరులు ఉన్నారు.

## తోట నగేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి గంటా

నక్కపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త

మాజీ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకులు తోట నగేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు ఉత్తర నియోజకవర్గం, ఎమ్మెల్యే మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఫోన్ ద్వారా తెలియజేశారు దేవుడు ఆశీర్వదించాలని ఆకాంక్షించారు.

## నాసాలో సత్తా చాటిన నర్సీపట్నం శ్రీచైతన్య విద్యార్థులు

నర్సీపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త

నర్సీపట్నం శ్రీ చైతన్య పాఠశాలలో నాసా స్పేస్ సెటిల్మెంట్ అవార్డుల కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. గత ఏడాది జాతీయ స్థాయిలో పాఠశాలలో నిర్వహించిన స్పేస్ హోటల్, స్పేస్ కాలనీ, స్పేస్ మైనింగ్ ప్రాజెక్టులలో 29 మంది విద్యార్థులపై మూడు ప్రాజెక్టులు చేయగా, అందులో ఐదుగురు విద్యార్థినిలు చేసిన స్పేస్ హోటల్ ప్రాజెక్టుకు జాతీయ స్థాయిలో నర్సీపట్నం శ్రీచైతన్య పాఠశాల ప్రథమ బహుమతి గెలుచుకుంది. ఈ నాసా కాంటెస్ట్లో గెలుపొందిన విద్యార్థులకు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, 16వ వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి చేతుల మీదుగా ఉత్తరాంధ్ర ఎగ్జిక్యూటివ్ ఎజిఎం వి.సురేష్, గాజువాక ప్రాంతీయ సంచాలకులు మాకిరెడ్డి రమణ, కోఆర్డినేటర్ లెంక రాజేష్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఎం. వెంకటరమణ, పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీను, డీన్ వానపల్లి నాగేశ్వరరావు, ఇన్‌చార్జ్ గోవింద్, నాసా ఇంచార్జ్ జి.గోవింద్, ప్రైమరీ ఇంచార్జ్ నాగమైదిలి, ఏఓ పాండు రంగనాయుడు ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు. అందజేశారు. ప్రిన్సిపాల్ శ్రీను మాట్లాడుతూ. వీరమాచినేని హరిశ్రీప్రియ, కుందనశ్రీ, వి.హాసిని, శ్రీహాసిని, ఆర్.సంధ్య విద్యార్థినులు శాస్త్రీయ దృక్పథంతో చేసిన ప్రాజెక్టు జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి గెలుపొంది అనకాపల్లి జిల్లా నర్సీపట్నం శ్రీచైతన్య పాఠశాల కీర్తిని విశ్వవ్యాప్తంగా చేసినందుకు ఆనందంగా ఉందని, విద్యార్థులు శాస్త్రీయ దక్పధాన్ని అలవర్చుకుని కీర్తి ప్రతిష్ఠలు సాధించగలిగే వ్యక్తులుగా ఎదగాలని అభిలాషించారు. తదుపరి విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను కొనియాడారు.

## 108లో రథసారదులకు శిక్షణ

నర్సీపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి అరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నడిపిస్తున్న 108,104,102, సర్వీసులలో అనకాపల్లి జిల్లాలో పనిచేస్తున్న పైలెట్లకు నర్సీపట్నం ఏరియా హాస్పిటల్‌లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ శిక్షణలో భాగంగా కమ్యూనికేషన్ స్కిల్స్‌తో పాటు, పర్యావరణ నేపధ్యంలో పైలట్లకు డ్రైవింగ్ రోజులపై మెలుకువలు, సిగ్నలింగ్ వ్యవస్థపై అవగాహన అంబులెన్స్‌లో ఎక్విప్మెంట్ పనిచేసే విధానం, వివిధ అంశాలపై అవగాహన కల్పించారు జోనల్ ఫ్లీట్ మేనేజర్ రవికిరణ్, డిస్ట్రిక్ట్ మేనేజర్ త్రినాథ్, నర్సీపట్నం డివిజన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ శామ్యూల్ అనకాపల్లి డివిజన్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, GANNAVARAPU DURGA BAI W/o GANNAVARAPU SURYANARA YANA MURTHY R/o Kusumuru, Therlam, Vizianagaram changing my name from Gannavarapu Durga Bai to Neralla Durga Bai W/o Gannavarapu Suryanarayana Murthy henceforth being called as NERALLA DURGA BAI for all purposes.

(Ro.No. 20618)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులను నిట్టనిలువునా ముంచేస్తున్నారు
### తేటతెల్లం చేసిన ముఖ్యమంత్రి జగన్ పర్యటన

వి.ఆర్.పురం, ఆగస్టు 8, ప్రభాతవార్త



పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులను కేంద్ర, రాష్ట్ర పాలక ప్రభుత్వాలు రెండు నిట్టనిలువునా ముంచేటట్లు కనిపిస్తుందని, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం రేఖపల్లిలో సిపిఎం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. పోలవరం ముంపు మండలాల పర్యటనలో భాగంగా సోమవారం కూనవరంలో పర్యటించి, బహిరంగ సభలో నిర్వాసితులను ఉద్దేశించి మాట్లాడిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కేంద్రం నిధులు ఇస్తే ఇస్తానని, కేంద్రం త్వరలో ఇస్తుందని చెప్పటం చూస్తే, అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇస్తే తప్ప నేనేం చేయలేనని పరోక్షంగా జగన్ చెప్పకనే చెప్పారని సత్యనారాయణ అన్నారు. ముఖ్యమంత్రి ఏవో వరాలు ప్రకటిస్తారని భావించిన నిర్వాసితులకు, ముఖ్యమంత్రి పర్యటన నిరాశ పరిచిందని అన్నారు. ప్రశ్నించే గొంతు కలను ముందస్తుగానే హౌస్ అరెస్టులు చేసింది, భజన పరులతో భజన చేయించుకొని సిఎం వెళ్ళారని సత్యనారాయణ ఆరోపించారు. గత ఎన్నికల సమయంలో నిర్వాసితుల కోసం కేంద్రం మెడలు వంచుతా, ఏ ఒక్క నిర్వాసితునికి అన్యాయం జరగనివ్వనన్న ముఖ్యమంత్రి, ఇప్పుడు కేంద్రం ముందు తన మెడ ఎత్తలేక వాళ్ళేస్తున్నారని ఎద్దేవ చేశారు. నేను అధికారంలోకి వస్తే, ఆర్ అండ్ ఆర్ రూ. 10 లక్షలు ఇస్తా, ఎకరాకు రూ.లక్షా పదిహేను వేలు ఇచ్చిన భూములకు,మరో రూ.5లక్షలు ఇస్తానని నిర్వాసితులకు చెప్పిన మాటలు గుర్తున్నాయా అని ఆయన ప్రశ్నించారు. ఆర్ అండ్ ఆర్ పరిహారం రూ.6.86 వేలు పది రెండేళ్ళు గడుస్తుందని, మరి ఇంత వరకు మిగత రూ.3.14 వేలు ఎందుకు ఇవ్వలేకపోయారో ప్రజలకు చెప్పాలన్నారు. 41.15 కాంటూరుతో సంబంధం లేకుండా, వరద ప్రభావం ఉన్న గ్రామాలన్నింటిని ముంపు జాబితాలో చేర్చి, నిర్వాసితులు కోరుకున్న చోట పునరావాసం కల్పించి, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి రూ.10లక్షల చొప్పున చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం నాయకులు వద్దాది రమేష్, గుండుపూడి లక్ష్మణ్‌రావు, పంకు సత్తిబాబు, పోడియం శ్రీరామ్ మూర్తి, సొడి మల్లయ్య, నాల్లా రవు ప్రకాష్ రావు, చీరపు తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు నిరసనగా క్రైస్తవుల నిరసన కార్యక్రమం

హుకుంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త



మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ మండల కేంద్రంలో మంగళవారం క్రైస్తవ సంఘాలు, హుకుంపేట పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసనగా శాంతి ర్యాలీ నిర్వహించారు. క్రైస్తవుల నిరసన కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నేతలు ముస్లిం సోదరులు సంఘీ భావం తెలిపారు. మండల కేంద్రం ప్రధాన కూడలి వద్ద మానవహారం నిర్వహించి కేంద్రంలోని, మణిపూర్ రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. క్రైస్తవ గృహలపై దాడులను ఆపాలని, స్త్రీల గౌర వం కాపాడాలని, దాడులను ఆపాలని వినతిపత్రాన్ని అంబేద్కర్ విగ్రహానికి అందజేశారు. ఈ సందర్భంగా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.మోజెస్ కార్యదర్శి కె.జేమ్స్ మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న క్రైస్తవులపై హత్యలు హత్యాచారాలు చర్చిలను కూల్చడం, పాస్టర్లను చంపడం, స్త్రీలపై వికృత మానవత శరీరాలపై బట్టలు లేకుండా ఊరేగింపు చేస్తూ క్రూరత్వ ఆనందం పడుతూ ఈ దేశంలో రాజ్యాంగాన్ని ధిక్కరిస్తూ దేశమును ప్రపంచదేశాలలో పరువుతీస్తున్న పాలకులు నోరు మెదప కుండా చూస్తున్నారు. ఈ భారతదేశంలో డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అన్ని కులాలకు అన్ని మతాలకు ప్రజలకు సమాన హక్కులు కల్పించి రాజ్యాంగాన్ని రాస్తే పాలకులు రాజకీయ ప్రయో జనాల కొరకు రాజ్యాంగాన్ని ధిక్కరించి మనుషులను మనుషులుగా చూడకుండా మత కల్లోలం సృష్టించి మహిళలపై అత్యాచారాలు, హత్యలు ఎన్నో హింస కాండలు జరిగించుటా ప్రజలకు శాంతి సమాధానం లేకుండా చేస్తున్నారు. భారతదేశంలో క్రైస్తవ సమాజంతో సంఘటిత తమై భారత రాజ్యాంగం లో ఉన్న టువంటి మన హక్కులను కాపాడవలసిన బాధ్యత మనపై ఉన్నదని వారు అన్నారు. భారతదేశంలో క్రైస్తవులపై ఇంత హింసకాండ జరిగిన కూడా యేసుప్రభు ప్రేమను శాంతిని సమాధానాన్ని దేశానికి అందించడానికి క్రైస్తవులంతా పోట పడుతున్నామని దేశ పరిపాలకులు ప్రజలు క్షేమంగా ఉండడానికి ఆ మహా దేవునికి ప్రార్థనలు చేస్తున్నామని వారు తెలిపారు. ఈ దేశ క్రైస్తవులపై ఎలాంటి హింస కాండ హత్యలు అత్యాచారాలు జరగకుండా కాపాడవలసిన బాధ్యత పాలకులపై ఉందని గుర్తు చేశారు. అలాగే గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తాపుల కృష్ణారావు హుకుంపేట ఎమ్మెల్సీ సూడిపల్లి కొండలరావు మాట్లాడుతూ మణిపూర్‌లో ఇద్దరి గిరిజన మహిళలను అర్ధనగ్నంగా ఊరేగించి చంపడం చాలా బాధాకరమన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ మత ఘర్షణలు సృష్టిస్తూ గిరిజనులు, గిరిజనేతరుల మధ్య చిచ్చుపెట్టిందన్నారు. మరోవైపు గిరిజనేతరులను ఎస్టీ జాబితాలో చేర్చుడానికి బిజెపి ప్రధాన కుట్ర చేస్తుందన్నారు. మణిపూర్‌లో ఉన్న భూ ఖనిజాలు కార్పొరేట్ వ్యక్తులకు అప్పగించ చేందుకు గిరిజనులను అక్కడ నుంచి వెళ్లగొట్టేందుకు బిజెపి అల్లర్లు సృష్టిస్తుందన్నారు. బిజెపి నిరంకుశ వైఖరిని ప్రజలంతా ఐక్యంగా పిలుపు నిచ్చారు. మేధావులు, అభ్యుదయవాదులు, యువకులు ప్రజాస్వామికవాదులు, దేశ సమైక్యతను కోరుకునేవారు తక్షణం మోడీ ప్రభుత్వ మతోన్మాద చర్యలను ఖండించాలని, లేకపోతే మణిపూర్ ప్రయోగం దేశవ్యాప్తంగా బిజెపి, ఆర్ఎస్ఎస్ అమలు చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ వ్యవస్థాపకులు రీమేలీ, జాన్, నేషనల్ ఫెలోషిప్ ప్రేయర్ నాయకులు సమారెడ్డి, బాలకృష్ణ, హుకుంపేట పలు సంఘాల సేవకులు, ప్రసాద్, నెహెమ్యా, ప్రేమ్‌కుమార్, యోహాను, డేవిడ్, జాన్‌బాబు, మండల సేవకుల విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాఫీ తోటల పెంపకంతో రైతులు అభివృద్ధి సాధించాలి

హుకుంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త



గిరిజన ప్రాంతాల్లో కాఫీ సాగు ద్వారా రైతులు అభివృద్ధి సాధించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఉచితంగా కాఫీ మొక్కలు అందిస్తుందని మఠం సర్పంచ్ శాంతికుమారి పేర్కొన్నారు. మండలంలోని మఠం పంచాయితీలో కాఫీ అధికారులతో కలసి కాఫీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిరైతులు కాఫీ రైతులు అభివృద్ధి సాధించాలని ప్రభుత్వాలు అధిక నిధులు ఖర్చు చేస్తున్నాయని తెలి పారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం కొంతమంది రైతులను తీసుకొని వాళ్లకు 1000 మొక్కలు ఉచితంగా అందిస్తారని తెలిపారు. పాత కాఫీ తోటలు పునరుద్ధరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని రైతులు వాటిని వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారిణి వాణి, బీజేపీ నాయకులు మత్స్యకొండబాబు, కాఫీ అధికారిని సుదీప్, రత్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్రీడా పోటీలు



అరకులోయ, ఆగస్టు 8, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వేలి మండలం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆగస్టు 15 స్వతంత్ర దినో త్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.భరత్ కుమార్ నాయక్, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డా.సిహెచ్.రామకృష్ణ ఆదేశాల మేరకు క్రీడలు పోటీలు నిర్వహించారు. పిడి ఎస్. అప్పారావు ఆధ్వర్యంలో వాలీబాల్, క్రికెట్, కబ్బాడీ క్రీడలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.పుష్పరాజు, పట్టాసి చలపతిరావు, స్పోర్ట్స్ ఇన్‌ఛార్జి పసుపులేటి నాగబాబు, ఎన్ఎస్ఎస్‌పిఓ వై.విజయలక్ష్మి, ఐక్యూ ఎసి కో-ఆర్డినేటర్ డాక్టర్ కొండబాబు, సుందరి రాణి, నాగేశ్వరరావు, గోపాలకృష్ణ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## 10న విశాఖలో జరిగే మూడో విడత వారాహి యాత్రను విజయవంతం చేయండి

అరకులోయ, ఆగస్టు 8, ప్రభాతవార్త



జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ విశాఖపట్నంలో ఈనెల 10న చేపడు తున్న మూడో విడత వారాహి యాత్రను జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు విజ యవంతం చేయాలని ఆ పార్టీ అరకులోయ నియోజకవర్గ నాయకులు దురియా సాయిబాబా, అల్లం రామకృష్ణలు కోరారు. మంగళవారం విలేకరులతో వారు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినాయకుడు పవన్ కళ్యాణ్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వారాహి యాత్ర ఇప్పటికి రెండు విడతలు పూర్తయిందని తెలిపారు. అలాగే మూడో విడత వారాహి యాత్ర10న విశాఖలో ప్రారంభిస్తున్నారని, ఈ యాత్రను విజయవంతం చేసేందుకు నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని వారు కోరారు. కాగా మూడవ విడత వారాహి యాత్రలో పాల్గొనే దుకు విశాఖకు వస్తున్న తమ పార్టీ అధినాయకుడు పవన్ కళ్యాణ్ దృష్టికి అరకులోయ నియోజకవర్గ సమస్యలను తీసుకు వెళ్తున్నట్లు వారు తెలిపారు.

## ఎస్ఎఫ్ఐ పాడేరు నూతన మండల కమిటీ ఎన్నిక

పాడేరు, ఆగస్టు 8, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు మండలంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మోదమాంబ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ నూతన మండల కమిటీని ఏక గ్రీవంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రభు ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో హాజరైన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రభు మాట్లాడుతూ ఈ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విద్యను వ్యాపారం మాదిరిగా మార్చేశారని, విద్య కొనుక్కునేటట్లే వస్తుందని, లేదంటే విద్య అందని ద్రాక్షమని చెప్పారు. ఈ రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలో అదనంగా ఫీజులు పెంచి కార్పొరేట్ కళాశాలల మాదిరిగా కళా శాలలను ఊడిగం చేస్తున్నారు. ఈ పరిస్థితులలో విద్య అనేది అందరికీ సమానంగా ఎలా అందుతుందని డిమాండ్ చేశారు. ఈ కారణంగానే గిరిజన ప్రాంతంలో మరింతగా విద్యార్థులు చదువుకు దూరం అయ్యే ప్రమాదం ఉందని చెప్పారు. అందువల్ల విద్యార్థి సంఘాలు తరపున పోరాటానికి ప్రతి విద్యార్థి కూడా చైతన్యం కావాలని లేదంటే గిరిజన ప్రాంతంలో విద్యార్థుల భవిష్యత్తు ఉండదని హెచ్చరించారు. ఈ కారణంగా పాడేరు పట్టణంలో నూతనంగా ఎన్నుకున్న మండల కమిటీ నాయకులు తగిన స్వయంకృషితో పనిచేయాలని చెప్పారు. ఈ కమిటీల మొత్తం 17 మందితో కమిటీ వేయడం జరిగింది, అందులో మండల కార్యదర్శి సాయికుమారిని, మండల అధ్యక్షులు ప్రేమసి, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులుగా గణేష్, కవిత ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిన్నారావు, నరేష్, మత్స్యరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించుదాం.. దేశాన్ని కాపాడుకుందాం : సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

అరకులోయ, ఆగస్టు 8, ప్రభాతవార్త



దేశంలో మోడీ అధికార పీఠాన్ని గద్దెదించి, దేశాన్ని రక్షించుకోవాలని సిఐటియు కార్మిక వర్గానికి పిలుపు నిచ్చింది. ఈ మేరకు మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో అరకులోయలో కార్మికులు బైక్ ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఆగస్టు 9న దేశవ్యాప్తంగా పెద్దఎత్తున క్విట్ ఇండియా స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేసిందని, పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తుందని తెలిపారు. కార్మికులకు కనీస వేతన చట్టం అమలు కావడం లేదని, సామాజిక భద్రత, పీఎఫ్ ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. ధరలు రోజురోజుకు పెరుగుతున్నా, కార్మికుల వేతనాలు మాత్రం పెరగకపోవడంతో వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అల్లూరి జిల్లా కేంద్రంలో కార్మిక సంఘాల పిలుపుమేరకు మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మిక వర్గం ధర్నా జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు కిల్లో వనాది, ఐటీడీఏ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజు, రాంబాబు, జిసిసి సోప్ యూనిట్ కార్యదర్శి సింహాద్రి, సిఐటియు అరకు వెళ్లి కోశాధికారి మగ్గన్న, ఆటో యూనియన్ నాయకులు తాంగుల హరి గిరిజన సంఘం మండల కార్యదర్శి పి.రామన్న, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఘనంగా క్విట్ ఇండియా దినోత్సవం

అరకులోయ, ఆగస్టు 8, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం చరిత్ర విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో క్విట్ ఇండియా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాలల ప్రిన్సిపాల్‌లు డా.కె.భరత్ కుమార్ నాయక్, సిహెచ్ రామకృష్ణలు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం జరిపిన ఉద్యమాలలో క్విట్ ఇండియా ఉద్యమం గొప్పదని అన్నారు. చరిత్ర విభాగం అధ్యాపకురాలు వై.విజయలక్ష్మి మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమంలో జాతి పిత మహాత్మా గాంధీ డూ ఆర్ డై అనే నినాదాలు ఇచ్చారన్నారు. ఆర్ట్స్ విభాగధిపతి పి.నాగబాబు మాట్లాడుతూ భారతమాత బానిస సంకెళ్లు విడిపించిన స్వాతంత్ర సంగ్రామంలో పూరించిన సమర శంఖం క్విట్ ఇండియా ఉద్యమమని, దీనినే ఆగస్టు ఉద్యమం అని కూడా పిలుస్తారని చెప్పారు. కార్యక్రమంలో క్విట్ ఇండియా ఉద్యమంలో మహాత్మా గాంధీ ఏ విధంగా పోరాటం చేశారో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఎసి కో–ఆర్డినేటర్ డా.పి.కొండబాబు, వైస్ ప్రిన్సిపల్ కె.పుష్పరాజు, ఎన్ఎస్ఎస్ పిఓ ఎం.అనిత కుమారి, అధ్యాపకులు ఎల్ఎంఎస్ గణేష్, పి.సుందరీరాణి, ఎన్.నాగేశ్వరరావు, జి.గురయ్య, ఎస్.రాజు, జి.సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొన్ని దశబ్దాల కాలంనాటి కోరిక నెరవేరిన వేళ... ఈ రోడ్డు నిర్మాణం
### అలుమియాపాలెం ప్రజల మనోభావం

కోటవురట్ల, ఆగస్టు 8, ప్రభాతవార్త



కోటవురట్ల మండలం రామచంద్రపురం గ్రామం నుండి అల్లుమియాపాలెం గిరిజన గ్రామానికి తారురోడ్డు నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. గతంలో ఆ గ్రామానికి తారు రోడ్డు లేక గిరిజన గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇన్ని రోజులకు ఆ గ్రామానికి తారు రోడ్డు వేస్తున్నారని విషయం తెలిసి ఆ గ్రామ గిరిజనులు సంతోషానికి అవధులు లేవు. సుమారు ఐదు కిలోమీటర్ల పొడవు గల రహదారి నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి పథకం నుంచి సుమారు మూడు కోట్ల 36 లక్షల రూపాయలు మంజూరైనట్లు ఆ గ్రామ సర్పంచి చవ్వాకుల కుమారి తెలిపారు. పక్కా రహదారి కోసం ఎన్నో ఏళ్ల నుంచి గిరిజన చేస్తున్న పోరాటాలు నేటికీ ఫలించాయని ఆనందం వ్యక్తం చేశారు.

## జోగంపేట గ్రామ వాలంటీర్‌పై కేసు నమోదు
### ఒంటరి మహిళను మోసగించిన గ్రామ వాలంటీర్

గొలుగొండ, ఆగస్టు 8, ప్రభాతవార్త

పెళ్లి చేసుకుంటానని చెప్పి ఒక ఒంటరి మహిళను మోసం చేసిన నటనపై జోగంపేట గ్రామ వాలంటీర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ధనుంజయ నాయుడు తెలిపారు. జోగంపేట పంచాయితీలో గ్రామ వాలంటీర్‌గా పనిచేస్తున్న చిట్ల శివప్రసాద్ పప్పు శెట్టిపాలెం పంచాయితీలో నివాసముంటున్న నాగులపల్లి సత్య ఒంటరి మహిళను గత కొంతకాలంగా పెళ్లి చేసుకుంటానని చెప్పి శారీరకంగా వాడు కొని తేరా పెళ్లి సమయానికి మోహం చాటు చేశాడని అందిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసామన్నారు. గ్రామ వాలంటీర్‌పై రెండు సెక్షన్లు 417, 476 కింద కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

## ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోండి
### ముగ్గురుకి మెమోలు జారీ -పొరపాట్లు సరిదిద్దుకోవాలని సూచన : ఆహార కమిషన్ సభ్యులు కాంతారావు

పాడేరు, ఆగస్టు 8,ప్రభాతవార్త



ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు సూచించారు. మంగళవారం జిల్లా పర్యటనలో భాగంగా పాడేరు మండలంలో పలు ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన సభ్యులు మాట్లాడుతూ ఎటువంటి అవకతవకలకూ చోటు లేకుండా విధులు సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను తప్పు త్రోవ పట్టించినా, పథకాల అమలు సక్రమంగా లేకపోయినా అందుకు బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన, సంపూర్ణ పోషణ, నాడు–నేడు, అమ్మ ఒడి తదితర పథకాలు అమలును పర్యవేక్షించటానికి విచ్చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా పిల్లల జ్ఞాపక శక్తి పెంపొందించటానికి ఫోర్టిఫైడ్ బియ్యం సరఫరా చేస్తున్నట్లు గుర్తు చేశారు. ముందుగా డిపో 151 సందర్శించి స్టాక్ బోర్డులో వివరాలు ప్రకటించాలని డిపో డీలర్‌ను ఆదేశించారు. ఎండియు వాహనం 13వద్ద ఆపరేటర్ స్టాక్ వివరాలలో అవకతవకలు ఉన్నట్లు గుర్తించిన సభ్యులు ఆపరేటర్ కు మెమో జారీ చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. గుడివాడ–2లో గల అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన సభ్యులు స్టాక్ వివరాలు వెల్లడించడంలో లోపాలను గుర్తించి సంబంధిత టీచర్‌కు మెమో జారీ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా సుంద్రుపుట్టు అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు పట్టిలో కొట్టివేతలు, దిద్దుబాట్లు ఉండడంతో సదరు టీచర్ కు కూడా మెమో జారీ చేయాలని ఆదేశించారు. పాడేరు ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులకు జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా మధ్యాహ్నం భోజన ఆహారాన్ని పరిశీలించి పిల్లలకు స్వయంగా వడ్డించి వారితోపాటు సహ భోజనం చేసిన సభ్యులు విద్యార్థుల విద్యాభ్యాసానికి, వారి భవిష్యత్తుకు సంబంధించి పలు సూచనలు అందజేశారు. జిల్లా సరఫరా అధికారి పి.వి.శ్యాం కుమార్, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు కొండలరావు, ఎటిడబ్ల్యుఒ రజని, ఐసిడిఎస్ పిడి ఎన్.సూర్యలక్ష్మి, సిడిపిఒ ఝాన్సి, రెవెన్యూ, విద్య, లీగల్ మెట్రాలజీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీఎం జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

పాడేరు, ఆగస్టు 8, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లాలో ముంపు బాధితులను పరామర్శించేందుకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మంగళవారం కూనవరంలో పాడేరు శాసనసభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సిఎంతో మాట్లాడారు.

## భద్రాద్రి సీతారాములను దర్శించుకున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

పాడేరు, ఆగస్టు 8, ప్రభాతవార్త



పాడేరు శాసనసభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మంగళవారం భద్రాచలంలోని సీతారాములను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకుల ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పోతురాజు బాలయ్య పడాల్, చింతపల్లి, కొయ్యూరు, జికె వీధి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కోరాబు అనూష దేవి, బడుగు రమేష్, బోయిన కుమారి, చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత, సీనియర్ నాయకులు గుణబాబు, వైఎస్సార్సీపి చింతపల్లి మండల అధ్యక్షులు మోరి రవి, బుజ్జి, హేమంత్ కుమార్, లోవరాజు, బొబ్బిలి లక్ష్మణ్, ఆర్కే తదితరులు పాల్గొన్నారు.

## 48 గంటలు దీక్షలు విరమణ



పాడేరు, ఆగస్టు 8, ప్రభాతవార్త

ప్రభుత్వం దిగి రాకపోతే చలో విజయవాడ నిర్వహిస్తాం.. గ్రామ సేవకుల సంఘం 48గంటల దీక్షలో సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అల్లూరు జిల్లా పాడేరు ఐటిడిఏ ఎదురుగా 7,8 తేదీలలో సమస్యలపైన 48గంటల దీక్షలు మంగవారంతో ముగిశాయి. 48గంటల గ్రామ సేవకుల దీక్షను సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నయ్య పడాల్ నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామ సేవకులు పైన చిన్నచూపు చూస్తుందని మండిపడ్డారు. ఉన్న జీతలు పెంచకపోగా గతంలో ఇస్తున్న డిఎ నెలకు రూ.350 జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందని అన్నారు. కనీస ఉద్యోగ భద్రత జీతాల పెంపుదల పే స్కేల్ అమలు నామిని వీఆర్ఏలకు ఉద్యోగ అవకాశం అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్లు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హుసే లేదని మండిపడ్డారు. ఒకవైపు ధరలు ఆకాశాన్ని అంటుతున్న జీతాలు పాతాళంలోకి ఉన్నాయని విమర్శించారు. సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే చలో విజయవాడ నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం ఐటీడీఏ నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు రాలి నిర్వహించారు. వినతిపత్రం సమర్పించారు. గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు. బి.కొండబాబు. పూర్ణ చంద్రశేఖర్ రెడ్డి, డివిజన్ కమిటీ కార్యదర్శి వి.సుభద్ర, కే కళ్యాణం, శ్యామసుందర్, దేవిక, అప్పారావు, అల్లూరు జిల్లా రెవెన్యూ సైనికుల సంఘం ప్రతినిధులందరూ హాజరయ్యారు.

## ఆశ్రమ పాఠశాలలో మెడికల్ వైద్య శిబిరాలు నిర్వహించాలి
### ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగనైని ఆనంద్ డిమాండ్

పాడేరు, ఆగస్టు 8, ప్రభాతవార్త



ఆశ్రమ పాఠశాలలో మెడికల్ వైద్య శిబిరాలు నిర్వహించాలనిఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగనైని ఆనంద్ డిమాండ్ చేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పాడేరు శాఖ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశంని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగనైని ఆనంద్ మాట్లాడుతూ ఏజెన్సీలో ఉన్న గిరిజన ఆశ్రమ, గురుకుల పాఠశాల కళాశాల వసతి గృహలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సీజనల్ వ్యాధులు కారణంగా అనేక పాఠశాలలో అనా రోగ్యంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అలాగే ప్రస్తుతం కళ్ళకలకలు ఎక్కువగా ఆశ్రమ పాఠ శాల్లో ఎక్కువ వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో విద్యశాఖ అధికారులు చొరవ తీసుకోని ప్రతి పాఠశాలలో వైద్య శిబిరాలు నిర్వహించి ముందస్తుగా విద్యార్థులు అనారోగ్యం బారిన పడకుండా అధికారులు చర్యలు చేపట్టలని అలాగే ప్రతి పాఠశాలలో స్నానానికి, మాగుగుదొడ్లుకి రన్నింగ్ వాటార్ సదుపాయం కల్పించా లని, అనేక పాఠశాలలో నిరూపయోగంలో ఉన్న మరుగుదొడ్లుని బాగుచేసి వినియోగంలో తీసుకురావా లని, అనేక బాలికల పాఠశాలలో ప్రహరీ గోడ లేని పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మించాలని, ఆశ్రమ, గురుకుల, వసతి గృహలలో విద్యశాఖ అధికారులు పర్యటించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకొని సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టలని అంగనైని ఆనంద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ పూజారి ఉపేంద్ర, పాడేరు నగర కార్యదర్శి గిర్లియ నాగార్జున, పాడేరు భాగ్ కన్వీనర్ సీదరి వంశీ కృష్ణ, జిల్లా కో–కన్వీనర్ పాటిబోయి సూర్యారావు, నగర స్టూడెంట్ ఫర్ సేవ కన్వీనర్ భగ్రీయ మహేష్‌బాబు, స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ కన్వీనర్ కిల్లో పరమేష్, నగర కార్యవర్గ సభ్యులు జి.బాబ్జి, ఎస్.గణేష్ పాల్గొన్నారు.

## గిరిజన ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర వినతి

పాడేరు, ఆగస్టు 8, ప్రభాతవార్త



విశాఖపట్నంలో జడ్పీ చైర్‌పర్సన్ జల్లిపాల్లి సుభద్రని కలిసి మన్యంలో ఆదివాసీలు, గిరిజన ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై వినతి పత్రం అందజేసినట్టు అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, ప్రధాన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిఓ నెం.3 కి చట్టబద్ధత కల్పించాలని, అల్లూరి జిల్లా జోన్–1లోనే కొనసాగించాలని, బోయవాల్మీకులు, బెంతు ఒరియలను ఎస్టీ జాబితాలోకి చేర్చే అసెంబ్లీ తీర్మానం ఉపసంహరణ చేయాలని, గిరిజన ఉద్యోగులపై అధికారుల కక్ష్య సాధింపు చర్యలు విడనాడాలనీ, నూతన అటవీ హక్కుల చట్టం నిర్ణయం వెనక్కి తీసుకో వాలని, ఉద్యోగుల ముఖహాజారిత సమయం సడలింపు, గిరిజన భవన్ అభివృద్ధికి నిధులు మంజూరు వంటి అంశాలను వివరించి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా చైర్పర్సన్ సుభద్ర సానుకూ లంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానను హామీ ఇచ్చినట్టు ముఖి శేషాద్రి తెలిపారు. గిరిజన ఉద్యోగులు, సంఘాల నాయకులపై అధికారుల కక్షసాధింపు చర్యలను ఉపేక్షించబోమని అన్నారు. చైర్పర్సన్ కలిసిన వారిలో అల్లూరి జిల్లా అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం, వర్కింగ్ ప్రెసిడెంట్ చెందా బాలక్రిష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు పలాసి తిరుపతిరావు, ఒంబిరి సాధూరాం పాల్గొన్నారు.

## విఆర్ఏల దీక్షకు టీడీపీ సంపూర్ణ మద్ధతు : దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

పాడేరు, ఆగస్టు 8, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో విఆర్ఏల డిమాండ్‌లను పరిష్కరించాలని చేస్తున్న దీక్షకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ విఆర్ఏలకు పేస్కేల్ తక్షణమే అమలు చేయాలనీ అదే విధంగా డిఏతో కూడిన వేతనం ఇవ్వాలని ఆరు సంవత్సరాలపై బడిన విఆర్ఏలకు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎటువంటి ఎగ్జామ్స్ లేకుండా గ్రేడ్–1 తవిఆర్ఏలకు ప్రమోషన్లు వర్తించేలా ఇవ్వాలి అదే విధంగా విఆర్ఏల డిమాండ్లు తక్షణమే పరిష్కరిచాలి లేని పక్షాన తెలుగుదేశం పార్టీ తరపున విఆర్ఏలకు అండగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## 10న చలో విశాఖ.. వారాహి యాత్రను జయప్రదం చేయాలి



మాడుగుల, ఆగస్టు 8, ప్రభాతవార్త

ఈనెల 10న జరిగే చలో విశాఖ కార్యక్రమం విజయవంతం చేయాలని మాడుగుల నియోజకవర్గ జనసేన నాయకుడు రాయపు రెడ్డి కృష్ణ జన సైనికులకు ప్రజలకు పిలుపునిచ్చారు. అదే రోజు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి మూడవ విడత యాత్రలో పాల్గొంటున్నారని ఆ కార్యక్రమానికి జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఘాటి రోడ్డు జంక్షన్లో గల జనసేన కార్యాలయంలో జన సైనికులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారాహి యాత్ర మూడవ విడత సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. ఈనెల 10వ తేదీ నుండి 19వ తేదీ వరకు విశాఖ నగరంలో జనవాణి కార్యక్రమంలో వారాహి యాత్రలో ప్రజల దగ్గర నుండి ఆర్జీలు స్వీకరిస్తారని అలాగే ఇసుక దోపిడీ. భూకబ్జాలపై ఆయన మాట్లాడతారని రాయపురెడ్డి కృష్ణ తెలిపారు. మాడుగుల నియోజకవర్గంలో దేవరాపల్లి ప్రాంతాలలో జరిగే ఇసుక దోపిడీ భూకబ్జాలను ఇప్పటికే పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందని మలి విడత జరిగే వారాహి యాత్రలో రూరల్ ప్రాంతాలలో ఈ విషయాలు పవన్ కళ్యాణ్ ప్రజల దృష్టికి తీసుకు వెళ్తారన్నారు. ఈ కార్యక్రమంలో జనసైన నాయకులు గట్టా రామారావు, గుమ్మాల నానాజీ, కోన శ్రీను, గద్రెడ్డి శివాజీ, చింతలూరు మూర్తి, కోట్నిరమేష్, సాయం రమేష్, పడాల చానిక్య, జనసైనికులు పాల్గొన్నారు.

## ప్రకృతి సేద్యంపై అధిక దిగుబడి

మాడుగుల, ఆగస్టు 8, ప్రభాతవార్త



మాడుగుల మండలం ముకుందపురం గ్రామంలో మంగళవారం రైతులకు ప్రకృతి సేద్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రకృతి సేద్యం చేయడంవలన అధిక దిగుబడి పెరగడానికి ఖర్చు తగ్గించడం మంచి ఆరోగ్యకరమైన పంటలు పండించడానికి రైతులకు అవగాహన కల్పించి, నేరు గా చేయించడం జరిగింది. మండల ఇన్చార్జి గండి శ్రీనివాసరావు ఐసిఆర్‌పిలు రైతుల పంటపొలాలో తిరిగి వరి వేసే రైతులవద్ద వారి చిగుళ్ళుతుంచి, వరినారు బీజామృతంతో శుద్ధి చేయించడం జరిగింది. దీనివలన కాండం తొలిచే పురుగులు గుడ్లు నాశనం చేయడం, నారుశుద్ధి వలన తెగుళ్లు రాకుండా ఉం టుంది. వరిలో కాలిబాటలు, తీయడం, లైన్ షోయింగ్ వేయడం వలన గాలి వెలుతురు బాగా తగిలి దిగుబడి పెరుగుతుంది పంటలకు వ్యాపించే చీడపీడలు నివారణకు కావలసిన కషాయులు, ద్రావణాలు, జీవామృతం ప్రకృతి వనరులకేంద్రం గ్రామంలో ఏర్పాటుచేసి రైతులకు అందుబాటులో ఏర్పాటు చేశారు.

## రాజకీయాల్లో ప్రజాసేవ ప్రతిబింబించాలి: దేశం నేత పైల



మాడుగుల, ఆగస్టు 8, ప్రభాతవార్త

రాజకీయాల్లో ప్రజాసేవ ప్రతిబింబిస్తేనే అందరికీ న్యాయం జరుగుతుందని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు. మంగళవారం కె.కోట పాడు మండలం కె.సంతపాలెం చర్చిలో కె.కోటపాడు మండల పాస్టర్స్ ఫెల్లోషిప్ ఆధ్వర్యంలో కె.కోటపాడు, దేవరాపల్లి మండలం పాస్టర్ల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బర్నబాసు కుమారుడు ప్రశాంత్ ఆహ్వానం మేరకు పైలా ప్రసాదరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పైలా మాట్లాడుతూ కొందరు ఆలయాలు, చర్చిల నిర్మాణానికి విరాళాలు ఇవ్వడం తప్పితే తనకు రాజకీయాలు తెలియవని వ్యాఖ్యానిస్తున్నారని, అలాంటి వారు రాజకీయాల అసలు అర్థం తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక, విద్యా, క్రీడా, సాంస్కృతిక వికాసం ఫరిడవిల్లితేనే అన్ని వర్గాలకు సంక్షేమం అంది సుఖ శాంతులతో జీవిస్తాయని అన్నారు. నలుగురు కలిసి కష్ట, సుఖాలు చర్చించుకుని, ప్రశాంతత దొరికుతుందనే ఆశతో చర్చికి గాని, ఆలయానికి కాని వస్తారని అన్నారు. అటువంటి చోట మౌలిక వసతుల కల్పనకు తన వంతుగా నిస్వార్థంగా చేయూత అందిస్తున్నట్టు చెప్పారు. నియోజకవర్గంలో కుల,మతాలకు అతీతంగా ఆధ్యాత్మిక, విద్యా, క్రీడా, సాంస్కృతిక అభివృద్ధితో కూడిన ఎటువంటి కార్యక్రమానికైనా అడిగితే తప్పక చేతనైన సాయం అందించేందుకు తానూ ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కింతాడ మాజీ సర్పంచ్ బండారు నరసింహ నాయుడు పాల్గొన్నారు.

## మినీ జాబ్ మేళాలో 17 మంది ఎంపిక

పాడేరు, ఆగస్ట్ 8, ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మినీ జాబ్ మేళా మంగళవారం నిర్వహించారు. ఈ జాబ్ డ్రైవ్ నందు సుమారు 2 కంపెనీ పాల్గొని ఇంటర్వ్యూస్ నిర్వహించారు.ఈ డ్రైవ్ నందు 61 మంది నిరుద్యోగ యువత పాల్గొన్నారని 17 మంది సెలెక్ట్ అయ్యారని జిల్లా నైపుణ్యభివృద్ధి అధికారి జీ.ప్రశాంత్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ జి.ప్రశాంత్ పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి
### జిల్లా ఇంఛార్జి మంత్రి గుడివాడ అమర్నాథ్ రాక

పాడేరు, ఆగస్టు8, ప్రభాతవార్త



ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించడానికి ఐటిడి ఏ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. స్థానిక జిల్లా ఎస్పీ కార్యాలయం ఎదురుగా ఉన్న వి.ఆర్ కళ్యాణ మండపంలో ఈనెల 9న ఉదయం 10.30గం.కు ఆదివాసీ దినోత్సవం వేడుకలను నిర్వహించనున్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి గుడివాడ అమర్నాద్. జిల్లా కలెక్టర్ సుమిత్కుమార్, అరకు పార్లమెంటు సభ్యురాలు జి.మాధవి, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు జె.సుభద్ర. పాడేరు ఎం.ఎల్.ఎ. కె.భాగ్యలక్ష్మి, అరకు శాసన సభ్యులు చెట్టి పాల్గుణ, స్థానిక ప్రజా ప్రతిని ధులు, గిరిజన సంఘాల నేతలు తదితరులు పాల్గొనే అవకాశం ఉందని ఐటిడిఏ అధికారలు తెలిపారు. ఆదివాసీ వేడుకలలో భాగంగా ఐటిడి ఏ లబ్ధిదారులకు 85 సవర్ వీడర్లు, 10 పసుపు ఉడికించే యంత్రాలు, 10 పాలిషర్లు లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు.

## ప్రతి రైతు కాఫీ సాగు చేపట్టాలి : ఐటీడీఏ పీవో అభిషేక్ వెల్లడి

### కాఫీ తోటల విస్తీర్ణ మహోత్సవం భాగంగా మన్యంలో 16 వేల ఎకరాలకు మొక్కల పంపిణీ -మొక్కలు నాటి కార్యక్రమం ప్రారంభించిన పిఓ అభిషేక్



గూడెంకొత్తవీధి, ఆగస్టు 9 ప్రభాతవార్త

మన్యంలో కాఫీ తోటల పెంపకం ద్వారా ప్రతి గిరిజన రైతు, ఆర్థిక అభివృద్ధి పెంపొందించుకోవచ్చని, ప్రతి ఒక్క రైతు కాఫీ సాగుకు కృషి చేయాలని పాడేరు ఐటిడిఏ పివో అభిషేక్ సూచించారు. మంగళవారం ఆయన జీకేవీధి మండలంలో వంచుల పంచాయితీ, కొత్తపాలెం, వంచుల గ్రామాల్లో పర్యటించి, కాఫీ రైతులతో మాట్లాడారు. ఏజెన్సీలో ఈ ఏడాది కాఫీ రైతులకు 16 వేల ఎకరాల సాగుకు ఉద్యానవన శాఖ ద్వారా కాఫీ మొక్కలను పంపిణీ చేస్తున్నామని, ఇందులో భాగంగానే తొలుత జీకేవీధి మండలం వంచుల కొత్తపాలెం గ్రామాల్లో, కాఫీ తోటల విస్తీర్ణ మహోత్సవం అనే కార్యక్రమం ద్వారా ప్రారంభిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ఏజెన్సీలో సుమారు లక్ష 60 వేల ఎకరాలలో లక్ష మంది పైబడి కాఫీ సాగు చేపడుతున్నారని అయితే కాఫీ పంట అత్యంత అనుకూలమైన జీకేవీధి మండలంలో ఈ ఏడాది 129 గ్రామాలకు గాను 1491 మంది రైతులకు 2000 ఎకరాలు సాగు చేపట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు ఐటీడీఏ ప్రోత్సహిస్తుందన్నారు. గత ఏడాది 2022-2023లో 78 గ్రామాల్లో 1174 రైతులకు గాను 1174 ఎకరాలకు ఓల్డ్ ప్లాంటేషన్, కొత్తపాలెం గ్రామంలో పరిశీలించామన్నారు. వాణిజ్య పంటగా ప్రతి ఒక్క రైతు కాఫీ సాగు చేపడితే, ఐటీడీఏ మరింత ప్రోత్సహిస్తుందని, ఇందుకు పలు శాఖలు భాగస్వాములుగా ఉన్నారని, ప్రభుత్వం కాఫీ రైతులకు మద్దతు ధర ప్రకటించడంతో వారి ఆర్థిక అభివృద్ధి పెంపొందించుకున్నారన్నారు. రానున్న రోజుల్లో కాఫీ సాగే లక్ష్యంగా చేసుకోవాలని ఆయన కోరారు. జడ్పిటిసి, శివ రత్నం, వంచుల సర్పంచ్ కాసులమ్మ, పిఓ అభిషేక్ ప్రత్యేక పూజలు చేసి మొక్కలను నాటారు. ఏపీఓ (పివిటిజి) వెంకటేశ్వర్లు, కాఫీ ఏడి అశోక్ కుమార్, జీకేవీధి మండల హార్టికల్చర్ అధికారి అరుణ కుమారి, డిప్యూటీ తహశీల్దార్ కుమార్ స్వామి, ఆర్ఐ మహదేవ్ పాల్గొన్నారు.

## అవగాహన లేమితోనే మాతా శిశు మరణాలు

గూడెంకొత్తవీధి, ఆగస్టు 8, ప్రభాతవార్త

మనలో అవగాహన లేకపోవడంతోనే మాతా శిశు మరణాలు జరుగుతున్నాయని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అనేకమంది రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారని దానివల్లనే ప్రసవ సమయంలో బిడ్డను గానీ తల్లిని గాని లేకపోతే తల్లిబిడ్డలిద్దరినీ కూడా కోల్పోవాల్సి వస్తుందని చెప్పారు. జీకేవీధి మండల కేంద్రంలో మంగళవారం రూ.30 లక్షలతో నిర్మించిన బర్త్ వెయిటింగ్ హోమ్ (శిశు జనన నిరీక్షణ కేంద్రం) భాగ్యలక్ష్మి ఐటిడిఏ పీవో అభిషేక్‌లి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నాలుగు మూడు శాతం రక్తమున్న వ్యక్తులు కూడా హాస్పిటల్‌కి రాకుండా ఇంటి వద్దే పురుడు పోసుకుంటున్న పరిస్థితులను ఈరోజు మనం చూస్తున్నామని వాటిలో మార్పు రావాలని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రిలో పురుడు పోసుకోవాలని సూచించారు. ఇంటిదగ్గర పురుడు పోసుకోవడం వలన రక్తహీనత సమస్య వలన తల్లి చనిపోతున్నారని, సరైన పద్ధతిలో డెలివరీ చేయకపోవడం వల్ల బిడ్డను కూడా కోల్పోవలసిన పరిస్థితులు వస్తున్నాయన్నారు. ఈ విషయంలో ఆరోగ్య కార్యకర్తలు, అంగనవాడి, వైద్య సిబ్బంది అంతా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో ఆశా కార్యకర్తలు ఎక్కువగా ప్రజలతో మమేకమై ఉంటారని వారితోపాటు ఏఎన్ఎం, హెల్త్ ప్రొవైడర్స్ ఆ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత ఎక్కువగా ఉంటుందన్నారు. మహిళ గర్భం దాల్చిన దగ్గర నుంచి డెలివరీ వరకు మందులు వాడకంలో గానీ ఎప్పుడెప్పుడు స్కానింగ్ తీసుకోవాలనే దానిపై గాని నిరంతరం వారికి అవగాహన పరుస్తూ అందుబాటులో ఉన్న పిహెచ్సికి తీసుకొచ్చి ఆ పనులు చేయించాలన్నారు. ఒకవేళ దగ్గరలో పిహెచ్సీ ఉంటే డెలివరీకి ఒకటి రెండు రోజులు ముందు వచ్చి ఆ పిహెచ్సిలో చేరి డెలివరీ అవ్వొచ్చని ఆ విధంగా లేని పక్షంలో తొమ్మిదో నెల వచ్చిన వెంటనే శిశు నిరీక్షణ కేంద్రంలో చేరాలని సూచించారు. జీకేవీధి మండల పరిధిలో 50 గ్రామాలు అత్యంత విస్తీర్ణంలో ఉన్నాయని వారు అత్యవసరంగా డెలివరీ నిమిత్తం హాస్పిటల్‌కి రావాలంటే ఆరోజు ఏర్పడేటువంటి పరిస్థితులను బట్టి గెడ్డలు కొండలు దాటి రావడం ఇబ్బంది కాబట్టి తొమ్మిదో నెల దాటిన వెంటనే గర్భిణీ మహిళతో ఇంకొక సంరక్షకులు తీసుకొని శిశు నిరీక్షణ కేంద్రంలో చేరొచ్చని అక్కడ మీకు కావాల్సిన సకల సదుపాయాలు ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని రకాలుగా మిమ్మల్ని ప్రభుత్వమే చూసుకుంటూ డెలివరీ తర్వాత తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్‌లో మీ ఇంటి వద్దకి ప్రభుత్వమే చేరుస్తుందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య రంగానికి ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో ఎంతో కాలంగా ఎదుర్కొంటున్న ఈ సమస్య పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చిందని విషయాన్ని భాగ్యలక్ష్మి పునరుద్ఘాటించారు. ప్రతి పిహెచ్సీకి ఇద్దరు వైద్యులను తప్పనిసరిగా ఉండాలని పద్ధతిలో నియామకం జరిగిందన్నారు. మీ బట్టలు ఉతుక్కోవడానికి వాషింగ్ మిషన్, స్నానం చేసేందుకు గీజర్లు, నిద్రపోయేందుకు మంచాలు ఆహార పదార్థాలు నిల్వ ఉంచుకునేందుకు ఫ్రిజ్ ఇలా అన్ని రకాల సౌకర్యాలు ఉన్నటువంటి బర్త్ వెయిటింగ్ హాల్‌ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, సర్పంచ్ సుభద్ర అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, వైస్ ఎంపీపీలు ఎస్.ఆనంద్, దేముడు, మార్కెట్ కమిటీ చైర్మన్ జైతి రాజులమ్మ, ఏఎంసీ డైరెక్టర్ అచ్యుత్, పిఏసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్, కంకిపాటి గిరిప్రసాద్, జెడ్పిటిసి కిముడు శివరత్నం, ఎంపిటిసిలు నాగమణి, రాజులమ్మ, సరస్వతి, కృష్ణమూర్తి, సత్యనారాయణ, సర్పంచులులి వంశీకృష్ణ, కే.రవీంద్ర, ప్రసాద్, స్థానిక నాయకులు జయప్రసాద్, పి.నూకరాజు, సిహెచ్ శ్రీధర్, కే.రాంబాబు, పి.రామకృష్ణ, జి.లక్ష్మణరావు, త్రిమూర్తులు, కో-ఆప్షన్ సభ్యులు దావీద్, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మజీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ వెరిఫికేషన్ పురోగతిపై సమావేశం



మాడుగుల, ఆగస్టు 8, ప్రభాతవార్త

కె.కోటపాడు మండలం కింతాడ పంచాయితీ మెరకాముచంద్రపురంలో 9వ క్లస్టర్ ఇన్‌చార్జి కన్నూరు సూర్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం క్లస్టర్ పరిధిలో యూనిట్ ఇన్‌చార్జులు, బూత్ ఇన్‌చార్జులు ఓటర్ వెరిఫికేషన్ పురోగతిపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు హాజరు అయ్యి ప్రతి గ్రామంలో పార్టీ నియమించిన బూత్ ఇన్‌చార్జీ, యూనిట్ ఇన్‌చార్జీ, గ్రామపార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు కలిసి సమన్వయంతో పనిచేసే ఎప్పటికప్పుడు బూత్ లెవెల్ ఆఫీసర్‌తో సంప్రదిస్తూ దొంగ ఓట్లను వేరివేయ్యాలని, ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. నియోజక వర్గం ఇన్‌చార్జి పివిజి కుమార్ యూనిట్ ఇన్‌చార్జులు, బూత్ ఇన్‌చార్జులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రొంగలి మహేష్, పార్టీ కార్యదర్శి కన్నూరు నాగభూషణం, మాజీ జడ్పీటీసీ కరిరెడ్డి అప్పల నాయుడు, కింతాడ మాజీ సర్పంచ్ బత్తి రమణ, బండారు నరసింహ నాయుడు, సబ్బవరపు రాము నాయుడు, పూడి నారాయణమూర్తి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జైతవరంలో విజయవంతమైన ఉచిత నేత్ర వైద్య శిబిరం



మాడుగుల, ఆగస్టు 8, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ మండలం జైతవరంలో మంగళవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ నేత్రదానానికి ముందుకు రావాలని శిబిరాన్ని ప్రారంభించిన ఉప సర్పంచ్ చీడికాడ మండల సచివాలయ కన్వీనర్ ఉల్లి చైతన్య అన్నారు. విశాఖకు చెందిన ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తి చనిపోయిన తర్వాత 9గం.ల వరకు కలువ తీసి వచ్చని, ప్రతి ఒక్కరూ ఐ డొనేషన్‌కు ముందుకు రావాలని పిలుపునివ్వడంతో సుమారు 20 మంది యువకులు ఐ డొనేషన్ ముందుకు వచ్చారు. ఈ శిబిరంలో 100 మందికి కంటి పరీక్షలు చేసినట్లు ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. మెడల్ స్కూలు కమిటీ చైర్మన్ కురచా రామకృష్ణ, ఎంపిపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.కోటేశ్వరరావు, శిబిరం కో-ఆర్డినేటర్ స్వాములు, ఆర్థోపెడిక్ సిబ్బంది సీతారాం, లీలావతి ఫీల్డ్ అసిస్టెంట్లు వి.భూపతి, ఎస్.సంతోష్, ఐ బ్యాంకు, కాత్యాయని సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మూడో విడత వారాహి యాత్రను విజయవంతం చేయాలి

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర



నర్సీపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త

జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టిన మూడవ విడత వారాహి విజయ యాత్ర ఈ నెల 10వ తేదీ నుండి విశాఖలో ప్రారంభమవుతుందని, ఈ యాత్రను విజయవంతం చేయాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర పిలుపునిచ్చారు. మంగళవారం వారాహి యాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ ఇప్ప టికే వారాహి యాత్ర కు విశేష్టమైన స్పందన వస్తోందన్నారు. రాష్ట్రంలో వైసిపి నిరంకుశ పాలనలో జనం విసిగెత్తిపోయారన్నారు. పవన్ కళ్యాణ్ చేపట్టే వారాహి విజయయాత్రను అడ్డుకునేందుకు పోలీస్ చట్టం 30 యాక్టును అమల్లోకి తీసుకువచ్చిందన్నారు. ఉత్తరాంధ్ర కేంద్రంగా వైసిపి నేతలు చేస్తున్న భూదోపిడీలను, అక్రమాలను, కబ్జాలను బహిర్గత చేసేందుకు పవన్ కళ్యాణ్ పర్యటన నేపథ్యంలో ప్రభుత్వం భయపడి పోలీసులను. అడ్డుపెట్టుకొని పోలీసు 30యాక్టు ఉపయోగించి జనసేన కులను, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ యాత్రను అడ్డుకోవాలని చూస్తుందన్నారు. వైసిపి చేస్తున్న అరాచకాలు, భూకబ్జాలు, దోపిడీలను యావత్ ప్రపంచానికి తెలియజేసేలా ఈ యాత్రను రూపొందించారని, దీనిపై భయం పెట్టుకున్న వైసిపి ప్రభుత్వం ఇటువంటి యాక్టులు పెట్టి వారాహిని అడ్డుకోవాలని చూస్తున్నారన్నారు. ఎన్ని యాక్టులు పెట్టుకున్నా వారాహి కార్యక్రమం విజయవంతంగా జరుగుతుందన్నారు. 10వ తేదీ నుంచి జరిగే వారాహి యాత్రను నర్సీపట్నం నియోజకవర్గం నుంచి జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, టౌన్ నాయకులు మారిశెట్టి రాజు, 12వ వార్డు ఇన్చార్జ్ గూడెపు తాతబాబు, గొలుగొండ మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి 2వ వార్డు ఇన్‌చార్జ్ మండి శివ, మాకవరపాలెం నాయకులు సప్పా నానాజీ, సమ్మి మంగరాజు, సమ్మి రమణరాజు, నర్సీపట్నం రూరల్ నాయకులు గంగాధర్, బంగారు నాయుడు, గొలుగొండ మండల నాయకులు రాఘవ్, వాకా సంతోష్, వాసం వెంకటేష్, పైల కొండబాబు, డా.కోనా నారాయణరావు, ఇ.ఒంకార్, కర్రి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణానికి నోచుకోని రోడ్లు... డోలిమోతలతో నిరసన తెలిపిన గిరిజనులు



నర్సీపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం అర్ల నుండి పెద్ద గరువు, పిత్రుగెడ్డ, జజులబంద కొండశికర గ్రామాలకు రోడ్ సౌకర్యం కల్పించాలని 4 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించి వారి నిరసన తెలిపారు. ఎస్టీ కొందు తెగ 300 మంది కొండపై జీవనం సాగిస్తున్నారు. గత 2020సం.లో ఇంటికి 10 వెయ్యిలు చొప్పున చందాలు వేసుకుని రూ.7లక్షలతో రోడ్డు నిర్మాణం చేసుకున్నామని ఈ రోడ్ వర్షాలు కారణంగా మొత్తం కొట్టుకొని పోయిందని జ్వరం వచ్చిన జబ్బు వచ్చిన డోలిలు మోసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని కుంబర్ల గ్రామానికి చెందిన పాంగి రోజా అడవి మర్గములోనే చనిపోయిందని ఈ విధంగా అనేక మంది మార్గమధ్యలో మరణిస్తున్నారన్నారు. పాలకులారా ఎన్నాలు ఈ డోలి మోతలు అనే నినాధలతో డొలిలతోయత్ర నిర్వహించడం జరిగిందని అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం ఆర్ల పంచాయితీ నిలబంద గ్రామంలో డోలియాత్ర ప్రారంభించి పిత్రుగెడ్డ, పెద్దగరువు, గ్రామాలు మీదుగా జాజులబంద గ్రామంలో పాదయాత్ర ముగింపు జరిగిందని ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని వారు కోరుతున్నారు.

## సెక్షన్ 30 పోలీస్ చట్టం అమలు.. వివరణ



నర్సీపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త

సెక్షన్ 30 పోలీస్ ఆక్ట్ ప్రస్తుతం నర్సీపట్నంలో ఎటువంటి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉండడానికి, ప్రజలు అసౌకర్యానికి గురికాకుండా రోడ్డు పై ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఉండడానికి అమలు చేయడం జరిగింది. సదరు శాంతియుత నిరసనలు చేసుకొని నిమిత్తం ముందస్తుగా పోలీసు వారి అనుమతి తీసుకున్నట్లయితే ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడవచ్చని సదరు ర్యాలీ, శాంతియుత నిరసనలు చేయుక్రమంలో వేరు వేరు పార్టీలు లేదా గ్రూప్‌లు ఒకే ప్రదేశం, ఒకే సమయంలో కవలవడం వలన వేరువేరు పార్టీలు, గ్రూప్‌లు మధ్య ఘర్షణ జరిగే అవకాశం ఉన్నందున ఎటువంటి గొడవలు జరగకుండా ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రజా సౌకర్యానికి భంగం కలగకుండా ఉండు నిమిత్తం ముందస్తు అనుమతి కొరకు ఈ సెక్షన్ 30 పోలీస్ ఆక్ట్‌ని అమలు చేయడం జరిగింది. కావున సదరు విషయమై సెక్షన్ 30 పోలీస్ ఆక్ట్‌ను పెట్టి ఎవరిని కూడా వారి శాంతియుత నిరసనలకు,ర్యాలీలకు వ్యతిరేకంగా పోలీసు వారు ఉండరని తెలియ చేస్తున్నాం ప్రజలకు అసౌకర్యం లేకుండా ముందస్తుగా అనుమతులు తీసుకున్నట్లయితే ఆ సందర్భాన్ని, ప్రదేశాన్ని, సమయాలను పరిగణలోకి తీసుకొని అనుమతులను మంజూరు చేయగలమని తెలియజేస్తున్నామన్నారు.

## అట్టహాసంగా వైఎస్సార్ పోషణ పంపిణీ



నక్కపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త

ప్రతిష్టాత్మంగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమాన్ని చందనాడలో మంగళవారం అట్టహాసంగా ప్రారంభించారు. ప్రాజెక్టు పిఓ శ్రీవిద్య సారధ్యంలో సూపర్వైజర్ కే.లలిత ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు బొడ్డు వరలక్ష్మి నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తల్లా రోహిణి ఎంపిటిసి గంట తిరుపతిరావుల చేతుల మీదుగా గర్భిణులకు సత్కరించి ఆశీస్సులు అందజేశారు. పుట్టిన బిడ్డకు తల్లిపాల అందించడం వల్ల ఎదిగే కొద్దీ మంచి ఆరోగ్యం సంపాదిస్తాడని ఇది గుర్తించుకోవాలని రోహిణి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గర్భిణులు పౌష్టికరమైన ఆహారం తీసుకోవాలని ఉద్దేశంతో ఈ సంపూర్ణ పోషణ ప్రతి ఒక్కరికి అందజేస్తున్నారని అన్నారు. వీరితో పాటు బాలింతలకు సంపూర్ణ పోషణ బ్యాగులను అందజేశారు. గర్భిణులు పౌష్టికారమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లా అప్పలస్వామి, తల్లా భార్గవ్, పుణ్యమంతుల బాబ్జి, ఆశ ఏఎన్ఎం సింహాచలం తదితరులు ఉన్నారు.

## ఏపీవో ఈశ్వరరావుకు సత్కారం



నక్కపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నక్కపల్లి ఏపీవో గా పనిచేసిన ఈశ్వరరావును మండల సాయి ప్రజా ప్రతినిధులు రాజకీయ ప్రముఖులు వీఆర్పీలు ఘనంగా సత్కరించారు. మంగళవారం ఏవో దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో ఎండిఓ శ్రీనివాసరావు సారధ్యంలో నక్కపల్లి నుంచి బదిలీపై వెళ్లిన ఈశ్వరవును రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ మండలంలో ఆయన చేసిన సేవలను కొని యాడారు. జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావులతోపాటు వీఆర్పీలు సంఘ నాయకులు ఏపీఓ తదితరులు ఉన్నారు.

## వైకాపా కార్యకర్త నాగేష్‌ను పరామర్శించిన పార్టీ నాయకులు



నక్కపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు గ్రామం వైస్సార్సీపీ నాయకులు పాము నగేష్‌ను మండపార్టీ అధ్యక్షులు సీరం నరసింహ మూర్తి పరామర్శించారు. నగేష్ అనారోగ్యం ఇంటి వద్ద చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న పార్టీ నాయకులు మంగళవారం ఇంటికెళ్లి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు వేంపాడు సర్పంచ్ కుమారుడు సూరిబాబు, నక్కపల్లి వైస్సార్సీపీ మండల, నక్కపల్లి ప్యాక్స్ చైర్మన్ తాతబాబు, గొర్ల బాబురావు, మొల్లి శ్రీను, నానాజీ, సొరకాసుల గోవింద్, నెల్లిపూడి నానితోపాటు వైస్సార్సీపీ నాయకులు పరామర్శించారు.

## పాల ఉత్పత్తి పెంపునకు రైతులు కృషి చేయాలి : డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ



నక్కపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త

విశాఖ డెయిరీకి పాలఉత్పత్తి పెంపునకు వేతన కార్యదర్శులు, సొసైటీల అధ్యక్షులు కృషి చేయాలని డెయిరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ అన్నారు. మండలంలోని చినదొడ్డిగల్లు బీసీసీ పరిధిలో వేతన కార్యదర్శులు, సొసైటీ అధ్యక్షులతో కలిసి మంగళవారం రేబాకలో గూడుపమ్మ తల్లి గుడి వద్ద ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. పాడి రైతులు అభివృద్ధి, సంక్షేమానికి కృషి, పాడిపశువుల కొనుగోలుకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని రైతులకు అవగాహన కల్పించి పాల సేకరణ పెంచాలన్నారు. ఈ సందర్భంగా తుని యూనిట్ మేనేజర్ శ్రీను, సూపర్వైజర్ కిరణ్, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జీలను వేతన కార్యదర్శులు, సొసైటీ అధ్యక్షులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రేబాక పంచాయితీ సర్పంచ్ సాదిరెడ్డి శ్రీనివాసరావు, న్యాయంపూడి సర్పంచ్ వరహాలబాబు, ఉపమాక పాల సొసైటీ అధ్యక్షులు కొప్పిశెట్టి కొండబాబు, సూపర్వైజర్లు, సిబ్బంది, వేతన కార్యదర్శులు, సొసైటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## పెద్ద తీనార్లలో వైఎస్సార్ పోషణ పంపిణీ



నక్కపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త

ప్రతిష్టాత్మంగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమాన్ని పెద్ద తీనార్లలో మంగళవారం వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్రారంభించారు. ప్రాజెక్టు పిఓ శ్రీవిద్య సారధ్యంలో సూపర్వైజర్ కే.లలిత ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మైలపల్లి, శ్రీనివాసరావు ఎంపిటిసి మెరుగు నాగేశ్వరరావుల చేతుల మీదుగా గర్భిణులకు సత్కరించి ఆశీస్సులు అందజేశారు. పుట్టిన బిడ్డకు తల్లిపాల అందించడం వల్ల ఎదిగే కొద్దీ మంచి ఆరోగ్యం సంపాదిస్తాడని ఇది గుర్తించుకోవాలని అన్నారు. మైలపల్లి శ్రీను మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గర్భిణులు పౌష్టికరమైన ఆహారం తీసుకోవాలని ఉద్దేశంతో ఈ సంపూర్ణ పోషణ ప్రతి ఒక్కరికి అందజేస్తున్నారని అన్నారు. వీరితోపాటు బాలింతలకు సంపూర్ణ పోషణ బ్యాగులను అందజేశారు. గర్భిణులు పౌష్టికారమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఓటరు నమోదు కార్యక్రమానికి పూర్తిస్థాయిలో సహకరించండి : ఆర్ఓ రామలక్ష్మి



నక్కపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నూతన ఓటరు నమోదు జాబితాలు పరిశీలన విషయంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాజకీయ పక్షాలు పూర్తిస్థాయిలో గ్రామస్థాయిలో సహకరించాలని పాయకరావుపేట ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి రాజకీయ పక్షాలకు కోరారు. తహశీల్దార్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజకీయ పక్షాల సమావేశంలో ఇప్పటివరకు జరిగిన నూతన ఓటరు నమోద జాబితాలు పరిశీలన ఇంటింటి సర్వేపై క్షుణ్ణంగా చర్చించారు. అక్కడ ఉన్న బిఎల్‌వోలు విఆర్వోలతో మాట్లాడారు. నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి ఎప్పటికప్పుడు ఈ ఇంటింటే సర్వే విషయంలో ప్రత్యే కముగా పరిశీలిస్తున్నారని రాజకీయ పక్షాలకు చెప్పారు. ఈ సమావేశంలో రాజకీయ నాయకులు వీసం నానాజీ, సీరం నరసింహమూర్తి, ఎలమంచిలి తాతబాబు, గొర్ల బాబురావు, ఎం.సత్యనారాయణలతో పాటు నాలుగు మండలాల తహశీల్దార్లు ఉప తహశీల్దార్ నీరజ, ఎన్నికల డిటి తాతాచార్యులు, ఆర్ఐ శివ ఉన్నారు.

## తోట జన్మదిన వేడుకల్లో నక్కపల్లి నాయకులు



నక్కపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త

మాజీ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకులు తోట నగేష్ జన్మదిన వేడుకల్లో నక్కపల్లికి చెందిన వివిధ రాజ కీయ పార్టీల నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కొప్పిశెట్టి కొండబాబు, బిజెపి మండలశాఖ అధ్యక్షులు కోసూ రు శీను వైఎస్ఆర్సిపి నాయకులు పొడగట్ల పాపారావు, మాజీ సర్పంచ్ మీసాల ఉమామహేశ్వరరావు (బాబులు), అల్లాడ రాము, అద్దూరి

## త్రివిధ దళాల్లో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయండి

7వ పేజీ తరువాయి

ఎలా ఉంటుందో ఊహించకోవచ్చని అన్నారు. ఐఐఎంలలో ఉన్నక ప్రమాణాలతో విద్యాబోధనా సిబ్బంది ఉంటేనే సాధ్యపడుతుందని అన్నారు. గడిచిన వదేళ్ళలో కొత్తగా ఏర్పాటు చేసిన ఏడు ఐఐఓంలతో కలిపి దేశంలో ఐఐఓల సంఖ్య 20కి చేరింది. వీటికి తగినంత బడ్జెట్ కేటాయింపులు జరగడం లేదని విజయసాయిరెడ్డి అన్నారు. ఐఐఎంల సంఖ్య పెరిగే కొద్ది వాటికి ప్రభుత్వం నుంచి వచ్చే బడ్జెట్ మద్దతు తగ్గుతూ వస్తోందని తెలిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఐఐఎంలకు 654 కోట్ల రూపాయాలు కేటాయించాలని బడ్జెట్‌లో అంచనా వేస్తే సవరించిన అంచనాల తర్వాత కేటాయించింది. 608 కోట్లు 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఈ బడ్జెట్ కేటాయింపుల్లో సగానికిపైగా కోత విధించడం పట్ల ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రతిష్టాత్మకంగా పరిగణించే ప్రోత్సహించాలని ఆయన విద్యా శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. వివిధ విద్యాసంస్థలో స్థానికతను ఇస్తున్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని ఐఐఎం ప్రవేశాలలో స్థానికుల కోటాను కూడా ప్రవేశపెట్టాలని విజయసాయిరెడ్డి కోరారు.

## మద్యం మత్తు.. మితిమీరిన వేగమే కారణం

7వ పేజీ తరువాయి



గురికావడానికి ముందే దానిలో ఉన్న యువకులు సాగర్‌నగర్ ఆర్చ్ వద్ద అక్కడి స్థానికులతో గొడవ పడ్డారు. కారులో ఉన్నవారు.. సాగర్‌నగర్ ఆర్చ్ వద్ద బీరు బాటిళ్లను రోడ్డుపై పడేశారు. ఆ వెనుకే వెళ్తున్న మద్దిలపాలేనికి చెందిన కిషోర్, మురళీకృష్ణ అనే యువకులు దీని గురించి కారులో ఉన్న వారిని ప్రశ్నించినట్టు చెబుతున్నారు. దీంతో కారు ఆపి.. డ్రైవింగ్ సీటులో ఉన్న వినయ్ తమతో గొడవ పడినట్టు కిషోర్, మురళీ వెల్లడించారు. తమను కొడతానంటూ బెదిరించాడని.. కిషోర్ దగ్గర నుంచి ఫోన్ లాక్కుని కారును వేగంగా ముందుకు పరిగెత్తించారని తెలిపారు. దాంతో వినయ్‌పై



జోడుగుళ్లపాలెం పోలీస్ అవుట్ పోస్టులో ఫిర్యాదు చేసినట్టు మురళీ, కిషోర్ తెలిపారు. పోలీసులు ఈ యువకుల గురించి ఆరా తీసేలోగానే ఈ రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదానికి కారణమైన కారులో ఉన్నవారు మద్యం సేవించి ఉన్నారని కిషోర్, మురళీకృష్ణ అంటున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీపుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.





## జగదాంబ వద్ద రోడ్డు ప్రమాదం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖలో రాడిసన్ బ్లూ హొటల్ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదం మరువక ముందే జగదాంబ వద్ద మరో ప్రమాదం సంభవించింది నడిచి వెళ్తున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అతను మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే రెల్లి వీధి, ఏవిఎన్ కళాశాల ప్రాంతానికి చెందిన మంగళగిరి రామకృష్ణ (65) మంగళవారం రాత్రి 9.30గం.ల సమయంలో జగదాంబ నుండి సీఎంఆర్ వైపు నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఏ మేరకు ఓ గుర్తు తెలియని వాహనం అతనిని ఢీకొట్టి పరారైంది. దీంతో రామకృష్ణ తలకు తీవ్రంగా గాయమై మృతి చెందాడు. సమాచారం అందుకున్న టూటౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇకపై ఫుల్ ఫోకస్..!

(విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త)

విశాఖ నగరంలో సోమవారం రాత్రి రుషికొండ బీచ్ రాడిసన్ బ్లూ హొటల్ దగ్గర జరిగిన ఘోర రోడ్డు ప్రమాదానికి గల కారణం మద్యం మత్తు, మితిమీరిన వేగమే అని విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ అన్నారు. మంగళవారం ఆయన ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను పోలీస్ అధికారులను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మద్యం మత్తులో కారును వేగంగా నడపడం వలెనే ప్రమాదం సంభవించి ముగ్గురు మృతి చెందినట్టు దర్యాప్తులో తేలిందన్నారు. ఎప్పటికప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపడుతున్నా ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరమన్నారు. కొందరు పోలీసుల సూచనలను పేద చెవిన పెట్టి మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులుగా నిలుస్తున్నారన్నారు. ఇకపై అలాంటి వారిపై స్పెషల్ ఫోకస్ పెడుతున్నట్టు స్పష్టం చేశారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలను ఇవ్వొద్దని సూచించారు. పిల్లలు మత్తులో వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురవ్వడమే కాకుండా అభం శుభం తెలియని వారిని కూడా బలిచేస్తున్నారని అన్నారు. కావున తల్లిదండ్రులు దయచేసి పిల్లలకు వాహనాలను ఇవ్వొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

### మత్తులో ప్రయాణం.. అనర్థాలకు దారి..

మద్యం తాగి వాహనాలు నడిపితే అనర్థాలు తప్పవనిపోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ స్పష్టం చేశారు. మద్యం తాగి వాహనాలు నడిపి ఇతరుల మరణాలకు కారణం కారాదన్నారు. తాగి వాహనం నడిపే వారు మానవబాంబులాంటి వారన్నారు. యువత మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, తల్లిదండ్రులు కన్న కలలు కల్లలు చేయవద్దన్నారు.ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామన్నారు. అందులో పట్టుబడిన వారిపై కేసులు నమోదునమోదు చేసి కోర్టు ముందు నిలబెడుతున్నామన్నారు. ఛార్జ్ షీట్లు దాఖలు చేసి వారికి శిక్షలు పడేలా చేస్తున్నామని అన్నారు. బీచ్ మరణాలను తగ్గించడం కోసం బీచ్ సాండ్ పెట్రోలింగ్ ఏర్పాటు చేసిన మాదిరిగానే డ్రంక్ అండ్ డ్రైవ్ మరణాలను తగ్గించడం కోసం ప్రత్యేక ద్రుష్టి సారించనున్నట్టు పేర్కొన్నారు. దాని కోసం జోన్ -1 ట్రాఫిక్ ఎసిపిని డ్రంక్ అండ్ డ్రైవ్‌కు, జోన్ -2 ట్రాఫిక్ ఎసిపిని బార్ అండ్ రెస్టారెంట్స్ ఇతర మద్యం దుకాణాలపై దృష్టి పెడతారని అన్నారు. మొత్తం మీద ట్రాఫిక్ ఎడిసిపి వీటిని పర్యవేక్షిస్తారని అన్నారు.

## రోడ్డు శిధిలావస్థపై మఠంభీమవరం గిరిజనుల ఆవేదన

కొయ్యూరు, ప్రభాతవార్త

సరైన రోడ్డుసదుపాయం లేక రాకపోకలకు ఇబ్బందిపడుతున్నప్పటికీ అధికారులుగాని, ప్రజాప్రతినిధులుగాని ఏమాత్రం పట్టించుకోవడంలేదని, ఒకసారి తమ గ్రామానికి వచ్చివెళ్తే తాము ప్రతిరోజూ రాకపోకలకు పడే అవస్థలు తెలిసివస్తాయంటూ మండలంలోని మఠవభీమవరం పంచాయితీ గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలకేంద్రానికి సుమారు 150కి.మీ.దూరంలో ఉన్న మఠంభీమవరం పంచాయితీపరిధిలోని చిలకలపాలెం, పోతవరం, చీడికోట, గొడుగుమామిడి, మఠంభీమవరం తదితర గ్రామాలు ఇప్పటికీ అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయి. దీనికి కారణం ఇప్పటికీ రోడ్డుసదుపాయం లేకపోవడమే. తూ.గో.జిల్లా, వై.రామవరం నుండి మఠంభీమవరం 14కి.మీ.ల దూరంలో ఉండగా, ఈ రోడ్డంతా ఘాట్‌రోడ్డుతోపాటు గతుకులు, తేలిపోయిన రాళ్లుతో అస్తవ్యస్థంగా ఉంది.

## ఐపిఓ కోసం డీఆర్‌హెచ్‌పిని ఫైల్ చేసిన బిఎల్ఎస్ఇ సర్వీసెస్

విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రధాన బ్యాంకులకు బిజినెస్ కరెస్పాడెంట్స్ సేవలు అసిస్టెడ్ ఇ-సర్వీసెస్ గ్రాస్ రూట్ లెవల్స్‌లో ఇ-గవర్నెన్ సేవలు అందిస్తున్న డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ బిఎల్ఎస్ ఈ సర్వీసెస్ లిమిటెడ్ దాని డీ ఆర్ హెచ్‌పీని మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా వద్ద దాఖలు చేసింది. ఈకంపెనీ తాజా ఇష్యూ ప్రారంభ పబ్లిక్ ఆఫర్ ద్వారా 2,41,30,000 ఈక్విటీ షేర్ల వరకు జారీ చేసి నిధులను సేకరించాలిన యోజిస్తోంది. ఈ నిధులను పలు అంశాల కోసం వినియోగించాలని కంపెనీ ప్రతిపాధిస్తోంది. కొత్త సామర్థ్యాలను అభివృద్ధి చేయడానికి సాంకేతిక మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం ఇప్పటికే ఉన్న ప్లాట్‌ఫారమ్‌లను ఏకీకృతం చేయడం బీఎల్ఎస్ స్టోర్‌లను ఏర్పాటు చేయడం విలీనాల ద్వారా ఇనార్గానిక్ వృద్ధిని సాధారణ కార్పొరేటర్ ప్రయోజనాలు ప్రతిపాధించిబడింది.

## తెగులు బస్టర్స్‌తో రెంటోకిల్ పిసిఐ నియంత్రణ సేవలు బలోపేతం

విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త

తెగులు నియంత్రణలో తన నైపుణ్యానికి ప్రశంసలు అందుకున్న భారతదేశపు తెగులు నియంత్రణ, పరిశుభ్రత సేవల సరఫరాదారు అయినత రెంటోకిల్ పిసిఐ ఇటీవల తెగులు బస్టర్స సముపార్థనతో తన మార్కెట్ స్థానాన్ని బలోపేత చేసుకుంది. ఈ సముపార్జనలో పెస్ట్ బస్టర్స్ వినియోగదారు సమాచారము, ప్రతిభావంతులైన వృత్తి నిపుణులు విలువైన ఆస్తులు ఉన్నాయి. విజయవాడలో ప్రధాన కార్యాలయం ఉన్న పెస్ట్ బస్టర్స్ సవాళ్ళను అధిగమించుటకు తెగులు నియంత్రణ పరిష్కారాల కొరకు ఏపీ తెలంగాణ రాష్ట్రాలలో ప్రామాణికమైన కీర్తిని అందుకుంది. మేనేజింగ్ డైరెక్టర్ డేవిడ్ లెవిస్ ఇలా పేర్కొంటూ నూతన పరిష్కారాల పట్ల మా అంకితభావం తెగుళ్ళనుంచి రక్షించాలని విలువైన వినియోగదారులకు మనశ్శాంతి అందించాలనే లక్ష్యం. పెస్ట్ బస్టర్స్ యాజమాని రాంబాబు మాకినేని మాట్లాడుతూ రెంటోకిల్ పిసిఐతో విలీనం కావడముపై నేనెంతో సంతోషిస్తున్నాను అన్నారు. ఈ నూతేన ఆవిష్కరణలు, సాంకేతికత సహాయంతో మా వినియోగదారులకు మెరుగైన సేవలు అందించగలము.

## వైద్య ఆరోగ్య శాఖలో మార్కుల ఆధారంగానే ఉద్యోగాలు : జిల్లావైద్య ఆరోగ్యశాఖాధికారి

పీఎం పాలెం, ఆగస్టు 8, ప్రభాతవార్త

ఇటీవల విశాఖ ఉమ్మడి జిల్లా పరిధిలో నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యక్తులు వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామని వారినుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసి వారికి నకిలీ ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చి మోసం చేస్తున్నట్లు జిల్లావైద్య ఆరోగ్యశాఖాధికారి దృష్టికి వచ్చిందని ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి ఇటువంటి కార్యకలాపాలు జరుగుతున్నాయని తెలియవస్తుందని కావున నిరుద్యోగులకు తెలియచేయడమేమనగా ప్రభుత్వ ఉద్యోగాలు ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖలో స్టాఫ్ నర్స్, ఏ.ఎన్.ఎంలతో పాటు ఏ కేడర్ ఉద్యోగాలు అయినా ముందుగా పత్రికా ప్రకటన ఇచ్చి సంబంధిత కోర్స్‌లో వచ్చిన మార్కుల ఆధారంగానే ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని మరే ఇతర మార్గాలలో ఉద్యోగాలు పొందే అవకాశం లేదని కాబట్టి ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ చెప్పి డబ్బులు వసూలు చేసి వారిపట్ల అప్రమత్తంగా ఉండవలసిందిగా కోరుచున్నామని ఇటువంటి వారు ఎదురైతే వెంటనే సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయవలసినదిగా తెలియచేయడమైనదని ఇప్పటికీ డబ్బులు ఇచ్చి మోసపోయిన వారు కూడా పోలీసులను సంప్రదించివలసినదిగా తెలియపరుస్తున్నామన్నారు. కేవలం డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.విశాఖపట్నం.నిక్.ఇన్ ప్రభుత్వ వెబ్సైట్‌లో ఉద్యోగ నియామక ప్రకటన ననుసరించి మాత్రమే నిరుద్యోగులు దరఖాస్తులు పెట్టడం ద్వారా మాత్రమే ఉద్యోగాలు పొందగలరని, ఈ విషయంలో ఏమైనా సందేహాలుంటే సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖలలో సంప్రదించాలని కోరుచున్నామని జిల్లా ఆరోగ్యశాఖాధికారి పి.జగదీశ్వరరావు తెలిపారు.

## మైసూర్ రీజనల్ కాలేజీ ప్రవేశ పరీక్షలో నవోదయ విద్యార్థినికి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం

పీఎం పాలెం, ఆగస్టు 8, ప్రభాతవార్త



కొమ్మాది, జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థిని రోకళ్ల మణిదీపిక మైసూర్ ప్రాంతీయ కళాశాల బీఎస్సీ బీఈడీ సమీకృత శిక్షణా ప్రవేశ పరీక్షలో రాణించి భౌతిక శాస్త్ర విభాగంలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని, దేశంలో 14వ స్థానాన్ని దక్కించుకుందని ప్రిన్సిపాల్ సంజయ్ తెలిపారు. ప్రముఖ కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్.సీ.ఈ.ఆర్.టీ ఈ పరీక్షను జాతీయ స్థాయిలో నిర్వహించింది. కొమ్మాది, నవోదయ లో గత సంవత్సరం నిర్వహించిన సీ.బీ.ఎస్.ఈ పరీక్షల్లో కూడా 90శాతం మార్కులతో ఉత్తీర్ణత పొందిన మణిదీపిక ఉత్తమ రాంకు సాధించడం అభినందనీయం అని జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ కె.సంజయ్ తెలిపారు.

## సెంట్ పాల్స్ పాఠశాలలో ఎల్లో డే కార్యక్రమం

ఎటపాక, ఆగస్టు 8, ప్రభాతవార్త



స్థానిక సెంట్ పాల్స్ పాఠశాల ఆవరణంలో సెయింట్ పాల్స్ రేయాన్ కిడ్స్ వరల్డ్ వారు ఎల్లో డే కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తల్లిదండ్రుల సమక్షంలో ఆహ్లాదకరంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డా.కె.అబ్రహం ఎల్లో కలర్ ప్రాధాన్యత, ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తూ ఈ కలర్ విద్యార్థుల జీవితానికి సంబంధించి తెలివిని పోజిటివిటీని మోటివేట్ స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకోవడానికి ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులను ఆశీర్వదించి వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అలాగే పాఠశాల చైర్మన్ ప్రధానోపాధ్యాయురాలు రెవ. డా.కే రాధా మంజరి ఎల్లో డే సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ఆశీర్వచనాలు అభినందనలు ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి పిల్లలకు ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యనందిస్తూ అవగాహన కలిగిస్తున్న పాఠశాల యాజమాన్యానికి తల్లిదండ్రులు ప్రత్యేక వందనాలు తెలియజేశారు.

## నకిలీ కులపత్రాలతో ఉద్యోగం పొందిన మహిళపై చర్యలు తీసుకోవాలి

ఎటపాక ఆగస్టు 8, ప్రభాతవార్త



నకిలీ కుల ధృవీకరణ పత్రాలతో ఉద్యోగం పొందిన మహిళపై చర్యలు తీసుకోవాలని గద్దం రాము మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని చెన్నం పేట గ్రామానికి చెందిన యువతీ ఎస్టీ కులం పేరుతో నకిలీ ధృవపత్రం పొంది ఉద్యోగం చేస్తోందని అన్నారు. ప్రస్తుతం ఆమె సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తుందని అన్నారు. ఆమె తండ్రి గిరిజనేతరుడు అని తల్లి ఎస్టీ కులానికి చెందినవారని అన్నారు. ఎస్టీ కులపత్రాలు నకిలీ అని అధికారులు తిరస్కరించారని పేర్కొన్నారు. ఆమె ఎస్టీ కాదు అని నిరూపించడానికి సంబంధించిన ధృవీకరణ పత్రాలు ఆధారాలతో సహా ఉన్నాయని అన్నారు. నకిలీ కుల పత్రాలతో ఉద్యోగం చేస్తూ విధులు నిర్వహిస్తున్న యువతీపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని మీడియా సమక్షంలో కోరారు.

## క్విట్ ఇండియా ఉద్యమమే ఆగస్టు ఉద్యమం : రెడ్డిపల్లి అప్పలరాజు

భీమునిపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త



బ్రిటిషు పాలనను అంతం చేయాలని డిమాండ్ చేస్తూ, రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో 1942 ఆగస్టు 8న మహాత్మా గాంధీ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ బాంబే సమావేశంలో ప్రారంభించిన ఉద్యమమే క్విట్ ఇండియా ఉద్యమమని దీనిని ఆగస్టు ఉద్యమం అని కూడా అంటారని ఒకటవ వార్డు జీవిఎంసీ ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్ట ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు అసెంబ్లీ సమావేశంలో పాఠశాలలోని విద్యార్థులకు ఉపాధ్యాయులకు తెలియజేశారు. బ్రిటిషు పాలన నుండి పూర్తి స్వాతంత్ర్యం కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించిందని ఈ ముసాయిదా బ్రిటిషు వారు డిమాండ్లకు అంగీకరించకపోతే భారీ మూల్యం చెల్లించక తప్పదని క్విట్ ఇండియా ఉద్యమం ద్వారా తెలియజేశారని క్విట్ ఇండియా ఉద్యమం యొక్క స్వర్ణోత్సవానికి గుర్తుగా 1992లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక రూపాయి స్మారక నాణెం జారీ చేసిందని విద్యార్థులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక, పిన్నింటి నాగమణి ఛాత్రోపాధ్యాయులు ప్రవల్లిక, స్వాతి, రాజేశ్వరి, శృతి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం సర్పంచ్ బై ఎలక్షన్ అభ్యర్థిని ప్రకటించిన భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు

భీమునిపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త



భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎలక్షన్ కమిషన్ ఇచ్చినటువంటి బై ఎలక్షన్‌లో భాగంగా భీమిలి నియోజకవర్గం పరిధి భీమిలి రూరల్ మండలం లక్ష్మీపురం గ్రామ సర్పంచ్‌కు ఎన్నిక ఉండగా భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు భీమిలి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు డి.ఏ.ఎన్.రాజు ఆధ్వర్యంలో లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బోని వెంకటరమణను ప్రకటించడం జరిగింది. అలాగే టి.నగర పాలెం 10వ వార్డ్ నెంబర్ పూసర్ల రామారావును ప్రకటించడం జరిగిందని తెలిపారు.

## ఐటీడీఏ ఆధ్వర్యంలో న్యూ కాఫీ ప్లాంటేషన్

ముంచంగిపుట్టు, ఆగస్టు 8, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండ లం, ఏనుగు రాయి గ్రామపంచాయితీలో గల చోట ముక్కి పుట్టు గ్రామంలో (2023-2024 న్యూ కాఫీ ప్లాంటేషన్) ఐటీడీఏ ఆధ్వర్యంలో ఇచ్చినటువంటి కాఫీ మొక్కలను, శిరగం నర సింగరావు, చేతుల మీదుగా చోట ముఖిపుట్టు, గ్రామస్తుడైన కిముడు దామోదరం ప్లాంటేషన్లో కాఫీ మొక్కలు నాటించారు. అదేవిధంగా స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ రైతులకు ఐటీడీఏ నుంచి రకరకాల మొక్కలను ఇవ్వటం జరుగుతోంది. కావున రైతులందరూ కూడా మంచిగా సద్వినియోగం చేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ కాఫీ బోర్డ్ లైజన్ వర్కర్ పల్లుల జగ న్నాథం, సచివాలయం అగ్రికల్చర్ మేడం వరహాలమ్మ, ప్రకృతి వ్యవసాయ అధికారి స్వామి నాయుడు, ప్రకృతి వ్యవసాయ ఫీల్డ్ అసిస్టెంట్లు, కాఫీ రైతులు హాజరైనారు.

## క్రైస్తవ మందిరాలపై దాడులు అన్యాయం

ముంచంగిపుట్టు, ఆగస్టు 8, ప్రభాతవార్త



మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై మహిళలపై, క్రైస్తవ మందిరాలపై దాడులకు నిరసిస్తూ మండలంలోని క్రైస్తవ ఫఖిలో షిప్ పాస్టర్, సంఘ నాయకులు, క్రైస్తవులు, వైసీపీ నేతలు, గిరిజన సంఘ నాయకుల ఆధ్వర్యంలో హెూలీ మైదానం నుండి మండల తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వెళ్లి అక్కడ నుండి నాలుగు రోజుల కూడలి వద్దమానవ హారంగా ఏర్పడిన సందర్భంగా సీపీఎం పార్టీ వైస్ సత్య నారాయణ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై క్రైస్తవ మందిరం గిరిజన మహిళలపై జరుగుతున్న హింస కాండ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించు కోకపోవడం విచారకరమని, గిరిజన మహిళలపై దాడులు జరుగుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర ప్రధానమంత్రి మెదలకపోవడం దాని వెనక దాగిన ఆధ్వర్యంలో గిరిజనులకి అనగా దక్కేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు అంత గోరాది గోరంగా జరుగుతుంటే చూసి చూడనట్లు వ్యవహరించడం శుద్ధిచేత అన్నారు. దేశ ఉన్నత న్యాయస్థాయిలో సుప్రీంకోర్టు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చీవట్లో పెట్టిన, శాంతి భద్రతాలు కాపాడే ముఖ్యమంత్రి ఘోరంగా విఫలమయ్యారని, అక్షర మీద రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గో బ్యాక్ గో బ్యాక్ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సంఘ నాయకులు మోహన్ రావు, వైకుంఠ రావు, సర్పంచ్ త్రినాథ్, ఈ రమేష్, వైసిపి నేత కొండలరావు, క్రైస్తవ సోదరి సోదరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## మణిపూర్ దాడి ఘటనకు ఐక్యరాజ్య సమితి స్పందించాలి

### క్రిస్టియన్‌లకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటాం : టీడీపీ డివిజన్ నాయకుడు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

ముంచంగిపుట్టు, ఆగస్టు 8, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండల కేంద్రంలో మణిపూర్ దాడికి నిరసనగా క్రిస్టియన్‌లకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటామని శాంతి ర్యాలీలో పాల్గొన్న తెలుగుదేశం నాయకులు టీడీపీ డివిజన్ నాయకులు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి పాల్గొన్నారు. టీడీపీ డివిజన్ నాయకులు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ మణిపూర్ లో ఆదివాసులపై దాడి చేయడం చాలా దుర్మార్గమని మన దేశం భారత రాజ్యాంగం ద్వారా పరిపాలన జరుగుతుంది కానీ ఒక పక్క మణిపూర్ లాంటి సంఘటనలు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం కానీ రాష్ట్ర ముఖ్యమంత్రులు కనీసం పట్టించుకోవటం లేదని సుప్రీంకోర్టు కలగజేసుకున్న తరవాత ప్రభుత్వంలో కలగజేసుకుందని ప్రభుత్వంలో కదలికలు వచ్చిందని రాజ్యాంగం ఆర్టికల్ 25 ప్రకారం అందరికి స్వేచ్ఛ సమానత్వం ఏ మతానికైనా నమ్మ వచ్చు భరత రాజ్యాంగం ఆర్టికల్ 26 ప్రకారం చర్చిలు, మసీదులు కట్టుకునే స్వేచ్ఛ రాజ్యాంగంలో పొందుపరిచిందని అటువంటి స్వేచ్ఛ భారతదేశంలో ఉందని ఇలాంటి ప్రజా ప్రతినిధులను ఎన్నుకుంటే రాబోయే రోజులో ఈ ప్రాంతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరగవనే గ్యారంటీ ఏముందని అయినా కూడా పట్టించుకోవడం లేదని ఆదివాసులకు ప్రత్యేక గుర్తింపు ఉండి కూడా ఇలాంటి సంఘటనలు జరగడం చాలా దురదృష్టకరమనీ అయితే 147 దేశాలు ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరుపుకోవడానికి తీర్మానాలు చేశాయి. ప్రపంచంలో అత్యున్నత న్యాయ స్థానం ఐక్యరాజ్య సమితి కలుగజేసుకోవాలని ఈ ప్రాంతంలో క్రిస్టియన్‌ల మీద దాడి జరిగితే ఊరుకునేది లేదని టీడీపీ డివిజన్ నాయకులు సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు. ఎన్. వైకుంఠం పెదబయలు మండలం ఫాలోషిప్ ప్రెసిడెంట్ జి.సమూయే లుర్ కె.మోహన్ పాస్టర్ ముంచంగి పుట్టు మండల పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ ఎం.సురేష్ కుమార్ వి.ప్రసాద్ సెక్రెటరీ కె.సౌన్య కో-ఆర్డి నేటర్ జాన్ కన్వీనర్ కె.రామారావు రెవ్ డా.వి.బర్నబాష్ శుభాశ్ రత్నమని (పాస్టర్ అమ్మ) రాజకీయ నాయకులు టిడిపి నాయకులు కిల్లో లైకొన్ పూజారి త్రినాథ్ వంతల చిన్ని, జి.మురళి, మాజీ ఎమ్మెల్యే లకే రాజారావు (బీఎస్పీ) సర్పంచ్ రమేష్ వైసీపీ త్రినాథ్ సర్పంచ్ సీపీఎం శ్రీను, సీపీఎం పి.సత్య నారాయణ వైసీ ఎంపీపీ సీపీఎం నాయకులు అలాగే కృష్టియాన్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న టిడిపి ఎస్‌టిసెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్ను దొర

ముంచంగిపుట్టు, ఆగస్టు 8, ప్రభాతవార్త



ముంచింగిపుట్టు మండలం ఒరిస్సా సరిహద్దు ప్రాంతమైన రంగబయలు పంచాయితీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ ధన్య, భీమన్న అధ్వర్యంలో ఆదివాసీ ప్రజానీకంతో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న దొన్నుదొర మాట్లాడుతూ మన ఆదివాసుల చట్టాలు, హక్కులు కాపాడుకోవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని, ఈ వైసిపి ప్రభుత్వంలో గిరిజనుల చట్టాలు హక్కులు హరించబడుతుందని మన హక్కులు కాపాడాలంటే టిడిపి అధికారంలోకి రావాలని ఈ సందర్భంగా పిలుపు నివ్వడమైనది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బల రామ్, మాజీ ఎంపీపీ వెచ్చంగి కొండయ్య, జోలపుట్ మాజీ సర్పంచ్ రామస్వామి, వనభాసింగి సర్పంచ్ లక్ష్మణ్, లక్ష్మీపేట సర్పంచ్ అశోక్, అరకు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శాస్త్రిబాబు, కే.శివశంకర్, గంపరాయి సర్పంచ్ అప్పారావ్, అరకు వేలీ మాజీ ఎంపీటిసి కిల్లో కుమార్, యూనిట్ ఇన్‌చార్జ్ బాబ్జీ, పార్టీ సీనియర్ నాయకులు మజ్జి చిన్ని, లైకొన్, ఎన్.శంకర్, పాంగి కామేష్, జి.గంగాధరం, కె.రామ్ దాస్, పూజారి రాజారావు, దీసారి అర్జున్, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ బీమాతో భరోసా వైస్ ఎంపీపీ భాగ్యవతి సర్పంచ్ మిల్కీ

ముంచంగిపుట్టు, ఆగస్టు 8, ప్రభాతవార్త



వనుగుమ్మ పంచాయితీ పనస గ్రామనికి చెందిన కిలో బాబురావు గత నెల 21న ఆరోగ్యం బాగోలేక దురదృష్టవశాత్తు అకాల మరణం చెందారు. ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైఎస్సార్ బీమాతో రాష్ట్ర పేద ప్రజలకు ఎంతో భరోసా దురదృష్టవషత్తు మరణించిన కిలో బాబురావు కుటుంబానికి లక్ష రూపాయల బీమాతో భరోసా కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్నకి ప్రత్యేక ధన్యవాదాలని వైస్ ఎంపీపీ భాగ్యవతి, సర్పంచ్ మిల్కీ తెలిపారు. అలాగే కిలో బాబురావు కుటుంబానికి పరామర్శిస్తూ వైఎస్సార్ భీమా నగదు రూ.10వేలు అందజేస్తు మిగతా రూ.90 వేలు మీ అకౌంట్‌లో జమ అవుతుందని వారి కుటుంబానికి తెలియజేస్తూ మీకు ఇటువంటి ఇబ్బంది ఉన్న మీ గ్రామ వాలంటరీ గాని మీకు అందుబాటులో ఉన్న నాయకులు గాని తెలియజేయగలరని వైస్ ఎంపీపీ, సర్పంచ్ మిల్కి కోరుతూ వారి పనస స్వగ్రామానికి ఇంటి వద్దకు వెళుతూ బాబు రావు కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి భార్య అయిన కిలో మాలతికి పదివేల నగదు అందజేసిన వైస్ ఎంపీపీ భాగ్యవతి సర్పంచ్ మిల్కి, వైస్ సర్పంచ్ సీతారం, వార్డు మెంబర్ కాంతమ్మ, సచివాలయ కన్వీనర్ నాగేస్, బుద్ధు, గృహ సారధులు, మహదేవ్, రఘు, తిరుపతి సచివాలయం సిబ్బంది వెల్ఫేర్ శిరీష గ్రామ వాలంటరీ దేవా, నీలకంఠం, పద్మావతి, రాజేంద్ర చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికీ పాల్గొన్న వైసిపి నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దృష్టి ఐ కేర్ సేవలు అభినందనీయం : సూపరింటెండెంటు డా.రుక్మిణీ

చింతపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త



మన్యం వాసుల కంటి రోగులకు దృష్టి ఐ కేర్ అందిస్తున్న సేవలు ఎంతైనా అభినం దనీయమని స్థానిక ప్రాంతీయ వైద్యాలయం సూపరింటెండెంట్ డా.రుక్మిణి అన్నారు. మంగళవారం నిర్వహించిన 26 మంది దీర్ఘకాలిక కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తుంచి ఉచిత శస్త్ర చికిత్సల కొరకు విశాఖపట్నంలోని దృష్టి ఐ కేర్ అనుబంధ ఆసుపత్రికి పాడేరు ఐటిడిఎ వారి సహకారంతో ఉచిత రవాణా, భోజనం, వసతి మరిన్ని సదుపాయాలు కల్పిస్తూ దృష్టి ఐ కేర్ మేనేజింగ్ డైరెక్టర్, కన్సల్టెంట్ ఒప్టోమెట్రిస్ట్ గాలి జగన్ తరలించారు. వీరికి అత్యంత ఖరీదైన లేటెస్ట్ టెక్నాలజీ అయిన ఫాకో శస్త్ర చికిత్సలు, ప్రపంచ శ్రేణి ప్రమాణాలతో, వేల శస్త్ర చికిత్సలు చేసిన అనుభవజ్ఞులైన వైద్యులచే శస్త్ర చికిత్సలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. గత కొన్నేళ్లుగా మన్యంలోని కంటి రోగులకు స్థానిక ప్రాంతీయ వైద్యాలయంలో ఎనలేని సేవలందిస్తూ కంటి రోగులకు కళ్ళ గురుంచి అవగాహన కల్పిస్తున్న దృష్టి ఐ కేర్ ఎండి కన్సల్టెంట్ ఒప్టోమెట్రిస్ట్ గాలి జగన్ అందరి మన్ననలు పొందుతున్న విషయం విదితమే. ఇది వరకు కంటి సమస్యలు ఉన్నవారు వైజాగ్, నర్సీపట్నం లాంటి సుదూర ప్రాంతాలకు వ్యయప్రయాసలకోర్చి, ఆర్థిక భారమైనప్పటికీ వెళ్లక తప్పేది కాదు. కానీ రెండేళ్ల నుంచి కంటి రోగులకు ఆ బాధ తప్పింది. దృష్టి ఐ కేర్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు కన్సల్టెంట్ ఒప్టోమెట్రిస్ట్ గాలి జగన్ పుణ్యమా అని ఈ ప్రాంతంలో కంటి ఆసుపత్రి నెలకొల్పి ఈ ప్రాంతీయులకు సుదూర ప్రాంతాలకు వెళ్లే బాధ తప్పిందని చెప్పక తప్పదు.

## ముఖ్యమంత్రిని పరిచయం చేసిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి ధన్యవాదాలు

### సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షురాలు దురియా పుష్పలత

చింతపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త



అల్లూరి సీతా రామరాజు జిల్లా కూనవరం వరద బాధితులను పరామర్శించడానికి సోమవారం ముంపు ప్రాంతంలో పర్యటించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని పాడేరు శాసన సభ్యురా లు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ద్వారా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పంచాయితీ పరిధిలోని సమస్యలను వివరించానని స్థానిక సర్పంచ్, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షురాలు దురియా పుష్పలత మంగళవారం తెలిపారు. తాగు, సాగు నీరు, విద్యుత్, రహదారులు వంటి మౌళిక సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని సవినయంగా కోరానన్నారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని, ఈ సదావకాశం కల్పించిన పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మికి హృదయపూర్వక ధన్యవాదాలు ఆమె తెలిపారు.

## వైభవంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

జి.కె.వీధి, ఆగస్టు 8, ప్రభాతవార్త



జీకేవీధి మండలం గుమ్మిరేవుల పంచాయితీ నేలజర్త గ్రామంలో ఒక రోజు ముందుగానే ఆదివాసీ దినోత్సవం కొర్రా మార్క్‌రాజు ఆధ్వర్యంలో మంగళవారం ఘణంగా నిర్వహించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆ ప్రాంతంలో నివసించే వారికి గిరిజన చట్టాల పైన వారికున్న హక్కుల గురించి తెలియక పోవడంతో ఈసారి ఆదివాసీ దినోత్సవం అక్కడ నిర్వహించి మారు మూల ప్రాంత ఆదివాసీలకు వారికి ఉన్న హక్కులు చట్టాలు గురించి జెఏసి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు కోడా. ఆనంద్, సుంకరి విష్ణుమూర్తి, గొర్లె గణేశ్వరరాజు మాట్లాడు తూ కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా ఆదివాసీలంతా ఐక్యంగా ఉండాలని, అందరి కష్ట సుఖాలలో అందరూ కలసి రావాలని తెలిపారు. జీఓ నెంబర్ త్రీనీ రద్దు చేసే యోచన చేస్తున్నారని, దీనివలన ఆదివాసీ నిరుద్యోగులు ఉద్యోగాలు రాక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, అలాగే బెంతు ఒరియాలను, బోయ వాల్మీకీలను గిరిజన జాబితాల్లో చేర్చి వైసీపీ ప్రభుత్వం గిరిజన ద్రోహులుగా తయారయ్యారని వారిని గిరిజనుల జాబితాలో చేర్చితే ఆదివాసీలు పోరాటానికి వెనకాడబోమని హెచ్చ రించారు. రేపు సీలేరులో వేల మందితో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ ఈకార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు. సర్పంచ్. నైని.కమలమ్మ, బొంజుబాబు, మూర్తి, గొర్లె రాజుయేసు వరరావు, సోభ జగన్, పోతురాజు గోవింద్, పోతురాజు మల్లుదొర, అల్లంగి రాజు, భైశెట్టి సుందరరావు, వంతల చిట్టిబాబు, కొర్రా రాంబాబు, కిల్లో మహేష్, కేలేబు శ్రీను, జోరంగి దేవేంద్ర, దుమంతి దార ఈశ్వరరావు, గొర్లె ఉమామహేశ్వరరావు, ముర్ల హర్షిత, అంగన్ వాడీ కార్యకర్తలు, సచి వాలయం సిబ్బంది, ఆశా వర్కర్లు, రైతులు, యువత పాల్గొన్నారు. అనంతరం అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో భాగంగా స్కూల్ ఆవరణలో జెఏసి నాయకులు కొబ్బరి మొక్కను నాటారు.

## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన చింతపల్లి జడ్‌పిటిసి పోతురాజు బాలయ్య

### పరిచయం చేసిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి ధన్యవాదాలు

చింతపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరు మండలం, కూనవరం గ్రామంలో సోమవారం తుపాను బాధితులను కలవడానికి వచ్చిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసానని చింతపల్లి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రధాన సమస్యలైన అంజలి శనివారం రహదారి, సాగునీటి కోసము, గొందిపాకల, కొమ్మంగి పంచాయితీలలోని పులిగొంది జలాశయం, రౌరింతాడ చెక్ డ్యాం, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యమంత్రికి వివరించడం జరిగిందన్నారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని, ముఖ్యమంత్రి స్పందించిన తీరుపట్ల ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించిన ఎమ్ఎల్ఏ భాగ్యలక్ష్మికి ధన్యవాదములు తెలిపారు.

## గిరిజన హక్కులు అమలు చేయని ప్రభుత్వాలు

## ప్రపంచ ఆదివాసుల దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనడాన్ని వ్యతిరేకిస్తున్నాం

### గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజయ్

చింతపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోడీ, జగన్‌లు దేశవ్యాప్తంగా గిరిజన చట్టాలు హక్కులను పటిష్టంగా అమలు చేయాలని గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజయ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని హనుమాన్ జంక్షన్ కూడలిలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రపంచ ఆదివాసుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్ఎఫ్ఐ విద్యార్థి, గిరిజన సంఘాలు సంయుక్తంగా మంగళవారం గిరిజన సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీల దినోత్సవం సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పెద్దలు గిరిజనుపై సవితి ప్రేమను చూపిస్తూ ఆదివాసీల హక్కులు, చట్టాలు అమలు చేయకుండా ఆదివాసీ దినోత్సవంలో పాల్గొనడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. దేశంలోని ఆదివాసీల చట్టాల అమలుపై మోడీ జగన్‌లు స్పష్టమైన వైఖరిని తెలియజే యాలన్నారు. అసాంఘిక శక్తులు కుల, మత విద్వేషాలు రెచ్చగొట్టి దేశవ్యాప్తంగా గిరిజనులపై, గిరిజన మహిళలపై తీవ్రమైన దాడి జరుగుతుంటే ఇప్పటికీ ఏ రకమైన చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వంలో ఉన్న ప్రజా ప్రతినిధులు కనీస స్పందించ లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం బిజెపి గుండాలతో చేయి కలిపి గిరిజనుల నాశనానికి కంకణం కట్టుకున్నదని ఆయన మండి పడ్డారు. మొన్న జరిగిన పార్లమెంట్ సభలో మణిపూర్ హింసా ఖాండ పై చర్చ పెట్టాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తూ అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడితే వైసిపి పార్లమెంట్ సభ్యులు మాకు సంబంధం లేదని సంబోధించడం వారి యొక్క గిరిజన వ్యతిరేక ధోరణి స్పష్టమైందన్నారు. వైసిపిలోని గిరిజన మంత్రితో సహా ప్రజా ప్రతినిధులు కనీసం నిరసన వ్యక్తం చేయకపోవడం ఎవరి ప్రయోజనాలు కొరకు ఈ మౌనం అని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం నూతన అటవీ సంరక్షణ చట్టం బిల్లు ప్రవేశపెడితే వైసిపి ఎంపిలు గిరిజనుల మనోభావాలు దెబ్బతీస్తూ తీర్మానాన్ని ఆమోదించడాన్ని గిరిజనులు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. ఇప్పటికే గిరిజన ప్రాంతం కబ్జాకి గురౌ తుందని మరో పక్క జివో నెం.3 రద్దైన తర్వాత గిరిజన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ఒక కలగా మిగిలిందన్నారు. జివో నెం.3 పునరుద్ధ రించి పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలన్న అంశంపై గిరిజన ఎంపిలు ఎమ్మెల్యేలు పార్లమెంట్, శాసనసభల్లో కనీసం చర్చకు పెట్టకపోవడం వారి చేతకాని తనానికి నిదర్శనమని ఆయన ఎద్దేవా చేశారు. ఉన్నత విద్యను అందించడంలో ప్రభుత్వాలు తీవ్రంగా విఫలం చెందాయన్నారు. ప్రపంచ ఆదివాసీల దినోత్సవం పురస్కరించుకొని గిరిజన ప్రాంత చట్టాలు హక్కులు గిరిజన సంస్కృతుల్ని శత శాతం అమలు జరిగేలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. ఆదివాసుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వాల నుండి సందేశం రావాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా ఆదివాసీలంతా తిరగబడే రోజు వస్తుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన హెచ్చరించారు. గిరిజన సంఘం మండల కార్యదర్శి సాగిన చిరంజీవి, నాయకులు కిల్లో సింహాచలం, మజ్జి రాంబాబు, విద్యార్థి సంఘం నాయకులు పాంగి జీవన్ కృష్ణ, కొర్ర కార్తీక్, గిరిజనులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు

యలమంచిలి, ఆగస్టు 8, ప్రభాతవార్త




రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి గని శెట్టి ఏసుదాసు డిమాండ్ చేశారు. రాష్ట్ర సంఘం పిలుపుమేరకు మంగళవారం యలమంచిలి మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఏసుదాసు మాట్లాడుతూ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులు అందరినీ పర్మినెంట్ చేసి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని బకాయిలు పడ్డ హెల్త్ ఎలివేన్స్ సభ్యులు, నూనెలు, సబ్బులు వెంటనే ఇవ్వాలని చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను ఒకరికి పని చేసే అవకాశం కల్పించాలని అన్నారు. కార్మిక హక్కులపై తొమ్మిదో తేదీన బుధవారం విజయవాడలో జరిగే మహా ధర్నాను కార్మికులు అందరూ జయప్రదం చేయాలని కోరారు. అనంతరం మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. యూనియన్ నాయకులు వై.నూకరాజు సిహెచ్.వెంకటరమణ ఈ.మహేష్ ఈ.చంద్రరావు కార్మికులు పాల్గొన్నారు.

## సోమలింగపాలెంలోని పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమం

యలమంచిలి, ఆగస్టు 8, ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో సోమలింగపాలెంలోని పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమాన్ని సానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు నిర్వహించారు. ఈ సందర్భంగా తడి చెత్త పొడి చెత్త ప్రమాదకరమైన చెత్తపై అవగాహన కల్పించి సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకొనుట గురించి ప్లాస్టిక్ నిషేధంపై తగు సూచనలు చేశారు. యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో ప్రతి వార్డులోనూ పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛభారత్ 2023 సంవత్సరంనకు గాను యలమంచిలి పురపాలక సంఘమునకు మంచి ఫలితాలు రావడానికి మీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోమని పురపాలక సంఘమునకు మంచి ర్యాంకింగ్ రావడానికి అందరూ సహకరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కర్రి శివ వార్డు సెక్రటరీ సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## 11న విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

యలమంచిలి, ఆగస్టు 8, ప్రభాతవార్త

యలమంచిలి సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక యలమంచిలి ఏపీ ఈపీడీసీఎల్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఈనెల 11న ఉదయం 11:30గం.ల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్ తెలిపారు. ఈ సమావేశంలో యలమంచిలి సబ్‌డివిజన్ పరిధిలో గల విద్యుత్ వినియోగదారులందరూ తమ సమస్యలతోపాటు నిర్వహణపై తగిన సూచనలు సలహాలు అందజేయవలసిందిగా కోరారు. విద్యుత్ వినియోగదారులు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా తెలిపారు.

## మంచినీటి సరఫరాకు అంతరాయం

యలమంచిలి, ఆగస్టు 8, ప్రభాతవార్త

యలమంచిలి పురపాలక సంఘమునకు ప్రధాన మంచినీటి వనరులైన సోముదేవుపల్లి హెడ్‌వాటర్ వర్క్స్ నుండి మంచినీటిని సరఫరా చేయు పంపింగ్ మేయన్ పురుషోత్తం వద్ద మరమత్ గురైంది. దీని కారణంగా నేడు యలమంచిలి పురపాలక సంఘ పరిధిలో గల వార్డు నెంబరు నాలుగు నుండి 19,25 వార్డులకు పాత వీధి తులసి నగర్ ఓరుగంటి వారి వీధి రంగా వారి వీధి మొలకపేట ఎస్సీ కాలనీ కాకివాని వీధి కోర్టు పేట ధర్మవరం కొత్తపేట మిలటరీ కాలనీ, గాంధీనగరం, నెహ్రూ నగర్, ఫైర్ ఆఫీస్ కాలనీ, ఎస్ఆర్ కాలనీ, రామ్ నగర్, ఎన్టీఆర్ కాలనీలకు మంచినీటి సరఫరా అంతరాయం ఏర్పడినదని మున్సిపల్ అధికారులు తెలియజేశారు. కావున పైన తెలిపిన వార్డులకు ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేయబడునని ప్రజలు గుర్తించవలసిందిగా యలమంచిలి పురపాలక సంఘ ప్రజలకు సహకరించవలసిందిగా మునిసిపల్ అధికారులు కోరారు.

## దశాబ్దాలు గడిచిన దారిద్ర్యపు దిగువరేఖనే ఆదివాసీలు

### అమలుకు నోచుకోని చట్టాలు -అభివృద్ధికి నోచుకోని బ్రతుకులు -నేడు అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవం

వి.ఆర్.పురం, ఆగస్టు 8, ప్రభాతవార్త

ఆదివాసీలు.. చరిత్రకు మూల పురుషులు.. తరతరాలుగా అడవులను నమ్ముకొని, అభివృదికి ఆమడ దూరంలో నివసిస్తున్న బడుగు జీవులు. తమ హక్కుల సాధన కోసం రాజ్యాంగంలో ఎన్ని చట్టాలున్నా, పాలకుల కుటిల యత్నాల నడుమ అవి అమలుకు నోచుకోక విద్యా, వైద్యం, అభివృద్ధి అన్నింటిని అందుకోలేక పోతున్న అమాయక జీవులు. ఆదివాసీల రక్షణ, అభివృద్ధి కోసం ఎన్ని చట్టాలు చేయబడిన పాలకుల స్వార్ధ ప్రయోజనాల నడుమ, ఆదివాసీల కోసం ఏర్పాటు చేసిన వారి హక్కులు, చట్టాలు, పథకాలు ఎక్కడవేసిన గొంగళి అక్కడనే చందంగా, కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఫలితంగా ఆదివాసీల అభివృద్ధి సైతం ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అనే చందంగా మారింది. ఇది ఎవరు అవునన్నా, కాదన్న చరిత్ర చెప్తున్న సత్యం.

**1982 ఆగస్టు 9న తొలి సమావేశంతో అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవం ...**

ఆదివాసీలపై వర్కింగ్ గ్రూప్ తొలి సమావేశం 1982లో జరిగింది. ఆ సమావేశంలో ప్రతీ ఏటా ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరుపుకోవాలని తీర్మానం చేశారు. ఐక్యరాజ్య సమితి 1994-2004 సంవత్సరాల మధ్యకాలాన్ని ప్రపంచ ఆదివాసీల అంతర్జాతీయ దశాబ్దంగా ప్రకటించింది. ఆ దశాబ్దంలో ప్రతీ ఏటా ఆగస్టు 9న అదికారికంగా ప్రపంచ ఆదివాసీల దినోత్సవాలను జరుపుకున్నారు. ఆ తరువాత 2005 నుండి రెండవ అంతర్జాతీయ ఆదివాసీల శతాబ్దంగా సమితి ప్రకటించింది.

**ఆదివాసీల హక్కులను వెలుగులోకి తేవటమే దినోత్సవ ఉద్దేశం......**

ప్రపంచ వ్యాప్తంగా వెనకబాటుకు గురవుతున్న ఆదివాసీల మానవహక్కులు, పర్యావరణం, అభివృద్ధి, విద్యా, వైద్యరంగాల్లో ఆదివాసీల సమస్యలను పరిష్కరించేలా ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవాలను జరపాల్సి ఉంది. అడవులు, అటవీ సంపద, తమ భూములపై ఆదివాసీ పౌరులకు హక్కులు, రాజ్యాంగలో కల్పించిన హక్కులు, చట్టాలు, ఆదివాసీల జీవన ప్రమాణాల్లో వస్తున్న మార్పులపై చర్చ జరగాలి. ఆ ఆమేరకు ఆదివాసీల కోసం ప్రత్యేకంగా కేటాయించ బడ్డ ఐటిడిఏ లాంటి ప్రభుత్వరంగ సంస్థలు, స్వచ్ఛంధ సంస్థలు పనిచేయాలి. ఆ దిశగా అదికారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, పాలక ప్రభుత్వాలు పనిచేయాలని కోరుకుందాం. నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ పౌర సమాజానికి ప్రభాతవార్త ప్రత్యేక అభినంధనలు తెలిపారు.

# పదోతరగతి విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కీచక టీచర్



వంగర, ఆగస్టు 8 ప్రభాతవార్త

వంగర ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే రాములు అనే సైన్స్ ఉపాధ్యాయుడు ఓ విద్యార్థిని లైంగికంగా వేదించాడు. మైనర్ బాలికపట్ల అసభ్యకరంగా ప్రవరిస్తూ, తన సెల్‌ఫోన్‌లో ఫోటో తీశాడు. అంతేకాకుండా ఆ ఫొటోలను బాలికకు చూపించి బ్లాక్‌మెయిల చేశాడు. టీచర్ ఆగడాలను భరించలేక బాధిత బాలిక దిశ ఎస్ఓఎస్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేసింది. మైనర్ బాలిక నుంచి ఫిర్యాదు అందిన వెంటనే నిముషాల వ్యవధిలో బాధితురాలి ఇంటికి దిశ పోలీసులు చేరుకున్నారు. బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు టీచర్ రాములను వంగర పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సైన్ టీచర్ రాములు ఫోన్‌లో ఉన్న పొటోలను మేసేజ్‌లను ఆధారాలుగా పోలీసులు సేకరించారు. విచారణ అనంతరం నిందితుడిపై ఫోక్స్ కేసు, ఐపిఎస్ సెక్షన్ 354ఎ, 386, ఐట యాక్ట్ 67 కింద వంగర పోలీసులు కేసు నమోదు చేశారు.ఎవరికి చెప్పుకోలేని దీన స్థితిలో ఉన్న తమకు దిశ పోలీసులు అండగా నిలబడి న్యాయం చేశారని బాధితురాలి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. బాలికలు,మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్వించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# 10న మాజీ మంత్రి పడాల అరుణ జనసేనలో చేరిక



గజపతినగరం, ఆగస్టు 8 ప్రభాతవార్త

ఈ నెల 10వతేదీన తాను జనసేనలో చేరుతున్నట్లు మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకురాలు పడాల అరుణ వెల్లడించారు. తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఈ నెల 10వ తేదీ నుంచి విశాఖపట్నంలో చేపట్టనున్న వారాహి యాత్ర సందర్భంగా తాను చేరనున్నట్లు తెలిపారు. ఇప్పటికే తాను పవన్ కల్యాణ్‌ను మంగళగిరి ప్రధాన పార్టీ కార్యాలయంలో కలవడం జరిగిందన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సిద్ధాంతాలకు తాను ఆకర్షితిరాలై ఈ పార్టీలో చేరనన్నారు. పార్టీ అధినేత పవన్ కల్యాన్ యువత, మహిళలకు పెద్ద పీట వేస్తున్నారని వారికి ఎక్కడ అన్యాయం జరిగిన అండగా నిలుస్తున్న తీరు తనకు నచ్చిందన్నారు. తాను టీడీపీకి రాజీనామా చేసిన తరువాత ఏ పార్టీలో చేరలేదన్నారు. తెలుగుదేశం పార్టీలో వర్గ విబేదాలతో ఇమడలేక బయటకు వచ్చానని తెలిపారు. తన రాజకీయ జీవితం పవన్ కల్యాణ్‌తోనే ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గెద్దరవి, మునకాల జగన్, శరత్‌చంద్ర, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో అవినీతి తిమింగలం



సాలూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త

సాలూరు పట్టణ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న హనుమంతు శంకరరావు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రమణ శంకర్ అనే ఇంటి యజమాని వద్ద నుంచి లక్ష యాభై వేల రూపాయలు ముఇన్సపల్ కమిషనర్ లంచం తీసుకుంటుండగా అక ్కడే మాటువేసిన ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. రమణశంకర్ అనే వ్యక్తి వద్ద నుంచి ఇంటి నిర్మాణ విషయంలో ఇంటి పన్ను పేరు మార్పు విషయంలో మున్సిపల్ కమిషనర్ గత వారం రోజుల నుంచి నాలుగు లక్షలు రూపాయలు డిమాండ్ చేయడం జరిగింది. అయితే ఈ విషయంపై రెండు లక్షలు ఇచ్చేందుకు అంగీకారం కుదిరిన తరుణంలో మొదటి విడతగా యాభై వేలుగా ఇవ్వగా మిగిలిన లక్షా యాభై వేలు మంగళవారం రెండు గంటల సమయంలో రమణ శంకర్ అనేవ్యక్తి డబ్బు తీసుకెళ్ళడం జరిగింది.దీంతో డబ్బు తీసుకున్న కమిషనర్ అదే సమయంలో ఉన్న ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా మున్సిపల్ కమిషనర్‌ను లక్షా యాభై వేలు రూపాయలు ఇస్తుండగా పట్టుకుని కమిషనర్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. గతంలో మున్సిపల్ కమిషనర్‌గా శంకరరావు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ ఆదాయానికి మించిన ఆస్తులు విషయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించడం కేసు నమోదు జరిగింది. ఉమ్మడి జిల్లాకు చెందిన ఏసీఈ డిఎస్పీ డి.రామచంద్రరావు నలుగురు సిఐలతో కూడిన ఏసీబీ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాకవి గద్దర్ సంస్కరణ సభ



శృంగవరపుకోట, ఆగస్టు 8 ప్రభాతవార్త

స్థానిక ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజాకవి గద్దర్ సంస్మరణ సభను తెలుగుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్.కేశవరావు, అధ్యాపకులు, విద్యార్థులు ముందుగా గద్దర్ చిత్రపటానికి పుష్పాలతో నివాళులు అర్పించారు. ఆ తరువాత జరిగిన నివాళి కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కేశవరావు మాట్లాడుతూ గద్దర్ జన నాట్య మండలితో వెలిగిన ప్రజాచైతన్య కంఠం కాదు కాదు అని,గుమ్మడి విఠల్‌రావు నుంచి గద్దర్‌గా పరిణామం చెందిన ప్రజాకవి గద్దర్‌ని, తన పాటతో గజమెత్తి, గజ్జెతో ఆట కట్టే ఎన్నో విప్లవ గీతాలు ఆలపించారని, వీరు లాల వందనం పాటని వినిపించారు. తెలుగు శాఖ విభాగాధిపతి రేవళ్ల శ్రీలక్ష్మి మాట్లాడుతూ గద్దర్ అంటే తిరుగుబాటు అని, విప్లవగీతాల ప్రస్థానంలో గద్దర్ పాట ఆయుధం కన్నా శక్తివంతమైంది. విప్లవ బావజాల వ్యాప్తిలో గద్దర్ గళం ఉత్తేజ పూరిత పాత్రను పోషించింది. జన నాట్య మండలి వేదికగా విప్లవ శ్రేణుల్లో పోరాట స్ఫూర్తిని నింపిన యుద్దనౌక గద్దర్ అని, ఉక్కుపిడుగున్న కలాన్ని ఝుళిపించిన గద్దర్‌పాట అని, పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గానమా పాటని పాడి వినిపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ సుధీర్ డాక్టర్ ఎ.స్వామినాయుడు, షేక్ వలీఖాన్, వీరన్న శ్రీనివాస్, సంధ్యారాణి పాల్గొని గద్దర్‌కి అంజలి ఘటించారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని గద్దర్ నివాళులు అర్పించారు.

# పంట కోత ప్రయోగాలపై వ్యవసాయాధికారులకు శిక్షణ



విజయనగరం,ఆగస్టు 8 ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో చేస్తున్న పంటకోత ప్రయోగాలపై సీసీఈ యాప్ వినియోగంపై అవగాహన కల్పిస్తూ జిల్లావ్యవసాయశాఖ ఆధ్వర్యంలో స్థానిక డీఆర్‌సి మీటింగ్ హాల్‌లో మండల వ్యవసాయ,గ్రామ వ్యవసాయాధికారులకు, ఏఎస్‌ఓలకు మంగళవారం ప్రత్యేక జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి వి.టి రామారావు ప్రారంభోత్సవం చేసి శిక్షణ ప్రారంభించారు. ఆయనతో పాటు జిల్లా ఉద్యానశాఖాధికారి జమదగ్ని, వ్యవసాయశాఖ ఏడి అన్నపూర్ణ శిక్షణలో పాల్గొని పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లావ్యవసాయ అధికారి వి.టి రామారావు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంటకోత ప్రయోగాలను అత్యంత ఖచ్చితంగా నిర్వహించాలని, పరిమాణాలు పాటించాలని పేర్కొన్నారు. సీసీఈ క్రాప్ కటింగ్ ఎక్స్‌పర్మెంట్ యాప్‌ను వినియోగించి వివరాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. యాప్‌లో నమోదు చేసే వివరాలు పంటలకు,రైతులకు సంబంధించిన వివరాలను ఖచ్చితంగా తెలుసుకోవడానికి బీమా పథకం వర్తింపులో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కావున ప్రతీ ఒక్కరూ జాగ్రత్త వహించి వివరాలను అత్యంత ఖచ్చితంగా నమోదు చేయాలని చెప్పారు. జిల్లాస్థాయి శిక్షణలో తెలుసుకున్న అంశాలపై మండల, గ్రామస్థాయి శిక్షణలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. ఈ క్రమంలో సీపీఓ కార్యాలయ సహాయ సంచాలకులు మహాలక్ష్మి సీసీఈ యాప్ వినియోగం పంటకోత ప్రయోగాలలో అవలంబించాల్సిన విధానాలపై మండల గ్రామ వ్యవసాయ అధికారులకు, ఏఎస్ఓలకు పిపిటి ద్వారా అవగాహన కల్పించారు. సాంకేతికపరమైన అంశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనుసరించాల్సిన పద్ధతులపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద ఆయన శాఖ అధికారి జమదగ్ని, వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు అన్నపూర్ణ, వివిధ మండలాల వ్యవసాయాధికారులు ఏఎస్ఓలు, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బదిలీ ఉపాధ్యాయునికి ఘన సన్మానం




బలిజిపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త

మండలంలోని పెదపెంకి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల నెంబర్ 2లో ప్రధానోపాధ్యాయులుగా పని చేసి బదిలీపై వెళ్లిన రెడ్డి పైడపునాయుడుకి మంగళవారం నాడు ఘనసన్మానం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు ఎం. సాంబమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాపారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పక్కి తిరుపతిరావు, నేతాజీ గ్రంథాలయ వ్యవస్థాపకులు ఈర్ల సంజీవనాయుడు, ఉపాధ్యాయులు పాఠశాల కమిటీ అధ్యక్షుడు సి.హెచ్.గౌరీశ్వర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులు నాశనానికి కారకుడు చంద్రబాబే

బొబ్బిలి, ఆగస్టు 8 ప్రభాతవార్త



ప్రాజెక్టులు నాశనం చేసింది చంద్రబాబేనని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్నప్పలనాయుడు అన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో విలేకర్లతోమాట్లాడుతూ అధికారంలో ఉన్నపుడు కాంట్రాక్టర్ల వద్ద లంచాలకోసం పనులను ముందుకు సాగనివ్వలేదని అన్నారు. విపక్షపార్టీలు గాలిమాటలు దండేస్తున్నారు. విశ్వఆదినమాటలలో నాణ్యత ఎక్కడ ఉందని అన్నారు. ఇవన్నీ గాలికి వదిలేయడమే అన్నారు.బొబ్బిలి టిడిపి ఇన్‌చార్జ్ కూడా గాలి మేడలు కడుతూ అన్నారు. మా ముఖ్యమంత్రి చేస్తున్న సంక్షేమ పథకాలు వల్లేఎన్నికల్లో ఘనవిజయం సాధించడం తథ్యం అన్నారు. ఆయన సంక్షేమపధక ఫలాలను వినియోగించి అబద్దాల సృష్టిస్తున్నారని అన్నారు. తండ్రీ తనయుడు, ఇంకొకపార్టీనాయకులు వ్యక్తిగత దూషణల మానుకోవాలని అన్నారు.ఎప్పుడు వెళ్లని పుంగనూరు ఇప్పుడు వెళ్లి కలహాలు సృష్టిస్తారని అన్నారు. కుప్పంలో గెలవగలరా అన్నారు. ఈకార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణారావు, ఇంటి గోపాలరావు, ఎంపిపి ప్రతినిధి శంబంగి వేణుగోపాలనాయుడు పాల్గొన్నారు.

# చంద్రబాబును అడ్డుకుంటే దబిడి దిబిడే

## టిడిపి ఉత్తరాంధ్ర పరిశీలకుడు బుద్దా వెంకన్న హెచ్చరిక



విజయనగరం కార్పొరేషన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లాలో బుధవారం నుంచి జరిగే టీడీపీ జాతీయ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పర్యటనను అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని టీడీపీ ఉత్తరాంధ్ర పరిశీలకుడు బుద్దా వెంకన్న హెచ్చరించారు. పుంగనూరు ఘటనలో కావాలనే దాడులు చేసిన వైసిపి శ్రేణుల్లో పార్వతీపురం మన్యం జిల్లాలో కూడా చంద్రబాబునాయుడుపై దాడులు చేయడానికి ప్రయత్నిస్తారని, దీనిని తాము తీవ్రంగా ప్రతిఘటిస్తామని అన్నారు. చంద్రబాబును అడ్డుకుంటే దబిడి దిబిడేనని ఆయన హెచ్చరించారు. మంగళవారం అశోక్‌బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బుద్దా వెంకన్న మాట్లాడుతూ చంద్రబాబును అన్ని విధాలుగా అడ్డుకోవడానికి వైసిపి శ్రేణులు దాడులు చేస్తున్నారని విమర్శించారు. ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకే ఇలాంటి దాడులకు పూనుకుంటున్నారని ఆయన దుయ్యబట్టారు. చంద్రబాబు పర్యటనను ఈసారి ఎవరైనా అడ్డుకుంటే గట్టిగానే దాడులు చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో వైసిపి నేతలకు రానున్న ఎన్నికల్లో ప్రజలు గట్టి బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోందని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో పాటు ఆ పార్టీ నేతలకు దోచుకోవడం,దాడుకోవడం మాత్రమే తెలుసునని విమర్శించారు. కృష్ణాజిల్లాలో మాజీ మంత్రి కొడాలి నాని పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని, నాని మనస్తత్వం నక్కలాంటిదని వెంకన్న వ్యాఖ్యానించారు. పోలవరం ప్రాజెక్టును 70 శాతం పూర్తి చేసిన ఘనత చంద్రబాబునాయుడుదేనని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల పరిశీలనకు నేడు చంద్రబాబు పర్యటన



విజయనగరం కార్పొరేషన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లాలో రెండు రోజుల పాటు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల పర్యటన ఉంటుందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్‌గజపతిరాజు అన్నారు. మంగళవారం అశోక్‌బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుల సందర్శన నిమిత్తం పార్వతీపురం జిల్లాలో పర్యటిస్తారన్నారు. ట్రైబుల్‌డే సందర్భంగా తోటపల్లిని సందర్శిస్తారని తెలిపారు. విజయనగరం నుంచి బుధవారం బయలుదేరి పార్వతీపురం పర్యటనకు వెళతారని తోటపల్లి సందర్శన అనంతరం గిరిజనులతో, నాయకులతో ముఖాముఖి మాట్లాడతారని చెప్పారు. పార్వతీపురంలో రోడ్‌షో, బహిరంగ సభల్లో చంద్రబాబు పాల్గొంటారని అశోక్‌గజపతిరాజు పేర్కొన్నారు. పార్వతీపురంలో నైట్‌హాల్ట్ అనంతరం 10వ తేదీ పాలకొండలో వంశదార ప్రాజెక్టును సందర్శించి శ్రీకాకుళం పర్యటనకు వెళతారని చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున, పార్టీ నాయకులు ఐ.వి.పి.రాజు, ప్రసాదుల లక్ష్మీప్రసాద్, కరణం శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉలిక్కిపడిన విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్

## సాలూరు మున్సిపల్ కమిషనర్ ఏసీబీకి చిక్కిన నేపథ్యంలో విఎంసి రెవెన్యూ విభాగంలో కూడా అవినీతి

విజయనగరం కార్పొరేషన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

సాలూరు మున్సిపల్ కమిషనర్ హనుమంతు శంకరరావు ఏసీబీకి పట్టుబడిన నేపథ్యంలో విజయనగరం నగరపాలక సంస్థలో ఉద్యోగులు ఉలిక్కిపడ్డారు. గతంలో విజయనగరం పురపాలక సంఘం ఉన్న సమయంలో శంకరరావు శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పని చేశారు. అప్పట్లో ఆయనపై ఎన్నో అవినీతి ఆరోపణలు వచ్చినా ఎవరూ పట్టించుకోలేదు. ఆ తరువాత కాలంలో బొబ్బిలి మున్సిపల్ కమిషనర్‌గా, నర్సీపట్నం కమిషనర్‌గా పని చేశారు. ఆదాయాన్ని మించిన ఆస్తులు సంపాదించారనే ఆరోపణల నేపథ్యంలో ఆయనపై ఏసీబీ దాడులు జరిగాయి. ఆతరువాత కాలంలో సాలూరు మున్సిపల్ కమిషనర్‌గా వచ్చారు. అయితే ఎక్కడ పని చేసినా అవినీతికి పాల్పడతారనే ఆరోపణలు పుష్కలంగా ఆయనపై ఉన్నాయి. సాలూరులో ఇంటిపన్ను వేసేందుకు లక్షా యాభై వేల రూపాయలు లంచం తీసుకుంటూ తాజాగా మంగళవారం ఏసీబీ అధికారులకు చిక్కారు. ఇదిలా ఉండగా విజయనగరం నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగంలో కూడా కొంతమంది అవినీతిపరులు ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌పై గతంలో ఏసీబీ, ఇంటిజెన్సీ వర్గాలు ఆరా తీసినట్లు తెలిసింది. రాజకీయనాయకులు, అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అవినీతి హవా కొనసాగుతూనే ఉంది.

# దిశయాప్‌పై బాలికలు అవగాహన కలిగి ఉండాలి



రామభద్రపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త

దిశ యాప్‌పై ప్రతి బాలిక అవగాహన కలిగి ఉండాలని హెడ్ కానిస్టేబుల్ నారాయణ బాలికలకు తెలియజేశారు. మంగళవారం నాయుడువలస పాఠశాలలో దిశయాప్‌పై అవగాహన కార్యక్రమాన్ని రామభద్రపురం పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ నారాయణ, షేక్ మసూద్‌లు ఏర్పాటు చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దిశయాప్ వల్ల బాలికలకు తక్షణ రక్షణ, సహాయం లబిస్తున్నారు. లైంగిక వేదింపులు, ప్రమాదాలు, బాలికలు అక్రమ రవాణాల నుంచి దిశయాప్ ద్వారా తక్షణ సహాయం పొందవచ్చని తెలియజేశారు. కారుణ్య పౌండేషన్ చైర్మన్, రోటరీక్లబ్ అధ్యక్షుడు జె.సి రాజు మాట్లాడుతూఇంటా బయట, పాఠశాలలో పనిచేసే స్థలాల్లో ఇబ్బందులు ఏర్పడితే వంద నెంబర్‌కి కాల్ చేస్తే తక్షణ సాయం పొందవచ్చని తెలియజేశారు. ప్రతి విద్యార్థి దిశయాప్‌పై అవగాహన కలిగి ఉండాలని కోరారు.కార్యక్రమంలో రెడ్డి వేణు, రాజశేఖర్, బొప్పి రవికుమార్, కృష్ణంనాయుడు, శివనాయుడు, బాలికలు పాల్గొన్నారు.

# గ్రామీణ రంగాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే వైఎస్సార్ ప్రభుత్వం లక్ష్యం




గుర్ల, ఆగస్టు 8 ప్రభాతవార్త

గ్రామీణ రంగాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే వైఎస్సార్ ప్రభుత్వం లక్ష్యమని జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి ప్రమీల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి చైర్మన్ చినశ్రీను ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామాలలో లబ్దిదారులు నిర్మిస్తున్న ఇళ్లకు బిల్లులు వెంటనే చెలి ంచాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించానలి సంబంధిత అధికారులకు ఆదేశించారు. ముందుగా వ్యవసాయశాఖ నివేదికను ఏఒ తిరుపతిరావు సభ్యులకు వివరించారు. రెవెన్యూశాఖ పనితీరుపై కొండగండ్రేడు, దేవునికనపాక సర్పంచ్‌లు అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూముల ప్రైవేటు వ్యక్తి ఇల్లు స్థలాలు అమ్ముతున్నారని సభ దృష్టికి తెచ్చారు. జలజీవనం మిషన్ ద్వారా తాగునీరు రాలేదని సభ్యులు అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ అధికారులు అందరూ సభ్యులు అడిగి ప్రశ్నలకు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైస్ ఎంపిపి తిరుపతిరావు, ఎల్‌డిఎల్ చైర్మన్ బెల్లాన బంగారునాయుడు, వైసిపి నాయకులు పొట్నూరు. సన్యాసినాయుడు, ఎంపిడిఒ కల్యాణి, తహశీల్దార్ పద్మావతి, వివిధశాఖాధికారులు పాల్గొన్నారు.

# రైతు యుద్ధ భేరీ యాత్రకు సిద్ధం కావాలి

## మాజీ మంత్రి కిమిడి కళా పిలుపు



పాలకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్వహించే రైతు యుద్ధభేరీ యాత్రకు రైతులంతా సిద్ధం కావాలని మాజీ మంత్రి కిమడి కళావెంకటరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రాజెక్టులను సందర్శించనున్న చంద్రబాబునాయుడు పర్యటనపై పాలకొండలో మంగళవారం స్థానిక విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తోటపల్లి అయకుట్టకు సంబంధించి సుమారు 15వేల ఎకరాల శివారు భూములకు ఇప్పటివరకు సాగునీరు అందించలేకపోయారని ఎద్దేవా చేశారు. ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా టెండర్లు నిలిపివేశారన్నారు. కాలువల్లో పూడిక తీతలు తీయకపోవడం కారణంగా శివారు భూములకు సాగునీరు అందడం లేదని విమర్శించారు. సంవత్సరానికి 2 లక్షల 50వేల కోట్లు రాష్ట్ర బడ్జెట్ వుందని వాటిలో కనీసం 50 కోట్లు రూపాయలు ఖర్చు చేస్తే భూములకు సాగునీరు అందించవచ్చున్నారు. బడ్జెట్ వున్నా నిధులు దారి మల్లించారని ఆ లక్షల కోట్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. నాగునీరు లేక నాగావళి కాలువ పరిధిలో చాలా మంది రైతులు పంటలు వేయక పోవడం దురదృష్టకరమన్నారు. ప్రస్తుత జగన్మోహనరెడ్డి పాలనలో రైతులు సొంతంగా డబ్బులు ఎత్తుకుని కాలవల్లో పూడికలు తీసుకున్న దౌర్భాగ్య స్థితి నెలకొందన్నారు. ప్రాజెక్ట తనిఖీలకు మా నాయకుడు చంద్రబాబు వస్తే పుంగనూరులో పెద్దిరెడ్డి అడ్డుకోవడం మంచి పరిణామం కాదన్నారు. పెద్ది రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నీకు గాని, మీ నాయకులు జగన్మోహనరెడ్డికి గాని వ్యవసాయం గురించి ఏమైనా తెలుసా అని వ్యంగ్యాస్త్ర వేశారు. రైతులకు ఎరువులు, సబ్బిడీపై విత్తనాలు, గిట్టుబాటు ధర ఏనాడైనా కల్పించారా అని విమర్శించారు. ప్రస్తుతం టమాటా ధర 200 నుండి 250 రూపాయలకు పలుకుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తుందని, గతంలో గిట్టుబాబు ధర కల్పించకపోవడంతో రోడ్లపై టమాటాలు పారబోశారన్నారు. తమ నాయకుడు రైతు పక్షపాతి అని అందుకే చంద్రబాబు సంకల్పించే రైతు యుద్ధ భేరికి పెద్దఎత్తున ప్రజలు తరలిరావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయక్రిష్ణ, జిల్లా నాయకులు కర్నేన అప్పలనాయుడు తదితరులున్నారు.

# ఎపిఎన్‌జిఓ రాష్ట్ర సభల పోస్టర్ ఆవిష్కరణ



నెల్లిమర్ల, ఆగస్టు 8 ప్రభాతవార్త

విజయవాడలో ఈ నెల 21.22 తేదీల్లో జరుగునున్న ఎపిఎన్‌జిఓ అసోసియేషన్ 21వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలకు సంబంధించి గోడ పత్రిక (పోస్టర్)ను ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు మండలంలోని తమ్మాపురంలో మంగళవారం లాంచనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, మత్స సత్యనారాయణ, సంఘం నెల్లిమర్ల తాలూకా యూనిట్ అధ్యక్ష, కార్యదర్శిలు గణేష్, వై.రమణ, కోశాధికారి ధనుంజయ్, వైస్ ప్రెసిడెంట్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్, రమణమాట్లాడుతూ రాష్ట్ర స్థాయి సమావేశాలకు ఉద్యోగులు అదిక సంఖ్యలో హాజరు కావాలని సూచించారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

# ఆహార కమిషన్ సభ్యులు కాంతరావు ఆకస్మిక తనిఖీ

శృంగవరపుకోట, ఆగస్టు 8 ప్రభాతవార్త

రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు బి.కాంతారావు జిల్లా ఆకస్మిక తనిఖీల్లో భాగంగా మంగళవారం ఉదయాన్నే తాటిపూడి వద్ద ఉన్న ఏపి గురుకులం హైస్కూల్ తనిఖీ చేయగా పలు ఆసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చాయి. వసతి గృహాల వద్ద పరిశుభ్రత లేదు. విద్యార్థులు నిద్రించే గదులలో విద్యుత్ సదుపాయం కొంతమేరకు మాత్రమే ఉంది. సరిగా ఫ్యాన్లు తిరగడం లేదు. ఈ విషయమై కమిషన్ మెంబరు కొత్తగా ఇన్‌చార్జి తీసుకుంటునువంటి ప్రిన్సిపాల్‌ను హెచ్చరించారు. మళ్ళీ ఒకసారి తనిఖీకి వచ్చేసరికి పూర్తిస్థాయిలో పిల్లలందరికీ సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా పక్కన ఉన్నటువంటి ఏపీ రెసిడెన్షియల్ కాలేజ్ విద్యార్థులతో ముచ్చటిస్తూ బంగారు భవిష్యత్‌కి పలు సూచనలు చేశారు.

# చంద్రబాబు పర్యటన నేపథ్యంలో పార్టీవర్గాల్లో జోష్



పార్వతీపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీకి మన్యం జిల్లాలో పూర్వవైభవం సంతరించుకోవాలన్నదా, నియోజకవర్గాల ఇన్‌చార్జిల మార్పుతో శ్రేణుల్లో నూతన ఉత్సవం ఉపొంగి 20 ఏళ్లనాటి ప్రభ ఇప్పడిప్పుడే వెలుగులోకి వస్తుందా అంటే ఇటు పార్టీ వర్గాలతో పాటు అభిమానుల నుంచి అవుననే సమాధానం బలంగా వినిపిస్తోంది. 15 ఏళ్ళ క్రితం నియోజకవర్గం పునర్విభజన పుణ్యమా అంటూ పార్వతీపురం నియోజకవర్గం ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించబడగా ఒకమారు 2009లో టీడీపీ అభ్యర్థి బొబ్బిలి చిరంజీవులు ఎమ్మెల్యేగా గెలుపొందారు. మిగిలిన పదళ్ళు ఇతర పార్టీల వారు అదిపత్యం పొందారు. ఎమ్మెల్యేగా ఉండి తరువాత నియోజకవర్గ ఇన్‌చార్జి కొనసాగనప్పటికీ బొబ్బిలి చిరంజీవులు ఏనాడు స్వాతంత్ర ప్రాతిపదికన కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు కార్యకర్తలను ఆకట్టుకపోలేకపోయారని ఎల్లవేళలా ఇతర నాయకులు మీద ఆధారపడి కాలం వెళ్లబుచ్చారని ఫలితంగా పార్టీ శ్రేణుల్లో తన ముద్ర వేయలేకపోయారని అందరికీ తెలిసిందే.చంద్రబాబునాయుడు జిల్లా పర్యటన ఖరారు కావడంతో మొత్తంగా హోర్డింగ్‌లు,స్వాగత ఫ్లెక్సీలు అడుగుగడుగునా వెలిసి పట్టణ నలుమూలాల పార్టీ క్యాడర్లో ఔరా అనిపిస్తున్నాయి. పర్యటన నేపథ్యంలో పార్టీకి పూర్వ వైభవం సంతరించుకుంటుందన్న చర్చ ప్రజల్లో మొదలు కావడం గమనార్హం. ఏదైనా పార్టీ అదినాయకత్వం తీసుకున్న కొత్త నిర్ణయం వినూత్న ప్రయోగం భవిష్యత్ ఎన్నికల్లో ఫలితాలను సాధిస్తుందన్న నమ్మకాన్ని మరింతగా పెంచుగుతుందని సందేహం లేదు.

# రోడ్లను బాగు చేసే పరిస్థితిలో లేని వైసిపి ప్రభుత్వం



లక్కవరపుకోట, ఆగస్టు 8 ప్రభాతవార్త

మండలంలోని కొట్యాడ, ఎల్.కోట,తలారి గ్రామంలో లలితకుమారి మంగళవారం సెల్ఫీ చాలెంజ్‌లో భాగంగా సెల్ఫీ చేసి వైసిపి ప్రభుత్వానికి చాలెంజ్ విసిరారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ సీఎం జగన్ నాలుగేళ్ళ పాలనలో రాష్ట్ర ప్రజలకు కల్లబొల్లి కబురు చెప్పి కాలయాపన చేస్తూ, మాయమాటలతో అసత్యాలు చెబుతూ మోసం చేసి, రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోకుండా చేతగాని పాలన చేస్తూ రోడ్డును బాగు చేసే పరిస్థితిలో వైసిపి ప్రభుత్వం లేకుండా చేశారని ఆరోపించారు. ఈ మార్గంలో ప్రదాన రోడ్లు మారీ అధ్వాన్నంగా తయారైతే స్థానిక రైతులు, ప్రజలు, వాహనదారులు రాకపోకలు ఎలా కొనసాగిస్తాయరని ఆమె ప్రశ్నించారు. వీలైనంత త్వరగా రోడ్డులో పడిన గుంతలను పూడ్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖాషాపేట కోళ్ళ కృష్ణ, జగ్గయ్యపేట ముత్యాలనాయుడు, గోడుకొమ్ము గోవింద, రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గద్దర్‌కు నివాళులు



గరుగుబిల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త

తోటపల్లి ప్రకృతి అతిదేవోభవ ప్రాంతంలో మంగళవారం నాడు అసువులు బాసిన గద్దర్‌కు ఘనంగా నివాళులు జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ డి.పారినాయుడు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతివ్యవసయాంతో, జట్టు సంస్థతో, ఈ ప్రాంత ప్రజలతో ఉన్న అవినాభావ సంబంధం గుర్తు చేసుకోవడం జరిగింది. అణగారిని బడుగు, బలహీన వర్గాల ప్రజలను తన రచనలు, పాటలు, నృత్యం ద్వారా చైతన్యవంతం చేశారని అందరి మనసులో చిరస్మరణీయంగా నిలిచపోయే వ్యక్తిఅని తన చివరి కొన ఊపిరి వరకు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రజల్లో చైతన్యం పరచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా కళాకారులు దర్శకులు ఆర్.వాసుదేవరావు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత శివ కేశవ మాస్టారు,బి గౌరునాయుడు, డిజిటల్ గ్రీన్ పౌండేషన్ ప్రతినిధి టి.సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



# 10న రామనారాయణంలో ఉచిత వైద్యశిబిరం

విజయనగరం టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

ప్రముఖ ఆద్యాత్మిక పర్యాటక కేంద్రం శ్రీరామనారాయణం ఆలయ ప్రాంగణంలో ఈ నెల 10వ తేదీన గురువారం ఉదయం పది గంటల నుంచి ఒంటి గంటవరకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తుననట్లు ఎన్.సి.ఎస్.ట్రస్టు సభ్యులు నారాయణం శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్.సి.సెస్ చారిటబుల్ ట్రస్టు,వమేంద్ర ఆసుత్రి సంయుక్తంగా వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు సర్టికల్ గా స్ట్రో ఎంటరాలజిసుట ,లావరోస్కోప్ జనరల్ సర్జన్ డాక్టర్ బి.మహేంద్రగిరి, డాక్టర్ ఎల్.శ్రీనివాసరావు, ప్రసూతి, స్త్రీలవైద్య నిపుణులు డాక్టర్ బి.ప్రశాంతి తదితరులు పాల్గొని చికిత్సలు అందిస్తారని ఆయన పేర్కొన్నారు.

# సబ్‌ట్రెజరీని పరిశీలించిన డిడి



కురుపాం, ఆగస్టు 8 ప్రభాతవార్త

కురుపాం సబ్‌ట్రెజరీకి ఆశాఖ డిడి ఆర్.ఎస్.ఎ కుమార్ మంగళవారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన పలు రికార్డులను పరిశీలించారు. డిడిని కురుపాం పెన్షనర్ల అసోసియేషన్ ప్రతినిధులు, యుటిఎఫ్ ప్రతినిధులు కలిశారు. ఈయన వెంట ఎస్‌టిఒ కె.శంకరరావు సిబ్బంది సాయి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్ ... విశ్వాశానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

సర్కిల్ శాస్త్ర సెంటర్, విశాఖపట్నం. డి.నెం. 9-13-45/2/9/1. 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003

**స్వాధీనత ప్రకటన**

**Annexure-13 (Revised SI-10 )** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **పంజాబ్ నేషనల్ బ్యాంక్ (బ్రాంచ్ పేరు: ఎమ్‌విపి కాలనీ (052210))** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ గొంపా నాయుడు బాబు** వారు **తేది.31-03-2023** నాటికి (అసలు + వడ్డీ) చెల్లించవలసిన బకాయి మొత్తం **అకౌంట్ నెం.05226015001592కు రూ.7,21,780.86 పై** (అక్షరాల ఏడు లక్షల ఇరవై ఒక్క వేల ఏడు వందల ఎనభై రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) + **తేది.01-04-2023** నుండి తదుపరి వడ్డీ వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.04-04-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది **(తేది.31-03-2023న ఎన్.పి.ఏ అయినది).**

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.04-08-2023న** దిగువ పేర్కొన్న ఆస్థిని **స్వాధీన** పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.31-03-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.7,21,780.86 పై** (అక్షరాల ఏడు లక్షల ఇరవై ఒక్క వేల ఏడు వందల ఎనభై రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) + **తేది.01-04-2023** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

స్థిరాస్తి వివరములు


**శ్రీ గొంపా నాయుడు బాబు గారి పేరున గల ఆస్తి:** సమాన తనఖాలో గల విజయనగరం జిల్లా - 535101, కొత్తవలస మండలం, నిమ్మలపాలెం గ్రామం, సమీప డోర్ నెం. 1-25, సర్వే నెం. 16-6 లోని 435.6 చ॥గ॥ల విస్తీర్ణంలో గల నివాస భవనం ఆస్తి. **ఆస్తి హద్దులు : తూర్పు :** రోడ్డు, **దక్షిణం :** గంపా పైడి నాయుడు గారికి చెందిన ఖాళీ స్థలం, **పడమర :** గంపా సూరిబాబు గారికి చెందిన ఖాళీ స్థలం, **ఉత్తరం:** గంపా సత్యనారాయణ గారికి చెందిన ఖాళీ స్థలం.

తేది : 04-08-2023
ప్రదేశం: విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

9-8Pg 9cheli :Layout 1 1/1/02 6:15 AM Page 1






ప్రపంచమంతా టెక్నాలజీ మయం అయిపోయింది. ఇది మంచి పరిణామమే అయినప్పటికీ వివిధ కారణాలతో నిరంతరాయంగా కంప్యూటర్/మొబైల్‌కు కళ్లప్పగించేస్తే కళ్ల అందం, ఆరోగ్యం దెబ్బ తినడం ఖాయం. చాలామందిలో ఇది కంటి అలసటకు, కళ్ల కింద నల్లటి వలయాలు ఏర్పడడానికి కారణమవుతుంది. మరి, ఈ సమస్యను ఎలా పరిష్కరించుకోవాలో చూద్దాం రండి.

# కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే..

**ఈ చిట్కాలు పాటించండి....**

- 20-20-20 సూత్రాన్ని తప్పనిసరిగా పాటించండి. ప్రతి ఇరవై నిమిషాలకోసారి ఇరవై సెకన్ల విరామం తీసుకోండి. ఆ సమయంలో 20 మీటర్ల దూరంలో ఉన్న వస్తువుపై మీ దృష్టిని కేంద్రీకరించండి. లేదా గంటకు అయిదు నిమిషాల పాటు మీ కళ్లకు తగినంత విశ్రాంతినివ్వండి



- విశ్రాంతి తీసుకొనే సమయంలో కళ్లను సవ్య, అపసవ్య దిశల్లో గుండ్రంగా తిప్పాలి. లేదంటే కళ్లను మూసి ఉంచాలి.
- చాలామంది కనురెప్ప వేయకుండా కళ్లు పెద్దవి చేసి మరీ స్క్రీన్ వైపు చూస్తూ ఉంటారు. ఇలా చేస్తే కళ్లు పొడిబారి, మంట పెడతాయి. అందుకే తరచుగా రెప్పలు వాల్చుతూ ఉండాలి. ఒకవేళ కళ్లు తరచూ పొడిబారుతూ ఉంటే వెంటనే నేత్ర వైద్య నిపుణులను సంప్రదించి ఐడ్రాప్స్ తీసుకోవడం మంచిది.
- కళ్లు, మానిటర్ ఒకే ఎత్తులో ఉండేలా చూసుకోవాలి. దీనివల్ల కళ్లు ఎటువంటి ఒత్తిడికి గురవ్వవు.
- కళ్లకు, కంప్యూటర్ స్క్రీన్‌కు మధ్య కనీసం 22 నుంచి 28 అంగుళాల దూరం ఉండాలి.
- దుమ్ము, ధూళి లేకుండా స్క్రీన్‌ను తరచూ శుభ్రం చేసుకోవాలి.
- మానిటర్‌పై వెలుగు పడకుండా ఉండాలి. అలా కుదరని పక్షంలో కిటికీలు, తలుపుల నుంచి స్క్రీన్‌పై నేరుగా వెలుతురు పడకుండా కర్టెన్లు ఉపయో గించాలి.
- అలాగే స్క్రీన్ బ్రైట్‌నెస్, కాంట్రాస్ట్ మనకంటికి సరిపోయే రీతిలో అమర్చుకోవాలి.
- కళ్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయడానికి వీలుగా లభించే యాంటీ రిఫ్లెక్టివ్ కళ్లద్దాలను ఉపయోగించ వచ్చు. ఈ విషయంలో వైద్యుని సలహా తప్పనిసరి.
- గదిలో ప్రసరిస్తున్న వెలుగుకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కలర్ సెట్టింగులను మార్చే సాఫ్ట్‌వేర్‌లను కంప్యూటర్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవాలి. వీటివల్ల గది వెలుతురుకు అనుగుణంగా స్క్రీన్ బ్రైట్‌నెస్, కాంట్రాస్ట్ మారుతూ ఉంటాయి. ఫలితంగా కళ్లపై ప్రతికూల ప్రభావం పడకుండా జాగ్రత్తపడచ్చు.
- సాధ్యమైనంత వరకు ఫాంట్ సైజు పెంచుకోవాలి.
- ముఖానికి ఎదురుగా ఫ్యాన్ పెట్టుకో వద్దు. గాలి వల్ల కూడా కళ్లు తొందరగా పొడిబారిపోయే అవకాశం ఉంటుంది.
- కంప్యూటర్‌పై ఎక్కువ సమయం పనిచేసేవారు కాంటాక్ట్ లెన్సులను ఉపయోగించకపోవడం ఉత్తమం. ఎందుకంటే వాటివల్ల కూడా కళ్లు పొడిబారే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి.
- కంటి ఆరోగ్యం విషయంలో ఆహారం కూడా కీలకమే. ఈ క్రమంలో బీటా కెరోటిన్ అధికంగా ఉండే క్యారట్స్, చిలగడదుంప, ఆకుకూరలు, లైకోపీన్ ఎక్కువగా లభించే టొమాటో, జామ పండ్లు, ద్రాక్ష పండ్లు.. వంటివి రోజువారీ ఆహారంలో భాగం చేసు కోవాలి. అలాగే డాక్టర్ సలహా మేరకు విటమిన్-ఎ సప్లిమెంట్స్ వాడాలి.
- ఒక చిన్న గిన్నెలో చల్లటి పాలు తీసుకొని అందులో రెండు కాటన్ ప్యాడ్స్ ముంచాలి. ఆపై పాలను పూర్తిగా పిండేసి.. ఆ చల్లచల్లటి ప్యాడ్స్‌ని కనురెప్పలపై ఉంచాలి. ఇలా పలుమార్లు చేయడం వల్ల కంటి అలసటను తగ్గించుకోవచ్చు. అలాగే కళ్ల కింద ఏర్పడిన నల్లటి వలయాలూ మాయమవుతాయి. కళ్లు తేమను సంత రించుకుంటాయి. ❑

# అమెరికాలో మన వ్యాపారవేత్తలు

వ్యాపార రంగంలో మహిళలు దూసుకుపోతున్నారు. అందులోనూ స్వశక్తితో ఎదిగే మహిళల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. తమ వ్యూహాలతో వ్యాపారాన్ని లాభాల బాట పట్టిస్తూ.. ఏటికేడు లక్షల కోట్ల అర్జనతో శ్రీమంతురాళ్లుగా ఎదుగుతున్నారు. అమెరికాలో అలాంటి మహిళా పారిశ్రామిక వేత్తల సంపదను పరిగణనలోకి తీసుకొని స్వయంకృషితో ఎదిగిన వందమంది మహిళా సంపన్నుల జాబితాను విడుదల చేసింది ఫోర్బ్స్ పత్రిక. ఇందులో భారత సంతతికి చెందిన నలుగురు మహిళా వ్యాపారవేత్తలు చోటు దక్కించుకున్నారు. మరి, వారెవరు? వాళ్ల వ్యాపార ప్రయాణమేంటో తెలుసుకుందాం..

**జయశ్రీ ఉల్లాల్, అరిస్టా నెట్‌వర్క్స్ సిఇఓ, అధ్యక్షురాలు...**

పెద్దగా లాభాలు లేని కంపెనీ బాధ్యతలు చేపట్టి.. తమ వ్యాపార దక్షతతో లాభాల బాట పట్టిస్తున్నారు కొందరు మహిళలు. జయశ్రీ ఉల్లాల్ కూడా అదే కోవకు చెందుతారు. 2008లో ప్రముఖ నెట్‌వర్కింగ్ కంపెనీ అరిస్టా నెట్‌వర్క్స్‌లో ఆమె చేరే నాటికి ఆ సంస్థలో కేవలం 50 మంది ఉద్యోగులే ఉన్నారు. అప్పటికి



అంతగా లాభాలు కూడా నమోదు కాలేదు. అలాంటి సంస్థను 2020 నాటికి బిలియన్ డాలర్ల కంపెనీగా మార్చేశారు జయశ్రీ గతేడాది 4.4 బిలియన్ డాలర్ల రికార్డు స్థాయి ఆదాయాన్ని ఆర్జించిందీ నెట్‌వర్కింగ్ సంస్థ. ప్రస్తుతం ఈ సంస్థ సిఇఓ, అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు జయశ్రీ. 2.4 బిలియన్ డాలర్ల (సుమారు రూ.19784 కోట్లు) నికర సంపదతో ఫోర్బ్స్ జాబితాలో 15వ స్థానంలో నిలిచారామె.

లండన్‌లో పుట్టిన జయశ్రీ. ఢిల్లీలో స్కూలింగ్ పూర్తిచేశారు. ఆపై పైచదువుల కోసం అమెరికా వెళ్లిన ఆమె. శాన్‌ఫ్రాన్సిస్కో స్టేట్ యూనివర్సిటీలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, శాంటాక్లారా యూనివర్సిటీలో ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ పూర్తి చేశారు. అరిస్టాలో చేరకముందు పలు నెట్‌వర్కింగ్ సంస్థల్లో పనిచేసిన ఆమె.. ప్రస్తుతం క్లౌడ్ కంప్యూటింగ్ కంపెనీ స్నోఫ్లేక్ బోర్డ్ సభ్యుల్లో ఒకరిగా కొనసాగుతున్నారు.

**నీర్జాసేథి, సింటెల్ సహ-వ్యవస్థాపకురాలు...** అమెరికా వ్యాపార ప్రపంచంలో తనకంటూ ఒ ప్రత్యేక పేజీ లిఖించుకున్నారు నీర్జా సేథి. 1980లో తన భర్త భరత్ దేశాయ్‌తో కలిసి సింటెల్ ఐటి కన్సల్టింగ్ సంస్థను ప్రారంభించిన ఆమె.. మొదట సంస్థ కార్యకలాపాల్ని మిషిగన్‌లోని తన అపార్ట్‌మెంట్ వేదికగా నిర్వహించారు.



ఆపై తన వ్యాపార వ్యూహాలతో సంస్థను అభివృద్ధి పథంలో ముందుకు సాగించారు. అయితే 2018లో ఫ్రెంచ్ ఐటి కంపెనీ 'అటోస్ ఎస్ఇ' ఈ సంస్థను 3.4 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది. ఈ స్కీమ్‌లో నీర్జా 510 మిలియన్ డాలర్ల నికర ఆస్తులు పొందినట్లు ఫోర్బ్స్ జాబితాలో 25వ స్థానంలో ఉన్నారామె. ఢిల్లీ యూనివర్సిటీలో ఆర్ట్స్/సైన్స్ విభాగాల్లో డిగ్రీ పూర్తిచేసిన నీర్జా.. అదే విశ్వవిద్యాలయంలో ఎంబిఎ చేశారు. ఆపై ఓక్లాండ్ యూనివర్సిటీలో సైన్స్ విభాగంలో మాస్టర్స్ చదివారు.

**నేహా నర్ఖడే (ఓఎస్‌సిఐఎల్‌ఎఆర్) వ్యవస్థాపకురాలు, సిఇఓ**


స్వయంశక్తితో మిలియనీర్‌గా ఎదిగిన మహిళగా పేరు తెచ్చుకుంది పుణెకు చెందిన నేహా నర్ఖడే. జార్జియాలో టెక్నాలజీ విభాగంలో మాస్టర్స్ చేసిన ఆమె.. ఒరాకిల్, లింక్డిన్.. వంటి ప్రముఖ కంపెనీల్లో పని చేసింది. ఈ క్రమంలోనే మరో ఇద్దరు సహోద్యోగులతో కలిసి సాఫ్ట్‌వేర్‌ని అభివృద్ధి చేసింది నేహా. ఆపై 2014లో 'కాన్‌ఫ్లుయెంట్' అనే సాఫ్ట్‌వేర్ సంస్థను నెలకొల్పింది.



వ్యాపార సంస్థలు.. తమ ఉత్పత్తులు, సేవలు సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకునే వారిధి ఇది. ఒక ఈ ఏడాది.. అనే సంస్థను నెలకొల్పిన ఆమె.. ప్రస్తుతం ఈ కంపెనీ సిఇఓగా బాధ్యతలు నిర్వర్తిస్తోంది. కృత్రిమ మేధ, మెషీన్ లెర్నింగ్. వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఫిన్‌టెక్ సంస్థల్లో మోసాల్ని గుర్తించే సంస్థ ఇది. ప్రస్తుతం ఈ సంస్థ అభివృద్ధి కోసం వ్యూహాలు రచిస్తోన్న నేహా.. 520 మిలియన్ డాలర్ల (సుమారు రూ.4286 కోట్ల) ఆస్తులతో తాజా ఫోర్బ్స్ జాబితాలో 50వ స్థానంలో కొనసాగుతున్నారు. నేను పెరిగి పెద్దయ్యే క్రమంలో నాన్న నాకు బోలెడన్ని పుస్తకాలు తెచ్చిచ్చేవారు. అవన్నీ ఈ పురుషాధిక్య ప్రపంచంలో రాణించి మేటి గా నిలిచిన ఇందిరా గాంధీ, ఇంద్రా నూయీ, కిరణ్‌బేడీ.. వంటి వాళ్లవే, వాళ్లను స్ఫూర్తిగా తీసుకొనే ఐటి రంగంలోకి వచ్చాను. మహిళలు తలచుకుంటే అసాధ్య మనేది ఏదీ ఉండదు. నా జీవితం నుంచి నేను నేర్చుకున్న పాఠమిదే అంటోన్న నేహా.. మంచి రచయిత్రి వక్త కూడా.

**ఇంద్రా నూయీ, పెప్సీకో మాజీ చైర్‌పర్సన్, సిఇఓ**

ప్రముఖ శీతల పానీయాలు- స్నాక్ ఫుడ్ సంస్థ పెప్సీకోకు ప్రపంచవ్యాప్త గుర్తింపొచ్చిం దంటే అందులో ఇంద్రా నూయీ పాత్ర కీలకమని చెప్పచ్చు. 1994లో ఈ సంస్థలో చేరిన ఆమె.. సంస్థ వ్యూహాలు అభివృద్ధి విభాగానికి ఉపాధ్యక్షురాలి గా వ్యవహరించారు. తన వ్యాపార వ్యూహాలతో సంస్థను లాభాల బాట పట్టించిన ఆమె.. 2006లో సిఇఓగా బాధ్యతలు అందుకున్నారు. 2018లో పదవీ విరమణ పొందారు. ఇక 2007లో ఈ సంస్థ బోర్డుకు ఛైర్మన్‌గా పదవి చేపట్టిన ఇంద్రా నూయీ.. 2019 వరకు ఈ బాధ్యతలు నిర్వర్తించారు. 42 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ కంపెనీకి నాయకత్వం వహించిన తొలి మహిళగానూ గుర్తింపు పొందారామె.



'యేల్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో పబ్లిక్-ప్రైవేట్ మేనేజ్‌మెంట్ విభాగంలో మాస్టర్స్ డిగ్రీ చేసిన ఇంద్రా నూయీ.. పెప్సీకోలో చేరకముందు బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్‌కు కన్సల్టెంట్‌గా, ఆపై పలు సంస్థల్లో ఎగ్జిక్యూటివ్ స్థాయిలో పనిచేశారు. తన వ్యక్తిగత జీవితం, కెరీర్‌లలో తనకెదురైన అనుభవాలు, తాను నేర్చుకున్న పాఠాల్ని గుదిగుచ్చి 'మై లైఫ్ ఇన్ ఫుల్: వర్క్, ఫ్యామిలీ అండ్ అవర్ ఫ్యూచర్ పేరుతో ఒ పుస్తకం రాశారామె. ఇది న్యూయార్క్ టైమ్స్ బెస్ట్ సెల్లర్‌గా నిలిచింది. ప్రస్తుతం 350 మిలియన్ డాలర్ల (సుమారు రూ.2885 కోట్లు) సంపదతో తాజా ఫోర్బ్స్ జాబితాలో 77వ స్థానంలో ఉన్నారు. ❑

# అందమైన కురులకు అల్లం



శరీరాన్ని ఇన్ఫెక్షన్ల బారి నుంచి రక్షించడంలో అల్లం ప్రధాన పాత్ర పోషిస్తుందని మనందరికీ తెలిసిన విషయమే. మరి కురుల ఆరోగ్యాన్నీ సంరక్షిస్తుందని తెలుసా?

1. పావుకప్పు కొబ్బరి నూనెకి స్పూను అల్లం నూనె కలపాలి. దీన్ని మొదళ్ల నుంచి కురుల చివరి వరకు పట్టించాలి. 20 నిమిషాలయ్యాక తలస్నానం చేస్తే మెత్తని, మృదువైన కురులు సొంతమవుతాయి.

2. అల్లంలో విటమిన్లు, మినరల్స్, ఫ్యాటీ యాసిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి కురుల పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. పావు కప్పు కొబ్బరినూనెకి 3 చుక్కల అల్లం రసాన్ని కలిపి మాడుకి పట్టిస్తే సరి. మాడుపై రక్తప్రసరణ సమృద్ధిగా జరగడంతోపాటు కుదుల్లకీ పోషణ అంది కురులు దృఢంగా మారతాయి. దీనిలోని పోషకాలు వెంట్రుకలకు తగినంత తేమను అందించి, చిట్లడాన్నీ అరికడతాయి.

3. చుండ్రు సమస్యా? షాంపూ నీటికి 2-3 చుక్కల అల్లం రసం కలిపి తలంటుకోండి. దీని లోని యాంటీ సెప్టిక్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మాకు మీద ఇన్ఫెక్షన్లను దూరం చేస్తాయి. దురద, చిన్న దద్దుర్లు వంటివాటనీ తగ్గిస్తాయి. అల్లం వేళ రసాన్ని తలకు పట్టించినా మంచిదే. మాడు ఆరోగ్యం మెరుగవ్వడమే కాదు. కురులూ దృఢంగా మారతాయి.

**చెలిచిట్కా**

వారంలో ఒక రోజు ఆహారంలో భాగంగా ఘనపదార్థాలను మానేసి, కేవలం ద్రవపదా ర్థాలను మాత్రమే తీసుకోవాలి. ఇలా చేస్తే, శరీరంలోని టాక్సిన్లు బయటకు పోతాయి. ఇందుకు నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, తాజా పండ్ల రసాలు తాగాలి. అలాగే పండ్లు మాత్రమే తినడం వల్ల కూడా శరీరంలో మలినాలు వెలుపలికి పోతాయి. ❑



# పెద్దరికం ఇస్తున్నారా ?

ఇంకొకరు పుట్టగానే వయసుతో సంబంధం లేకుండా మొదటివాళ్లకి పెద్దరికం ఆపాదించేస్తాం. అసలే తమకు అందాల్సిన ప్రేమ ఎవరో లాగేసుకున్నారన్న బాధలో ఉన్నవాళ్లని మన కోపం, నిర్లక్ష్యం ఇంకా బాధిస్తాయి. ఇక బాధ్యతను ఎలా తీసుకుంటారు? ఇవ్వదలచుకున్నారా.. తగిన గౌరవాన్నీ ఇవ్వమంటున్నారు నిపుణులు.

- చిన్న పొరపాటు చేయగానే 'పెద్దదానివి అవుతున్నావ్. ఇంకా తెలియదా? అనేస్తుంటాం. వాళ్లని సక్రమమైన మార్గంలో పెడుతున్నాం అనుకుంటాం కానీ.. వాళ్లు దాన్ని అవమానంగా భావిస్తారు. అలాకాకుండా.. అయ్యయ్యో.. ఇలా చేయకూడదు నాన్నా అంటూ పర్యవసానాలు చెప్పండి. నిన్ను చూసే కదా తమ్ముడూ నేర్చుకుంటాడు. ఇంకోసారి ఇలా చేయకు అంటూ ఉదాహరణలతో చెప్పండి అప్పుడు వాళ్లు తాము చేసే ప్రతి పనినీ గమనించుకుంటారు.
- మనం పదే పదే చెప్పడం వల్లో.. సహజంగా వచ్చే ప్రేమో కానీ.. ఇంట్లో ఎంతయినా కొట్టుకోనీ! చిన్నవాళ్లమీద ఎవరైనా చేయి వేస్తే పెద్దవాళ్లు ఊరుకోరు. స్కూలు, ఆటలు ఎక్కడైనా దెబ్బలాటకి వచ్చేస్తారు. మనమేం చేస్తాం? వేరే వాళ్లని కొట్టారని చేయి చేసుకుంటాం. అవునా! ఇంట్లో మనమేం చెబుతాం? చిన్నవాళ్లు నాన్న నువ్వే జాగ్రత్తగా చూసుకోవాలి అనేగా! వాళ్లు చూసుకునే తీరది. తీరా అలా చేస్తే కొట్టేదీ మనమే. దీంతో ఏం చేయాలో తెలియక తికమక పడి పోతారు. కొట్టడం



మన ఆయుధం ఎప్పుడూ అవ్వ కూడదు. ముందు పరిస్థితేంటో తెలుసుకోండి. తర్వాత అలాంటిదే ఇంకోసారి జరిగితే ఏం చేయాలో సలహా ఇవ్వండి. ఎలా నడుచుకోవాలో తెలుస్తుంది.

- వాళ్ల పనులు వాళ్లు చేసుకునేంత వరకూ పిల్లలకు సంబంధించిన ప్రతి నిర్ణయం మనదే అవుతుంది. వాళ్లు చిన్నవాళ్లు.. తెలియదు కాబట్టి, అలా చేయడం సబబే. మరి తొలి సంతానం సలహాలూ అడిగారా? నువ్వు పెద్ద అని చెప్పినప్పుడు.. పెద్దరికం ఇచ్చినప్పుడు వాళ్ల అభిప్రాయాలకీ విలువ ఇవ్వాలిగా! లేదంటే దాన్ని వాళ్లని కట్టడి చేసే ఓ బంధనంలా భావిస్తారే తప్ప బాధ్యతగా భావించరు. వారిఅభిప్రాయం అడిగితే ఆ బాధ్యత వాళ్లకీ ఆనందంగా అనిపిస్తుంది. ❑

# పల్లిపలయం చికెన్ ఫ్రై



**కావలసినవి :** చికెన్ ముక్కలు । అరకేజీ, సాంబారు ఉల్లిపాయలు (చిన్నవి)- పది, వెల్లుల్లి రెబ్బలు-పది, నూనె-రెండు టేబుల్ స్పూన్లు, ఎండుమిర్చి-12, పసుపు-టీస్పూను, ఉప్పు, రుచికి సరిపడా పచ్చికొబ్బరి ముక్కలు- పావు కప్పు, కరివేపాకు- ఐదు రెమ్మలు, కొత్తిమీర తరుగు-టేబుల్‌స్పూను.

**తయారీ విధానం ఇలా..**

- చికెన్ ముక్కలను శుభ్రంగా కడిగి పక్కన పెట్టుకోవాలి. ఉల్లిపాయలు, వెల్లుల్లి తొక్కతీసి ముక్కలుగా తరిగి పేస్టుచేసి పక్కనపెట్టుకోవాలి.
- స్టవ్ మీద బాణలి పెట్టి నూనె వేయాలి. కాగిన నూనెలో ఎండుమిర్చి చిన్నముక్కలుగా చేసి వేయాలి.
- మిర్చి, వేగాక, ఉల్లి, వెల్లుల్లి పేస్టుని వేసి పచ్చి వాసన పోయేంత వరకు వేయించాలి. ఇప్పుడు చికెన్, పసుపు, కరివేపాకు, రుచికి సరిపడా ఉప్పువేసి తిపాలి.
- ఐదు నిమిషాల తరువాత కొబ్బరి ముక్కలు వేసి కలపాలి. మూతపెట్టి సన్ననని మంట మీద చికెన్‌లో వచ్చిన నీరంతా ఇగిరి పోయే వరకు ఉడికించాలి.
- దాదాపు అరగంట తరువాతచికెన్ ముక్కలు చక్కగా వేడివేడిగా వేగుతాయి. ఇప్పుడు కొత్తిమీర చల్లుకుని దించేస్తే పల్లిపలయం చికెన్ ఫ్రై రెడీ. ❑

# పార్ట్ టైమ్ ఉద్యోగం కోసం..

అదనంగా సంపాదించుకోవచ్చన్న ఆలోచనతో పార్ట్‌టైమ్, ఫ్రీలాన్సింగ్ ఉద్యోగాల కోసం చూస్తున్న వారెందరో, మీరూ అదే కోవా? అయితే ఈ అంశాలు ఆలోచించుకున్నారా? బోలెడు సమయం చేతుల్లో ఉంది. ఏం చేయాలో తెలియక బోర్ కొడుతోంది, ఖర్చులకు వస్తాయి కదా.. కారణమేదైతేనేం. పార్ట్ టైమ్ ఉద్యోగం చేయాలనుకున్నారు సరే! అది మీపై అదనపు భారాన్ని పెంచుతోందేమో గమనిమించారా?

ఇప్పుడు ఖాళీ ఉందనే అనిపించొచ్చు. తీరా ముఖ్యమైన వేడుకలు, వారాంతాల్లో ఖాళీ దొరక్కపోతే మానసిక ప్రశాంతత కరవవుతుంది. లేనిపోని ఒత్తిడి మీద వేసుకున్నట్లు అవుతుంది.

- జీతం సరిపోవడం లేదు.. చాలామంది చెప్పేమాట ఇది. మరి కుటుంబం సంగతేంటి? ఎంత సంపాదించినా.. చిన్న విషయం మర్చిపోయినా, బాధ్యత సరిగ్గా వహించలేకపోయినా ఇంటిని నిర్లక్ష్యం చేస్తోంది. అన్న మాట పడాల్సి రావొచ్చు. అలా రాకుండా చూసుకోగలరా? ఇంట్లో వాళ్ల నుంచి సహకారముందా అన్నది గమనించుకోండి.
- ఉద్యోగం చేస్తున్న రంగమేనా.. నీకు నచ్చిన వేరే పనిలో చేస్తున్నారా? ఎందుకంటే కొన్ని సంస్థలు తమ ఉద్యోగులు వేరే సంస్థలకు సేవలందించడం అంగీకరించవు. ఆఫీసు రహస్యాలు బయటకు చేరతాయేమోనన్న భయం కూడా ఇందుకు కారణమే. కాంట్రాక్టు మీద సంతకం చేయించుకునే సమయంలోనే వీటి గురించి చెబుతారు కూడా. తెలిస్తే అసలు ఉద్యోగానికే ఎసరు రావొచ్చు చెక్ చేసుకోండి.



- అదనపు ఆదాయం వస్తుంది సరే! ఒక్కసారిగా అది ఆగిపోతే? పోనీ మీరే సరిగా సమయం కేటాయించ లేకపోతే? ఆ డబ్బు మీద ఆధారపడటం మొదలైతే.. తీరా అవి రాని పరిస్థితి ఎదురైతే ఎలా? దీన్నీ ఆలోచించుకోవాలి. ఈ అంశాలన్నింటినీ బేరీజు వేసుకొన్న తర్వాతే నిర్ణయం తీసుకోండి. ❑

# భగవద్గీత

భారత, భాగవత, రామాయణాది గ్రంథాల విషయంలో అవిద్వైవిక గ్రంథాలని, వేల ఏండ్లు తపస్సు చేసిన మహర్షులచే అవి రచింపబడ్డాయని, వాటిలోని విషయాలను గూర్చి ప్రశ్నింపక, చర్చించక, వాదించక, తర్కించక గ్రుడ్డిగా నమ్మాలని చాలామంది అభిప్రాయపడుతుంటారు. ఎవరైనా వాదిస్తే, చర్చిస్తే, హేతుబద్ధంగా ప్రశ్నిస్తే వానిని నాస్తికునిగా పరిగణిస్తారు. హిందూమత విరోధిగా భావిస్తారు. ఆ గ్రంథాలను అలా రచించిన మహర్షులు చాలా గొప్ప జ్ఞానులని, మనం చాలా చిన్న మెదళ్ళు ఉన్నవారమని, వాటిని ప్రశ్నించే అర్హత ఏ మాత్రం లేనివారమని అంటారు. అలా అనేవారిలో భగవద్గీతను ఎన్ని మార్లో పారాయణ చేసిన వారూ ఉండటం ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది. ఎందుకంటే భగవద్గీత పదవ అధ్యాయం విభూతి యోగములో 32వ శ్లోకములో శ్రీకృష్ణ గవానుడు చాలాచాలా స్పష్టంగా 'అధ్యాత్మ విద్యా విద్యానాం, వాదఃప్రవదాతామహమ్' అని చెప్పాడు. అంటే విద్యలలో అధ్యాత్మిక విద్యను, వాదించువారిలో వాదమునునేనై యున్నాను అని అర్థం. వాదము మూడు విధములు. 1. రాగద్వేషాలు లేక కేవలం తత్త్వమును తెలుసుకొను అభిలాషతో చేయు ప్రశ్నోత్తరాలను వాదము అంటారు. 2. పరమతములను ఖండించి తన మతమును స్థాపించాలను ఉద్దేశముతో చేసే ప్రసంగాన్ని జల్పము అంటారు 3. కేవలం ఎదుటివారిని దూషించు ఉద్దేశముతో చేసే వాదనని వితండవాదమని అంటారు. వీటిలో మొదటిదైన వాదమును తానే అని శ్రీకృష్ణ భగవానుడు చెప్పాడు.



తత్త్వ నిశ్చయము చేయుటకు రాగ ద్వేషాలు లేకుండా చేసే విచారణ, వాదన, తర్కము, చర్చలను తప్పకుండా వివేకవంతులు చేపట్టవలసిందేగాని అంధ విశ్వాసాలకు, మూర్ఖ ఆచారాలకు తాము తలవంచరాదు. చిట్టి చీమ ఇసుకలో కలిసిన చక్కెరను చక్కగా గుర్తించి గ్రహించగలదే, మరి మనిషి సత్యాన్ని అసత్యాన్ని రెంటినీ దిగమ్రింగితే వాడు మనిషి అవుతాడా? వాదమును తిరస్కరిస్తే వేదమును తిరస్కరించినట్టే దైవమును తిరస్కరించినట్టే. తర్కముతో కూడిన భక్తి జ్ఞానాన్ని ఇస్తుంది. తర్కము లేని భక్తి మూఢ నమ్మకాలకు మూలమవుతుంది.

- రాచమడుగు శ్రీనివాసులు

ఆధ్యాత్మికం

## ఓ విద్యార్థి వద్ద 1.5 కేజీల గంజాయి పట్టివేత



రేగిడి, ఆగస్టు 8, ప్రభాతవార్త

విజయనగరం జిల్లా రేగిడి మండలం బూరాడ గ్రామ జంక్షన్ వద్ద వాహన తనిఖీల్లో పారంపేట గ్రామానికి చెందిన వీరఘట్ట పు రాంబాబు అనే విద్యార్థి 1.5 కేజీ గంజాయితో పట్టుబడ్డాడని స్థానిక ఎస్సై ఈ శ్రీనివాస్ తెలిపారు. వివరాల్లోకి వెళితే రాజాం మండలం గడ్డి ముడిదాం గ్రామానికి చెందిన వెంకటేష్ దగ్గర రేగిడి మండలం పారంపేట గ్రామానికి చెందిన వి.రాంబాబు గంజాయి కొనుగోలు చేసినట్లు స్థానిక విలేకరులకు తెలిపారు. గంజాయిని స్వాధీనం పరుచుకున్నామని కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నట్లు రాజాం రూరల్ సీఐ ఉపేంద్ర, ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.వీరితోపాటు కానిస్టేబుల్ శివ ఉన్నారు.

## మృతురాలు కుటుంబానికి పరామర్శించిన ప్రజా ప్రతినిధులు

శ్రీకాకుళం, ఆగస్టు 8, ప్రభాతవార్త



జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ పర్యటనలో బాగంగా సోంపేట మండలం, మామిడిపల్లి పంచాయతీ పరిధిలో గల దున్న తులసి గారు ఇటీవల పాము కాటుకు గురై మరణించడం వలన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు, తదనంతరం వైయస్సార్ బీమా పథకంలో భాగంగా తక్షణ సహాయం క్రింద రూ.10వేలు దున్న వందనకి అందజేసారు. ఈ కార్యక్రమంలో సోంపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు డా.నిమ్మన దాసు, ఎంపిటీసీ సభ్యులు దున్న మాధవరావు, సర్పంచ్ పాతిన శేషగిరి, లింగరాజు, గూడ తాతారావు, రుద్రయ్య, పెద్దబాబు, దాసు, పాపారావు, నాని, భీమారావు, ఎస్.తాతారావు, ముఖ్య నాయకులు, వార్డుమెంబెర్స్, వాలంటీర్స్, కన్వీనర్స్, గృహ సారదులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన గాలి ఎంత అవసరమో నీరు అంతే అవసరం

### జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ మంచినీటి కొళాయి : స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆమదాలవలస, ఆగస్టు 8, ప్రభాతవార్త

స్వచ్ఛమైన గాలి ఎంత ముఖ్యమో స్వచ్ఛమైన నీరు అంతే అవసరం అని ఆంధ్రప్రదేశ్ శాసన సభపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆముదాలవలస మండల పరిధి లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంగళవారం శంఖు స్థాపనలు చేశారు. సుమారు కోటి 31 లక్ష నిధు లతో గాజుల కొల్లివలస పంచాయితీ పరిధిలోని రాధా కృష్ణపురం, కామిరెడ్డి పేట, శ్రీహరిపురం, గోవింద పురం గ్రామాలలో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి కార్యక్రమానికి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గడపగడపకు జల జీవన్ మిషన్ ద్వారా స్వచ్ఛమైన త్రాగు నీరు అందించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు నేల, గాలి, నీరు అనేవి జీవజాతి మనుగడకు అత్యంత ఆవశ్యకమైనవన్నారు. భూమి అంతర్భాగంలో ఉన్న నీటి వనరులను ప్రాధాన్య క్రమంలో రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మొండేటి కుర్మారావు, స్థానిక నాయకులు బొడ్డేపల్లి రాజశేఖర్ పేడాడ శ్యాంసుందర్రావు చింతాడ సింహాచలం చింతాడ అప్పారావు చింతాడ దాలినాయుడు బొడ్డేపల్లి రామకృష్ణ కామిరెడ్డి రమణ సురవరపు గోవిందరావు దోల ధర్మారావు సురవరపు వెంకటరమణ కింజరాపు రామినాయుడు సురవరపు వెంకటరావు కూర్మాపు సింహాచలం పేడాడ మోహన్ గురుగుపల్లి గణేష్ సంపత్ రావు రామారావు కంచరాపు రమణ కంచరాపు సూర్యనారాయణ, వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు ఎంపిటీసీలు నాయకులు కార్యకర్తలు అధికారులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లులతో సమీక్ష సమావేశం

కంచిలి, ఆగస్టు 8, ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయంలో గౌరవ అధ్యక్షులు, మండల ప్రజా పరిషత్, కంచిలి వారి అధ్యక్షతన అన్ని గ్రామ పంచాయితీల్లో, గ్రామ సచివాలయంనకు ప్రభుత్వం వారు మంజూరు చేసిన అన్ని అభివృద్ధి పనులపై అనగా గడప గడపకు మన ప్రభుత్వంలో మంజూరు అయినవి, గ్రామ సచివాలయాల భవన ములు, సిసి రోడ్లు, సామాజిక భవనములు, జగనన్న కాలనీలు, నాడు-నేడు పనులు, ఎం.జి.ఎన్.ఆర్. జి.ఎస్. పనులపై మండల స్థాయి ఇంజనీరింగ్ శాఖాలు, మండల విద్యాశాఖాధికారి గుత్తేదారులుకు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. గ్రామ సచివాలయం భవనములు అన్ని కూడా త్వరిత గతిన పూర్తి చేయాలని ఈ మధ్య కాలంలో బిల్లు చెల్లింపులు కూడా వేగంగా జరుగుతున్నాయని ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టిలో పెట్టాలని 4న జిల్లా ఇన్‌చార్జీ మినిస్టర్ బొత్స సత్యనారాయణ ఇచ్చాపురం నియోజక వర్గంపై జరిపిన సమీక్షా సమావేశంలో పనుల పురోగతిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసియున్నందున వీటిని ఎటువంటి ఆల సత్వం వహించకుండా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో ఎం.పి.పి., ఎం.పి.డి.ఓ., ఆర్. బి.కె. ఛైర్మన్, బి.హిమ సాగర్, వి.సతీష్, ఎస్.శివరాం ప్రసాద్, ఏ.అప్పారావు, సర్పంచులు, ఎం.పి.టి. సి.లు, గుత్తేదారులు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## స్థానికుడే కావాలి... వారసత్వ రాజకీయాలు పోవాలి : సిరిపురం తేజేశ్వరరావు

హిరమండలం, ఆగస్టు 8, ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం వలస, వారసత్వ రాజకీయాల వల్లే అభివృద్ధి చెందలేదని అన్ని రంగాల్లో పాతపట్నం నియోజకవర్గం వెనుకబడి ఉండటం వల్లనే తాను రాజకీయ రంగ ప్రవేశం చేయాల్సి వచ్చిందని పాతపట్నం నియోజక వర్గ నాయకులు, విద్యావేత్త సిరిపురం తేజేశ్వరరావు అన్నారు. హిరమండలంలో మంగళవారం పాతపట్నం సమగ్రాభివృద్ధి సంకల్ప యాత్ర ర్యాలీ రెండవ రోజు సందర్భంగా నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నియోజకవర్గంలో వలస, వారసత్వ పాలకులు వారి స్వప్రయోజనాల కోసం ఎమ్మెల్యేలుగా ఎదిగినప్పటికీ అభివృద్ధి మాత్రం సాధ్యం కాలేదన్నారు. బ్రిటీష్ పాలన కొనసాగు తుందని పరాయి పాలన వెళ్లి పోతే తప్ప నియోజకవర్గం అభివృద్ధి చెందదని ఈసందర్భంగా తెలియ జేశారు. పాతపట్నం అసెంబ్లీ స్థానానికి 2024లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని మార్పు కోసం వస్తున్న తనకు అన్ని వర్గాల వారు అండ గా నిలవాలని కోరారు. ప్రజలను చైతన్యం చేయటమే ఉద్దేశంతో నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో సంకల్ప యాత్ర ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## చిట్టపుడివలస గ్రామ సమీపంలో ఏనుగుల గుంపు



వీరఘట్టం, ఆగస్టు 8, ప్రభాతవార్త

ఏనుగులు గుంపు మళ్లీ వీరఘట్టం మండలంలోని ప్రవేశించి హల్చల్ చేస్తున్నాయి. ఏనుగుల సంచారాన్ని ఇప్పుడిప్పుడే మర్చిపోయిన జనా లకు మళ్లీ మంగళవారం మండలంలోని చిట్టపుడివలస గ్రామ సమీ పంలోకి ప్రవేశించడంతో మళ్ళీ అలజడి చెలరేగింది. చిట్టపుడివలస గ్రామం దరిలోని టేకు తోటలో 8 ఏనుగుల గుంపు తిష్టవేసాయ్. దీంతో గ్రామ ప్రజలు తీవ్ర భయాందనలకు గురవుతున్నారు. అయితే వీటి జాడను ఎప్పటికప్పుడు ఫారెస్ట్ అధికారులు, ట్రాకర్స్ గమనిస్తూనే ఉన్నారు. ఏనుగులను ఎటువంటి కవ్వింపు చర్యలకు ప్రజలు పాల్పడవద్దనీ, అవి ప్రస్తుతం ప్రశాంతంగానే ఉన్నాయనీ, ఈ రాత్రి ఈ ప్రాంతాన్ని విడిచి వేరే ప్రాంతా నికి వెళ్ళవచ్చునని డిఆర్ఓ రవిబాబు చెబుతున్నారు. ప్రజలు పొలాల్లోకి గానీ, పరిసర ప్రాంతాల్లోకి గానీ వెళ్ళవద్దని ఆయన కోరారు. వీటి వలన ప్రజలు భయపడవద్దని తాము ఎప్పటికప్పుడు వాటి కదలికలను గమనిస్తూనే ఉన్నామనీ, ప్రజలు తమకు సహకరించాలనీ ఆయన కోరారు.

## పేదవాడు ఉన్నత స్థాయిలో ఉండాలి : ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం

బూర్జ, ఆగస్టు 8, ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా అణగారిన వర్గాల ప్రజానీకం ముఖాల్లో చిరునవ్వులు చూడటమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయమని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. మంగళ వారం బూర్జ మండలం ఓపివాడ, ఒపివాడవెంకంపేట గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఆయనకు మహిళలు హారతులు ఇచ్చి బ్రహ్మరథం పట్టారు. ప్రతి గడపకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా, ఆ పథకాలు సంతృప్తిని ఇస్తున్నాయా లేదా అని వారిని ప్రశ్నించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి పేదవాడికి తప్పనిసరిగా పెన్షన్ వచ్చేలా పనిచేస్తున్నా మన్నారు. గత ప్రభుత్వం హయాంలో ప్రతి నెల ఒకటో తేదీన మీ ఇంటికి వచ్చి మీకు పెన్షన్ ఇచ్చే రోజులు ఉన్నాయా అని ప్రజలను స్పీకర్ తమ్మినేని ప్రశ్నించారు. అలాగే గత ప్రభుత్వంలో ఒక పింఛన్ కావాలన్నా ఒక రేషన్ కార్డు రావాలన్న లంచం ఇస్తే గాని పని జరిగేది కాదని అలాంటిది వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎటువంటి అవినీతి లేకుండా సంక్షేమ పథకాలు, పించన్లు, రేషన్ కార్డు వంటివి పార్టీలకతీతంగా అందజేస్తున్నారన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా సంక్షేమ కార్యక్రమాలు ఆపకుండా యధావిధిగా కొనసాగించారన్నారు. అలాగే రైతు పండించే ధాన్యన్ని ప్రభుత్వ మే స్వయంగా రైతులు దగ్గర కొనుగోలు చేసిందన్నా రు. ప్రభుత్వం వచ్చిన కాలం నుంచి ఇప్పటి వరకు ఎటువంటి అవినీతి లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేవిదంగా ప్రభుత్వం కృషి చేస్తుంది అని అయన తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు జెడ్పిటిసి బెజ్జిపురపు రామారావు, మండల పార్టీ అధ్యక్షులు, టిడ్కో డైరెక్టర్ కండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణం నాయుడు, సర్పంచ్ మెట్ట అమ్మజమ్మ, స్థానిక నాయకులు మండల వైస్ ఎంపీపీ ముడుమూరు సూర్యారావు పిఏసిఎస్ అధ్యక్షులు బాగాది నారాయణ మూర్తి మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు సింగపూర్ కోటేశ్వరరావు మండల పార్టీ కన్వీనర్ వెంకట్రావు, అన్నేపు వెంకట్రావు వైఎస్ఆర్ పార్టీ సర్పంచ్లు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## రామ్మోహన్‌నాయుడుకు విమర్శించే స్థాయి స్వరూప్‌కు లేదు

### టీడీపీ కళింగ వైశ్య బీసీ సాధికారిత సమితి రాష్ట్ర కన్వీనర్ గోవిందరాజులు



కోటబొమ్మాళి, ఆగస్టు 8, ప్రభాతవార్త

దేశంలోనే పేరుప్రఖ్యాతలు సంపాదించుకుని శ్రీకాకు ళం జిల్లా వాణిని ఢిల్లీ స్థాయిలో వినిపిస్తున్న పార్లమెం టు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడును విమ ర్శించే స్థాయి వైకాపా యువజన విభాగం అధ్యక్షుడు మెంటాడ స్వరూప్‌కి లేదని టీడీపీ కళింగ వైశ్య బీసీ సాధికారిత సమితి రాష్ట్ర కన్వీనర్ బోయిన గోవిందరాజులు, కళింగ వైశ్య నేత పి.వి.రమ ణలు మండి పడ్డారు. రాజకీయ గుర్తింపు కోసం ఎంపిపై అవాక్కులు, చవాక్కులు మాట్లాడవద్దని హితవు పలికారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా బోయిన గోవిందరాజులు, పి.వి. రమణలు మాట్లాడుతూ జిల్లా లోని వెనుకబడిన కులాలను ఓబిసిలో చేర్చేందుకు ఎంపి రామ్మోహన్ నాయుడు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. 2015 నుంచే ఆయన కళింగ వైశ్య, శిష్టకరణ, అరవల, సొండి కులాలను ఓబిసిలో చేర్చేందుకు చొరవ చూపించి ఆ నాడు ప్రధాని నరేంద్ర మోడీ అప్పటి కేంద్ర మంత్రి, ఎన్స బిసి చైర్మన్లను సంఘ నాయకులతో కలిసి వినతిపత్రాన్ని అందజేసారన్నారు. అప్పటి నుంచే ఓబిసిపై కసరత్తు కేంద్ర పరిధిలో మొదల్కెందన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో అరవల, సొండి, శిష్టకరణాలను బిసిలో చేర్చగా, 2014లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కళింగ వైశ్యులను బిసిల్లో చేర్చారన్నారు. ఈ నాలుగు కులాలను ఓబిసిలో చేర్పించాలన్న లక్ష్యంతో రామ్మోహన్ నాయుడు పనిచేస్తున్నారన్నారు. ఈ సామాజిక వర్గాలను ఓబిసిలో చేర్చాలని ఆయన పార్లమెంట్‌లో కూడా ప్రస్తావించారన్నారు. ఎన్ సిబిసికి ఎప్పటికప్పుడు లేఖలు రాస్తూ నిరం తరం ఫాలోప్ చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని 23 మంది వైకాపా ఎంపిలు ఉన్నా వారు ఎప్పుడు కూడా వెనుకబడిన వర్గాలను ఓబిసిలో చేర్చేందుకు అవసరమైన చొరవ తీసుకోలేదన్నారు. పార్లమెంట్ లోన్కైనా ఏనాడ్కైనా ప్రస్తావించారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 12 కులాలు ఓబిసి కోసం ఎదురు చూస్తున్నాయ ని, వారెవ్వరి కోసం కూడా వైకాపా ఎంపిలు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. జిల్లాలోను, అందు లోను తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోనే ఎక్కువ జనాభా కలిగినకళింగ వైశ్య, శిష్టకరణ, అర వల, సొండి కులాలను ఓబిసి జాబితాలో చేర్చేందుకు ఆయన కృషి చేస్తుండడం, ఆయా సామాజిక వర్గాల ప్రతినిధులతో నిత్యం సంప్రదింపులు చేస్తూ రామ్మోహన్ నాయుడు అందరితో శభాష్ అనిపించు కుంటున్నారన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం ఆయనను నిందిస్తే సూర్యుడుపైనా, చంద్రు డిపైనా ఉమ్మేసినట్లే అవుతుందని ఎద్దేవా చేశారు. రాజకీయాలకు అతీతంగా ఆయా వెనుకబడిన కులాలకి న్యాయం చేయడం కోసం ఎంపి రామ్మోహన్ నాయుడు కృషి చేస్తున్నారన్నారు. కావాలంటే పార్టీలకి అతీతంగా అందరూ కలిసి వస్తే స్వాగతిస్తామన్నారు. ఎంపి రామ్మోహన్ నాయుడు చొరవతో ఓబిసి జాబితాలో తమకి స్థానం లభిస్తుందని కళింగవైశ్యులు, శిష్టకరణాలు, అరవల, సొండి కులస్తులంతా ఆశాభావంతో ఉన్నారన్నారు. వైకాపా అధికారంలో ఉన్న నేపథ్యంలో చేతన్కైతే ఆ పార్టీ ఎంపిల ద్వారా కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి బిసి కులాలను ఓబిసిలో చేర్చేలా చూడాలని వైకాపా యువజన విభాగం అధ్యక్షుడు స్వరూప్‌కి వారు సూచించారు. ఈ సమావేశంలో మొగిలిపురి హరిహరరాజు, అనంతపట్నా యకుని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 300 మందికి వైద్య సేవలు

నందిగాం, ఆగస్టు 8, ప్రభాతవార్త

మండలం మేజర్ పంచాయితీ పరిధిలో సర్పంచ్ రమణమ్మ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ఈ శిబిరానికి సుమారు 300 వరకు రోగులు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈసీజీ, మధుమేహం, కిడ్నీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ జయరాం, వి.లోకనాథం, చింతాడ గణపతి, తదితరులు పాల్గొన్నారు.

## మూలపేట పోర్టు నిర్వాసితుల భూములను పరిశీలించిన సిపిఐ బృందం

సంతబొమ్మాళి, ఆగస్టు 8, ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలంలో ఉన్న మూల పేట, విష్ణు చక్రం గ్రామల ప్రజల సమస్యలపై చర్చించడం జరిగింది. అనంతరం విశ్వసముద్ర కంపెనీ ప్రైవేట్ సైన్యం 200 మంది పోలీసులతో ఈ నెల 3న నిర్వాసితుల వ్యవ సాయ భూములను జెసిబిలతో నాశనం చేసి గ్రామాల్లో భయా నక వాతావరణం సృష్టించారు. అనంతరం ఈరోజు గ్రామాల నిర్వసితులతో కలిసి ధ్వంసమైన భూము లను పరిశీలించి గ్రామ ప్రజలను ఉద్దేశించి సిపిఐ పార్టీ నాయకులు చాపర వెంకటరమణ, మొజ్జాడ యుగంధర్, కొన్న. శ్రీనివాసరావు, గ్రామ నాయ కులు జీరు సుందర్రావు, నారం నాయుడు, కేశవరావు తదితరులు మీడియాను ఉద్దేశించి మాట్లాడారు. నిర్వాసితుల న్యాయమైన సమస్యలు అధికారులు గ్రామ ప్రజలతో చర్చించి ప్రతి ఎకరాకు 50 లక్షలు పంటను ధ్వంసం చేసిన భూములకు ఎకరాకు లక్ష రూపా యలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని, 2025వ సంవత్సరం వరకు కట్ ఆఫ్ డేట్‌ను పొడిగించా లని నిర్వాసితులకు ఆమోదయోగ్యమైన స్థలంలో ఇల్లు కట్టించే ఇవ్వాలని, లేదా ఇల్లు కట్టుకోవడానికి 50 లక్షలు పరిహారం ఇవ్వాలని, పోలీసుల దౌర్జన్యాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని విష్ణు చక్రం, మూలపేట గ్రామాలలో శాంతియుత వాతావరణాన్ని కల్పించాలని వారు కోరారు.

## ఔషధ గుణాలు కలిగిన మొక్కలు నాటాలి



ఇచ్ఛాపురం, ఆగస్టు 8, ప్రభాతవార్త


ఔషధ గుణాలు కలిగిన మొక్కలు నాటేందుకు అందరూ ప్రాధాన్యత ఇవ్వాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వికె పేట బ్రాంచ్ మేనేజర్ సుకాంత్ కుమార్ సాహు అన్నారు. స్థానిక హెబ్రోను మిషనరీ స్కూల్‌లో 30 వేప మొక్కలు నాటారు. ప్రతి ఏటా పచ్చదనం పెంపొం దించి ప్రోత్సహించడంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కు మొక్క లు నటుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూన్ వెస్టలీ, డైరెక్టర్ మంజు వెస్టలీ, లాభాల రాజ్యలక్ష్మి, ఫీల్డ్ ఆఫీసర్ భాస్కరరావు, సునీత మహాపాత్రో, సాల్మన్ పాల్గొన్నారు.

## ఎంపీ లాడ్స్ నిధులతో రత్తకన్న కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

ఇచ్ఛాపురం ఆగస్టు 8, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 20వ వార్డు రత్తకన్నలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే బెందళం అశోక్ భూమి పూజ నిర్వహించారు. ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఎంపీ లాడ్స్ నిధులు రూ.5 లక్షలు మంజూరు చేయగా తొలివిడత రూ.2.50 లక్షలు మంజూరు అయ్యాయి. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మంజు రౌలో, శుభాస్ రౌలో, సాలీనా ఢిల్లీ, ఆసి లీల రాణి, కాళ్ళ జయదేవ్ యాదవ్ చిడిపోతు పితంబర్, పత్రి తవితయ్య, నందికి జానీ, కాళ్ళ దిలీప్ కుమార్, బుగత జగన్, జిలాని, కోటి, ధర్మరాజు, పర్వతి, కొండ శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

ఇచ్ఛాపురం ఆగస్టు 8, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి 15 వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకి మున్సి పల్ ఛైర్పర్సన్ పిలక రాజ్యలక్ష్మి భూమి పూజ చేసారు. గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సచివాలయానికి మంజూరు చేసిన రూ.10 లక్షల నిధులతో దానంపేట ఆంజనేయ విగ్రహం నుండి చేపల కేంద్రం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఈశ్వరరావు, కౌన్సిలర్‌లు పిలక ఈశ్వరి, నీలాపు లక్ష్మి, నీలాపు ఢిల్లీ, పిలక విజయ్ భాస్కర్ రెడ్డి, కాంట్రాక్టర్ గుజ్జు నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీ రోడ్డు పనులు ప్రారంభం



పాతపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త

పాతపట్నంలో జగనన్న కాలనీకి రోడ్డు పనులు మంగళవారం ప్రారంభమ య్యాయి. ఎంతో కాలంగా లబ్ధిదారులు అభ్యర్థుల మేరకు పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ఆదేశాల మేరకు చక చక పనులు జరుగు తున్నాయి. వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, నీలమణి దుర్గ ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు, మోడల్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ పొత్రకండి ధనుంజయ రావు, తూర్పు కాపు సంఘ జిల్లా నాయకులు టంకాల సుధాకర్‌తో పాటు కొంతమంది నాయకులు లబ్ధిదా రులతో కలిసి ఎమ్మెల్యేకి విన్నవించగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి చొరవ తీసు కుని పనులకు ఆద్యం పోశారు. అందుకుగాను లబ్ధిదారులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

## గిరిజన అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే రెడ్డి శాంతి



మెలియాపుట్టి, ఆగస్టు 8, ప్రభాతవార్త

మెలియాపుట్టి మండలంలో వెంకటాపురం పంచాయతీ హడ్డివాడ గ్రామమును పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే రెడ్డి శాంతి నూతనంగా నిర్మితమవుతున్న రహదారులను పరిశీలించారు. అనంతరం భూమి పూజలు చేశారు. గిరిజనుల సమస్యలను నేరుగా జగన్మోహన్ రెడ్డి దృష్టిలోకి తీసుకు వెళ్లినట్లు ఆమె తెలిపారు. గిరిజనాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంటనే స్పందించి, రహదారులకు నిధులు మంజూరు చేయడం సంతోషకరంగా ఉందని తెలిపారు. అయితే మంగళవారం ఎమ్మెల్యే పర్యటనలో భాగంగా చందనగిరి, కేరాసింగి, కేరాసింగి గూడ, హడ్డివాడ గ్రామాలకు రహదారుల నిర్మాణంలో భాగంగా రూ. 5కోట్ల 42 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్ కుమార్ జడ్పిటిసి గూడ ఎండయ్య వెంకటాపురం సర్పంచ్ జయమ్మ ఎంపీటీసీ సరోజినమ్మ కొత్తూరు సర్పంచ్ గూడ వసంతమ్మ ప్యాక్స్ చైర్మన్ ఊర్లాన బాలరాజు మండల పార్టీ అధ్యక్షులు పల్లి యోగి పార్టీ ఉపాధ్యక్షులు కర్ణం శశిభూషణరావు ఎంపీటీసీలు సర్పంచులు గ్రామస్తులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీకాకుళం వార్త 25 Glorious years

## టేక్ హెూమ్ రేషన్ పంపిణీ



సంతబొమ్మాళి, ఆగస్టు 8, ప్రభాతవార్త

మండలంలోని ఉమిలాడ, ఎరకన్నా పేట అంగన్వాడీ కేంద్రాల లో మంగళవారం గర్భిణులకు టేక్ హెూమ్ రేషన్ సరుకులు పంపిణీ చేశారు. పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు, ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, గోవిందపురం సర్పంచ్ రెయ్యి రామిరెడ్డి చేతులు మీదుగా వైఎస్ఆర్ సంపూర్ణ ప్రోగ్రాంలో గర్భిణీలకు, బాలింతలకు టేక్ హెూమ్ రేషన్ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా వైస్సార్ సీపీ కార్యకర్తలు కంబాల మాధవరావు, ఏదురు. చంద్రశేఖర్, ప్రధానా ఉపాధ్యాయలు. హేమంత్ మాస్టర్ చేతులు మీదుగా గర్భిణులకు, బాలింతలకు రైస్, పప్పు, గుడ్లు,పాలు, నూనె, వైఎస్సార్ కిట్స్ ఇవ్వడం జరిగింది.

## గ్రంథాలయంకు పుస్తకాలు బహూకరణ



సంతబొమ్మాళి, ఆగస్టు 8, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం నౌపడ శాఖ గ్రంథాలయంకు పుస్తకాలు బహుకరణ చేసినట్లు గ్రంథాలయం ఇన్చార్జి అధికారిణి బి.రూపవతి తెలిపారు. నౌపడ గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మీ గణపతి పీఠాధిపతి విధాత నాగేశ్వర శర్మ (నగేష్ శర్మ) ఎంతో విలువైన ఆధ్యాత్మిక, భార తదేశ చరిత్ర కారులు, ఆంగ్లంలో ఉన్న సైన్ అప్ ఇక్ష్వాకు వంటి పుస్త కాలను మంగళవారం బహుకరించారు. అలాగే భగవద్గీత సందేశము, రుక్మిణీ కళ్యాణం, శివుడు దేవా ది దేవుడు, మొదలైన 30 విలువైన ఆధ్యాత్మిక పుస్తకాలు బహుకరణ చేసినట్లు గ్రంథాలయం ఇన్చార్జి అధికారిణి బి.రూపవతి తెలిపారు. పాఠకులకు అందుబాటులో ఈ పుస్తకాలను ఉంచామని తెలిపారు.

## టిడిపి అధికారంలోనే ఉంటేనే రాష్ట్రానికి స్వర్ణయుగం

### టీడీపీలోనే మహిళలకు గుర్తింపు -చంద్రబాబు గెలుపు చారిత్మాక అవసరం : టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, ఆగస్టు 8, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటేనే రాష్ట్రనికి ఒక సర్వయుగం లా ఉంటుందని టీడిపి రాష్ట్ర అధ్యక్షుడు టెక్కలి శాసన సభ్యులు కింజ రాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం స్థానిక టీడిపి కార్యా లయ అచరణలో భవిష్యత్ గ్యారటీ, సుపర్ సిక్స్‌లో భాగంగా మహిళ మహాశక్తి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళిందుకుగాను చైత్యన రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి బుటకపు హామీలు ఇచ్చి మహిళలకు మోసం చేశాడని, 45 ఏళ్లు నిండిన ప్రతి మహిళలకు పింఛన్ ఇస్తానని ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మబడి ఇస్తానని, మద్యం నిషేదం చేస్తానని, వంటి అనేక హామీలు ఇచ్చి మోసగించి అధికారంలోకి వచ్చి అవిఏమి చేయకపోగా రాష్ట కొన్ని అప్పులపాలు చేశారని అయన దుయ్యబడ్డారు. మద్యాన్ని తాకట్టుపెట్టి రూ.25వేలు కోట్లు అప్పుతెచ్చి బటనలను నొక్కుతూ ప్రజలకు బ్రాతులు కల్పిస్తున్నారన్నారు. విద్యుత్, గ్యాస్, కూరగాయలు, బస్సు చార్జీలు భారీగా పెంచి ప్రజలు నెత్తిన భారం మోపుతున్నాడని, గడిచిన నాలుగున్నర ఏళ్లలో గ్రామాల్లో అభివృద్ధి ప్రజలకు కనీస సౌకర్యాలు కనుగమరుగు అయ్యాయన్నారు. నాలుగున్నర ఏళ లో ఏడు సార్లు కరెంటు జల్లులు పెంచి రూ.69 కోట్లు భారం వేశారని, మద్యం అమ్మకాల్లో తెలుగుపాలన లో సంవత్సరానికి రూ.5వేలు కోట్లు ఆదాయం వస్తే నేడు తన సొంత బ్రాడ్లు అమ్ముతూ రూ. 28వేల కోట్లు ఆదాయం సంపాదిస్తూ ప్రజల బళ్లు గుల్ల చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసి పోలవరాన్ని గోదావరిలో కలిసి అన్ని వర్గాలకు అన్యాయం చేశారని తెలుగుదేశం పాలనలో ఐదేళ్లల్లో రాజకీయాలకు అతీతంగా అన్ని గ్రామాలకు అభివృద్ధి చేశారున్నారు. బీడిపి పాలనలోనే మహిళలకు గుర్తింపు వచ్చిందని, రేపు మళ్ళీ తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన తర వాత తల్లికి చందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందమందికి ఒకొక్కరికి రూ.1500లు చొప్పున, అలాగే యేడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఐదేళ్లల్లో 20 లక్షల ఉద్యోగాలు, ఉద్యోగం వచ్చేవరకు నిరుద్యోగులకు ఉద్యోగ భృతి వంటి సంక్షేమ పథకాలు అందజేస్తామని అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఇంటింటికి గ్యాస్ కోళాయిలు ఏర్పాటుకు 90శాతం కేంద్ర ప్రభుత్వం వాటా కాగా 10శాతం రాష్ట్ర ప్రభుత్వం సెట్టాల్సి ఉండగా 10 శాతం వాటా పెట్టుబడి పెట్టక ఆ పథకాన్ని అట్టకెక్కించారని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి మహిళలంతా కర్ర కాల్చి వాతలు పెట్టేరోజులు దగ్గరపడ్డాయని ఆయన దుయ్యబట్టారు. అలాగే రాష్ట్రంలో వాలంటీర్లు ప్రజలకు సేవకులుగా ఉండాలని, అధికారులకు వారిదిటా పనిచేయాలని, వైసీపీ కార్యాకర్తలలు పనిచేయవద్దు యని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షరాలు ఎం.సుజాత, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి బోయిన గోవిందరాజులు, కోటబొమ్మాళి, నందిగాం, టెక్కలి మండలాల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, పినకాన అజయ్కుమార్, బగాది శేషగిరి, జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు మెండ దాసు నాయుడు, రైతు సాధికారిత కన్వినర్ అబాడ రాంప్రసాద్, మాజీ సీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరి వరప్రసాద్, మాజీ ఎంపీపీలు తర్ర రామక్రిష్ణ, వెలమల విజయలక్ష్మి, మట్ట సుందరమ్మ, టెక్కలి నియోజకవర్గ మహిళ అధ్యక్షరాలు పూజారి శైలజ తదితరులు పాల్గొన్నారు.

## కృపారాణి కృతజ్ఞతలు తెలియజేసిన భక్త మండలి బృందం

టెక్కలి, ఆగస్టు 8, ప్రభాతవార్త



జూలై 31, ఆగస్టు 1,2, తేదీల్లో అఖిల భారత విష్ణు సహస్ర నామ కల్చరల్ ఫెడరేషన్ (చెన్నై) పోత్సహంతో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో టెక్కలి శ్రీ వేంకటేశ్వర భక్త మండలి బృందం వారు, జామి గిరిజారాణి ఆధ్వర్యంలో 70 మంది బృందంచే భజన, నగర సంకీర్తన, కార్యక్రమాలను నిర్వహించారు. ఈ బృహ త్తర కార్యక్రమానికి సహకరించిన కేంద్ర మాజీ మంత్రి డా.కిల్లి కృపారాణికృత్ణతలు తెలియజేసి శాలువ తో సత్కరించారు. టెక్కలి భక్త మండలికి టీటీడీలో ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకోవడం అభినంద నీయం అని కృపారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ పావని రాణి, శ్రీపాద సోమశేఖర శాస్త్రి, సూర్యవతి, సభ్యులు పాల్గొన్నారు.

## 20 లీటర్లు నాటు సారాతో వ్యక్తి అరెస్టు



వీరఘట్టం, ఆగస్టు 8, ప్రభాతవార్త

మండలంలోని గిరిజన గ్రామం గంగంపేట గ్రామానికి చెందిన కామేశ్వరరావు అనే వ్యక్తి నాటు సారా తయారుచేసి విక్రయించేం దుకు సిద్ధంగా ఉన్న సమయంలో కుంబిడి ఇచ్ఛాపురం గ్రామం సమీపంలో ఆయన్ను వలపన్ని పట్టుకొని అరెస్టు చేసినట్లు ఎస్సై ఎం.వి.రమణ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఎవరైనా నాటుసారాను తయారుచేసినా, విక్ర యించినా కఠిన చర్యలు తప్పవని ఎస్సై రమణ హెచ్చరించారు. ఎక్కడైనా నాటు సారాను తయారు చేసినా, విక్రయించినా తమకు తెలియజేయాలని ఆయన కోరారు.

## పాతపట్నంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిచిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త

పాతపట్నం పంచాయితీ మూడవ సచివాలయంకు చెం దిన రాళ్ల కోరీ వీధి, చర్చ్ వీధి, నేతాజీ నగర్-2 వీధి, వెంకటేశ్వర వీధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళ వారం నిర్వహించారు. పాతపట్నం శాసన సభ్యురాలు రెడ్డి శాంతి పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న పథకాలు అందుతున్నాయా..లేదా.. అని అడిగి తెలుసుకున్నా రు. రాష్ట్రం కోసం, ప్రజల కోసం అనునిత్యం కష్టపడుతున్న ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డికి అం దరూ ఆదరించాలని కోరారు. వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎఎంసి చైర్మన్ కొండాల అర్జునారావు, జెఎస్‌సి కన్వీనర్ ఏనుగు తల సూర్యం, వాణిజ్యవిభాగ రాష్ట్ర డైరెక్టర్ ఎరుకోల వెంకటరమణ, వైసీపీ నాయకులు నారా యణమూర్తి, ఎంపీపీ ప్రతినిధి దొర పార్వతీశం, ఎం.తాతయ్య మాష్టారు, కర్రి లక్ష్మీనారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శిలు చీకటి పద్మరాజు, గోకవలస రాం, మజ్జి వరదరాజు, తూర్పు కాపు జిల్లా నాయకులు టంకాల సుధాకర్, నీలమణి దుర్గా ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు, సభ్యులు పడ్డ నేతాజీ, సవిరిగాన కృష్ణారావు, మోడల్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ పొత్రకండి ధనుంజయ రావు, అందవరపు రాజుతో పాటు మండల ప్రత్యేక అధికారి మంచు కరుణాకర్ రావు, తహశీల్దార్ కె.రవి చంద్ర, ఎంపీడీ జయంతి ప్రసాద్, ఈవో కూర్మా రావు, మండల స్థాయి అధికారులు, సచివాలయం సిబ్బంది, కన్వీనర్లు, గృహ సారధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## 19న పెదలంకా సర్పంచ్ ఎన్నిక

బూర్జ, ఆగస్టు 8 ప్రభాతవార్త

మండలంలోని పెదలంకా గ్రామపంచాయితీ సర్పంచ్ ఎన్నిక 19న నిర్వహించేందుకు ప్రభుత్వం నుండి ఆదేశాలు జారీ అయినట్లు ఎంపీడీవో రవింద్రబాబు మంగళవారం తెలిపారు. ఈ పంచాయితీ సర్పంచ్ దుర్గప్రసాదరావు మరణించడంతో ఇక్కడ ఉప ఎన్నిక నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ పంచాయితీకి యు.ఆర్. జనరల్ రిజర్వేషన్ కేటాయించడమైనదని, ఈ పంచాయతీ సర్పంచ్‌గా పోటీ చేయదలచిన అభ్యర్థులు 8 నుండి 10వ తేదీ సాయంత్రం 5గం.ల వరకు రిటర్నింగ్ అధికారి ధనుంజయ రావుకు నామినేషన్లు దాఖలు చేయవచ్చునని ఆయన చెప్పారు. 11న నామినేషన్ పత్రాలు స్క్రూటినీ 12న ఆర్డీవో వద్ద అప్పీల్ చేయుటకు అవకాశం కల్పించారన్నారు.

09-08Pg10exHMNWJQETL:Layout 1 1/1/02 6:20 AM Page 1



## పది సెంచరీలు చేసిన ఆటగాడిగా బాబర్!

**కరాచి:** ప్రస్తుతం లంక ప్రీమియర్‌లీగ్ 2023లో ఉన్న పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్ టి20 క్రికెట్‌లో పది సెంచరీలు బాదిన రెండో క్రికెటర్‌గా నిలిచాడు. కొలంబో స్ట్రైకర్స్, గాలె టైటాన్స్ మధ్య జరిగిన ఎల్‌పిఎల్ మ్యాచ్‌లో ఆజమ్ ఈ ఘనత సాధించాడు. ఈ మ్యాచ్‌లో కొలంబో స్ట్రైకర్స్ ఏడు వికెట్ల తేడాతో గెలిచింద.ఇ కొలంబోకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆజామ్ 59 బంతుల్లో 104 పరుగులుచేసి 19.5 వోవర్లలో 189 పరుగుల లక్ష్యాన్ని ఛేదించాడు. ప్రస్తుతం పొట్టి ఫార్మాట్‌లో మూడో ర్యాంక్‌లో ఉన్న బాబర్ అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో మూడు సెంచరీలు సాధించాడు. వైటాలిటీ బ్లాస్ట్, నేషనల్ టి20 కప్‌లో రెండు సెంచరీలు చేసాడు. ఆతడు పాకిస్థాన్‌సూపర్‌లీగ్‌లో ఒకటి, లీసెస్టర్‌షైర్‌తోజరిగిన టూర్‌మ్యాచ్‌లో ఒక సెంచరీచేసాడు. ఆదివారం బాబర్ చేసినసెంచరీ ఆతని సెంచరీలను పదికిపెంచింది. 2018లో ఎల్పీఎల్ ప్రారంభం అయ్యాక ఈ ఫీట్‌సాధించిన నాలుగో ఆటగాడిగా బాబర్‌నిలిచాడు. యూనివర్సల్‌బాస్ క్రిస్‌గే పదికిపైగా టి20 సెంచరీలుసాధించిన ఏకైక క్రికెటర్గఆ ఉన్నాడు. అత్యధికవ్యక్తిగత స్కోరు 175. 2013 ఐపిఎల్‌లో సాధించాడు. 463మ్యాచ్‌లలో 22 సెంచరీలతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఆసీస్‌కు చెందిన డేవిడ్ వర్నార్, ఆరోన్‌ఫించ్; మైకేల్ క్లింగర్, విరాట్‌కోహ్లీఎనిమిదిచొప్పున టి20 సెంచరీలుచేసారు. ఎల్పీఎల్‌లో తొలిసారి పాల్గొన్న బాబర్ ప్రధాన టోర్నమెంట్‌లు ఆసియాకప్,ఐసిసి ప్రపంచకప్‌లకు ముందు తన ఆటతీరు మెరుగుపరుచుకుంటున్నాడు. ఆసియాలోని భిన్నపరిస్థితులకు అనుగుణంగా ఎల్పీఎల్‌తనకు ఉపకరిస్తుందని అంటున్నాడు.





## వరల్డ్‌కప్: ఇండియాటీమ్‌పై అంచనాలజోరు!

**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా ఈ ఏడాది అక్టోబరులోజరిగే వన్డే వరల్డ్‌కప్‌కు భారతప్రాథమిక జట్టు ఇదే అంటూ సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. కొద్దిరోజులకిందట ఆస్ట్రేలియా తమ కోర్‌టీమ్‌నుప్రకటించిన క్రమంలో భారతప్రాథమిక జట్టు ఎలా ఉంటుందో తెలుసుకునేందుకు అభిమానులు ఆసక్తిచూపుతున్నారు. ఈచక్రమంలో ఇదే భారత కోర్‌టీమ్ అంటూ సోషల్‌మీడియాలో 19 మందిపేర్లు చక్కర్లు కొట్టాయి. వైరల్ అవుతున్న జట్టులో పెద్దగా సంచలనాలు ఏవీ లేనప్పటికీ ఒక్కపేరుమాత్రం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. గాయాలకారణంగా చాలాకాలంగాజట్టుకు దూరంగ ఆఉన్న కెఎల్:రాహుల్, శ్రేయస్ అయ్యర్, జస్‌ప్రీత్‌బుమ్రా టీమిండియాలోకి రీ ఎంట్రీ ఇవ్వగా సంజూశాంసన్, ముకేష్‌కుమార్‌లతోపాటు జయదేవ్ ఉనద్కత్ అనూహ్యంగా భారత్‌జట్టులోకి వచ్చాడు. ఇక ఒదరూ ఊహించిన చందంగారోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్; విరాట్‌కోహ్లీ, హార్దిక్ పాండ్యా, రవీంద్రజడేజా, మహ్మద్‌షమీ, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, అక్షర్‌పటేల్; శార్దూల్‌ఠాకూర్, యుజ్వేంద్రచాహల్‌లు జట్టులో ఉండనే ఉన్నారు. బిసిసిఐ ఇదే జట్టును ఆసియాకప్‌బరిలోకూడా దించనున్నట్లు తెలుస్తోంది. వరల్డ్కకప్‌లో పాల్గొనే అన్ని జట్లు సెప్టెంబరు 278లోగా తమతమ పూర్తిజట్లను ప్రకటించాలని ఐసిసి షరతు విధించింది. ఈసందర్భంగా భారత్ జట్టు రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ,శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్; హార్థిక్ పాండ్యా,రవీంద్రజడేజా, మహ్మద్‌షమీ, మహ్మద్‌షిరాజ్, బుమ్రా, కుల్దీప్‌యాదవ్, సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, అక్షర్‌పటేల్,సంజూశాంసన్, శార్దూల్‌టాకూర్, జైదేవ్ ఉనద్కత్, ముకేష్‌కుమార్,యుజ్వేంద్రచాహల్‌లు ఉంటారు.

## వెస్టిండీస్ వసతులపై అశ్విన్ అసంతృప్తి



**ట్రినిడాడ్:** భారత్ వెస్టిండీస్ జట్లమధ్య జరుగుతున్న టి20 సిరీస్‌లో సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అక్కడి సౌకర్యాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసాడు. వన్డే సిరీస్ ముగిసిన కొద్దిరోజులకే హార్ధిక్ పాండ్యా వెస్టిండీస్ బోర్డు సౌకర్యాలు పేలవంగా ఉన్నాయని విమర్శిస్తే ఇవుడు అశ్విన్‌సైతం ఇదే తరహా వ్యాఖ్యలుచేసాడు. కరిబియన్‌లలో కొన్ని సౌకర్యాలు ఎంతో పేలవంగాఉన్నాయన్నాడు. ఇలాంటిమౌలిక వసతుల్లో నాణ్యమైనక్రికెటర్లను తయారుచేయడం ఆ బోర్డుకు కష్టమని స్పిన్నర్ వివరించాడు. ఒకదేశంలో క్రికెట్ అభివృద్ధిచెందాలంటేప్రాథమిక మెరుగుదలమౌలిక సదుపాయాలనుంచి ప్రారంభం కావాలని అన్నాడు. దేశంలోని యు10, యు12, యు14 పిల్లలు కూడా మంచి నెట్,గ్రౌండ్ సౌకర్యం కలిగి ఉండాలన్నాడు. ప్రతిభతో నడిచే ఆట అని కష్టపడిపనిచేసేక్రీడ అని మౌలిక సదుపాయాలు ఇందుకు కీలకం అని అన్నాడు. వెస్టిండీస్ మౌలిక సదుపాయాలు ప్రమాణాలకు అనుగుణంగా లేవన్నాడు. వెస్టిండీస్‌పరంగాచూస్తే ఆంటిగ్వా, బార్బడోస్ వంటి దేశాలు ద్వీపాలనుంచి వస్తున్నారని, అందరూ కలిసి వెస్టిండీస్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నాడు. ఆదీవులన్నింటిలో వారి మౌలికసదుపాయాలు అభివృద్ధిచెందాయా అంటేలేవనే అశ్విన్ చెప్పాడు. బార్బడోస్ నెట్‌సెంటర్‌లో ఆడామని, నెట్స్‌లోప్రాక్టీస్‌చేస్తుంటే ఉపరితలంపై గడ్డిలేదని, చాలా పాతవిగా గ్రౌండ్లు ఉన్నాయన్నాడు. వెస్టిండీస్ పిచ్‌లు నెమ్మదించాయని, పిచ్‌నిర్వహణలో చాలా కృషిచేయాలని, పిచ్ నిర్వహణ పేరుతో గడ్డిని నరికివేస్తున్నారని, పిచ్‌ను సిద్ధంచేయడానికి ఇది సులువైన మార్గం అని అందుకే పిచ్‌డెడ్ అయి మరింతగా స్లో అవుతుందని అశ్విన్ అన్నాడు.

## అథ్లెటిక్ బృందానికి నీరజ్‌చోప్రా కెప్టెన్సీ



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌పోటీలు ఆగస్టు 19న ప్రారంభం కానున్నాయి. హంగేరిలోని బుడాపెస్ట్‌లోజరిగే ఈ పోటీల్లో 28 మంది భారత అథ్లెట్లు బరిలోకి దిగుతున్నారు. ఈ బృందానికి జావెలిన్‌త్రోయర్ ఒలింపిక్ పతక విజేత నీరజ్‌చోప్రా సారథ్యం వహించనున్నాడు. ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో పాల్గొనే 28 మంది అథ్లెట్ల జాబితాను కేంద్రక్రీడాశాఖప్రకటించింది. ఈ పోటీల్లో పాల్గొనే 28 మంది అథ్లెట్లకు శిక్షణ, వసతి, విమానఖర్చులు, వీసాలకోసం నిధులు సమకూరుస్తామనిప్రకటించింది. గత ఏడాది అమెరికాలోజరిగిన ఈపోటీల్లో రజత పతకం సాధించిననీరజ్‌చోప్రా ఈసారి పసిడిపతకాన్ని అందుకోవాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతున్నారు.

## ఆసీస్ జట్టులో భారత సంతతి ఆటగాడు తన్వీర్ సంఘా



**సిడ్నీ:** భారత సంతతికి చెందిన అన్‌క్యాప్‌డ్ లెగ్‌స్పిన్నర్ తన్వీర్‌సంఘా ఈ ఏడాదిచివరిలో భారతలో జరిగే వన్డే ప్రపంచకప్‌కోసం 18 మంది సభ్యులున్న ఆసీస్‌జట్టులో చేరాడు. తర్వాత జట్టును 15 మందికి కుదిస్తామని క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. సిడ్నీలో పుట్టిపెరిగిన తన్వీర్ తండ్రి జోగా ట్యాక్సీడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. 1990లలోనే పంజాబ్‌లోని జలంధర్‌నుంచి ఆస్ట్రేలియాకు వలసవచ్చేసాడు. తన్వీర్ తల్లి అప్నీత్ అకౌంటెంట్‌గా పనిచేస్తోంది. .గురిందర్‌సంధు, స్టువర్ట్‌క్లార్క్, బ్రాన్స్‌బీ కూపర్‌తర్వాత ఆసీస్‌కుఎంపికైన నాలుగో భారత సంతతి ఆటగాడుగా సంఘా నిలిచాడు. 21ఏళ్ల సంఘ సిడ్నీథండర్‌కోసం టి20 క్రికెట్‌లో ఆడాడు. ఐదు లిస్ట్‌ఏ మ్యాచ్‌లు కూడా ఆడిన సంఘా 2021లో బిగ్‌బాష్ లీగ్‌లో ఆడి 21 వికెట్లు తీసాడు. తర్వాత సీజన్‌లో 16 వికెట్లుతీసాడు. అండర్19 ప్రపంచకప్‌లో అత్యధిక వికెట్లు తీసిన వారిలో సంఘా ఒకడు. ఆరుమ్యాచ్‌ల్లో రెండుసార్లు నాలుగు వికెట్లు, ఒకసారి ఐదు వికెట్లుతీసాడు. ఐసిసి నిబంధనలప్రకారం ఆసీస్ సెప్టెంబరు 28లోపు జట్టు ఖజారుచేయాలి. ప్రపంచకప్‌లో భారత్‌తోచెన్నైలో అక్టోబరుఎనిమిదిన ఆసీస్ తొలి మ్యాచ్ ఆడుతుంది.

## పూరన్‌కు ఐసిసి ఝలక్

### మ్యాచ్‌ఫీజులో కోత

ట్రినిడాడ్: వెస్టిండీస్ స్టార్ బ్యాటర్ నికొలస్ పూరన్‌కు అంతర్జాతీయ క్రికెట్ మండలి షాక్ ఇచ్చింది. అంపైర్ల నిర్ణయాన్ని బాహాటంగా వ్యతిరేకించినందుకు చర్యలు తీసుకుంది. మ్యాచ్‌ఫీజులో 15శాతం కోత విధించింది లెవెలన్‌వన్ ఐసిసి ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు ఒక డీమెరిట్‌పాయింట్ ఇచ్చింది. మ్యాచ్‌రిఫరీమ ఉందు నికొలస్ పూరన్ తన తప్పిదాన్ని అంగీకరించాడని దీనితో తదుపరి విచారణలేకుండా ఈచర్యలు తీసుకున్నట్లు ఐసిసి వెల్లడించింది. రెండో టి20లో భారత్ నిర్దేశించిన లక్ష్యాన్ని ఛేదించేక్రమంలో ఈఘటన జరిగింది. నాల్గవ ఓవర్‌ను అర్షదీప్‌సింగ్ వేసేందుకు వచ్చాడు. నాలుగో బంతిని కౌఇల్‌మేయర్స్ లెగ్‌సైడ్ ఆడేందుకు ప్రయతిక్నంచాడు. బంతి బ్యాటును తగలకుండానేరుగా వెళ్లిప్యాడ్‌ను తాకింది. భారత ఆటగాళ్లు అప్పీలుచేయడంతో అంపైర్ ఔట్ అని ఇచ్చాడు. అప్పుడు నాన్‌స్ట్రైకింగ్ ఎండ్‌లో ఉన్న పూరన్‌తో కలిసి చర్చించిన అనంతరం మేయర్ రివ్యూకి వెళ్లాడు. థర్డ్ అంపైర్ రివ్యూలో అంపైర్‌కాల్ అని వచ్చింది. దీనితో మేయర్ వెనుదిరగాల్సి వచ్చింది. మీరు ఔట్ ఇవ్వకపోతే అది నాటౌట్ అంటూ పూరన్ బాహాటంగా ఆగ్రహంవ్యక్తంచేసాడు. పూరన్ తీరుపై ఫీల్డ్ అంపైర్‌మ్యాచ్‌రిఫరీకి ఫిర్యాదుచేసాడు. పూరన్ తప్పును అంగీకరించడంతో జరిమానా విధించి వదిలేసారు. మ్యాచ్‌లో నికొలస్‌పూరన్‌చెలరేగిపోయాడు. 40 బంతుల్లో ఆరుఫోర్లు నాలుగు సిక్స్‌లతో 67 పరుగులుచేయడంతో విండీస్ రెండు వికెట్ల తేడాతో విజయం సాధించింద.ఇ ఐదు మ్యాచ్ల సిరీస్‌లో రెండు ముగిసేసరికి 2-0తో విండీస్ ఆధిక్యంలో ఉంది.



## వాణిజ్యం

## మొండిబకాయిలపై ఎస్‌బిఐ ఫోకస్

**ముంబై, ఆగస్టు 8:** దేశీయ అతిపెద్ద ప్రభుత్వ యాజమాన్యంలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా గత సంవత్సరంతో పోలిస్తే స్థూల మొండి బకాయిలు తగ్గాయి. అయితే బ్యాంకు తన అకౌంట్స్‌లో ఉన్న బ్యాడ్ లోన్స్ క్లీన్ చేసుకోవాలని ప్రయత్నిస్తోంది. ఈక్రమంలో కష్టతరమైన రూ.96,278 కోట్ల రుణాలను అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీలకు విక్రయించాలని యోచిస్తోంది. ఎస్‌బిఐ పుస్తకాల్లో ఫ్యూచర్ గ్రూప్, అనిల్ అంబానీ ప్రమోట్ చేసిన కంపెనీలు, విడియోకాన్ గ్రూప్, జెపి గ్రూప్‌లతో సహా మొత్తం 331 లోన్ ఖాతాల్లో రూ.96,278 కోట్ల మొత్తం పంపిణీ చేయబడింది. గడచిన యేడాది బ్యాంకు 168 ఖాతాలకు సంబంధించి రూ.31,363 కోట్లు మొండి బకాయిలు ప్రస్తుతం మూడింతలయ్యాయి. 2023లో రూ.1,13,272 కోట్ల నుంచి 2024 మొదటి త్రైమాసికంలో బ్యాంకు స్థూల మొండి బకాయిలు రూ.91,328 కోట్లకు పడిపోయిన విషయం విదితమే. ఈ జాబితాలో ఫ్యూచర్ గ్రూప్‌కు రూ.2,254 కోట్లు, అనిల్ అంబానీ గ్రూప్ కంపెనీలకు రూ.5,440 కోట్లు, జెపి గ్రూప్‌నకు రూ.4,701 కోట్లు, విడియోకాన్ గ్రూప్ కంపెనీలకు రూ,.9,504 కోట్ల రుణాలున్నాయి. అలాగే రిలయన్స్ కమ్యూనికేషన్స్ రూ.3,014 కోట్లు, రిలయన్స్ టెలికం రూ.167 కోట్లు, ఎయిర్‌సెల్ గ్రూప్ రూ.6చ,978 కోట్లు, విడియోకాన్ టెలికమ్యూనికేషన్స్ మొత్తం రూ.1,008 కోట్ల రుణాలను స్టేట్ బ్యాంకు జాబితా చేసింది. ఈ జాబితాలో మొత్తం రూ.8,668 కోట్లతో 21 పవర్ ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. అనిల్ అంబానీకి చెందిన విదర్భ ఇండస్ట్రీస్ పవర్ అత్యధికంగా రూ.2,253 కోట్లరుణాన్ని కలిగి ఉంది. ఇదే రంగంలోని వీసా పవర్, షిర్పూర్ పవర్, కోస్టల్ ఎనర్జెన్, ఐఎల్‌ఎఫ్‌ఎస్ తమిళనాడు పవర్, రీజెన్ పవర్‌టెక్, సురానా పవర్, మహేశ్వర్ హైడల్ పవర్ కార్పొరేషన్ కంపెనీలున్నాయి. అతిపెద్ద రిస్కీ రుణ ఖాతాల్లో అబాన్ హోల్డింగ్స్ రూ.2,630 కోట్లు, ఎబిజి షిప్‌యార్డ్ రూ.1,757 కోట్లు, వరుణ్ రిసోర్సెస్ రూ.1,558 కోట్లు, పుంజ్ లాయిడ్ రూ.1,516 కోట్లు, నాగార్జున ఆయిల్ కార్పొరేషన్ రూ.1,360కోట్లు, పిసి జ్యుయెల్లర్స్ రూ.1,002 కోట్లతో స్టేట్ బ్యాంకును ఆందోళనకు గురిచేస్తున్నాయి. అందుకే బ్యాంకు ఈ రుణాలను అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీలకు విక్రయించాలని చూస్తోంది.



## పెప్పర్‌ఫ్రై సిఇఒ హఠాన్మరణం

**ముంబై, ఆగస్టు 8:** ప్రముఖ ఫర్నీచర్, హోమ్ డెకార్ ఇ-కామర్స్ సంస్థ 'పెప్పర్‌ఫ్రై' సహ వ్యవస్థాపకుడు, సిఇఒ అంబరీష్ మూర్తి (51) గుండె పోటుతో మరణించారు. ఆయన మృతి వార్తను కంపెనీ మరో సహ వ్యవస్థాపకుడు ఆశిష్ షా ఎక్స్‌లో వెల్లడించారు. 'నా స్నేహితుడు, సహచరుడు, పలు విషయాల్లో నా గురువు అంబరీష్ మూర్తి ఇక లేరు. ఆయన గుండెపోటుతో లేహ్‌లో చనిపోయారు' ఆశిష్ ట్వీట్‌లో పేర్కొన్నారు. అంబరీష్ మూర్తికి బైక్ రైడ్ అంటే ఎంతో ఇష్టం. ఆయన తరచూ ముంబై నుంచి లేహ్‌కు బైక్‌పై ప్రయాణిస్తుంటారు. ఈ క్రమంలోనే లేహ్‌కు వెళ్లిన మూర్తి అక్కడ గుండెపోటుతో హఠాన్మరణం చెందినట్లు సమాచారం. 2012లో మూర్తి, ఆశిష్‌తో కలిసి 'పెప్పర్‌ఫ్రై'ను స్థాపించారు. ఈ సంస్థ ఆన్‌లైన్‌లో ఫర్నీచర్, హోమ్ డెకార్ ఉత్పత్తులను విక్రయిస్తుంది. పెప్పర్‌ఫ్రై నెలకొల్పడానికి ముందు అంబరీష్. ఈబేలో భారత్, ఫిలిప్పీన్స్, మలేషియా దేశాల మేనేజర్‌గా పని చేశారు. అంతముకుందు ఆయన లేవీ స్ట్రాస్, బ్రిటానియా, పీ అండ్ ఎల్ వంటి సంస్థల్లో వివిధ హోదాల్లో పనిచేశారు. ఢిల్లీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన మూర్తి ఐఐఎం కోల్‌కతాలో ఎంబిఎ పట్టా అందుకున్నారు. ఆయన మృతి వార్త తెలిసి పలువురు సంతాపం తెలియచేస్తూ ట్వీట్‌లు చేస్తున్నారు.



## ఎంపిసి సమావేశాలు షురూ..

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** ప్రస్తుతం మార్కెట్లలో అందరిచూపు మంగళవారం ప్రారంభమైన రిజర్వ్ బ్యాంకు మానిటరీ సమావేశాలపైనే ఉంది. ఈ నెల 10న వడ్డీరేట్ల విషయంలో కీలక ప్రకటన చేయనుంది. దీనికి ముందు గతవారం అమెరికా సెంట్రల్ బ్యాంకు తన వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర పెంచుతున్నట్లు ప్రకటించింది. అయితే తాజాగా ఇండియాలో అకాల వర్షాలతో జరిగిన పంట నష్టం ధరల పెరుగుదలతో ద్రవ్యోల్బణం పెరుగుతుందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. తృణధాన్యాలు, కూరగాయలు, పప్పులు వంటి నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల ద్రవ్యోల్బణాన్ని పెంచుతోంది. దీనికి తోడు రుతుపవనాలు ప్రస్తుతం దేశంలో వినియోగదారుల ధరల సూచిక పెరుగుదలకు దారితీసింది. ఈ పరిస్థితులు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీరేట్లను తగ్గించే సామర్థ్యాన్ని పరిమితం చేస్తోంది. రెండవది విరామం తర్వాత వడ్డీరేట్లను పెంచడాన్ని పునఃప్రారంభించాలని యుఎస్ ఫెడరల్ రిజర్వ్ ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని కూడా ఎంపిసి తప్పనిసరిగా పరిగణించాల్సి ఉంటుంది. ఇదే క్రమంలో వడ్డీరేట్లను ప్రస్తుతం ఉన్న స్థాయి కంటే మరింతగా రిజర్వ్ బ్యాంకు పెంచకపోవచ్చని నిపుణులు భావిస్తున్నారు. వడ్డీరేట్లు పెరిగితే గృహ, వాహన, పర్సనల్ రుణాలను తీసుకున్న వారిపై అధిక భారం పడనుంది.



## మూన్‌లైటింగ్ ఉద్యోగులకు ఐటి శాఖ నోటీసులు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** మూన్ లైటింగ్ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. మూన్‌లైటింగ్ ద్వారా ఆదాయం పొందిన ఉద్యోగుల్లో కొందరు తమ ఆదాయాన్ని ఐటి రిటర్నుల్లో చూపించకపోవడమే ఇందుకు కారణం. దీంతో ఆయా ఉద్యోగులకు ఐటి శాఖ నోటీసులు జారీచేసినట్లు తెలిపింది. ప్రస్తుతానికి 2019-2020, 2020-2021 ఆర్థిక సంవత్సరాల ఆదాయాలకు సంబంధించి ఐటి శాఖ ఈ నోటీసులు జారీచేసినట్లు ఒక నివేదిక పేర్కొంది. కరోనా సమయంలో మూన్ లైటింగ్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చిన విషయం విదితమే. ముఖ్యంగా ఐటి రంగంలో ఈ పదం ఎక్కువగా వినిపించింది. ఒక కంపెనీలో పూర్తి స్థాయిలో ఉద్యోగిగా పనిచేస్తూనే అదనపు ఆదాయం కోసం మరో సంస్థలో పనిచేసి కొందరు జీతం తీసుకున్నారు. మరికొందరు నెలవారీ, ఇంకొందరు మూడు నెలలకోసారి చొప్పున ఆదాయం పొందారు. ఈ వ్యవహారంపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. కొందరు దీన్ని సమర్థించగా, మరికొందరు మాత్రమే తీవ్రంగా వ్యతిరేకించారు. మూన్‌లైటింగ్‌కు పాల్పడిన వారిని కొన్ని సంస్థలు ఉద్యోగం నుంచి తొలగించాయి. ఈ నేపథ్యంలో కొందరు ఉద్యోగులు కేవలం ప్రధాన కంపెనీ ఆదాయాన్ని మాత్రమే రిటర్నుల్లో చూపించినట్లు ఐటిశాఖ గుర్తించింది. దీంతో ఆయా ఉద్యోగులకు నోటీసులు జారీచేసింది. తొలుత రూ.5 నుంచి రూ.10 లక్షల వరకు వార్షికాదాయాన్ని రిటర్నుల్లో చూపించని వారికి ఈ నోటీసులు పంపినట్లు తెలుస్తోంది. ఈ సంఖ్య దాదాపు వెయ్యికిపైనే ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. తమ ఉద్యోగులు మూన్‌లైటింగ్‌కు పాల్పడుతున్నారంటూ కొన్ని కంపెనీలే స్వయంగా ఐటి శాఖ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ముమ్ముందు మరింత మందికి నోటీసులు జారీ అయ్యే అవకాశం ఉంది.




## ఆటో విడిభాగాల తయారీలో భారీ టర్నోవర్ !

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** గత ఆర్థిక సంవత్సరంలో దేశీయ ఆటోకాంపొనెంట్ పరిశ్రమ అత్యధిక టర్నోవర్‌ను నమోదు చేసింది. డిమాండ్ బలంగా ఉన్న నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండంకెల అమ్మకాల వృద్ధిని ఆశిస్తున్నట్లు ఆటోమోటివ్ కాంపొనెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ (ఎసిఎంఎ) అభిప్రాయపడింది. ఎసిఎంఎ ప్రకారం, ఆటో కాంపొనెంట్ పరిశ్రమ గత ఆర్థిక సంవత్సరంలో రూ.5.6 లక్షల కోట్ల టర్నోవర్‌ను వెల్లడించగా, అంతకుముందు 2021-22లో నమోదైన రూ.4.2 లక్షల కోట్ల కంటే 33 శాతం వృద్ధిని నమోదు చేసింది. అలాగే సమీక్షించిన కాలం లో ఎగుమతులు 5శాతం పెరిగి రూ.1.61 లక్షల కోట్లకు చేరు కోగా, దిగుమతులు 11 శాతం పెరిగి రూ.1.63 లక్షల కోట్లుగా నమోదైనట్లు ఎసిఎంఎ వెల్లడించింది. అదేవిధంగా దేశీయ మార్కెట్లో ఒరిజినల్ తయారీ దారులకు విడి పరికరాల అమ్మకాలు 39.5శాతం పెరిగి రూ.4.76 లక్షల కోట్లకు చేరుకున్నాయని పేర్కొంది. సెమీకండక్టర్ల లభ్యత, ఇన్‌పుట్ ఖర్చులు, లాజిస్టిక్స్ సరఫరా తగ్గింపు వంటి పరిణామాల మధ్య ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశీయ వాహన పరిశ్రమ మెరుగైన పనితీరును కొనసాగిస్తుందని ఎసిఎంఎ అధ్యక్షుడు సంజయ్ కపూర్ అన్నారు.



## ఎలక్ట్రిక్ ఆటోపరికరాల తయారీకి కొత్త కంపెనీ

**ముంబై, ఆగస్టు 8:** ఎలక్ట్రిక్ ఆటోమొబైల్ పరికరాల తయారీ కోసం కొత్తగా అనుబంధ సంస్థను ఏర్పాటు చేసినట్లు కైనెటిక్ ఇంజినీరింగ్ వెల్లడించింది. కైనెటిక్ వాట్స్ అండ్ వోల్ట్స్ పేరుతో 2022లో దీన్ని నెలకొల్పినట్లు తెలిపింది. ఇది మోటార్లు, కంట్రోలర్లు, బ్యాటరీలు మొదలైనవి తయారు చేస్తుందని పేర్కొంది. కొత్త కంపెనీలో మాతృ సంస్థకు 92శాతం, ప్రమోటర్లయిన ఫిరోదియా కుటుంబానికి మిగతా 8శాతం వాటాలు ఉంటాయి. వ్యూహాత్మక/ఆర్థిక భాగస్వామికి 25శాతం వరకు వాటాను విక్రయించేందుకు కూడా కంపెనీ సిద్ధంగా ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కెఇఎల్, కైనెటిక్ కమ్యూనికేషన్స్ కింద ఉన్న తమ ప్రస్తుత ఎలక్ట్రిక్ వాహనాల వ్యాపారాన్ని కొత్త సంస్థలో విలీనం చేయనున్నట్లు కైనెటిక్ ఇంజినీరింగ్ ఎండి అజింక్యా ఫిరోదియా తెలిపారు. తాము ఇప్పటికే ఎలక్ట్రిక్ వాహనాల కోసం గేర్‌బాక్సులు, ఛాసిస్‌లను తయారు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. దేశీయంగా 700 పైచిలుకు సంస్థలు ద్విచక్ర ఎలక్ట్రిక్ వాహనాలను ఉత్పత్తి చేస్తున్న నేపథ్యంలో తమకు భారీగా వ్యాపార అవకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. ఆర్‌బిఐ పరపతి విధాన సమీక్ష నిర్ణయాలు, అమెరికాఉద్యోగ గణాంకాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. దీంతో కొన్నికౌంటర్లలో అమ్మకాలఒత్తిడి కనిపించింది. అదేసమయంలో పిఎస్‌యుబ్యాంక్స్, ఐటి షేర్లు రాణించడం కొంత కలిసొచ్చింది. చివరికి సెన్సెక్స్ 106.98 పాయింట్లు క్షీణించి 65,846.50 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 26.45 పాయింట్లు క్షీణించి 19,570.85 పాయింట్ల వద్ద నిలిచింది. టెక్‌మహీంద్రా, విప్రో, బజాజ్‌ఫైనాన్స్, ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు పుంజుకున్నాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రా అండ్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, సన్ ఫార్మా వంటి షేర్లు క్షీణించాయి. ప్రముఖ యూనికార్న్ ఫిన్‌టెక్ సంస్థ మొబిక్విక్ తొలిసారి లాభాల్లోకి వచ్చింది. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.3 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ప్రకటించింది. నికర లాభాన్ని ప్రకటించిన తొలి ఫిన్‌టెక్ సంస్థ తమదేనని, మొబిక్విక్ సహ వ్యవస్థాపకులు, సిఇఒ ఉపాసన టాకు తెలిపారు. అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనమిక్ జోన్ లిమిటెడ్ జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో 80శాతం వృద్ధితో రూ.2,119.38 కోట్ల నికర లాభం ప్రకటించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.